అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంగళవారం 21-05-2024
సంపుటి : 10 | సంచిక : 141 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



ఐదో విడతలో 59 శాతం పోలింగ్

పశ్చిమబెంగాల్‌లో అత్యధికం

- మహారాష్ట్రలో అత్యల్పం
- జమ్మూకాశ్మీర్‌లోనూ అధిక ఓటింగ్ : ఈసీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో
లోక్‌సభ ఎన్నికల ఐదో విడత పోలింగ్ సోమవారం రాత్రి అందిన సమాచారం ప్రకారం వరకూ 59 శాతం నమోదైంది. సోమవారం ఎనిమిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 49 లోక్‌సభ నియోజకవర్గాలకు ఓటింగ్ జరిగింది. అలాగే ఒడిశాలో ...13లో

తుఫానులా దేశంలో మార్పు

రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : దేశంలో మార్పు తుఫానులా దూసుకుపోతోందని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ప్రజలు ముందుకొస్తున్నారని స్పష్టమవుతోందని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రజలు ఈ ఎన్నికలలో భారతదేశం (బ్లాక్)తోపాటు పోరాడుతున్నారు. దేశంలో మార్పు తుఫానులా ఉంది" అని అన్నారు. "మీ కుటుంబాల శ్రేయస్సు కోసం, మీ స్వంత హక్కుల కోసం, భారతదేశ పురోగతి కోసం పెద్ద సంఖ్యలో ఓటు వేయాలని అమేథీ, రాయ్‌బరేలీతో సహా మొత్తం దేశానికి నేను విజ్ఞప్తి చేస్తున్నా" అని అన్నారు.

తడిసిన ధాన్యానికీ

వచ్చే సీజన్ నుంచి సన్న వడ్లకే రూ. 500 బోనస్

మద్దతు ధర

ప్రతిగింజా కొంటాం...

- అకాల వర్షాలతో పంట నష్టంపై నివేదికకు ఆదేశం
- రూ.600 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ
- అమ్మ ఆదర్శ పాఠశాలలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం
- జూన్ 2న ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు
- ముఖ్య అతిథిగా సోనియా గాంధీ
- ఇవీ మంత్రివర్గ నిర్ణయాలు



వివరాలు వెల్లడిస్తున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

కాళేశ్వరంపై ఎన్డీఎస్‌ఏ సిఫారసుల మేరకే..


నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సిఫారసుల మేరకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై తగు చర్యలు తీసుకోవాలని మంత్రి వర్గ సమావేశం నిర్ణయించింది. "2019 నుంచే ఈ ప్రాజెక్ట్‌లో వైఫల్యాలు మొదలయ్యాయిని ఎన్‌డీఎస్‌ఏ మధ్యంతర నివేదిక ఇచ్చింది. నీటిని పూర్తి స్థాయిలో కిందికి వదలాలనీ, లేకుంటే ఇతర పిల్లర్లు దెబ్బతింటాయని చెప్పింది. ప్రత్యామ్నాయ ప్రయత్నాలు చేసినా, మరమ్మతులు చేసినా బ్యారేజీ నిలబడుతుందని చెప్పలేమని రిపోర్ట్‌లో పేర్కొంది" అని మంత్రులు వెల్లడించారు. ఎన్‌డీఎస్‌ఏ సూచన మేరకు జియో ఫిజికల్, టెక్నికల్ పరీక్షలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మరోసారి ప్రజాధనం వృథాకాకుండా ముందుకు పోతున్నామని చెప్పారు. ప్రాజెక్ట్ పనులకు సంబంధించి దొంగ సర్టిఫికెట్లు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
అకాల వర్షాలతో తడిసిన ధాన్యానికి కూడా మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామనీ, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. వచ్చే సీజన్ నుంచి సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లించాలని నిర్ణయించారు. వర్షాలతో జరిగిన పంట నష్టంపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. వారిచ్చే రిపోర్ట్ ఆధారంగా రైతులకు పరిహారం అందించాలని నిర్ణయించారు. సోమవారంనాడిక్కడి బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం షరతులతో కూడిన అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. సమావేశం పూర్తయిన అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. క్యాబినెట్ సమావేశంపై ఈసీ విధించిన షరతుల మేరకే నిర్దేశించిన అంశాలను మంత్రివర్గంలో చర్చించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలనీ, భారీ బహిరంగసభ నిర్వహించి, ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీని ఆహ్వానించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 36 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కనీస మద్దతు ధరతో సేకరించామన్నారు. రాబోయే వ్యవసాయ సీజన్‌కు సరిపడా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచామని చెప్పారు. నకిలీ విత్తనాలను విక్రయించినా, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ...5లో

ఇదేం తీరు!

ఇన్ని ఫిర్యాదులు చేసినా చర్యలేవీ

- ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నించిన సీతారాం ఏచూరి
- ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు మరో లేఖ



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ, ఇతర బీజేపీ నేతలు పదేపదే ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించడంపై ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు ఫిర్యాదు చేస్తూ సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఒక లేఖ రాశారు. ఈ ఉల్లంఘనలకు సంబంధించి గతంలో అనేక ఫిర్యాదులు చేసినా ఎన్నికల కమిషన్ మౌనం పాటించడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.
బీజేపీ నేతలు పలువురు ఎన్నికల కోడ్‌ను పదే పదే ఉల్లంఘిస్తున్న అంశాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు., బీజేపీ నేతలు చెబుతున్న అసత్యాలు, కట్టు కథలు, విద్వేషాలు రెచ్చగొట్టడం వంటి వాటి గురించి లేవనెత్తామని ఏచూరి ఆ లేఖలో గుర్తు చేశారు. దురదృష్టవశాత్తూ, వీటిల్లో ఏ ఒక్కదానిపైనా ఎన్నికల కమిషన్ స్పందించలేదని, దోషులను శిక్షించలేదని ఏచూరి పేర్కొన్నారు.
ఈ రుగ్మతను మొగ్గలోనే తుంచేసేలా తక్షణమే దోషులపై చర్యలు తీసుకోవాలని చెప్పినా ఈసీ మౌనం వహించిందని ఏచూరి విమర్శించారు. దీనిని అలుసుగా తీసుకుని బీజేపీ నేతలు మరింతగా రెచ్చిపోతున్నారు. తాజాగా ఈ నెల 16న యుపిలోని బారాబంకీలో ఎన్నికల ర్యాలీలో ప్రధాని ప్రసంగిస్తూ, "సమాజ్‌వాదీ, కాంగ్రెస్‌లు అధికారంలోకి వస్తే, తిరిగి రామాలయాన్ని బుల్డోజరుతో ధ్వంసం చేస్తారని" నిర్లజ్జగా ...5లో



కవిత కస్టడీ పెంపు

- ఈడీ దాఖలు చేసిన సప్లమెంటరీ చార్జిషీట్‌పై విచారణ
- కవిత మినహా నలుగురి పాత్రపై వాదనలకు సుప్రీం ఆసక్తి

ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- 18 మంది మృతి
- తునికాకు సేకరణకు వెళ్లి వస్తుండగా ఘటన



వివరాలు 13లో

హెలికాప్టర్ ప్రమాదంలో రైసీ మృతి







ధ్రువీకరించిన ఇరాన్

- ప్రపంచ నేతల సంతాపం
- తాత్కాలిక అధ్యక్షుడిగా మొక్బర్
- ఇజ్రాయిల్ పాత్రపై అనుమానాలు!

టెహ్రాన్: ఆదివారం నాటి హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మరణించారు. హెలికాప్టర్‌లో ఆయనతోబాటు వెళ్లిన విదేశాంగ మంత్రి హుస్సేన్ అమీర్ అబ్దుల్లా హియాన్, తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్స్ గవర్నరు, ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ విషాదకర ఘటనలో చనిపోయినట్టు ప్రభుత్వ మీడియా సోమవారం ధ్రువీకరించింది. అజర్‌బైజాన్ సరిహద్దుల్లోని వర్జాఘన్ పర్వత శ్రేణుల్లో కూలి దగ్ధమైన హెలికాప్టర్ శకలాలకు సంబంధించిన దృశ్యాలను ఇరాన్ టీవీ ప్రసారం చేసింది. హెలికాప్టర్‌లో మొత్తం తొమ్మిది మంది ఉండగా ఒక్కరు కూడా జీవించి లేరని తెలిపింది. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం చనిపోయిన అధ్యక్షుడు రైసీ స్థానంలో తాత్కాలిక అధ్యక్షుడిగా ప్రథమ ఉపాధ్యక్షుడు మహ్మద్ మొక్బర్ (68)ను ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖొమైనీ సోమవారం నియమించారు. తాత్కాలిక అధ్యక్షుడు, పార్లమెంటు స్పీకర్, సుప్రీం కోర్టు చీఫ్‌లతో కూడిన త్రిసభ్య మండలి 50 రోజుల్లోగా అధ్యక్ష పదవికి తిరిగి తాజాగా ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. తాత్కాలిక విదేశాంగ మంత్రిగా ఇరాన్ అణు చర్చల సంధానకర్త అలీ బగ్హేరిని నియమించారు. విదేశాంగ ...13లో

ఈసెట్‌లో 95.86 శాతం ఉత్తీర్ణత

ఫలితాలు విడుదల చేసిన లింబాద్రి

- జులై రెండోవారంలో ప్రవేశాల కౌన్సెలింగ్ షెడ్యూల్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
రాష్ట్రంలో బీటెక్, బీఈ, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో రెండో ఏడాదికి లాటరల్ ఎంట్రీ ద్వారా 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల కోసం నిర్వహించిన ఈసెట్ ఫలితాలను హైదరాబాద్‌లో సోమవారం ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి విడుదల చేశారు. ఈసెట్‌కు 24,272 మంది దరఖాస్తు చేయగా, 23,330 మంది పరీక్ష రాశారు. వారిలో 22,365 (95.86 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో అబ్బాయిలు 16,293 మంది దరఖాస్తు చేస్తే, 15,643 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 14,892 (95.20 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. 7,979 మంది అమ్మాయిలు దరఖాస్తు చేయగా, 7,687 మంది పరీక్ష రాశారు.
వారిలో 7,473 (97.22 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. ఈసెట్‌లో అబ్బాయిల కంటే అమ్మాయిలు 2.02 శాతం మంది అధికంగా ఉత్తీర్ణత పొందారు. 11 కోర్సులకు ఈసెట్ రాతపరీక్ష నిర్వహించారు. అత్యధికంగా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగానికి 6,197 మంది దరఖాస్తు చేయగా, 6,002 మంది పరీక్ష రాశారు. వారిలో 5,892 (98.17 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగానికి 5,616 మంది దరఖాస్తు చేస్తే, 5,407 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 4,889 (90.42 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ)కి 4,302 మంది దరఖాస్తు చేస్తే, 4,131 మంది పరీక్ష రాశారు. వారిలో 4,057 (98.21 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. సివిల్ ఇంజినీరింగ్‌కు 3,774 మంది దరఖాస్తు చేయగా, 3,609 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో ...5లో

టెట్ రాతపరీక్షలు ప్రారంభం

- మొదటి రోజు 77.81 శాతం హాజరు

వివరాలు 13లో

మైనారిటీలకు మేం వ్యతిరేకం కాదు

జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తాం

- రాజ్యాంగ సంక్షేమమే కీలకం
- 400కి పైగా సీట్లు వస్తాయి
- అవినీతిపై పోరు సాగుతుంది : పీటీఐ ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ



భువనేశ్వర్ : మైనారిటీలకు బీజేపీ ఎన్నడూ వ్యతిరేకం కాదని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. ఈ రోజే కాదని, ఎప్పటికీ అలాంటి వ్యతిరేకత వుండదని పేర్కొన్నారు. మాతో పాటూ ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు పోవాలనుకుంటున్నాం. ప్రతి ఒక్కరూ మాకు సమానమే, ఏ ఒక్కరినీ ప్రత్యేక పౌరులుగా పరిగణించడానికి సిద్ధంగా లేమని మోడీ తెలిపారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై తన అభిప్రాయాలు తెలియజేశారు.
ఇప్పటివరకు జరిగిన నాలుగు విడతల పోలింగ్ సరళిపై మాట్లాడుతూ... ఎన్డీఏ సమున్నతమైన స్థితిలో వుంటుందని, కాంగ్రెస్ సహా ఇండియా బ్లాక్‌లోని కొన్ని భాగస్వామ్య పార్టీలు కొన్ని రాష్ట్రాల్లో ఖాతా ...6లో

హస్తానికి మిత్రపక్షాలే బలం

కలిసొస్తున్న ఇండియా బ్లాక్ ..పలు రాష్ట్రాల్లో పుంజుకున్న కాంగ్రెస్‌పార్టీ

లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ '400 ప్లస్' స్థానాలు సొంతం చేసుకొని కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కమలనాథులు ధీమా వ్యక్తం చేస్తుంటే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అందుకు భిన్నంగా ఇండియా బ్లాక్ అవకాశాలపై అంచనాలు వేస్తున్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం మాట అటుంచి ఆ పని కాంగ్రెస్ పార్టీయే చేస్తుందని ఘంటాపథంగా చెప్పారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్‌కు 125 స్థానాలు మాత్రమే అవసరమవుతాయని తెలిపారు. అదే బీజేపీకి అయితే కనీసం 250 స్థానాలు కావాల్సి ఉంటుందని అన్నారు.



న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు అనేక భాగస్వామ్య పక్షాలు ఉన్నాయని, అవి చాలా నమ్మకంతో ఉన్నాయని రేవంత్ గుర్తు చేశారు. బీజేపీకి మిత్రపక్షాలు లేవు... ఉన్న వాటిలో నమ్మకమూ లేదు అని వ్యాఖ్యానించారు. 150 కంటే తక్కువ స్థానాలు పొందిన పార్టీ సంకీర్ణ ప్రభుత్వానికి నేతృత్వం వహించిన చరిత్ర మనకు ఉన్నదని ఆయన తెలిపారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 145 స్థానాలు లభించగా బీజేపీ 138 సీట్లు గెలుచుకుంది. అప్పుడు దేశంలో తొలి యూపీఏ ప్రభుత్వం ఏర్పడింది. ఎందుకంటే అనేక పార్టీలు బీజేపీతో కాకుండా కాంగ్రెస్‌తో చేతులు కలిపాయి.

బీజేపీ ధీమా ఇదే

లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు మరో రెండు వారాల సమయం ఉంది. ఫలితాలపై రోజురోజుకూ ఉత్కంఠ పెరిగిపోతోంది. ముఖ్యంగా ఎన్ని స్థానాలు లభిస్తాయన్న విషయంపై బీజేపీలో అంతర్మథనం జరుగుతోంది. బీజేపీ సొంతంగా 370 స్థానాలు గెలుచుకుంటుందని, మిత్రపక్షాలకు 30 సీట్లు వస్తాయని మోడీ తొలుత భావించారు. అందుకే తరచుగా '400 ప్లస్' అనే పదాన్ని వాడారు. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం 328 స్థానాలకు మాత్రమే పోటీ చేస్తోందని, దేశ చరిత్రలో కాంగ్రెస్ ఇన్ని తక్కువ స్థానాలకు పోటీ చేయడం ఇదే మొదటిసారని బీజేపీ గుర్తు చేస్తోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేయగల దని ఆ పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు.

కమలం ఎలా వికసిస్తుంది?

కాంగ్రెస్ పార్టీ 2014లో 44, 2019లో 52 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ 2014లో 282, 2019లో 303 సీట్లు పొందింది. 2019లో సాధించిన స్థానాల కంటే ఎక్కువ సీట్లు గెలుచుకోవాలంటే బీజేపీకి అవి కాంగ్రెసేతర పార్టీల నుండే రావాల్సి ఉంటుంది. అంటే ఎన్సీపీ, శివసేన, ఆప్, తృణమూల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, వైసీపీ వంటి పార్టీలన్న మాట. అయితే వీటిలో ఒకటి రెండు పార్టీలు మినహా మిగిలినవన్నీ ఇండియా బ్లాక్‌లోనే ...13లో

90 స్థానాలు వస్తే...

ఇప్పుడు కాంగ్రెస్ 328 స్థానాలకు పోటీ చేస్తోంది. దాని ప్రధాన ప్రత్యర్థి బీజేపీయే. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమంటే మోడీ వదిలిన అశ్వాన్ని నిలువరించే బాధ్యత కాంగ్రెస్ పైనే ఉంది. కాంగ్రెస్ అదనంగా గెలుచుకునే ప్రతి సీటు బీజేపీ కోటను బలహీనపరుస్తుంది. అప్పుడు రేవంత్ చెప్పినట్లు కాంగ్రెస్‌కు 125 స్థానాలు కాదు...ప్రభుత్వ ఏర్పాటుకు 90 సీట్లు కలిస్తే సరిపోతాయి.

కాంగ్రెస్ బోనస్ బోగస్

- రైతులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం : మాజీ మంత్రి, ఎమ్మెల్యే టీ హరీశ్‌రావు విమర్శ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఎన్నికల హామీని తుంగలో తొక్కిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టీ హరీశ్‌రావు అన్నారు. వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చే విషయంలో పచ్చి అబద్ధం ఆడి, రైతులను మోసం చేశారని విమర్శించారు. కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనీ, అది కూడా వచ్చే సీజన్ నుంచి ఇస్తామని మంత్రులు ప్రకటించడాన్ని ఆయన తప్పుపట్టారు. రాష్ట్రంలో దాదాపు 90 శాతం దొడ్డు రకం వడ్లనే పండిస్తారనీ, పది శాతం పండే సన్న వడ్లకు మార్కెట్లో మంచి డిమాండు ఉంటుందని సోమవారంనాడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. సన్న వడ్లకు మద్దతు ధర కంటే... అధికంగా మార్కెట్లో ధర వస్తుందనీ, దొడ్డు రకం బియ్యానికే గిట్టుబాటు ధర రాదని తెలిపారు. దొడ్డు రకం వడ్లకే బోనస్ ఇవ్వాలనీ, అలా కాకుండా సన్న రకాలకే వచ్చే సీజన్ నుంచి బోనస్ ఇస్తామనడం రైతులను దగా చేయడం కాక ఇంకేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తేలిపోయిందని చెప్పారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి రావాలనే దురుద్దేశం తప్ప, రైతుల మేలు చేయాలనే ధ్యాస కాంగ్రెస్‌పార్టీకి లేదన్నారు. ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఏటా రూ. 12వేల ఆర్థిక సాయం హామీలు కూడా అమలు కాలేదని గుర్తుచేశారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ గురించి కూడా వాయిదాలు పెట్టడమే తప్ప నేటి వరకు అమలు చేసింది లేదన్నారు. కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తామనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలనీ, ఈ సీజన్ నుంచే అన్ని రకాల వడ్లకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించాలని కోరారు.

ఇంటర్ విద్యలో సమస్యలను పరిష్కరించండి

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి టీజీజేఎల్‌ఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ విద్యారంగంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం (టీజీజేఎల్‌ఏ-475) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశాన్నిఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇంటర్ వార్షిక పరీక్షల విధుల్లో పాల్గొన్న వారికి ఇంత వరకు రెమ్యూనరేషన్ చెల్లించలేదని తెలిపారు. దీనివల్ల వందలాది మంది అధ్యాపకులు, ఇతర సిబ్బంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పరీక్షలు ముగిసిన వెంటనే రెమ్యూనరేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్తగా మంజూరు చేసిన 15 ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులను మంజూరు చేయాలని కోరారు. క్రమబద్ధీకరణ కాకుండా మిగిలిపోయిన కాంట్రాక్టు అధ్యాపకులను వెంటనే క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటర్ విద్యలో బదిలీల్లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే బదిలీలు నిర్వహించాలని కోరారు. నూతన అధ్యాపకులకు రెక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్ కోరే సౌకర్యం కల్పించాలనీ, వారి సొంత



జోన్‌కు వెళ్లే అవకాశమివ్వాలని సూచించారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాష్ట్రంలోని ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల విధులు నిర్వహించిన అధ్యాపకులు, ఉద్యోగులకు రెమ్యూనరేషన్, పెండింగ్‌లో ఉన్న రెమ్యూనరేషన్‌ను వెంటనే చెల్లించాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా, సీవోఈ జయప్రదబాయిని సోమవారం హైదరాబాద్‌లో టీజీజేఎల్‌ఏ-475 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీజీజేఎల్‌ఏ రాష్ట్ర మహిళా కార్యదర్శి సంగీత, వర్కింగ్ ప్రెసిడెంట్ కెపి శోభన్ బాబు, ఉపాధ్యక్షులు మల్లేపల్లి పూర్ణచందర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుమ్మడి మల్లయ్య, నాయకులు పి సత్యనారాయణ, నరేండ్ల రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లాసెట్ దరఖాస్తు గడువు

23 వరకు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో లా కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే లాసెట్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఆలస్య రుసుం రూ.రెండు వేలతో ఈనెల 23 వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు లాసెట్ కన్వీనర్ బి విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఈనెల 25 వరకు దరఖాస్తుల్లో వివరాలను సవరణ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. వచ్చేనెల మూడో తేదీన లాసెట్ రాతపరీక్షలుంటాయి. ఉదయం తొమ్మిది నుంచి 10.30 గంటల వరకు లాసెట్ (మూడేండ్లు), మధ్యాహ్నం 12.30 నుంచి రెండు గంటల వరకు లాసెట్ (మూడేండ్లు) రెండు విడతల్లో నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం నాలుగు నుంచి 5.30 గంటల వరకు లాసెట్ (ఐదేండ్లు, పీజీలాసెట్) జరుగుతుంది. ఇతర వివరాలకు https://lawcet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.

PROCLAMATION REQUIRING ATTENDANCE OF DEFENDANT
(ORDER 5, rule 20 of the Code of Civil Procedure)
In the court of Sh. Raj Kumar
LD ASJ-05 THC, CENTRAL DISTRICT
Room No. 209, Tis Hazari Courts, Delhi
CR REV 103/2023
Ram Kumar Bhoria
Versus
State

To,
1. Laxman Kishore,
Proprietor of M/s Mahakal Enterprises
2. Smt Niru Kishore,
W/o Laxman, Authorised Signatory / Nominee of M/s Mahakal Enterprises
R/o 2-10-1572/10 Flat No 402, Chaitanyapuri, Karim Nagar, Telengana

WHEREAS you are intentionally evading service of summons it is hereby notified that if you shall not defend the case on **18-07-2024** at 10 am the day fixed for arguments. GIVEN under my hand and the seal of this court, this 24-04-2024.

Sd/
(Seal) LD ASJ-05 THC, CENTRAL DISTRICT Delhi

ALPHA GEO (INDIA) LIMITED
CIN: L74210TG1987PLC007580
Regd. Office: 802, Babukhan Estate, Basheerbagh, Hyderabad – 500001
Corporate Office: Plot No. 77 & 78,2nd Floor, Kamalapuri Colony, Phase III, Banjara Hills, Hyderabad -500073 Tel: 040-23550502/ 503
Email: info@alphageoindia.com | Website: www.alphageoindia.com

31 మార్చ్, 2024 ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం. (రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024	ముగిసిన త్రైమాసికం 31.12.2023	ముగిసిన త్రైమాసికం 31.03.2023	ముగిసిన సంవత్సరం 31.03.2024	ముగిసిన సంవత్సరం 31.03.2023
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	5188.93	3924.47	1411.75	9866.83	6594.97
2	కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల, మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	1426.74	474.75	(130.64)	1176.35	1786.18
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	706.16	474.75	(130.64)	455.77	1786.18
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	406.57	455.57	(102.86)	104.57	1299.16
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	391.85	457.72	(122.20)	138.83	1660.99
6	ఈక్విటీ వాటా మూలధనం (చెల్లించినది)	636.48	636.48	636.48	636.48	636.48
7	రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వ్‌ను మినహాయించి)			-	27243.87	27680.91
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు)					
	బేసిక్ :	6.24	6.22	(1.61)	0.60	20.43
	డైల్యూటెడ్ :	6.24	6.22	(1.61)	0.60	20.43

గమనిక : (1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్చేంజీలతో దాఖలుచేసిన 31 మార్చ్, 2024తో త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల వివరణాత్మక నివేదిక పై పేర్కొన్నవాటికి సారాంశం మరియు 31 మార్చ్, 2024తో త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజీల వెబ్‌సైట్స్: www.nseindia.com, www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.alphageoindia.com లో అందుబాటులో ఉన్నాయి. (2) 31 మార్చ్, 2024తో త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం దిగువ విధంగా కలదు.

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024	ముగిసిన త్రైమాసికం 31.12.2023	ముగిసిన త్రైమాసికం 31.03.2023	ముగిసిన సంవత్సరం 31.03.2024	ముగిసిన సంవత్సరం 31.03.2023
ఆపరేషన్ల నుంచి పూర్తి ఆదాయం	4204.83	2315.45	1411.75	7273.71	6594.97
కొనసాగుతున్న ఆపరేషన్ల నుంచి పన్ను కంటే ముందు లాభం	1396.00	392.81	(53.69)	1111.52	2025.36
కొనసాగుతున్న ఆపరేషన్ల నుంచి పన్ను తర్వాత లాభం	1103.12	440.63	(25.91)	834.03	1538.34
నిలిచిపోయిన ఆపరేషన్ల నుంచి లాభం /(నష్టం)	-	-	-	-	-
ఇతర సమగ్ర ఆదాయం (నికర పన్ను)	(22.92)	0.12	11.21	(19.99)	10.94
పూర్తి సమగ్ర ఆదాయం	1080.20	440.75	(14.70)	814.04	1549.28

31 మార్చ్, 2024తో త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల వివరణాత్మక నివేదిక స్టాక్ ఎక్స్చేంజీల వెబ్‌సైట్స్: www.nseindia.com, www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.alphageoindia.comలో అందుబాటులో ఉన్నాయి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 20-05-2024

For Alphageo (India) Limited
దినేష్ అల్ల
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడంఏమనగా,

దిగువ సంతకం చేసిన వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 కింద **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (CIN:L65922DL2005PLC136029)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యూరిటీస్ ఇంట్రెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం **HHLHYD00519745** లో తేదీ **19.04.2023** నాటికి నోటీసులో పేర్కొన్న రూ. **1,23,91,469.33 (ఒక కోటి ఇరవై మూడు లక్షల తొంభై ఒకటి వేల నాలుగు వందల అరవై తొమ్మిది రూపాయల ముప్పై మూడు పైసలు మాత్రమే)** అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన కొత్తూరు సత్యనారాయణ (**పవా హోల్డర్ అల్లాడి లక్ష్మణ్ చంద్ర అలియాస్ లక్ష్మణ్ చంద్ర అల్లాడి ద్వారా), అల్లాడి బిందుశ్రీ (పవా హోల్డర్ ద్వారా అల్లాడి లక్ష్మణ్ చంద్రచంద్ర అలియాస్) ఎడీ అలియాస్ అల్లాడి లక్ష్మణ్ చంద్ర** లను కోరుతూ తేదీ **21.04.2023** నాడు డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది.

ఋణగ్రహీత (లు) మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకం చేసిన వ్యక్తి సదరు కింద అతనికి అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనం** చేసుకున్నట్లు ఋణగ్రహీత (లు) మరియు సాధారణ ప్రజలకు దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. చట్టంలోని సెక్షన్ 13(4) **15.05.2024** నాటి భద్రతా ఆసక్తి (అమలు) రూల్స్, 2002లోని 8వ నిబంధనతో చదవబడింది.

ప్రత్యేకించి ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏదైనా లావాదేవీలు జరిపితే తేదీ **19.04.2023** నాటికి ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి రూ. **1,23,91,469.33 (ఒక కోటి ఇరవై మూడు లక్షల తొంభై ఒకటి వేల నాలుగు వందల అరవై తొమ్మిది రూపాయల ముప్పై మూడు పైసలు మాత్రమే)** మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులని రిడీమ్ చేసుకునేందుకు లభించే సమయానికి చట్టంలోని సెక్షన్ 13 కోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టి పెట్టవలసిందిగా రుణ గ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

ఫ్లాట్ నెం.009 పార్ట్ అండ్ పార్సెల్ మొత్తం. గ్రౌండ్ ఫ్లోర్‌లో, (జీహెచ్‌ఎంసి మునిసిపల్ నం. 2-91 / 3 / బిఎంఆర్ / జీ-9 మరియు పిటిఐ నం. 1119979288) మొత్తం సూపర్ బిల్ట్-అప్ ఏరియా 2257 చదరపు. అడుగులు (సాధారణ ప్రాంతాలతో సహా) 45 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న భూమి యొక్క విభజించబడని వాటాతో కలిపి. యార్డ్‌లు, 100 చదరపు అడుగుల విస్తీర్ణంలో 2 కార్ పార్కింగ్‌లు ఉన్నాయి. ఒక్కొక్కటి మొత్తం 200 చ.కి.లో అడుగులు. బిల్డింగ్ కాంప్లెక్స్‌లోని పాదాలను బజాజ్ మారుతీ హై ఎఫ్‌ఏ రెసిడెన్సీగా పిలుస్తారు, ఆస్తి సంఖ్యపై నిర్మించబడింది. 2-91/3 సర్వే నెం. 12 (భాగం) పూర్తిగా 7860 చదరపు అడుగులు. కొండాపూర్ గ్రామం, సెరిలింగంపల్లి మండలం మరియు మునిసిపాలిటీ, ఆర్ఆర్ జిల్లా, హైదరాబాద్ -500081, తెలంగాణలో ఉన్న యార్డులు మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి:-

తూర్పు : ఆకాశం మరియు ఫ్లాట్ నం. 010   పశ్చిమం : ఆకాశం మరియు ఫ్లాట్ నం. 008
ఉత్తరం : ఫ్లాట్ మరియు పాసేజ్ షెడ్యూల్ చేయడానికి ప్రవేశం దక్షిణం : స్కై టు వార్డుల ఫ్లాట్ నెం. 008

తేదీ : 15.05.2024
స్థలం : హైదరాబాద్

అధికృత అధికారి
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: "చోళ క్రెస్ట్", సి54 & సి55, సూపర్ బి-4, తిరువికా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీసు: నెం.3-8-418/1, రెండవ అంతస్తు, ప్లాట్ నెం.59, 60, 61 & 62, మన్సూరాబాద్, ఎల్.బి.నగర్, హైదరాబాద్-500068.

(రూల్ 8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారులు మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలమ్ (డి)లో పేర్కొనబడిన మొత్తాలను వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసిందిగా కాలమ్ (సి)లో పేర్కొన్న తేదీలపై కాలమ్ (బి) లో పేర్కొన్న పేర్లుగల రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీతలు మొత్తంను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 3తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ కాలమ్ (ఇ)లో పేర్కొన్న తేదీలలో సంబంధిత దిగువ కాలమ్‌లలో వివరించిన కంపెనీతో తాకట్టుపెట్టిన ఆస్తులను స్వాధీనంలోకి తీసుకున్నారు. ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, కింద పేర్కొన్న ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తులతో ఎవరైనా ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారికి వడ్డీ మరియు ఇతర చార్జీలతోసహా కాలమ్ (డి)లో పేర్కొన్న మొత్తాలను చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూరిటైజేషన్ చట్టంలోని 13(8) క్రింద, అమ్మకపు నోటీసుకు ముందు అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా పూర్తి బాకీపడిన మొత్తాలను చెల్లించుట ద్వారా సెక్యూర్డు అసెట్‌ను రుణగ్రహీతలు విమోచనం చేసుకోవచ్చును.

క్ర. సం. [A]	రుణగ్రహీత పేరు మరియు చిరునామా & రుణ ఖాతా నెంబరు [B]	డిమాండ్ నోటీసు తేది [C]	బాకీపడిన మొత్తం [D]	స్వాధీనత తేది [E]
1	రుణ ఖాతా నెం.: **HE01AUT00000016307** సమగ్ర అగ్రి బిజినెస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్(దరఖాస్తుదారు), 5-9-12/1/బి/4, ఎ-బ్లాక్, 4-సి, సామ్రాట్ కాంప్లెక్స్, సైఫాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500004. **అబ్బూ హౌసిక్ చిట్టజల్లు** (సహ-దరఖాస్తుదారు), 5-9-12/1/బి/4, ఎ-బ్లాక్, 4-సి, సామ్రాట్ కాంప్లెక్స్, సైఫాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500004. **సంధ్యా చిట్టజల్లు** (సహ-దరఖాస్తుదారు),5-9-12/1/బి/4, ఎ-బ్లాక్, 4-సి, సామ్రాట్ కాంప్లెక్స్, సైఫాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500004. **సాంబశివరావు చిట్టజల్లు** (సహ-దరఖాస్తుదారు), 5-9-12/1/బి/4, ఎ-బ్లాక్, 4-సి, సామ్రాట్ కాంప్లెక్స్, సైఫాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500004.	08-02-2024	08-02-2024 నాటికి రూ.44,24,158/- మరియు దానిపై వడ్డీ.	17-05-2024
	<u>స్థిరాస్తి యొక్క వివరణ:</u> జిహెచ్‌ఎంసి నెం.5-9-12/1/బి/4 కలిగియున్న రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.ఎ-4 మొత్తం, పిటిఐఎన్ నెం.1080520006, సామ్రాట్ కాంప్లెక్స్ యొక్క రెసిడెన్షియల్ బ్లాక్‌లోని నాల్గో అంతస్తు పైన, విస్తీర్ణం: 1122 చ.అడుగులతోపాటు 18 చ.గజాల అవిభాజ్య భూమిలోని వాటా, మున్సిపల్ నెంబర్లు:5-9-12 మరియు 5-9-12/1 కలిగియున్న పరిసరాలలో, సైఫాబాద్ వద్ద ఉన్నది, హైదరాబాద్, టి.ఎస్., మరియు సరిహద్దులు: **ఉత్తరం:** ఫ్లాట్ నెం.బి-4,**దక్షిణం:** ఇంటర్నల్ రోడ్ కింద, **తూర్పు:** ఫ్లాట్ నెం.డి-4, **పడమర:** ఇంటర్నల్ రోడ్ కింద.			

తేది: 21-05-2024
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గమేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) | CIN :L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హార్రింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 / Fax: +91 44 4564 4022

IDFC FIRST Bank

<u>సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన</u>

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గమేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ రుణాలను పొందియున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు వారి రుణాలకు సంబంధించి వారి ఆస్తులను తాకట్టు ద్వారా హామీగా చూపబడినవి. వారు సంబంధిత రుణ ఒప్పందాల నియమ& నిబంధనలు పాటించుటలో విఫలమైనందున మరియు క్రమం తప్పినందున, వారి రుణాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఎగా వర్గీకరించబడినవి. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గమేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కి వారిచే బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత స్పష్టంగా వివరించబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాలను తదుపరి వడ్డీతో వర్తించబడు మరియు దానిని వారి సదరు తేదిల నుండి వర్తించు ఒప్పంద రేటు ప్రకారం చెల్లించవలెను.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణం రకం	రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం	ఆస్తి చిరునామా
1	100361216	ఆస్తి పై రుణం	1. పంతులు కృష్ణ 2. పంతులు శారద	28.03.2024	INR 61,91,706.15/-	ప్లాట్ నెం.182 యొక్క మొత్తం మరియు భాగం, సర్వే నెం.40లో, విస్తీర్ణం: 300 చ.గజాలు లేదా 250 చ.మీటర్లు,. మేడిపల్లి గ్రామం మరియు మండలం వద్ద ఉన్నది, పీర్జాదిగూడ మున్సిపాలిటీ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-501504,. మరియు సరిహద్దులు: **తూర్పు: ప్లాట్ నెం. 183, పడమర: ప్లాట్ నెం. 181, ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం:ప్లాట్ నెం. 192.**

మిమ్మలను ఇందుమూలంగా కోరుతున్నది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 60 రోజుల్లోగా వారి సంబంధిత తేదీల నుండి దానిపై ఒప్పంద రేటుతో వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొదన వాటితో పై పట్టికలో చూపిన వివరాల ప్రకారం **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గమేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి బకాయి మొత్తాలను చెల్లించాలి, విఫలం చెందినచో క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గమేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** బకాయి మొత్తాలను రాబట్టుటకు ఇక్కడ పైన పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులపై, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద ప్రొసీడింగ్స్ ప్రారంభించెదరు. తదుపరి మీరు అమ్మకం/లీజు లేదా ఇతర రూపాల ద్వారాగానీ సదరు సెక్యూర్డ్ అసెట్స్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద నిషేధింపబడినారు.

సం/-
అధీకృత అధికారి,
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గమేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)

తేది: 21-05-2024
ప్రదేశం: తెలంగాణ

nfcl
Nagarjuna Fertilizers and Chemicals Limited
Nagarjuna Hills, Hyderabad - 500 082. Website: www.nfcl.in
CIN: L24129TG2006PLC076238

31 మార్చి, 2024తో ముగిసిన త్రైమాసికం/ వార్షికానికి సంబంధించి ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 31-03-2024	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 31-03-2023	స్టాండ్‌అలోన్ ముగిసిన వార్షికం 31-03-2024 (ఆడిట్‌చేసినవి)	స్టాండ్‌అలోన్ ముగిసిన వార్షికం 31-03-2023 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31-03-2024	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31-03-2023	కన్సాలిడేటెడ్ ముగిసిన వార్షికం 31-03-2024 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్ ముగిసిన వార్షికం 31-03-2023 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం (నికర)	1,16,964.61	87,911.35	4,78,731.80	5,70,564.28	1,16,964.61	87,911.35	4,78,731.80	5,70,564.45
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(20,081.48)	(79,078.31)	(1,29,763.00)	(1,13,714.07)	(20,081.48)	(79,079.49)	(1,29,773.42)	(1,13,718.22)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(20,081.48)	(79,078.31)	(1,29,763.00)	(1,13,714.07)	(20,081.48)	(79,079.49)	(1,29,773.42)	(1,13,718.22)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు తరువాత)	(19,942.08)	(57,306.24)	(1,28,388.87)	(90,009.04)	(19,942.07)	(57,307.42)	(1,28,399.30)	(90,013.19)
కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	(19,775.62)	(57,024.94)	(1,28,222.41)	(89,727.74)	(19,775.61)	(57,026.12)	(1,28,232.84)	(89,731.89)
ఈక్విటీ వాటా మూలధనం	5,980.65	5,980.65	5,980.65	5,980.65	5,980.65	5,980.65	5,980.65	5,980.65
రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)								
వాటా ఒక్కింటికి రాబడి (రూ.1/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు) – బేసిక్ మరియు డైల్యూటెడ్	(3.33)	(9.58)	(21.47)	(15.05)	(3.33)	(9.58)	(21.47)	(15.05)

గమనికలు: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీలతో దాఖలు చేయబడిన 31 మార్చి, 2024తో ముగిసిన త్రైమాసికం/ వార్షికానికి సంబంధించి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కుపై పై విధంగా చూపబడింది. సదరు ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు మరియు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్లు అనగా (www.bseindia.com మరియు www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.nfcl.comపై అందుబాటులో ఉంటాయి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 20 మే, 2024

సం/-
కె. రాహుల్ రాజు
మేనేజింగ్ డైరెక్టర్

Apollo Micro Systems Limited
apollo microsystems
(CIN: L72200TG1997PLC026556)
Registered office: Plot No. 128/A, Road No. 12, BEL Road, IDA Mallapur, Hyderabad - 500076, Telangana.
Telephone: +91 40 27167000 - 99; Facsimile: +91 40 2715 0820; E-mail: cs@apollo-micro.com; Website: www.apollo-micro.com

31 మార్చ్, 2024తో ముగిసి త్రైమాసికం & సంవత్సరానికి కన్సాలిడెటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

పూర్తి మొత్తాలు లక్షల్లో పేర్కొనపోతే తప్ప

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరానికి 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్‌ల నుండి పూర్తి రెవెన్యూ	13,543.72	9,134.33	10,684.58	37,163.42	29,752.60
మినహాయింపుగల ఐటంలు & పన్నుకు ముందు లాభం	1,816.53	1,437.33	1,274.64	4,409.43	3,217.96
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం	1,816.53	1,437.33	1,132.71	4,409.43	2,895.73
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం	1,293.10	996.38	721.12	3,110.69	1,873.75
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	1,318.79	996.38	719.61	3,136.38	1,872.23
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	2,823.59	2,823.59	2,076.39	2,823.59	2,076.39
ఇతర ఈక్విటీ				49,028.44	36,343.73
వాటా ఒక్కింటికి రాబడి	(Face Value ₹10/- each)	(Face Value ₹1/- each)	(Face Value ₹10/- each)	(Face Value ₹1/- each)	(Face Value ₹1/- each)
(ఎ) బేసిక్	0.52	0.42	3.47	1.24	9.02
(ఎ) డైల్యూటెడ్	0.48	0.39	2.35	1.16	6.11

కంపెనీ యొక్క ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ ఫలితాల యొక్క కీ నెంబర్లు దిగువ విధంగా కలవు:

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరానికి 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్‌ల నుండి పూర్తి రెవెన్యూ	13,659.10	9,204.24	10,730.66	37,426.80	29,880.54
మినహాయింపుగల ఐటంలు & పన్నుకు ముందు లాభం	1,845.76	1,456.44	1,322.02	4,489.94	3,266.25
పన్నుకు ముందు లాభం	1,845.76	1,456.44	1,180.09	4,489.94	2,944.02
పన్ను తరువాత లాభం	1,313.00	1,010.96	753.55	3,166.93	1,906.79
పూర్తి సమగ్ర ఆదాయం	1,338.69	1,010.96	752.04	3,192.62	1,905.28
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	2,823.59	2,823.59	2,076.39	2,823.59	2,076.39
ఇతర ఈక్విటీ				49,115.41	36,304.79
వాటా ఒక్కింటికి రాబడి	(Face Value ₹1/- each)	(Face Value ₹1/- each)	(Face Value ₹10/- each)	(Face Value ₹1/- each)	(Face Value ₹10/- each)
(ఎ) బేసిక్	0.53	0.42	3.63	1.27	9.18
(ఎ) డైల్యూటెడ్	0.49	0.39	2.46	1.19	6.22

గమనిక:
1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 (సవరించినట్లు) యొక్క రెగ్యులేషన్ 33 నియమాలు & అందులోని సంబంధిత రూల్స్ మరియు సెబీ సర్క్యులర్ తేది.5 జూలై, 2016 తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ ('ఇఎన్‌డి ఏఎస్')ను అనుసరించి ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీలతో దాఖలుచేసిన 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం.31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల (స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్) యొక్క పూర్తి వివరాలు కంపెనీ వెబ్‌సైట్ అనగా ఇన్వెస్టర్ ఇన్ఫర్మేషన్ సెక్షన్ క్రింద www.apollo-micro.com పై మరియు స్టాక్ ఎక్స్చేంజీల వెబ్‌సైట్స్ అనగా www.bseindia.com మరియు www.nseindia.com పై అందుబాటులో ఉన్నాయి.

For and on behalf of the Board of Directors of Apollo Micro Systems Limited
సం/-
కరుణాకర్ రెడ్డి బద్దం
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00790139

ప్రదేశం : హైదరాబాద్
తేది: 20 మే, 2024

BHAGYANAGAR PROPERTIES LIMITED
CIN: L70102TG2006PLC050010
Registered Office: Sy.no.221 - 224 Part, Vattinagulapally, Rajendranagar Mandal, Rangareddi, Hyderabad, Telangana, India, 500032.
Tel: 040 - 27845119, E-mail: cs@surana.com
Website: www.bhagyanagarproperties.com

<u>అసాధారణ సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ ప్రకటన</u>

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ("ఎంసిఏ") ద్వారా జారీచేసిన ఈ విషయంలో (ఉమ్మడిగా "ఎంసిఏ సర్క్యులర్లు"గా పేర్కొనబడును) జారీచేసిన ఎంసిఏ సర్క్యులర్ నంబర్ 14/2020 తేదీ.ఏప్రిల్ 8, 2020, 17/2020 తేదీ.ఏప్రిల్ 13, 2020, 22/2020 తేదీ జూన్ 15, 2020, 33/2020 తేదీ. సెప్టెంబర్ 28, 2020, 39/2020 తేదీ డిసెంబర్ 31, 2020, 10/2021 తేదీ జూన్ 23, 2021, 20/2021 తేదీ. డిసెంబర్ 8, 2021, 3/2022 తేదీ.మే 05, 2022, 11/2022 తేదీ.డిసెంబర్ 28/22, 32, తేదీ.డిసెంబర్ 28, 2020, 205 2023 మరియు అన్ని ఇతర సర్క్యులర్‌లు, స్పష్టీకరణలతో చదవగల కంపెనీల చట్టం, 2013 (దిచట్టం) మరియు అందులోని రూల్స్‌ను అనుసరించి ఇజిఎం నిర్వహణ నోటీసులోని పేర్కొన్న వ్యాపార నిర్వహణకు సంబంధించి వీడియో కాన్ఫరెన్సింగ్ ("వీసి")/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ ("ఓఏవిఎం") ద్వారా భాగ్యనగర్ ప్రాపర్టీస్ లిమిటెడ్ యొక్క అసాధారణ సర్వసభ్య సమావేశం (ఇజిఎం) శుక్రవారం, 14 జూన్, 2024న ఉ.11.00గం.లకు (ఐఎస్టీకి) నిర్వహించబడును.

పైన పేర్కొన్న సర్క్యులర్‌లకు అనుగుణంగా కంపెనీతో మే 10, 2024 నాటికి కంపెనీతో నమోదుచేసిన చిరునామాలుగల పేర్ హెూల్డర్లందరికీ కంపెనీ/డిపాజిటరీ పార్టిసిపేట్‌తో మరియు ఫిజికల్ మోడ్‌లో మెయిల్ ఐడిలు రిజిస్టర్ చేయబడిన సభ్యులకు ఇజిఎం యొక్క నోటీసు 'మే 20, 2024న ఎలక్ట్రానిక్ మోడ్‌లో పంపబడింది. నోటీసు కాపీని కంపెనీ వెబ్‌సైట్: www. bhagyanagar properties.com నుండి మరియు కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("కెఫిన్") వెబ్‌సైట్: https:// evoting.kfintech.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

సమయానుసారంగా సవరించిన కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108ను అనుసరించి కెఫిన్ అందించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ (ఇ-ఓటింగ్) ఉపయోగించి ఇజిఎం యొక్క నోటీసులో నిర్దేశించిన తీర్మానంపై సభ్యులకు ఓటు వేయడానికి సౌకర్యం కల్పించబడింది, 7 జూన్, 2014 (కటాఫ్ తేది) నాటికి వారు నిర్వహించిన ఈక్విటీ వాటాల నిష్పత్తిలో సభ్యుల ఓటింగ్ హక్కులు ఉంటాయి.

రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి సోమవారం, 10 జూన్, 2024న ఉ.09.00గం.లు (ఐఎస్టీకి) ప్రారంభమై గురువారం, 13 జూన్, 2024న సా.5.00గం.లు (ఐఎస్టీకి) ముగియును. ఈ కాలవ్యవధిలో సభ్యులు ఎలక్ట్రానికల్లీ వారి ఓటును వేయవచ్చును. రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ ఆ తర్వాత కెఫిన్ ద్వారా నిలిపివేయబడుతుంది. వీసీ/ఓఏవిఎం సౌకర్యం ద్వారా ఇజిఎంలో హాజరై, రిమోట్ ఈ-ఓటింగ్ ద్వారా తీర్మానాలపై ఓట్లు వేయని సభ్యులు ఇజిఎం సమయంలో రిమోట్ ఈ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఓటు వేయడానికి అర్హులు.

ఇజిఎంకు ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్‌చేవారి ఓటును వినియోగించిన సభ్యులు వీసీ/ఓఏవిఎం ద్వారా కూడా ఇజిఎంలో పాల్గొనవచ్చును/ హాజరుకావచ్చును కానీ మళ్లీ ఓటును వినియోగించు అనుమతి ఉండదు.

కంపెనీ వాటాలను కొనుగోలు చేసిన మరియు కంపెనీచే ఎలక్ట్రానికల్లీ లేదా ఫిజికల్లీ పంపబడిన నోటీసు తరువాత కంపెనీ యొక్క సభ్యుడిగా మారినా మరియు కటాఫ్ తేదీనాటికి వాటాలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి einward.ris@kfintech.com కు అభ్యర్థన పంపించుట ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. అయితే, రిమోట్ ఇ-ఓటింగ్ కోసం కెఫిన్‌తో ఇదివరకు నమోదుచేసిన అతను/ఆమె అప్పుడు అతను/ఆమె వారి ఓటును వినియోగించుటకు వారి ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించుకోవచ్చును.

ఏదేని ప్రశ్నలు/ సాధకబాధకల విషయంలో, https://evoting.kfintech.com యొక్క డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద లభించు ఇ-ఓటింగ్ యూజర్ మ్యానువల్ మరియు సభ్యుల కొరకు తరచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్‌ఏక్యూ)లను రిఫర్ చేసుకోవచ్చు లేదా 1800 309 4001 (టోల్ ఫ్రీ)పై కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ కాల్ చేయండి లేదా సంప్రదించండి: సర్వే నెం. 221-224 పార్ట్, వట్టినాగులపల్లి, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500032, ఫోన్: 040-27845119, ఈ-మెయిల్: cs@surana.com.

ఇజిఎం నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.bhagyanagarproperties.com, KFin https://evoting.kfintech.com లో అందుబాటులో ఉంది.

For BHAGYANAGAR PROPERTIES LIMITED
సం/-
నరేందర్ సురానా
డైరెక్టర్
DIN: 00075086

తేది: 20-05-2024
ప్రదేశం: హైదరాబాద్

PUBLIC NOTICE

1. My client Dr. Abid Ali Khan is a Partner of M/s. Green Acres Resorts Partnership Firm, which is registered with the Registrar of Firms, Telangana. The said firm owns the certain properties across various districts in the state of Telangana (details of the said properties are fully described at point no. 5 of this notice).
2. As some disputes arose amongst the Partners of the said firm, i.e., Late Dr. Mazharuddin Ali Khan, Dr. Abid Ali Khan and Ms. Afia Rasheed Khan, the same were referred to Arbitration by the Hon'ble High Court of Telangana in vide its order dated 10-02-2023 in Arbitration Application No. 234 of 2022 and Arbitration Application No.8 of 2023 and appointed Justice V.K. Tahilramani (Former Chief Justice of Madras High Court) as the Sole Arbitrator.
3. Later, the Hon'ble High Court vide its common order in I.A. 1 of 2024 in Arbitration Application No. 234 of 2022 and I.A. 1 of 2024 in Arbitration Application No. 8 of 2023 dated 03-05-2024, substituted the Sole Arbitrator, Justice V.K. Tahilramani with Justice Ravi Shankar Jha (Former Chief Justice of Punjab and Haryana High Court) to adjudicate the disputes between the Partners of M/s. Green Acres Resorts Partnership Firm.
4. Further, there are various other legal proceedings pending between the Partners of the said firm w.r.t. its properties before several courts in the state of Telangana viz., City Civil Court, Hyderabad and the District Courts, Ranga Reddy.
5. The general public at large is hereby cautioned about the aforementioned disputes and pending litigation, and alerted not transact or enter into any agreement or MOU with Ms. Afia Rasheed Khan or any person claiming to represent her during the pendency of the above litigation/ arbitration proceedings in relation to the properties mentioned below:
   a) Land adm. Ac 16.38 Gts in Sy. No. 386/387, Manchirevula Village, Gandipet Mandal, Ranga Reddy District, Telangana which includes:
   i Ac. 3.04 Gts in Sy. No. 387/AA, Manchirevula Village, Rajendranagar Mandal, Ranga Reddy District.
   ii Ac. 3.13 Gts in Sy. No. 387/A, Manchirevula Village, Rajendranagar Mandal, Ranga Reddy District.
   iii Ac. 4.03 Gts in Sy. No. 386/A, Manchirevula Village, Rajendranagar Mandal, Ranga Reddy District.
   iv Ac. 1.02 Gts in Sy. No. 386/A, Manchirevula Village, Rajendranagar Mandal, Ranga Reddy District.
   v Ac. 0.15.50 Gts in Sy. No. 386/AA, Manchirevula Village, Rajendranagar Mandal, Ranga Reddy District.
   vi Ac. 0.03.50 Gts in Sy. No. 386/AA, Manchirevula Village, Rajendranagar Mandal, Ranga Reddy District.
   vii Ac. 1.27 Gts in Sy. No. 387/Part, Manchirevula Village, Rajendranagar Mandal, Ranga Reddy District.
   viii Ac. 2.32 Gts in Sy. No. 386/AA, Manchirevula Village, Rajendranagar Mandal, Ranga Reddy District.
   ix Ac. 0.18.5 Gts in Sy. No. 387/Part, Manchirevula Village, Rajendranagar Mandal, Ranga Reddy District.
   b) Land adm. Ac 49.06 Gts in Sy. No. 313, 314, 315, 318, 322, 323, 324, 325, 331/2, Damargidda Village, Chevella Mandal, Ranga Reddy, Telangana which includes:
   i Ac. 5.05 Gts in Sy. No. 315/Part, 322/P, 325/ Part 387/AA, Damargidda Village, Damargidda Gram Panchayat, Chevella Mandal, Ranga Reddy District.
   ii Ac. 20.35 Gts in Sy. No. 315/Part and 318/Part, Damargidda Village, Damargidda Gram Panchayat, Chevella Mandal, Ranga Reddy District.
   iii Ac. 4.13 Gts in Sy. No. 313/Part and 314/Part, Damargidda Village, Damargidda Gram Panchayat, Chevella Mandal, Ranga Reddy District.
   iv Ac. 17.16 Gts in Sy. No. 313/Part, 314/P, 314/P, 322, 323/P, 323/P, 324, 325, Damargidda Village, Damargidda Gram Panchayat, Chevella Mandal, Ranga Reddy District.
   v Ac. 0.21 Gts in Sy. No. 315/Part, Damargidda Village, Damargidda Gram Panchayat, Chevella Mandal, Ranga Reddy District.
   iv Ac. 0.36 Gts in Sy. No. 331/2, Damargidda Village, Damargidda Gram Panchayat, Chevella Mandal, Ranga Reddy District.
6. In case if any person enters into an agreement or an MOU either with Ms. Afia Rasheed Khan or any person claiming to represent her, my client shall not be liable for any legal consequences thereto in any manner whatsoever in relation to the said transactions and he/ she shall be doing at their own risk and peril.

M.Naga Deepak, Nishitha Banda, Advocates
Flat D, 1st Floor, 8-2-854, Uma Enclave, Road No. 9, Banjara Hills, Hyderabad-34. **Phone : 9985768788**



వారి ఓట్లే కీలకం

ప్రభావం చూపేదీ ఆ మూడు వర్గాలే

లోక్‌సభ ఎన్నికల ఘట్టం దాదాపుగా చివరి దశకు చేరుకుంటోంది. ఇప్పటికే ఐదు విడతలుగా ఎన్నికలు జరగ్గా మరో రెండు దశల పోలింగ్ మాత్రమే మిగిలి ఉంది. ఇప్పుడు అందరి మనసులోనూ ఒకే ఒక ప్రశ్న తలెత్తుతోంది. ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వస్తారా? లేదా? అనేదే ఇప్పుడు ఓటర్ల ముందున్న ప్రధాన ప్రశ్న. అయితే ఈ ఎన్నికల ఫలితాలపై మూడు వర్గాలు ప్రభావం చూపబోతున్నాయి. మహిళలు, యువత, షెడ్యూల్డ్ కులాల ఓటర్లే విజేతలను నిర్ణయించబోతున్నారు.

న్యూఢిల్లీ : స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారిగా 2019 ఎన్నికల్లో పురుషుల కంటే మహిళలే అధిక సంఖ్యలో ఓటేశారు. రాజీవ్‌గాంధీ నేతృత్వం లోని కాంగ్రెస్ పార్టీ, జయలలిత నాయకత్వంలోని అన్నా డీఎంకే, నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్, నితీష్ కుమార్ సారథ్యంలోని ఐక్య జనతాదళ్ పార్టీలు గతంలో మహిళల ఓట్లను ఆకర్షించడంలో విజయం సాధించాయి. ఇప్పుడు కూడా మహిళల ఓటింగ్ ప్రాధాన్యతలే కీలకం కాబోతున్నాయి.

పెరిగిన మహిళల ఓటింగ్

అనేక రాష్ట్రాల్లో పురుషులతో పోలిస్తే మహిళలే ఎక్కువ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారు. ఉదాహరణకు కర్నాటకలో 14 లోక్‌సభ స్థానాలకు జరిగిన రెండో దశ పోలింగ్‌లో ఐదు స్థానాల్లో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఓట్లు వేశారు. ఉచిత బస్సు ప్రయాణం, ఆదాయ మద్దతు సహా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాల కారణంగా వారంతా ఆ పార్టీకి మద్దతు ఇచ్చారని పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

బీహార్ విషయానికి వస్తే తొలి దశ పోలింగ్‌లో పురుషుల కంటే 6.21 శాతం మంది మహిళలు ఎక్కువగా ఓటేశారు. మూడో దశలో అది 11.6 శాతానికి పెరిగింది. నాలుగో దశలో పురుషులతో పోలిస్తే 8 శాతం మంది మహిళలు అధికంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. గతంలో హిందీ రాష్ట్రాల్లో మహిళలు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనడం బీజేపీకి లాభించింది. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే మహిళల ఓట్లు దేశవ్యాప్తంగా ఒకే పార్టీకి గంపగుత్తగా పడడం లేదు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా వారు స్పందిస్తుంటారు.

నిరుద్యోగంతో యువతలో కలవరం


ఫలితాలపై ప్రభావం చూసే మరో వర్గం యువత. నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించే పరీక్షలకు సంబంధించిన పేపర్లు లీక్ కావడం వంటి అంశాలు ప్రధానంగా యువతలో ఆగ్రహం నింపుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ బీజేపీ కార్యకర్త తన సోదరుడిని ఉద్యోగాన్వేషణ కోసం ఢిల్లీకి పంపారు. 'ఇక్కడి ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేయడం లేదు. ఒక పరీక్ష రాసేందుకు నా సోదరుడు కొద్ది నెలల క్రితం ఇక్కడికి వచ్చాడు. పేపర్ లీక్ కావడంతో పరీక్ష రద్దయింది. ఇప్పుడు మేము ఏం చేయాలి?' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తూర్పు యూపీలో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కొంత మెరుగైనప్పటికీ వాటిని చూస్తూ ఉంటే కడుపు నిండదని, యువతకు ఉద్యోగాలు అవసరమని చెప్పారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. నిరుద్యోగ సమస్య యువతను కలవరపెడుతున్నప్పటికీ ఫలితాలపై అది ఏ మేరకు ప్రభావం చూపుతుందో చూడాల్సి ఉంది.

రిజర్వేషన్లపై రాజకీయ వేడి

రిజర్వేషన్ల అంశంపై ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. 'భారీ మార్పులు' చేయాలంటే ఎన్డీఏకు పూర్తి మెజారిటీ అవసరమని అనంత్ కుమార్ హెగ్డే, జ్యోతి మీర్ధా సహా పలువురు బీజేపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు వివిధ వర్గాల ప్రజల్లో ఆగ్రహావేశాలు కలిగిస్తున్నాయి. ఎస్సీల రిజర్వేషన్లకు సంబం ధించి రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ భావిస్తోందని, అందుకే '400 ప్లస్' అనే పల్లవి ఎత్తుకున్న దని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. అన్ని వైపుల నుండి వ్యతిరేకత రావడంతో బీజేపీ మాట మార్చింది. రాజ్యాంగాన్ని మార్చే ఉద్దేశమే లేదని పదేపదే చెబుతోంది. ఏదేమైనా రిజర్వేషన్ల అంశం ఫలితాలపై ప్రభావం చూపుతుందా లేదా అనేది చూడాల్సి ఉంది.ఉత్తరప్రదేశ్‌లో బీఎస్పీ బలహీన పడడం ఎస్సీలను కలవరపెడుతోంది. దళితులు ముఖ్యంగా జాతవ్ వర్గానికి చెందిన వారి పార్టీగా బీఎస్పీకి పేరుంది. తొలుత తన వారసుడుగా ప్రకటించిన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను మాయావతి ఎందుకు తొలగించారో బీఎస్పీ వివరణ ఇవ్వలేకపోతోంది. బీజేపీ అభ్యర్థులకు పోటీగా బీఎస్పీ బలహీనులను నిలుపుతోంది. ఇది బీజేపీకి మేలు చేకూర్చ డానికేనని ఎస్సీలు మండిపడుతున్నారు. మాయావతి వైఖరితో విసిగిపోయిన జాతవ్ వర్గం వారి ఓట్లు బీజేపీ, ఇండియా బ్లాక్ మధ్య చీలిపోయాయి.

యూపీలో బీజేపీ దొంగ ఓట్లు

ఎనిమిది ఓట్లేసిన వ్యక్తి అరెస్ట్



లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని ఫరూఖాబాద్ లోక్‌సభ స్థానంలో బీజేపీ కార్యకర్త కుమారుడు ఏకంగా ఎనిమిది సార్లు ఈవీఎం బటన్ నొక్కాడు. అదేదో ఘనకార్యం అయినట్లు దానిని వీడియో తీసి అందరికీ పంపాడు. అది వైరల్ కావడంతో పోలీసులు అతనిని ఆదివారం అరెస్ట్ చేసి కటకటాల వెనక్కి నెట్టారు. ఖిరియా పమారన్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త అనిల్ సింగ్ కుమారుడు రాజన్ సింగ్ పలుమార్లు ఓటు వేసినట్లు వీడియోలో కన్పించిందని, అతనిని పోలీసులు అరెస్ట్ చేశారని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నవదీప్ రిన్వా తెలిపారు. ఐపీసీలోని 171 ఎఫ్, 419, ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 128, 132, 136 సెక్షన్ల కింద రాజన్ సింగ్‌పై కేసు నమోదు చేశారు. దొంగ ఓట్ల వీడియోను సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ షేర్ చేశారు.

ఫరూఖాబాద్‌లో ఈ నెల 13న పోలింగ్ జరిగింది. పోలింగ్ సిబ్బంది అందరినీ సస్పెండ్ చేయాలని, వారిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశామని ఎన్నికల అధికారి నవదీప్ తెలిపారు. ఆ పోలింగ్ కేంద్రంలో రీపోలింగ్‌కు సిఫార్సు చేశామని కూడా చెప్పారు. అయితే తన కుమారుడు దివ్యాంగుల తరఫున ఓటు వేశాడని, ఆ భాగాలను ఎడిట్ చేశారని అనిల్ సింగ్ ఆక్రోశం వెళ్లగక్కాడు. కాగా అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చి ప్రజాస్వామ్యాన్ని లూటీ చేయాలని బీజేపీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే అక్రమాలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



బీజేపీ అభ్యర్థి కంగనాకు షాక్

హిమాచల్‌ప్రదేశ్ : హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కంగనా రనౌత్‌కు షాక్ తగిలింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా లాహౌల్ స్పితి జిల్లాలోని కాజాకు వెళ్లిన ఆమె వాహనాన్ని సోమవారం అక్కడి ప్రత్యర్థి పార్టీల కార్యకర్తలు అడ్డుకున్నారు. నల్ల జెండాలు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఆమె వెంట హిమాచల్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నేత జైరామ్ ఠాకూర్ కూడా ఉన్నారు.

కంగనా వాహన శ్రేణికి అడ్డువచ్చిన వారిని పోలీసులు అడ్డు తప్పించారు. అనంతరం కంగనా, జైరామ్ ఠాకూర్ సభా స్థలికి వెళ్లి ఆ సభలో ప్రసంగించారు. కాగా కంగనా రనౌత్ బరిలో ఉన్న మండి లోక్‌సభ స్థానానికి ఏడో దశ ఎన్నికల్లో భాగంగా జూన్ 1న పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఏడు దశల్లో పోలైన ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు.

భారత్ అత్యంత పేద దేశం

నిరుద్యోగం ఎక్కువ

- ఉద్యోగాలు కల్పిస్తేనే అభివృద్ధి
- ఓటర్లు పరిపక్వత కలిగిన వారు
- ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్



న్యూఢిల్లీ : భారత్ ఇప్పటికీ అత్యంత పేద దేశమేనని రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. జీ20 దేశాల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థ అయినప్పటికీ పేద దేశమేనని పేర్కొన్నారు. సిఎన్ఎన్ ఇంటర్వ్యూలో 'ఆన్ జీపిఎస్ : ఇండియాస్ ఎంప్లాయిమెంట్ క్రైసిస్' అనే అంశంపై రాజన్ మాట్లాడుతూ.. భారత్‌లోని నిరుద్యోగ సమస్యపై విమర్శలు గుప్పించారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) రిపోర్ట్ ప్రకారం.. 2024 ఏప్రిల్ నాటికి భారత్‌లో 8.1 శాతం నిరుద్యోగం ఉందన్నారు. భారతదేశంలోని శ్రామిక జనాభాలో కేవలం 37.6 శాతం మంది మాత్రమే ఉపాధి పొందుతున్నారని వివరించారు. పెద్ద సంఖ్యలో యువత శ్రామికశక్తిలోకి వస్తేనే మేలు జరుగుతుందన్నారు. యువకులకు కావలసిన ఉపాధి కల్పించగలిగితేనే.. దేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

"ఇక్కడ అధిక జనాభా ఉండటం వల్ల మొత్తం జీడీపీ పరంగా ఇతర దేశాలను అధిగమిస్తుంది. ఈ క్రమంలో ఇప్పటికే బ్రిటన్‌ను ఇండియా అధిగమించింది. త్వరలోనే భారత ఆర్థిక వ్యవస్థ జపాన్, జర్మనీలను అధిగమించి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. ఇక్కడ అసలు విషయం ఏమిటంటే.. భారతదేశం వృద్ధాప్యం కాకముందే భారతీయులు ధనవంతులు కాగలరా..? అన్నదే ప్రశ్న." అని రాజన్ అన్నారు.

ప్రస్తుతం భారత జనాభాకు వయసు పెరుగుతుందని రాజన్ పేర్కొన్నారు. 2047-2050 నాటికి భారతీయ జనాభా వృద్ధాప్యంలోకి ప్రవేశించనుందన్నారు. అప్పటికి మనం ధనవంతులం కాబోతున్నామా అన్నదే అసలు ప్రశ్న అని రాజన్ అన్నారు. భారతదేశానికి తగినంత ఉద్యోగాలను సృష్టించడం, వారికి ఉపాధి కల్పించేలా నైపుణ్యాన్ని పెంచడం, కార్మిక శక్తిలో మహిళా భాగస్వామ్యాన్ని మెరుగుపరచడం తక్షణ సవాల్‌గా రాజన్ పేర్కొన్నారు.

కాగా.. భారత్ ప్రస్తుతం కొనసాగుతున్న 6-6.5 శాతం వృద్ధితో దానిని సాధించటం కుదరదని రాజన్ అన్నారు. మోడీ ప్రభుత్వానికి ఎంత క్రెడిట్ దక్కుతుందనే ప్రశ్నపై రాజన్ సమాధానం ఇస్తూ.. రోడ్లు, రైల్వేలు నిర్మాణాలు, మౌలిక వసతులు బాగున్నప్పటికీ.. ముఖ్యంగా చర్చలు, చర్చల కోసం స్వేచ్ఛా వాతావరణం అవసరమని సూచించారు. అలాగే దేశంలో ఉన్న నిరుద్యోగ సమస్యను ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

2024 ఆర్థిక సర్వేలో నిరుద్యోగ పదాన్ని ప్రభుత్వం ప్రస్తావించలేదని రాజన్ అన్నారు. జాతీయవాదం, మైనారిటీలపై స్పందించిన రాజన్ ఏ దేశమూ తన జనాభాలో అధిక భాగాన్ని ద్వితీయ శ్రేణీ పౌరులుగా పరిగణించడం ద్వారా విజయం సాధించలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశం అనుభవిస్తున్న సమానత్వ వాతావరణాన్ని ఎవరూ రద్దు చేయలేరని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వాలు తీసుకుంటున్న కొన్ని చర్యలు ముస్లింలతో పాటు ఇతర మైనారిటీలకు చాలా బలమైన ప్రతికూల సంకేతాలను పంపుతున్నాయని అన్నారు. టాప్ 100లో భారతదేశానికి చెందిన ఒక్క విశ్వవిద్యాలయం కూడా లేదని రాజన్ ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం ఎప్పుడూ ఆశ్చర్యపరిచే మార్గాన్ని కలిగి ఉందని, "భారత ఓటర్ల పరిపక్వతను చూసి మనం మళ్లీ మళ్లీ ఆశ్చర్యపోతాం" అని రాజన్ అన్నారు.

మహారాష్ట్ర సీఎం షిండేకు పరీక్ష

కుమారుడి కోసం కళ్యాణ్‌లో ప్రతిష్ట పోరు



ముంబయి : శ్రీకాంత్ షిండే గత రెండు ఎన్నికలలో మహారాష్ట్రలోని కళ్యాణ్ లోక్‌సభ సీటును సునాయాసంగా గెలుపొందారు. అయితే పార్టీలో చీలిక తరువాత ఆయన తండ్రి, సీఎం ఏక్‌నాథ్ షిండే ఇప్పుడు శివసేన రెండో వర్గానికి నాయకత్వం వహిస్తున్నందున ఈసారి వాటాలు ఎక్కువగా ఉన్నాయి. నియోజకవర్గం, థానే జిల్లాలో భాగం. ముంబైకి దగ్గరగా, జనసాంద్రత కలిగిన పట్టణ ప్రాంతాలు, పారిశ్రామిక ప్రాంతాలు ఉన్నాయి. ఇక్కడ సోమవారం జరిగిన ఎన్నికలలో నువ్వా నేనా అన్నట్టూ పోటీ నెలకొంది. ఇప్పుడు తన తండ్రి, మహారాష్ట్ర సీఎంగా ఉండడంతో కళ్యాణ్ నియోజకవర్గంపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది.

శివసేన చీలిక దెబ్బతీస్తుందా..!

శ్రీకాంత్ షిండే 2014లో రాజకీయాల్లోకి ప్రవేశించి, అప్పటి అవిభక్త శివసేన అభ్యర్థిగా పోటీ చేసి 2,50,749 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఆయన మార్జిన్‌ను 3,44,343 ఓట్లకు పెంచుకున్నారు. కానీ అప్పటి నుంచి రాజకీయ దృశ్యం ఒక్కసారిగా మారిపోయింది, అతని తండ్రి పార్టీ చీఫ్ ఉద్ధవ్ థాకరేపై తిరుగుబాటు చేసి జూన్ 2022లో ముఖ్యమంత్రి కావడానికి బీజేపీతో చేతులు కలిపారు. మహారాష్ట్రలో మరిన్ని స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉందని బీజేపీ పసిగట్టడంతో ఈసారి శ్రీకాంత్ షిండే అభ్యర్థిత్వాన్ని అనిశ్చితి చుట్టుముట్టింది. దాని నాయకుడు, రాష్ట్ర మంత్రి, డోంబివిలి నుంచి ఎమ్మెల్యే అయిన రవీంద్ర చవాన్ కళ్యాణ్ నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపారు. కళ్యాణ్‌లోని ఆరు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో, డోంబివిలీతో సహా మూడు బీజేపీకి, ఒక్కొక్కటి షిండే నేతత్వంలోని శివసేన, మహారాష్ట్ర నవనిర్మాణ సేన, ఎన్‌సిపి (శరద్‌చంద్ర పవార్)తో ఉన్నాయి. ఈ ప్రాంతంలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నందున, కళ్యాణ్ లోక్‌సభ స్థానం కోసం బీజేపీ తన వాదనను ముందుకు తెచ్చింది, అయితే ఏక్‌నాథ్ షిండే తన పార్టీ దానిని వదులుకోదని గట్టిగా చెప్పారు. ఉద్ధవ్ ఠాక్రే నేతత్వంలోని ప్రత్యర్థి శివసేన (యూబీటీ) శ్రీకాంత్ షిండేపై మాజీ కార్పొరేటర్ వైశాలి దారేకర్-రాణేను రంగంలోకి దించింది.

రెండు కూటముల మధ్య రగడ

"ప్రజలను సరైన దిశలో నావిగేట్ చేయడానికి ఎగువన బలమైన ప్రభుత్వం అవసరం. చివరికి పరిస్థితులు మెరుగుపడతాయి" అని ఆయన అన్నారు. ఫిబ్రవరిలో, కళ్యాణ్ ఈస్ట్ నుంచి బీజేపీ ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్, ఏక్నాథ్ షిండే నేతత్వంలోని శివసేన స్థానిక నాయకుడిపై పోలీసు స్టేషన్‌లో కాల్పులు జరిపారు, ఈ ప్రాంతంలోని రెండు కూటమి భాగస్వాముల మధ్య ఉద్రిక్తతలను తెరపైకి తెచ్చారు. రెండు పార్టీల స్థానిక నేతల మధ్య పోటీ షిండేకు ఆందోళన కలిగిస్తుంది. నియోజకవర్గ జనాభా వైవిధ్యం. డోంబివిలిలో గణనీయమైన సంఖ్యలో మహారాష్ట్రీయులు, దక్షిణ భారతీయులు ఉన్నారు. ఉల్హాస్‌నగర్ ప్రధానంగా సింధీ ప్రాంతం, కళ్యాణ్ నగరం, కళ్యాణ్ గ్రామీణ అసెంబ్లీ స్థానాలు గుజరాతీ , మరాఠీ మాట్లాడే జనాభాను కలిగి ఉన్నాయి. అంబర్‌నాథ్‌లో సింధీలు, గుజరాతీలు, మహారాష్ట్రీయుల మిశ్రమం ఉంది. ఎన్‌సీపీ (ఎస్పీ) ప్రాతినిధ్యం వహిస్తున్న ముంబ్రా-కాల్వా అసెంబ్లీ స్థానంలో ముస్లింలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ప్రస్తుత పాలనపై ప్రజలు విసిగిపోయారని వైశాలి దరేకర్-రాణే పేర్కొన్నారు. "మొట్టమొదట, పెరుగుతున్న జీవన వ్యయం, కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వ ప్రవర్తన గురించి వారు ఆందోళన చెందుతున్నారు. విపరీతమైన అధికార దుర్వినియోగం, కళంకితులను తమ పార్టీలోకి చేర్చుకోవడం, వారి కోరిక మేరకు చట్టాన్ని వక్రీకరించడం ప్రజలకు ఆమోదయోగ్యం కాదు" అని ఆమె చెప్పింది. "మరో అంశం నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు, పట్టణ ప్రణాళిక లేకపోవడం. అధిక జనాభా పెరిగినప్పటికీ, ప్రధాన పట్టణ ప్రాంతాలకు హామీ ఇవ్వబడిన తాగునీటి సరఫరా లేదు. ప్రతి పట్టణ ప్రాంతానికి కొన్ని గంటలపాటు మాత్రమే తాగునీరు అందుతుంది," అని ఆమె పీటీఐకి చెప్పారు. ఈ సమస్యల గురించి శ్రీకాంత్ షిండేని అడగ్గా, "జనాభా పెరుగుదల, నీటి లభ్యత, మంచి కమ్యూనికేషన్ నెట్‌వర్క్ అనేవి ప్రజలు నేను పరిష్కరించాలని కోరుకునే కొన్ని ముఖ్యమైన సమస్యలని చెప్పడంలో సందేహం లేదు. అనేక రహదారి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, పైప్‌లైన్‌లను మార్చడానికి మరియు నిర్మించడానికి నేను పరిపాలనను కష్టపడి చేశాను. కొత్త వంతెనలు వివిధ విభాగాల్లో అధునాతన స్థాయిలో ఉన్నాయి. మహారాష్ట్రలో బీజేపీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే తన తండ్రి నిర్ణయానికి ప్రజలు మద్దతు ఇచ్చారని షిండే పేర్కొన్నారు.

కళ్యాణ్‌లో ప్రజా సమస్యలెన్నో...

2009లో మహారాష్ట్ర నవనిర్మాణ సేన అభ్యర్థిగా రాణే ఈ స్థానంలో లక్షకు పైగా ఓట్లతో ఓడిపోయారు. గత రెండు దశాబ్దాలుగా కళ్యాణ్, డోంబివిలి మున్సిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో వేగవంతమైన జనాభా పెరుగుదల నీటి సరఫరా, ఆరోగ్య సేవలపై చాలా ఒత్తిడిని తెచ్చిందని కంప్యూటర్ విక్రయదారుడు, డోంబివిలి నివాసి శ్రీకాంత్ కులకర్ణి అన్నారు. "దురదష్టవశాత్తూ, మాకు పెద్దగా మౌలిక సదుపాయాలు అప్‌గ్రేడ్ కాలేదు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో మేము గుర్తించిన మంచి ప్రభుత్వ ఆస్పత్రి లేదు. ప్రతిరోజూ లక్షల మంది ప్రజలు ఉపయోగించే రైల్వే స్టేషన్‌లు తగినంత పెద్దవి కావు. ఎప్పుడూ శుభ్రంగా లేవు. రోడ్లు ఇరుకైనా విక్రేతలు ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకుంటారు," అని ఆయన చెప్పాడు. కళ్యాణ్ నగరంలోని నివాసి సుమన్ వాలేచా, అభివద్ధి పనులు వేగవంతమయ్యాయని, అన్ని కష్టాలకు ఎంపీ షిండేని నిందించలేమని పేర్కొన్నారు.



వంతెనలు నిర్మిస్తేనే ఓటేస్తాం..

- ఓటింగ్‌కు దూరంగా మూడు గ్రామాల ప్రజలు..!

లక్నో: ఐదో దశ లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 స్థానాలకు సోమవారం పోలింగ్ జరిగింది. ఉత్తరప్రదేశ్ లోని రెండు గ్రామాల్లో, జార్ఖండ్‌లోని ఓ గ్రామంలో మాత్రం ప్రజలు ఎన్నికలను బహిష్కరించారు. తమ గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వంతెనలు లేవని ఆయా గ్రామాల ప్రజలు ఆవే దన వ్యక్తం చేశారు. ఎన్నికల వచ్చినప్పుడల్లా వంతెనలు నిర్మిస్తామని హామీ ఇస్తున్న నేతలు.. ఆ తర్వాత ఆ హామీలను తుంగలో తొక్కుతు న్నారని వాపోయారు. వంతెనలు నిర్మించిన తర్వాతనే తాము ఓటు వేస్తామని స్పష్టం చేశారు.

ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లా హిసామ్‌పూర్ మర్హో గ్రామానికి చెందిన ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే రైల్వే ట్రాక్‌ను దాటాల్సిందే. ఇలా రైల్వే ట్రాక్‌ను దాటే ప్రయత్నంలో ఇప్పటికే 12 మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో రైల్వే ట్రాక్‌పై బ్రిడ్జి నిర్మించాలని ఆ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. యూపీలో బారాబంకి జిల్లాకు చెందిన పరహాజీ గ్రామ వాసులది కూడా ఇదే పరిస్థితి. వారి గ్రామానికి ఆనుకుని ఉన్న నదిపై వంతెన లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

జార్ఖండ్ రాష్ట్రం హజారీబాగ్ లోక్‌సభ నియోజకవర్గంలోని కుసుంభా గ్రామానిది కూడా అదే దుస్థితి. హజారిబాగ్‌లోని ఎన్‌టీపీసీ ప్లాంట్ కారణంగా కుసుంభా గ్రామస్తులు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే అడ్డంకిగా మారింది. దాంతో వారి రాకపోకల కోసం అండర్ పాస్ నిర్మించి ఇస్తామని ఎన్‌టీపీసీ చెబుతోంది. కానీ అండర్ పాస్‌తో తాగునీరు, నిత్యావసరాల సరఫరాకు, వైద్య సేవలకు తాము ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, కాబట్టి అండర్‌పాస్‌కు బదులుగా బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం @ మూడేండ్లు

- అభివృద్ధి నమూనాలో కొత్త పుంతలు
- కేరళ సీఎం పినరయి విజయన్

తిరువనంతపురం : అధికారంలోకి వచ్చిన ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం మూడేండ్లు పూర్తి చేసుకుంటున్నట్టు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ముఖ్యమంత్రి షేర్ చేసిన ఫేస్‌బుక్ పోస్ట్‌లో 'గత ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం అమలు చేసిన సమగ్రాభివృద్ధి, సమగ్ర ప్రజల అభివృద్ధి నమూనాను ఈ కాలంలో ప్రభుత్వం మరింత శక్తితో ముందుకు తీసుకెళ్లగలిగింది. మ్యానిఫెస్టోలోని హామీలను



ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కొత్త ప్రాజెక్టులు చేపడుతూ కేరళ అభివృద్ధి నమూనా కొత్త పుంతలు తొక్కుతున్నదని' ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 'సాంఘిక సంక్షేమం, ఆర్థికాభివద్ధిని సమప్రాధాన్యతతో అమలు చేస్తున్న కేరళ జాతీయ స్థాయిలో ఎన్నో గుర్తింపులు పొందింది. ప్రభుత్వ విద్య, ఆరోగ్యం సహా ప్రాథమిక రంగాలు మరింత బలోపేతం అయ్యాయి. ఐటీలో పెట్టుబడులు రావడంతో పెద్ద పెద్ద కంపెనీలు వచ్చి స్టార్టప్ రంగానికి అంతర్జాతీయంగా గుర్తింపు లభించింది. ఉపాధి హామీ పథకం, సామాజిక భద్రత పింఛన్లు, కారుణ్య బీమా సహా ప్రజా సంక్షేమ పథకాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచారు. కొచ్చి వాటర్ మెట్రో అభివృద్ధి పారిశ్రామిక రంగంలో జాతీయ రహదారుల అభివృద్ధి శరవేగంగా సాగుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల అభివృద్ధిని కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. మతతత్వం, మతోన్మాదం అనేక ప్రాంతాల్లో పైచేయి సాధించినప్పుడు.. కేరళలో ప్రజాస్వామ్యం, మత సామరస్యం, మానవత్వం యొక్క గొప్పతనాన్ని నిలబెట్టి ఇతరులకు ఆదర్శంగా నిలిచాం. వీటన్నింటిని సాధ్యమయ్యేలా ప్రజలు ఇస్తున్న మద్దతు ప్రభుత్వానికి శక్తిని, చైతన్యాన్ని ఇస్తుంది.

ప్రభుత్వం, ప్రజలు పరస్పరం చేయి చేయి కలపడం వల్లనే సంక్షోభం సష్టించేందుకు ప్రయత్నించినా ముందుకు సాగుతున్నామని' సీఎం విజయన్ పేర్కొన్నారు. ఈ మూడేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ హితం కోసం ప్రభుత్వానికి అండగా నిలుస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు.

నవతెలంగాణ

మంగళవారం 21 మే 2024
www.navatelangana.com

సంపాదకీయం

ఎందుకంటే..?

'నేను మీడియాకు ఇంటర్వ్యూ ఇవ్వడం లేదు' ఎందుకంటే...'భారతీయ మీడియాలో తటస్థత కొరవడింది. మీడియా ఇక ఎంత మాత్రం నిష్పాక్షిక సంస్థ కాబోదు' అని సాక్షాత్తూ మన ప్రధానమంత్రే వ్యాఖ్యానించారు. అందుకే ఈ పదేండ్ల కాలంలో విలేకర్ల సమావేశమే పెట్టలేదంటూ 56 అంగుళాల చాతి గల 'విశ్వగురు' నిస్సిగ్గుగా... మీడియాకే తెలియజేశారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన మీడియాపై మన ప్రధానికి ఉన్న గౌరవం ఈ పాటిదా అంటూ దేశం

ఈ పదేండ్ల కాలంలోనే భారత్‌లో ఏటా ముగ్గురు, నలుగురు జర్నలిస్టులు కర్తవ్య నిర్వహణలో హత్యకు గురువుతున్నారని పేర్కొన్న ఆర్‌ఎస్‌ఎఫ్...మీడియాకు అతి ప్రమాదకరమైన దేశాల జాబితాలో భారత్ కూడా ఒకటని స్పష్టం చేసింది. భద్రతా సూచీలోనైతే ఏకంగా 172వ స్థానానికి పడిపోయామంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థమవుతుంది. అయినా ఇవన్ని పట్టని మన ప్రధాని 'ప్రజాస్వామ్యం అంటే మీడియాలో ప్రచురితమయ్యే వార్త ఒక్కటే కాదు' అని ఎత్తి పొడుస్తున్నారు.

నివ్వెరపోయింది. భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ పరిస్థితి ఎలా ఉందో ఈనెల3న విడుదైలన రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ (ఆర్.ఎస్.ఎఫ్) ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీ కుండ బద్దలు కొడుతోంది. 180 దేశాల జాబితాలో భారత్‌కు 159వ స్థానం దక్కింది. అంటే మన పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు.

మీడియా అంటే ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధి. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలుపాలి. ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలకు చేరవేయాలి. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. దేశంలో జర్నలిజానికి లభించే స్థానం కుంచించుకుపోతోంది. అధికారంలో ఉన్నవారి తప్పులను ఎత్తిచూపించగల పరిశోధనాత్మక జర్నలిజం మనుగడలో లేకుండా పోయింది. ఇలా పత్రికా స్వేచ్ఛ గొంతు నులమడం... మోడీ ప్రభుత్వం నిరంకుశంగా ప్రజాస్వామ్యంపైన, ప్రజాస్వామిక హక్కులపైన చేస్తున్న దాడిలో భాగమే. వార్తలు ఎలా ఉండాలి? వాటిని ఎలా చిత్రీకరించాలి? అన్న అంశాలపై ప్రధాన స్రవంతి మీడియాకు షరతులు నిర్దేశించగలమన్న ధీమా పాలకుల్లో ఉంది. ఒక వైపు పత్రికా స్వేచ్ఛకు అత్యంత హాని తల పెడుతూ మరోవైపు ప్రధానమంత్రే స్వయంగా 'భారతీయ మీడియా'పై విపరీత వ్యాఖ్యలు చేయడం అత్యంత దారుణం. దేశం, ప్రాంతం అనే తేడా లేకుండా 'మీడియా మొత్తం మా కనుసన్నల్లోనే ఉండాలి, మేం చెప్పిందే రాయాలి, రాసిందే చెప్పాలనే' నియంతృత్వ ధోరణితో భయోత్పాతాలను సృష్టిస్తోన్న నిరంకుశత్వం ఇది.



నిజాల మీద తమ అప్రకటిత నిషేధాన్ని కార్పొరేట్ మీడియా అంగీకరించింది. పెద్దగా వనరుల్లేని సంస్థలు నిజాల కోసం జంకు లేకుండా నిప్పుల మీద నడవటమే వారికి మింగుడు పడటం లేదు. 'మేడి పండు చూడ మేలిమై ఉండు.. పొట్ట విప్పి చూడ పురుగులుండు..' అని అప్పుడెప్పుడో వేమన చెప్పిన మాటలు ప్రస్తుతం మన దేశంలోని మీడియా స్వేచ్ఛకు అద్దం పడుతున్నాయి. ప్రాణాలు పణంగా పెట్టి వార్తలు రాయాల్సిన దారుణ పరిస్థితులను నిఖార్సైన జర్నలిస్టులు ఎదుర్కొంటున్నారు. ఈ పదేండ్ల కాలంలోనే భారత్‌లో ఏటా ముగ్గురు, నలుగురు జర్నలిస్టులు కర్తవ్య నిర్వహణలో హత్యకు గురువుతున్నారని పేర్కొన్న ఆర్‌ఎస్‌ఎఫ్...మీడియాకు అతి ప్రమాదకరమైన దేశాల జాబితాలో భారత్ కూడా ఒకటని స్పష్టం చేసింది. భద్రతా సూచీలోనైతే ఏకంగా 172వ స్థానానికి పడిపోయామంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థమవుతుంది. అయినా ఇవన్ని పట్టని మన ప్రధాని 'ప్రజాస్వామ్యం అంటే మీడియాలో ప్రచురితమయ్యే వార్త ఒక్కటే కాదు' అని ఎత్తి పొడుస్తున్నారు.

ప్రధాన మీడియా సంస్థలను గుజరాతీ కార్పొరేట్లు హాంఫట్ చేశారు. ఈ విధంగా ప్రధానస్రవంతి మీడియా చాలావరకు కార్పొరేట్ల గుప్పిట్లోకి వెళ్లిపోయి మోడికే బాకాలూదుతున్నది. ప్రజా సమస్యలపై కేంద్రాన్ని ప్రశ్నించాల్సింది పోయి.. ప్రజలనే నిందించే స్థాయికి అవి దిగజారాయి. ఈ స్థితికి తీసుకొచ్చి తన వందిమాగాదులుగా మార్చుకున్న మోడీ గారే మీడియా తటస్థతను కోల్పోయిందనడం "దొంగే దొంగా.. దొంగా" అన్న చందంగా ఉంది. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన రైతులపై ఉగ్రవాదులంటూ ముద్ర వేసే స్థాయికి చేరుకున్నాయి. హిందూ, ముస్లిం అంటూ గొడవలు జరిగేలా చర్చా కార్యక్రమాలు నిర్వహించడానికి మాత్రం సమయం కేటాయిస్తున్నాయి. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పేదరికం వంటి అంశాలు జాతీయ మీడియాగా చెప్పుకునే వాటిల్లో కనిపించకుండా పోయి దాదాపు పదేండ్లు అవుతున్నది.

కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దేశద్రోహం కేసులు పెట్టడం పరిపాటిగా మారింది. అనేకమంది రచయితలను దేశద్రోహులుగా చిత్రీకరించి జైళ్లలో బంధించింది. ఇది ఎంత మాత్రమూ సహించదగినది కాదు. సమాజానికి నాలుగో స్తంభంగా మీడియాను అభివర్ణిస్తారు. కానీ ఆ నాలుగో స్తంభమే లేకుండా చేయాలనే కుట్రలు జరుగుతున్నాయి. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి నియంతృత్వ పోకడలు ఎంతమాత్రం సరికావు. దీనిని సమస్త రంగాల ప్రజలూ వ్యతిరేకించాలి.

పేదలపాలిట పెన్నిధిగా పేరుపొందిన డాక్టర సత్యపాల్ తులి వ్యాధి నిర్ధారణలో ప్రసిద్ధి చెందిన వ్యక్తి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అడవులకు వెళ్లి గాయపడినవారిని, అనారోగ్యం పాలైన దళ సభ్యులకు వైద్యసేవలందించారు. పోరాట విరమణ అనంతరం కూడా వారిని రక్షించేందుకు న్యాయపరమైన చిక్కుల్లో సహాయ సహకారాలందించారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న జిల్లాల నుంచి, మిగతా ప్రాంతాల నుంచి పేదవారు వైద్యసేవలకు, సలహాల కోసం వచ్చేవారు. డాక్టర్ తులికి నడుము కిందభాగం పనిచేయనప్పటికి మంచం మీద కూర్చుని వైద్యం చేసేవారు.ఈ సేవలతోనే ఆయన గరీబోళ్ల డాక్టర్‌గా పేరు ప్రఖ్యాతులు పొందారు. ఆయనకు కుటుంబం లేనప్పటికీ కమ్యూనిస్టులందరూ ఒక కుటుంబం లాగానే ఉండేవారు. కమ్యూనిస్టు నాయకులు చిర్రావూరి కుమార్తె డాక్టర్ శ్యామలాంబ, సర్వదేవభట్ల రామనాథం

గరీబోళ్ల డాక్టర్ సత్యపాల్ తులి



కూతురు శ్రీదేవి ఆయన బిడ్డలాగే పెరిగింది.సీపీఐ(ఎం) సిద్ధాంతాలు, ఆశయాల పట్ల నిబద్ధత ఉన్నప్పటికీ అన్ని కమ్యూనిస్టు పార్టీలు, వివిధ గ్రూపుల నాయకులు, కార్యకర్తలకు వైద్యపరంగా సూచనలు, సలహాలిస్తుండేవారు.తులి మరణించినప్పుడు అంత్యక్రియల్లో అన్ని రాజకీయపార్టీలకు చెందిన వారు పాల్గొనటమే అందుకు నిదర్శనం.ఆయన నివాసమున్న చిరాగ్ అలీ లేన్‌లో ఎప్పుడు పేదవారు ఆయన వద్ద వైద్యం కోసం, అలాగే ఆయన సలహాల కోసం వేచి వుండేవారు. అయన నాడి పడితే రోగం నయమైనట్లేనని వారు భావించేవారు.ఆయనకు చిన్నపిల్లలంటే అమితమైన ప్రేమ.పిల్లలు వారి వద్దకు ఒకసారి వెళ్తే మరల ఆయన వద్దకు వైద్యం కోసం వెళ్లడానికి ఇష్టపడేవారు.


తెలంగాణ పోరాటం విరమణ, న్యాయ పోరాటం ముగిసిన అనంతరం వైద్య వృత్తి పూర్తికాలం చేసినప్పటి నుంచి తన ఆదాయంలో తన ఖర్చులు పోను మిగిలినవి బ్యాంకులో వేసుకునేవారు. వాటిని మరల రెండు నెలలకు ఒకసారి సుందరయ్యగారికి పార్టీ నిధి కింద అందించేవారు. మా కుటుంబానికి ఆయన అందించిన వైద్య సేవలు మేము మర్చిపోలేనివి.మానాన్న (డి.వి.సుబ్బరావుగారు) అనారోగ్యానికి గురైనప్పుడు 1959లో ఎన్.వి.భాస్కర్‌రావు తులి వద్దకు తీసుకువెళ్లగా వైద్యం చేశారు. మా నాన్న మరణించిన అనంతరం మా అమ్మ భిక్షావతి గాలి పీల్చుకోవడంలో బాధ పడుతుండేవారు.శ్వాసకోసలో గడ్డలున్నవని అనుమానించి ఆయన సలహా మేరకు ఉస్మానియా ఆస్పత్రిలో తన పర్యవేక్షణలోనే శస్త్ర చికిత్స చేయించారు. ఇలా చాలామందికి ఆయన పర్యవేక్షణలో వైద్యసేవలందించారు.

డాక్టర్ తులి 21మే 1976లో చనిపోయారు. ఆయన జ్ఞాపకార్థం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలోనే తులి జనరిక్ మందుల షాప్ నిర్వహిస్తున్నారు.అయితే ఆయన పేదలకు చేసిన వైద్య సేవలకుగాను ఒక హాస్పిటల్‌ను నెలకొల్పడం సముచితం.

(నేడు డాక్టర్ తులి 48వ వర్ధంతి)

- దండమూడి భానుప్రసాద్
సెల్ : 6304921883

నయవంచనపై మానవత పోరాటం



ప్రభాత్ పట్నాయక్

ఇప్పుడు అమెరికన్ యూనివర్శిటీల క్యాంపస్‌లలో నిరసనలు చెలరేగుతున్నాయి. ఇజ్రాయిల్ సైనిక యంత్రాంగంతో లావాదేవీలు నడుపుతున్న వ్యాపార సంస్థలతో తెగతెంపులు చేసుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. 1968-1974 మధ్య కాలంలో వియత్నాం యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీల క్యాంపస్‌లను చుట్టుముట్టిన నిరసనలు ఈ సందర్భంగా గుర్తుకొస్తున్నాయి. ఐతే, అప్పటికీ, ఇప్పటికీ ఒక ప్రధానమైన తేడా ఉంది. అప్పటి యుద్ధంలో అమెరికా నేరుగా దిగబడింది. ఇప్పుడలా కాదు. అమెరికా యుద్ధంలో ఉన్నప్పుడు యువతను సైనిక సేవల కోసం వినియోగించే అవకాశం ఉండేది. దాని నుంచి తప్పించుకోవాలనే స్వార్థంతో అప్పటి విద్యార్థులు నిరసనలకు దిగారు. అని భాష్యం చెప్పడానికి అవకాశం ఉండేది. కాని ఇప్పుడు తలెత్తుతున్న నిరసనల వెనుక విద్యార్థుల స్వప్రయోజనాలు ఎంతమాత్రమూ లేవని స్పష్టంగా చెప్పగలం. అదే సమయంలో వియత్నాంతో యుద్ధంలో ఉన్నప్పుడు ప్రతిరోజూ సంభవిస్తున్న అమెరికన్ సైనికుల మరణాల వార్తలకు స్పందించిన అమెరికన్ ప్రభుత్వ యంత్రాంగంలోని ఒక భాగం యుద్ధానికి ముగింపు పలకమని తీవ్రంగా ఒత్తిడి చేయసాగింది. ఇప్పుడు అటువంటి తీవ్రత ఏదీ లేదు. అమెరికా ప్రత్యక్షంగా యుద్ధంలో లేనందువలన విద్యార్థులు తెలియజేస్తున్న నిరసనలు అత్యంత సూత్రబద్ధమైనవిగాను, తీవ్రమైనవిగాను పరిగణించాలి. ప్రభుత్వ యంత్రాంగం శాంతిస్థాపన కోరుతూ చేస్తున్న ప్రకటనల వెనుక అటువంటి సూత్రబద్ధత గాని, తీవ్రత గాని లేదని కూడా స్పష్టం అవుతోంది.

ఇప్పుడు విద్యార్థులు అచ్చంగా మానవత్వ దృష్టితో స్పందిస్తున్నారు. జాతి హననం పట్ల తీవ్ర వ్యతిరేకత, వలసలు పోయినవారు ఆ ప్రాంతాన్ని తమ వలసగా మార్చి ఆక్రమించుకునే విధానం పట్ల వ్యతిరేకత, జాతి విద్వేషంతో వ్యవహరిస్తున్న యూదు

'తీవ్రవాద మూకలు కాలేజీ క్యాంపస్‌లను స్వాధీనం చేసుకుంటున్నాయని అయినా బైడెన్ మాత్రం మెతకగా వ్యవహరిస్తున్నాడని' విమర్శిస్తూ ట్రంప్ ప్రకటనలు కూడా చేశాడు. ఇక బైడెన్ వంతుకొస్తే కొలంబియా యూనివర్సిటీ తదితర క్యాంపస్‌లలో పోలీసుల దుర్మార్గాన్ని సమర్థించాడు. అక్కడ 'ఉదారవాదుల' మనోభావాలకు అనుగుణంగానే ఆ విద్యార్థులు యూదు వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నారని ఆరోపించాడు. ఆ నిరసనకారుల్లో అనేకులు యూదు విద్యార్థులే. ఈ వాస్తవాన్ని మరుగుపరిచి వికృత వ్యాఖ్యానాలు చేశాడు. మధ్యప్రాచ్యం చరిత్ర తెలియనందు వల్లే విద్యార్థులు ఈ మాదిరి ఆందోళనలకు పూనుకుంటున్నారంటూ హిలరీ క్లింటన్ వ్యాఖ్యానించారు. ఆ చరిత్ర జ్ఞానం పొందితే దానివల్ల అక్కడ జరుగుతున్న జాతి హననాన్ని సమర్థించ గలుగుతారా?

దురహంకార ప్రభుత్వానికి సామ్రాజ్యవాద దేశాలు మద్దతు పలకడం పట్ల వ్యతిరేకత ఆ విద్యార్థులను నిరసనలకు పురికొల్పాయి. శాంతి, సౌభ్రాతృత్వాల కోసం తపించే మానవుల ఆకాంక్షలకు ఈ నిరసనలు ప్రతిబింబం. ఇంకోపక్క అమెరికన్ ప్రభుత్వం మాత్రం రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తోంది. ఒకపక్క శాంతి కావాలంటూ పైకి ప్రకటిస్తూనే ఆ యుద్ధం కొనసాగడానికి చెయ్యవలసినదంతా చేస్తోంది. అమాయక పౌరుల మీద సాగుతున్న క్రూర దమనకాండను ఖండిస్తూనే, ఆ క్రూరత్వాన్ని కొనసాగించడానికి అవసరమైన ఆయుధాలను సరఫరా చేస్తోంది. విద్యార్థుల నిరసనలు మానవత్వానికి ప్రతీకలుగా ఉంటే...అందుకు పూర్తి వ్యతిరేకంగా పతన దిశగా అడుగులు వేస్తున్న సామ్రాజ్యవాదం ఉంది.

ఈ మోసకారితనం అన్ని స్థాయిలలోనూ వ్యక్తమవుతోంది. అనేక సంవత్సరాల నుంచి సామ్రాజ్యవాద దేశాలు పాలస్తీనా సమస్యకు పరిష్కారం పాలస్తీనా, ఇజ్రాయిల్ వేర్వేరు రాజ్యాలుగా పక్కపక్కన ఉండటమేనన్న వైఖరికి కట్టుబడి వున్నాయి. అలా వేర్వేరు రాజ్యాలుగా విడిపోవడం మెరుగైన పరిష్కారమా లేక ఒకే రాజ్యంగా కొనసాగుతూనే సార్వత్రిక ఓటు హక్కు ద్వారా ఎన్నికైన ప్రభుత్వం కింద పాలస్తీనియన్లు, యూదులు సఖ్యంగా జీవించడం మెరుగా? అన్న చర్చ పక్కన పెడదాం. రెండు దేశాల పరిష్కారాన్ని అంతర్జాతీయ సమాజం ఎప్పటి నుంచో బలపరుస్తూ వస్తోంది. చివరికి సామ్రాజ్యవాద దేశాలు కూడా దీనిని అంగీకరించక తప్పలేదు. ఈ పరిష్కారాన్ని అమలు చేయాలంటే వెంటనే ఒక పాలస్తీనా రాజ్యం స్వతంత్రంగా ఉనికిలోకి రావాలి. పాలస్తీనాను ఐ.రా.స లో పూర్తి స్థాయి సభ్యురాలిగా తీసుకోవాలి.కాని పాలస్తీనాను పూర్తి స్థాయి సభ్య దేశంగా తీసుకోవాలనే ప్రతిపాదన ఐ.రా.స భద్రతామండలిలో చర్చకు వచ్చిన ప్రతిసారీ అమెరికా తన వీటో అధికారాన్ని ఉపయోగించి అడ్డుకుంటూనే ఉంది.



ఏప్రిల్ 19వ తేదిన జరిగిందిదే. ఇజ్రాయిల్‌లోని యూదు దురహంకార ప్రభుత్వం స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు వ్యతిరేకం. అలా స్వతంత్ర పాలస్తీనా ఏర్పడితే, అప్పటితో ఇజ్రాయిల్ అనుసరించే విస్తరణవాదానికి (బయట నుంచి వలసదారులుగా వచ్చి, ఆశ్రయం కల్పించిన ప్రాంతాన్నే స్వాధీనం చేసుకునే కుట్ర) తెరపడుతుంది. బయటకు చూస్తే అమెరికా స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు అనుకూలమేనన్నట్టు ప్రకటిస్తూ ఉంటుంది. కాని కీలక సందర్భం వచ్చిన ప్రతీసారీ యూదు దురహంకారాన్ని బలపరుస్తుంది. ఈ మే 10వ తేదీన ఐరాస సర్వసభ్య సమావేశం భారీ మెజారిటీతో పాలస్తీనాకు పూర్తి స్థాయి సభ్యత్వం ఇవ్వాలని తీర్మానించింది. 143 ఓట్లు తీర్మానానికి అనుకూలంగాను, 9 వ్యతిరేకంగాను పడ్డాయి. మరో 25 దేశాలు గైర్హాజరయ్యాయి. ఈ తీర్మానంలోనే భద్రతా మండలిని ఈ అంశాన్ని పున:సమీక్షించవలసిందిగా సర్వసభ్య సమావేశం కోరింది. అమెరికాతో బాటు అర్జెంటీనా, హంగేరీ వంటి మరికొన్ని పచ్చి మితవాద దేశాలు మాత్రం ఈ తీర్మానాన్ని వ్యతిరేకించాయి. తక్కిన సామ్రజ్యవాద దేశాలు ఫ్రాన్స్‌తో సహా, తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశాయి. ఈ అంశం భద్రతా మండలి ముందుకు మళ్లీ చర్చకు వస్తే అమెరికా మరోసారి తన వీటో హక్కుని ఉపయోగించి పాలస్తీనాకు పూర్తి స్థాయి సభ్యత్వం రాకుండా మోకాలడ్డు తుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు. ప్రపంచ జనాభాలో అత్యధిక శాతం కోరుతున్న పరిష్కారం గాని, శాంతి స్థాపనగాని అమెరికాకు అక్కర్లేదు.

తన దేశంలో తలెత్తుతున్న విద్యార్థుల నిరసనల పట్ల సైతం అమెరికన్ ప్రభుత్వం ఇదే విధమైన మోసపూరిత వైఖరిని అవలంబిస్తోంది. పలు క్యాంపస్‌లలో పోలీసులు ప్రవేశించి అక్కడ విద్యార్థుల నిరసన శిబిరాలను కూల్చివేశారు. వందలాది మంది విద్యార్థులను అరెస్టులు చేశారు. ఆ నిరసనలు చాలా శాంతియుతంగా నడుస్తున్నప్పటికీ పోలీసులు ఈ దమనకాండకు తెగబడ్డారు. శాంతియుతంగా కొనసాగే నిరసనల మీద ఈవిధంగా విరుచుకుపడడం భావప్రకటనా స్వేచ్ఛను హరించడమే. కాని ఈ దమనకాండను అమెరికన్ అధికార యంత్రాంగం యావత్తూ సమర్థించింది. డొనాల్డ్ ట్రంప్ నుంచి జోబైడెన్ దాకా, హిలరీ క్లింటన్ సైతం ఈ అణచివేతను సమర్థించారు. 'తీవ్రవాద మూకలు కాలేజీ క్యాంపస్‌లను స్వాధీనం చేసుకుంటున్నాయని అయినా బైడెన్ మాత్రం మెతకగా వ్యవహరిస్తున్నాడని' విమర్శిస్తూ ట్రంప్ ప్రకటనలు కూడా చేశాడు. ఇక బైడెన్ వంతుకొస్తే కొలంబియా యూనివర్సిటీ తదితర క్యాంపస్‌లలో పోలీసుల దుర్మార్గాన్ని సమర్థించాడు. అక్కడ 'ఉదారవాదుల' మనోభావాలకు అనుగుణంగానే ఆ విద్యార్థులు యూదు వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నారని ఆరోపించాడు. ఆ నిరసనకారుల్లో అనేకులు యూదు విద్యార్థులే. ఈ వాస్తవాన్ని మరుగుపరిచి వికృత వ్యాఖ్యానాలు చేశాడు. మధ్యప్రాచ్యం చరిత్ర తెలియనందు వల్లే విద్యార్థులు ఈ మాదిరి ఆందోళనలకు పూనుకుంటున్నారంటూ హిలరీ క్లింటన్ వ్యాఖ్యానించారు. ఆ చరిత్ర జ్ఞానం పొందితే దానివల్ల అక్కడ జరుగుతున్న జాతి హననాన్ని సమర్థించ గలుగుతారా?

వియత్నాం యుద్ధ వ్యతిరేక ఉద్యమం ఒకానొక సమయానికి యూజీన్ మెకార్థీ, రాబర్ట్ కెనడీ వంటి ముఖ్య అమెరికన్ నేతల మద్దతు పొందింది. ఆ యుద్ధంలో అమెరికా ప్రత్యక్షంగా పాల్గొనడమే ఇందుకు కారణం. కాని ప్రస్తుత సందర్భంలో మొత్తం రాజకీయ నాయకులు, అధికార బృందాలు అందరూ ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడిని సమర్థిస్తున్నారు. విద్యార్థుల ఉద్యమాన్ని వ్యతిరేకిస్తున్నారు.తక్కిన సామ్రాజ్యవాద దేశాలలో కూడా ఇటువంటి విద్యార్థి నిరసనలే తలెత్తాయి. అక్కడ కూడా చాలా క్యాంపస్‌లలో వారి మీద దమనకాండకు పూనుకున్నారు. బ్రిటిష్ ప్రధాని రిషి సునాక్ యూనివర్శిటీల వైస్ ఛాన్స్ లర్లకు పోలీసులను దింపమని, విద్యార్థుల నిరసనలను అణచివేయమని సలహా ఇచ్చాడు. ఐతే, కొందరు వైస్ చాన్స్‌లర్లు ఇందుకు బాహాటంగానే వ్యతిరేకించారు. అతడు పిలిచిన సమావేశానికి కొందరు హాజరయ్యారు కూడా. కాని అమెరికాలో అటువంటి వ్యతిరేకత ఎక్కడా తలెత్తలేదు. విద్యార్థుల నిరసనల పట్ల తమ స్వంత పద్ధతుల్లో వ్యవహరించడానికి పూనుకున్న కొందరు అధికారుల చేత బలవంతంగా రాజీనామాలు చేయించారు.

ఈ మాదిరిగా యూనివర్సిటీ క్యాంపస్‌లలో భావ ప్రకటన స్వేచ్ఛను అణచివేసే ప్రయత్నాలు చూస్తుంటే అమెరికాలో ఒక కొత్త తరహా మెకార్థీయిజం విజృంభిస్తోందా? అని భావించాల్సి వస్తోంది. గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా అధికారంలో ఉన్న మితవాద నాయకులు క్యాంపస్‌లలో స్వతంత్ర భావాలు తలెత్తకుండా అణచి వేయడానికి ప్రయత్నిస్తున్నారు. 1950 దశకంలో మెకార్థీయిజం(కమ్యూనిస్టుల గురించి అమెరికాలో జరిగిన ప్రచారం) తలెత్తినపుడు దాని వెనుక ప్రేరణగా ప్రచ్ఛన్న యుద్ధం, కమ్యూనిజం అంటే భయం పనిచేశాయి. ఇప్పుడీ కొత్త తరహా మెకార్థీయిజం వెనుక పని చేస్తున్నవి ఏమిటి?

నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థలో తలెత్తిన

జాతి హననం పట్ల తీవ్ర వ్యతిరేకత, వలసలు పోయినవారు ఆ ప్రాంతాన్ని తమ వలసగా మార్చి ఆక్రమించుకునే విధానం పట్ల వ్యతిరేకత, జాతి విద్వేషంతో వ్యవహరిస్తున్న యూదు దురహంకార ప్రభుత్వానికి సామ్రాజ్యవాద దేశాలు మద్దతు పలకడం పట్ల వ్యతిరేకత ఆ విద్యార్థులను నిరసనలకు పురికొల్పాయి. శాంతి, సౌభ్రాతృత్వాల కోసం తపించే మానవుల ఆకాంక్షలకు ఈ నిరసనలు ప్రతిబింబం. ఇంకోపక్క అమెరికన్ ప్రభుత్వం మాత్రం రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తోంది. ఒకపక్క శాంతి కావాలంటూ పైకి ప్రకటిస్తూనే ఆ యుద్ధం కొనసాగడానికి చెయ్యవలసినదంతా చేస్తోంది. అమాయక పౌరుల మీద సాగుతున్న క్రూర దమనకాండను ఖండిస్తూనే, ఆ క్రూరత్వాన్ని కొనసాగించడానికి అవసరమైన ఆయుధాలను సరఫరా చేస్తోంది. విద్యార్థుల నిరసనలు మానవత్వానికి ప్రతీకలుగా ఉంటే...అందుకు పూర్తి వ్యతిరేకంగా పతన దిశగా అడుగులు వేస్తున్న సామ్రాజ్యవాదం ఉంది.

సంక్షోభం నేపథ్యంలో పెట్టుబడిదారీ దేశాల్లో నయా ఫాసిస్టు శక్తులు, మితవాద శక్తులు బలం పుంజుకున్నాయి. కొత్తతరహా మెకార్థీయిజం ఈ శక్తులతో ప్రత్యక్షంగా పెనవేసుకుని ఉంది. ఇంతకాలం రాజకీయ అధికార కేంద్రాలకు ఎడంగా పక్కకు నెట్టబడివున్న ఫాసిస్టు శక్తులను అధికార కేంద్రంలోకి నయాఫాసిజం తీసుకొచ్చింది. అంతేగాక ఈ శక్తులు 'ఉదారవాద' రాజకీయ శక్తుల మీద కూడా పెత్తనం చేయగలిగేట్టు చేసింది. ఆ విధంగా ఒక ఏకీకృతమైన మితవాద కూటమిగా తయారై వామపక్ష శక్తులు మళ్లీ పుంజుకోకుండా వారి ప్రయత్నాలను దెబ్బ తీయడానికి తయారయ్యాయి.బ్రిటన్‌లో జెరిమీ కార్బిన్ లేబర్ పార్టీ నాయకుడిగా ఎన్నికైనప్పుడు అతడు అధికార వ్యవస్థను సవాలు చేశాడు. అప్పుడతనికి వ్యతిరేకంగా కుట్ర పన్నారు. అతడు యూదు వ్యతిరేకి అని ప్రచారం చేశారు. పాలస్తీనా ప్రజ లకు అతడు మద్దతు తెలపడమే దీనికి కారణం. ఆ తర్వాత అతడిని ఏకంగా లేబర్ పార్టీ నుంచి బహిష్కరించారు.

సామ్రాజ్యవాద దేశాలలోని యూనివర్సిటీలలో విద్యార్థులు, అధ్యాపకులు ఇప్పటికీ స్వతంత్ర భావాలకు కేంద్రంగా ఉన్నారు. వారి నైతిక బలంతో మితవాద కూటమికి ఒక సవాలుగా మారారు. అందుచేత మితవాద శక్తుల కూటమి మరింత బలపడాలంటే సవాలును ఎదుర్కోవడం ఒక ముఖ్యమైన అంశంగా ముందుకొచ్చింది. అన్ని రకాల స్వతంత్ర భావాలనూ నాశనం చేయాలి. మానవత్వపు ఛాయలన్నింటినీ మంటగలపాలి. అప్పుడే ఈ మితవాద కూటమి ఆధిపత్యం తిరుగులేనిదిగా కొనసాగుతుంది. ఈ రోజు అమెరికాలో మనం చూస్తున్నది ఇదే. భావ ప్రకటనా స్వేచ్ఛను బరితెగించి నాశనం చేస్తున్నారు.

జాతి హననం జరుగుతున్నప్పుడు దానిని వ్యతిరేకిస్తే దానికి 'యూదు వ్యతిరేకత' అని ముద్ర వేస్తున్నారు. ఇప్పుడు నిరసనలు తెలుపుతున్న విద్యార్థులు కాని, జెరిమీ కార్బిన్ కాని వాస్తవానికి యూదు వ్యతిరేకులు కారు. నిజానికి వారిని విమర్శిస్తున్న వారికే నాజీలతో కుమ్మక్కై వ్యవహరించిన చరిత్ర ఉంది. (యూదుల పట్ల అమిత ద్వేషాన్ని ప్రదర్శించి వారిని ఊచకోత కోసింది నాజీలే) కాని తమ వ్యతిరేకుల మీద అభాండాలు మోపి వారి ఉద్యమాల మీద బురద జల్లడానికి ఈ 'యూదు వ్యతిరేకులు' అన్న ఆరోపణ పనికొస్తోంది.

ఈనాడు అమెరికన్ యూనివర్సిటీల క్యాంపస్‌లలో జరుగుతున్న ఘటనలకు చాలా ప్రాధాన్యత ఉంది. అక్కడ ఇప్పుడు మోసకారితనానికి, మానవత్వానికి జరుగుతున్న పోరాటం రాబోయే కాలంలో నిర్ణయించే వర్గ పోరాటానికి నాంది కాగలదు.

(స్వేచ్ఛానుసరణ) ■

సురుకు

రాజ్యం..వీరభోజ్యం..!



జంధ్యాల రఘుబాబు
9849753298

చోటా బడా రాజకీయ నాయకులన్న తేడా లేకుండా అందరూ ఒకటే పాట పాడతారు ఎన్నికల తరువాత. అదేమిటంటే గెలిచేది మేమే అని, నేనే రాజు అని. అక్కడ ఓ రెండువందల సీట్లుంటాయనుకుందాం. ప్రతి పార్టీ మాకు నూట యాభై రాబోతున్నాయి, ఇది నిజం, కావలిస్తే మీమీదొట్టు అన్నంత ధీమాగా చెబుతుంటారు. అలా మూడు పార్టీలు లేదా కూటములు చెబుతాయను కుందాం. మూడు నూట యాభైలు కలిపితే నాలుగు వందల యాభై అవుతాయి. ఇతరులకు పోయేవి నూటయాభై సీట్లు వారి ప్రకారం. అక్కడ ఉన్నది రెండువందల సీట్లే. ఇదెలా సాధ్యం? శ్రీనివాస రామానుజన్ లేదా మానవ కంప్యూటర్ శకుంతల లాంటివాళ్ళు కూడా ఈ చిక్కుముడి విప్పలేరు. క్రికెట్ మ్యాచులో ఒక జట్టు ఇన్నింగ్సు అయిపోయాక వర్షం పడి రెండో ఇన్నింగ్సు ఆడవలసిన జట్టుకు ఓవర్లు తగ్గిస్తే డక్వర్త్ లూయిస్ పద్ధతిలో ఎన్ని పరుగులు చేయాలో లెక్క కడతారు. ఆ లెక్క ఇప్పటివరకూ చాలా మందికి అర్థం కాలేదు. ఈ ఎన్నికల సమయాన నాయకుల మాటలు కూడా అర్థం కావు ఎవరికీ. అందుకే నేనే రాజునని ఎవరెన్నిసార్లు అన్నా మనం మౌనంగా చూస్తుండాలి. ఎవరు రాజో అక్కడ డబ్బాల్లో నిక్షిప్తమైపోయింది కాబట్టి కాస్త తగ్గించవా అనాలనిపించినా, అన్నా కూడా వినే రాజుల్లేరు, అందరూ రాజులే అంతవరకు.

రాజునవ్వాలని ఎవరికుండదు చెప్పండి. పూర్వమైతే మహారాజుతో పాటు యువరాజు కూడా ఉంటాడు. తరువాత సింహాసనమెక్కేది ఆ యువరాజే. అనుమానమేదైనా వస్తే మన తెలుగులో రాజుల సినిమాలు అంటే జానపద సినిమాలు మస్తున్నాయి. వాటిని చూస్తే తెలిసిపోతుంది. అయితే ఎక్కడో సముద్రాలకవతల ఉన్న మొక్కను లేదా పూవును తెచ్చి మహారాజుకు కండ్లు తెప్పిస్తేనో, ఆరోగ్యం బాగా చేస్తేనో బిడ్డనిచ్చి పెండ్లి చేయడమే కాకుండా సగం రాజ్యం కూడా ఇస్తారు. రాజ్యం ఈనో సంవత్సరాలుగా ఒకరినుంచి ఒకరికి వచ్చింది కాబట్టి ఇవ్వడంలో పెద్ద కష్టమేమీ ఉండదు. రాజ్యం వీర పూజ్యం అనీ ఆ సినిమాల్లో తెలుస్తుంది ఎందుకంటే ఎప్పుడు ఏవైపునుండి శత్రురాజులు దాడి చేస్తారో రాజ్యాన్ని ఆక్రమిస్తారో తెలీదు. అందుకే వీరులకే రాజ్యమని చెప్పారు. ఇప్పుడు ఆ రాజుల డ్రెస్సులు, కత్తులు, కటార్లు, బాణాలు, డాలు మనకు మ్యూజియాల్లో దర్శనమిస్తాయి. సినిమాలకు ప్రత్యేకంగా కుట్టిస్తారు. నాటకాలు వేసే కళాకారులకు బాడుగకు దొరుకుతాయి అవన్నీ.

ప్రస్తుతం మనముంటున్నది ప్రజాస్వామ్యం నడుస్తోంది అనుకుంటున్న రోజులు. రాజ్యాంగం రాసిన డా.అంబేడ్కర్ చెప్పిన ప్రజాస్వామ్యమా ఇది అని ఎవరైనా ప్రశ్నిస్తే సమాధానం లేదు మన దగ్గర. రాజ్యం వీర భోజ్యం అనుకున్నట్టయితే ఈ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు జరుగుతాయి కాబట్టి అందులో నెగ్గాలి. నిజంగానే ఆ ఎన్నికలు మామూలువాళ్లకు, ప్రజాస్వామ్య వాదులకు దూరమైపోయినాయి. ఇప్పుడు అందులో గెలవడానికి నిజంగానే "వీరులు" కావాలి. ఎన్నికల్లో ఆ వీరులు చేసే, వేసే రకరకాల వీరోచిత చర్యల్ని మనం చూశాం. వీరులంటే వీళ్లా అని దిగులు చెందేవిధంగా ఉంటారు వాళ్లు. మనం బతుకుతోంది ఆధునిక మానవుల మధ్యనా లేక ఆదిమజాతి మానవుల మధ్యనా అన్న అనుమానమొస్తుంది. వీరత్వమిదే అయితే ఆ రాజ్యమొద్దు ఆ భోజ్యమొద్దు అనుకునేలా



ఉంది పరిస్థితి.

తాను దూర సందులేదు అన్నట్టున్న ఈ పరిస్థితుల్లో ఒకాయనకు తాను రాజవుతానో లేదోనన్న అనుమానం పట్టుకుందో ఏమో మేము గెలిస్తే ఫలానా ఆయన్ను రాజును చేస్తాము అన్న సంకేతాలు, సందేశాలు, సందేహాలు పంపుతున్నాడు. అదేదో భట్టి విక్రమార్క సినిమాలో ఆ ఇద్దరు మిత్రులకు దేవత ఒక వరమిస్తుంది. ఒకరికి యాభై ఏండ్ల పాలన, ఇంకొకరికి నూరేండ్ల ఆయుష్షు.యాభై ఏండ్ల పాలన వరుసగా చేస్తే ఇక టపా కట్టవలసిందే అనుకుంటున్న సమయంలో ఆరు నెల్లు పాలన చేసి మరో ఆరునెల్లు దేశానికి దూరంగా పోయి తన మిత్రుడిని రాజ్యం చేయమంటాడు. అప్పుడు ఇద్దరూ

ప్రస్తుతం మనముంటున్నది ప్రజాస్వామ్యం నడుస్తోంది అనుకుంటున్న రోజులు. రాజ్యాంగం రాసిన డా.అంబేడ్కర్ చెప్పిన ప్రజాస్వామ్యమా ఇది అని ఎవరైనా ప్రశ్నిస్తే సమాధానం లేదు మన దగ్గర. రాజ్యం వీర భోజ్యం అనుకున్నట్టయితే ఈ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు జరుగుతాయి కాబట్టి అందులో నెగ్గాలి. నిజంగానే ఆ ఎన్నికలు మామూలువాళ్లకు, ప్రజాస్వామ్యవాదులకు దూరమైపోయినాయి. ఇప్పుడు అందులో గెలవడానికి నిజంగానే "వీరులు" కావాలి. ఎన్నికల్లో ఆ వీరులు చేసే, వేసే రకరకాల వీరోచిత చర్యల్ని మనం చూశాం. వీరులంటే వీళ్లా అని దిగులు చెందేవిధంగా ఉంటారు వాళ్లు. మనం బతుకుతోంది ఆధునిక మానవుల మధ్యనా లేక ఆదిమజాతి మానవుల మధ్యనా అన్న అనుమాన మొస్తుంది. వీరత్వమిదే అయితే ఆ రాజ్యమొద్దు ఆ భోజ్యమొద్దు అనుకునేలా ఉంది పరిస్థితి.

నూరు సంవత్సరాలు బతుకుతారు. అది కథ, ఇది జీవితం మరీ ముఖ్యంగా రాజకీయ జీవితం. ఓడలు బండ్లవుతాయి, కార్లు పడవలవుతాయి, మెట్రోలు విమానాలవుతాయి. అందుకే ఇక్కడ ఆ రూల్సు పనిచేయవు. అక్కడ దేవుళ్ళిచ్చే వరాలగురించే ఉంది కాని ప్రజలిచ్చే వరాల గురించి లేనేలేదు. అందుకే వాటిని చూసుకొని పోతుండాలి.

ఇంకొన్ని రాష్ట్రాల్లో ఓట్ల యుద్ధమైపోయినాక ఆయుధాలతో, రాళ్లతో, కర్రలతో యుద్ధాలు మొదలయ్యాయి.ఫ్యాక్షనిజం ఇకలేదని అనుకుంటున్న పరిస్థితుల్లో లోలోపల ముఠా తగాదాల ఆలోచనలు పెట్టుకొని ఒకరిమీద ఒకరు యుద్ధాలు చేస్తున్నారు. నేను స్వామినైపోయాను అన్నవాళ్లే తమలో చింత మాత్రమే తగ్గిందని పౌరుషం, రోషం ఇంకా తగ్గలేదని మరీ నిరూపిస్తున్నారు. స్వాములే పరిపాలిస్తున్న నేటి పరిస్థితుల్లో మహర్షులు, రాజర్షులు లేరు కాని రాజకీయాలంటే రక్తం ఉప్పొంగాలి అనేటట్టుగా తమ చేతలు చూపిస్తున్నారు.నాలుగవ ప్రపంచ యుద్ధం కర్రలతో రాళ్లతో జరుగుతుందని యుద్ధాలంటే ఏమిటో తెలిసిన మేధావులు చెప్పారు. ఎందుకంటే మూడో ప్రపంచ యుద్ధంలో ప్రపంచం సర్వనాశనమైపోయి ఒకరిమీద ఒకరు వేసుకోవడానికి ఆయుధాలుండవు, ఆయుధ కర్మాగారాలుండవు, అసలు మనుషులకు నిలువ నీడ కూడా ఉండదు. మళ్లీ ఆదిమానవుల్లాగా మారిపోయి తమ ప్రస్థానం మొదలు పెట్టాలి. అలాంటి కొత్త ఆదిమానవులను చూడలేదు కాని మొదటితరం ఆదిమానవుల అవశేషాలు మానమవుల మెదళ్లలో ఉన్నట్టే ఉన్నాయి.

ప్రజాస్వామ్యంలో ఓటర్లే వీరులు. భోజ్యం కూడా వారిదే ఉండాలి లెక్క ప్రకారం..అలాంటివన్నీ పక్కకుపోయి వాళ్ల మధ్య తేడాలను సృష్టించి విభజించి పాలించు అన్న సూత్రం ఆధారంగా సింహాసనమెక్కాలనే వీరులను ఒక కంట కనిపెడతారు ప్రజలు. అన్నిసార్లూ మోసపోరు వారు. ఈ.వి.ఎంలలో దాగున్న వారి వీరత్వమే దేశానికి దారి చూపాలి. రాజులన్న వారు ప్రజలందరినీ సమానంగా చూడాలని వారు కోరుకుంటారు. ప్రజల గుండెల్లో గుడి కట్టి పాలించే పాలకులు కావాలి వారికి. ■

ఇదేం తీరు!

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడారు. సర్నాలో ఈ నెల 17న ఎన్నికల ర్యాలీలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల్లో భాగమే ఇది. కేవలం ముస్లింలకు లబ్ది చేకూరేలా మతం ప్రాతిపదికన వారు రిజర్వేషన్లు కల్పించాలని భావిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల కోటాలను దోచేసి, వాటిని ముస్లింలకు అందజేయాలని కాంగ్రెస్, ఆర్జేడీలు ప్రయత్నిస్తున్నాయి." అని ఆరోపించారు.

సివాన్‌లోని రఘునాథ్‌పూర్‌లో ఎన్నికల సభలో ఈ నెల 18న అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ, ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వస్తే యూసీసీని తీసుకువచ్చి, ఇలా నాలుగుసార్లు పెండ్లిండ్లు చేసుకోవడానికి స్వస్తి చెబుతుందన్నారు. మదరసాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ, ముల్లాలను ఉత్పత్తి చేసే దుకాణాలను కూడా మూసేస్తామని చెప్పారు. గతంలో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏచూరి ఆ లేఖలో డిమాండ్ చేశారు. పైన పేర్కొన్న ఫిర్యాదులకు గానూ మోడీ, యోగి ఆదిత్యనాథ్, హేమంత బిశ్వశర్మలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పు చేసిన వారందరూ ఉన్నత పదవుల్లో వున్నారనే కారణాలతో నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడంలో ఎన్నికల కమిషన్ విఫలమైనట్టైతే, కమిషన్ నిష్పాక్షికత ప్రశ్నార్థకంగా మారుతుందని, విశ్వసనీయత దెబ్బ తింటుందని ఏచూరి స్పష్టం చేశారు.

తడిసిన ధాన్యానికీ మద్దతు ధర



(మొదటిపేజీ తరువాయి)

హెచ్చరించారు. విడిగా విత్తనాలు కొనుగోలు చేయకుండా కంపెనీల వద్దే కొనాలని రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రశీదులను పంట పూర్తయ్యేవరకు తమ వద్దే ఉంచుకునేలా వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తామని మంత్రులు వివరించారు. "గత సర్కార్ హయాంలో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారు. నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించనున్నాం. రాబోయే కాలంలో గొప్ప మానవ వనరులను తయారు చేసేందుకు ప్రణాళికతో ముందుకు పోతున్నాం, అమ్మ పాఠశాలల కోసం మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశాం. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ కోసం రూ.600 కోట్లు ప్రకటించాం. ఇప్పటికే అందుకు సంబంధించి రూ. 120 కోట్లు విడుదల చేశాం. రాష్ట్రంలో 5600 పాఠశాలలు మూత పడ్డాయి. వాటిని విడతల వారీగా పున: ప్రారంభిస్తాం. జూన్ 12న పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం" అని మంత్రులు వెల్లడించారు. ప్రయివేట్ బడులకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దటమే తమ సర్కార్ లక్ష్యమని పేర్కొన్నారు.

ఆగస్టు 15లోగా రుణమాఫీ

ఈ ఏడాది ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరుతామని క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. " ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ రాష్ట్రమంతా జరుగుతున్నది. ఉత్తర తెలంగాణలోని కొన్ని చోట్ల వర్షాల వల్ల ధాన్యం కొనుగోలులో కొంత ఆలస్యం జరిగింది. మిగిలిన మొత్తాన్ని వారం రోజుల్లో పూర్తిగా కొంటాం, ధాన్యం కొనుగోలుపై బీఆర్ఎస్ డ్రామాలు చేస్తున్నది.

పదేండ్లు రైతులను పట్టించుకోకుండా ఇప్పుడు రైతులపై లేని ప్రేమ ఒలకబోస్తుంది. డీఎస్సీ నోటిఫికేషన్‌పై మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. క్యాబినెట్ భేటీకి సంబంధించిన చాలా అంశాలను జూన్ 5 న తెలియజేస్తాం" అని ఆయన వెల్లడించారు.

ఊబర్ బస్సులకు లైసెన్స్

- త్వరలో ఢిల్లీ రోడ్లపైకి...
- ఆ తర్వాత కోల్‌కతాలో...
- ఆర్టీసీల మనుగడ ప్రశ్నార్థకం



ఢిల్లీ : ప్రజారవాణాలో ప్రభుత్వ రోడ్డురవాణా సంస్థలకు (ఆర్టీసీ) ఉన్న ప్రత్యేక చట్ట రక్షణను కేంద్ర ప్రభుత్వం తొలగించేసింది. మోటారు వాహన సవరణ చట్టం రూపంలో ఈ ప్రతిపాదనను కేంద్రం తెచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు కాగితాల్లోనే ఉన్న ఈ ప్రతిపాదన ఇప్పుడు కార్యరూపంలోకి వచ్చింది. ఈ అంశాన్ని ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) పలు వేదికలపై ప్రస్తావించి, ఆర్టీసీల మనుగడ కోసం కృషి చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు క్యాబ్‌లు, ఆటోలకే పరిమితమైన ఆన్‌లైన్ అగ్రిగేటర్ సంస్థ ఊబర్ బస్సులకు ఢిల్లీ రవాణాశాఖ లైసెన్స్‌లు జారీ చేసింది. త్వరలో ఢిల్లీ రోడ్లపై ఊబర్ బస్సుల్ని నడుపుతామని ఆ సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఈ బస్సుల్ని కూడా తాము అనుమతించిన సర్వీస్ ప్రొవైడర్లు మాత్రమే తిప్పుతారని ఊబర్ షటిల్ ఇండియా హెడ్ అమిత్ దేశ్‌పాండే తెలిపారు.

నిన్న కోల్‌కతా...నేడు ఢిల్లీ

'ఏడాదిగా ఢిల్లీ–ఎన్‌సీఆర్‌తో పాటు, కోల్‌కతాలోనూ ప్రయోగాత్మకంగా బస్సు సేవలు అందిస్తున్నాం. ఢిల్లీ ప్రీమియం బస్ స్కీమ్ కింద ఈ బస్సులను నడుపుతున్నాం. దీనికి సంబంధించిన లైసెన్స్‌ల్ని తాజాగా ఢిల్లీ రవాణా మంత్రిత్వ శాఖ ఇచ్చింది. ఈ తరహా లైసెన్స్ జారీ చేసిన తొలి రవాణా శాఖ ఢిల్లీనే... దీన్ని అందుకున్న తొలి అగ్రిగేటర్‌గా ఊబర్ నిలిచింది' అని అమిత్ దేశ్‌పాండే వివరణ ఇచ్చారు. ఈ బస్సు సర్వీసులకు వారం ముందు నుంచే ప్రయాణికులు బుక్ చేసుకోవచ్చన్నారు. బస్సు రాబోయే సమయం, లైవ్ లొకేషన్, రూట్లను ఎప్పటికప్పుడు ఊబర్ యాప్‌లో తెలుసుకోవచ్చని చెప్పారు. ఒక్కో సర్వీసులో 19 నుంచి 50 మంది ప్రయాణించొచ్చు. ఈ బస్సుల్ని ఉబర్ టెక్నాలజీ సాయంతో స్థానిక ఆపరేటర్లు నడుపుతారు. ఊబర్ బస్సులకు తర్వాతి అనుమతి కోల్‌కతా నుంచి రావల్సి ఉంది. ఇక్కడ కూడా ఏడాది నుంచి ప్రయోగాత్మకంగా ఊబర్ సర్వీసులు నడుస్తున్నాయి. ఢిల్లీలో మొదలైన లైసెన్సుల జారీ త్వరలో కోల్‌కతాకూ చేరనుంది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఒక్కో రాష్ట్రం ఈ తరహా అనుమతులు ఇస్తూ పోతే, ప్రభుత్వ రవాణా సంస్థలైన ఆర్టీసీల మనుగడ ఏం కావాలనేదే ఇప్పుడున్న ప్రశ్న.

జార్ఖండ్‌లో సీపీఐ(ఎం) విస్తృత ప్రచారం



బురిజోడ్, జార్ఖండ్: జార్ఖండ్‌లో సీపీఐ(ఎం) అభ్యర్థుల తరపున పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. రాజ్ మహల్ నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోపిన్ సోరెన్‌కు మద్దతుగా సోమవారం అడ్రో, తులసిపూర్, లాల్ మాటియాలో నిర్వహించిన సభల్లో బృందాకరత్ తదితరులు ప్రసంగించారు. రాజ్‌మహల్ పరిధిలోని వేలాదిమంది గిరిజనులు సరైన నష్టపరిహారం పొందకుండానే నిర్వాసితులుగా మారారు. వారి హక్కుల కోసం సీపీఐ(ఎం) నేతలు అశోక్ షా, రఘువీర్ మండల్, ప్రేమ్ లాల్ సోరెన్ తదితరుల నేతృత్వంలో ఇప్పటికే పలు పోరాటాలు నిర్వహించారు.

రేపట్నుంచి జూడాల నిరవధిక సమ్మె



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బుధవారం నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్టు తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజూడా) తెలిపింది. ఈ మేరకు సోమవారం అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సీహెచ్.జి.సాయి శ్రీహర్ష, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.ఐజాక్ న్యూటన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇదే అంశంపై రాష్ట్ర వైద్యవిద్య సంచాలకురాలు డాక్టర్ ఎన్.వాణిని కలిసి సమ్మె నోటీసును అందజేశారు. నిర్దేశిత సమయంలో ఉపకార వేతనాల విడుదల, పెండింగ్ స్టైఫండ్స్ విడుదల, సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్లకు గతంలో ఒప్పుకున్న మేరకు స్టైఫండ్, ఆంధ్రప్రదేశ్ సీట్లలో తెలంగాణ విద్యార్థులకు 15 శాతం రిజర్వేషన్, ప్రభుత్వాస్పత్రుల్లో భద్రత, పోస్ట్ గ్రాడ్యుయేట్లకు సరిపడేలా కొత్త హాస్టళ్ల నిర్మాణం, ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి కొత్త భవన నిర్మాణం తదితర డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో మౌలిక సదుపాయాల లేమి కారణంగా విద్యార్థులు దూరం నుంచి వస్తున్నారనీ, వారికి అదనంగా రవాణా రూపంలో రూ.12 వేల నుంచి రూ.20 వేల వరకు వెచ్చించాల్సి వస్తుందని చెప్పారు.

జూన్ 2న కేజ్రీవాల్‌ను కస్టడీకి అప్పగించండి

- ప్రత్యేక కోర్టులో ఈడీ పిటిషన్



న్యూఢిల్లీ : మధ్యంతర బెయిల్ ముగిసిన తరువాత అంటే జూన్ 2న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తమకు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి అప్పగించాలని ప్రత్యేక కోర్టులో ఈడీ సోమవారం పిటిషన్ వేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణంకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రస్తుతం కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై ఉన్న సంగతి తెలిసిందే. ఈ బెయిల్ గడువు జూన్ 1 వరకూ ఉంది. జూన్ 2న కేజ్రీవాల్ మళ్లీ కోర్టులో లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే.

ఈ కేసులో కేజ్రీవాల్‌తో పాటు, సహ నిందితురాలు, బీఆర్ఎస్ నాయకురాలు కె.కవితపై విచారణ జరిపేందుకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని సోమవారం ప్రత్యేక జడ్జి కావేరి బవేజాకు ఈడీ తెలిపింది. మంగళవారం తదుపరి వాదనలను జడ్జి విననున్నారు. మరోవైపు కవితకు విధించిన సీబీఐ జ్యుడీషియల్ కస్టడీని జడ్జి జూన్ 2 వరకూ పొడిగించారు.

ఈసెట్‌లో 95.86 శాతం ఉత్తీర్ణత

(మొదటిపేజీ తరువాయి)

3,496 (96.87 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. మెకానికల్ ఇంజినీరింగ్‌కు 3,469 మంది దరఖాస్తు చేస్తే, 3,340 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. వారిలో 3,221 (96.44 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. అత్యల్పంగా బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుకు 48 మంది దరఖాస్తు చేయగా, పది మంది పరీక్ష రాశారు. వందశాతం ఉత్తీర్ణత పొందారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ డి రవీందర్, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఓయూ రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ, ఈసెట్ కన్వీనర్ పి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రెండో వారంలో కౌన్సెలింగ్ షెడ్యూల్ : లింబాద్రి

రాష్ట్రంలో ఈసెట్ అభ్యర్థులకు 25,288 సీట్లు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా లింబాద్రి చెప్పారు. ఆయా కాలేజీల్లో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో భర్తీ కాకుండా మిగిలిపోయిన సీట్లు కూడా ఉన్నాయని వివరించారు. కన్వీనర్ కోటాలో 10,834 సీట్లున్నాయని అన్నారు. వచ్చేనెల రెండో వారంలో ఈసెట్ ప్రవేశాలకు కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేస్తామన్నారు.

రాష్ట్రంలో ఈవినింగ్ ఇంజినీరింగ్ కాలేజీలు : శ్రీనివాస్

పాలిటెక్నిక్ పూర్తి చేసిన ఈసెట్ అభ్యర్థులు ఉద్యోగం చేస్తూనే చదువుకునే వెసులుబాటును ఏఐసీటీఈ కల్పించిందని ప్రవేశాల క్యాంపు అధికారి శ్రీనివాస్ చెప్పారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలోనే 12 ఈవినింగ్ ఇంజినీరింగ్ కాలేజీల్లో తరగతుల నిర్వహణకు అనుమతి ఇచ్చిందని వివరించారు. ఆలస్యంగా అనుమతి రావడంతో ఓయూ ఇంజినీరింగ్ కాలేజీలోనే ప్రవేశాలు చేపట్టామని అన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో 12 కాలేజీల్లో ప్రవేశాలు కల్పిస్తామన్నారు. పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్లు లభిస్తాయని చెప్పారు. వారు ఉద్యోగం చేస్తూనే ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభిస్తుందని వివరించారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇది ఎంతగానో మేలు చేస్తుందన్నారు.

ఈసెట్ ఫలితాల వివరాలు

	దరఖాస్తు	హాజరు	ఉత్తీర్ణత	శాతం
అబ్బాయిలు	16,293	15,643	14,892	95.20
అమ్మాయిలు	7,979	7,687	7,473	97.22
మొత్తం	24,272	23,330	22,365	95.86

ఈసెట్ ర్యాంకర్ల వివరాలు

కోర్సు	టాపర్‌పేరు
1. బీఎస్సీ (మ్యాథమెటిక్స్)	యాదగిరి ఎం
2. కెమికల్ ఇంజినీరింగ్	బంక మనోహర్
3. సివిల్ ఇంజినీరింగ్	గెడొల్లు సుధాకర్‌రెడ్డి
4. సీఎస్ఈ	పంచదార సాయి అశ్రిత్
5. ఈఈఈ	అలువాల గణేష్
6. ఈసీఈ	మేడిశెట్టి నవ్యశ్రీ
7. ఈఐఈ	రెడ్డిమల్ల యమున
8. మెకానికల్ ఇంజినీరింగ్	కిల్లి శ్రీరాం
9. మెటలర్జికల్ ఇంజినీరింగ్	అలవెల్లి ఖ్యాతీశ్వర్
10. మైనింగ్ ఇంజినీరింగ్	రౌతు సాయికృష్ణ
11. ఫార్మసీ	ఎం సాత్విక

డయాగ్నస్టిక్ వ్యవస్థను కుప్పకూల్చిన సర్కార్ : హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రజలకు పూర్తి ఉచితంగా వైద్య పరీక్షలు అందించేందుకు బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన తెలంగాణ డయాగ్నస్టిక్ వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలలలోనే కుప్పకూల్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ట్వీట్ చేశారు.

మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా 36 డయాగ్నొస్టిక్ కేంద్రాలు ఏర్పాటు చేసి, 134 రకాల వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. తద్వారా వైద్య సేవల్లో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపారని తెలిపారు. లక్షలాది మంది నిరుపేద, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం లేకుండా చేసి, నాణ్యమైన వైద్య పరీక్షలను అందించిన డయాగ్నస్టిక్ కేంద్రాలు కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతో, నిర్వహణ లోపంతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితికి తీసుకురావడం ప్రజారోగ్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని హరీశ్ రావు విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి డయాగ్నస్టిక్స్ కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యులకు, సిబ్బందికి ఆరు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయా కేంద్రాల ద్వారా అన్ని రకాల పరీక్షలు, వైద్య సేవలు ప్రజలకు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

పరీక్షలు చేశాకే మరమ్మతులు రూ.600 కోట్ల అంచనా !?

- కంపెనే భరించాలి.. లేకపోతే బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని ఎల్అండ్‌టీకి సర్కారు హెచ్చరిక

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డతోపాటు ఇతర బ్యారేజీలకు మరమ్మతులు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికంటే ముందుగానే పరీక్షలు చేయాలని ఆదేశించింది. ఈమేరకు సోమవారం రాష్ట్ర మంత్రివర్గం సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కాగా గత వారం రోజుల నుంచి జలసౌధలో మరో రకమైన ప్రచారం జరుగుతున్నది. నిర్మాణ సంస్థ లార్సన్ అండ్ టూబ్రో (ఎల్అండ్‌టీ)నే మరమ్మతుల కోసం అవసరమైన నిధులు ఖర్చుపెట్టాలనీ, లేకపోతే ఆసంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని ప్రభుత్వం హెచ్చరించినట్టు సమాచారం. రెండు రోజుల క్రితం అధికారులతో జరిగిన సాగునీటి శాఖ సమీక్షలో సీఎం రేవంత్ స్పష్టంగా చెప్పినట్టు తెలిసింది. మేడిగడ్డతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు దాదాపు రూ.600 కోట్లు అవసరమవుతాయని ఇప్పటికే సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) సమర్పించి రెండు వారాలకుపైగా అవుతున్నది. ఈ వ్యయం మొత్తం పూర్తిగా ఎల్అండ్‌టీ భరించాలని ప్రభుత్వం సదరు నిర్మాణ సంస్థకు సంకేతాలు పంపినట్టు సమాచారం. నైరుతి రుతుపవనాలు త్వరలోనే రానున్నాయి. జూన్ తొలివారంలో రాష్ట్రాన్ని తాకే అవకాశాలు ఉన్నాయి. మరో రెండు వారాల్లో వర్షాకాలం సీజన్ ప్రారంభమైనట్టే. ఈ తరుణంలో బ్యారేజీలకు పరీక్షలు చేసేలోపు వర్షాలు వచ్చే పరిస్థితులున్నాయి. దీంతో మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయడం సాధ్యమవుతుందా? లేదా? తేలాల్సి ఉంది. ఈ విషయమై మాత్రం ఇటు సాగునీటి శాఖ అధికారులు గానీ, అటు ఎల్అండ్‌టీ గానీ స్పష్టత ఇవ్వడం లేదు. ఎల్ అండ్ టీ అసంతృప్తిగానే మరమ్మతులు చేసేందుకు ఒప్పుకుందనే ప్రచారం జరుగుతున్నది. కాగా వానాకాలం సీజన్ వచ్చేలోగా మేడిగడ్డలో ఉన్న ఇసుకమేటలను తొలగించే కార్యక్రమం మాత్రం ఇప్పటికే ఆ సంస్థ చేపట్టింది. దీనికి ప్రధాన కారణం వానలు పడి వరదలు వస్తే వరద ఆగకుండా సాఫీగా వెళ్లిపోయేందుకు ఉపయోగపడుతుందని ఎన్‌డీఎస్‌ఏ మధ్యంతర నివేదిక సమాచారం. ఈ పనులను సైతం మేడిగడ్డ మరమ్మతుల కిందే జమేసుకుని ఆ సంస్థ ప్రచారం చేసుకుంటున్నది. కాగా ఎన్‌డీఎస్‌ఏ ఏం చెబితే ఆ మేరకు పనులు చేయాలని ప్రభుత్వ ఆదేశించడం గమనార్హం. అలాగే జస్టిస్ పినాకిని చంద్రఘోష్ విచారణ కమిషన్ నివేదిక మేరకు కాళేశ్వరం విఫలమవ్వడానికి బాధ్యులను గుర్తించి న్యాయపరంగా శిక్షించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలావుండగా కాళేశ్వరంపై కాగ్ నివేదిక ప్రకారం రూ. 45 వేల కోట్లు ఖర్చుచేస్తేగాని ఆ ప్రాజెక్టు పూర్తయ్యే అవకాశం లేదని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

జూన్ 8, 9 తేదీల్లో చేప ప్రసాదం పంపిణీ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు



నవతెలంగాణ-బంజారాహిల్స్

మృగశిర కార్తీ వచ్చే నెల 8న ఉదయం 11 గంటలకు ప్రవేశిస్తుందని, ఆ రోజు నుంచి మరుసటి రోజు ఉదయం 11 గంటల వరకు చేప ప్రసాదం పంపిణీ చేపడతామని బత్తిని గౌడ్ కుటుంబ సభ్యులు తెలియజేశారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం బత్తిని హరినాథ్‌గౌడ్ తనయుడు అమర్నాథ్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ.. అస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు వంటి శ్వాస సంబంధ వ్యాధుల నివారణకు 190 సంవత్సరాలుగా తమ కుటుంబం చేప ప్రసాదం పంపిణీ చేస్తోందని చెప్పారు. మృగశిర కార్తీ ప్రవేశించిన ఘడియల్లో ఓ పదార్థాన్ని చేప ద్వారా రోగి నోట్లో వేస్తున్నామని తెలిపారు. అది వ్యాధి తీవ్రతను బట్టి రోగి 4 నుంచి 5 ఏండ్లు తీసుకుంటే పూర్తిగా నయమవుతుందన్నారు. తమకు బద్రీ విశాలాల్, పన్నాలాల్ పిట్టి, చైర్మెన్ శరత్ పిట్టి ఈ చేప ప్రసాదం పంపిణీ కోసం అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తున్నారని తెలిపారు. నాంపల్లి ఎగ్జిబిషన్స్ గ్రౌండ్‌లో నిర్వహించే చేప ప్రసాదాన్ని ప్రజలందరూ సద్వినియోగించుకోవాలని కోరారు. చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. ఎప్పటిలాగే ఆర్టీసీ, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, మున్సిపాలిటీ అధికారులు, పోలీసులతో మాట్లాడామని, కావాల్సిన చేపలను సిద్ధం చేయాల్సిందిగా మత్స్య శాఖను లిఖిత పూర్వకంగా కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తిని కుటుంబ సభ్యులు శివ శంకర్ గౌడ్, గౌరీ శంకర గౌడ్, శివ శేఖర్ గౌడ్, సంతోష గౌడ్, మౌళి గౌడ్, రోషన్ గౌడ్, అగ్రవాల్ సేవాదళ్ కన్వీనర్ అజిత గుప్తా, కైలాష్ కేడియా తదితరులు పాల్గొన్నారు.

ఎగిసిన చమురు, బంగారం ఇరాన్ అధ్యక్షుడి మృతి ఎఫెక్ట్



న్యూఢిల్లీ : ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ అజర్ బైజాన్ హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందడంతో చమురు, బంగారం ధరలు పెరిగాయి. రైసీ మరణ వార్తతో వెంటనే సోమవారం చమురు ఎక్కువ ఉత్పత్తి చేసే మధ్యప్రాచ్య ప్రాంతంలో రాజకీయ అనిశ్చితి నెలకొనడంతో చమురు ధరలు పెరిగిపోయాయి. అంతర్జాతీయంగా బంగారం ధరలు కూడా ఎగిశాయి. ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. స్పాట్ బంగారం ఔన్సు ధర 1 శాతం పెరిగి 2,438.44 డాలర్లకు చేరుకుంది. యూఎస్ గోల్డ్ ఫ్యూచర్స్ 1.1 శాతం పెరిగి 2,442.60 డాలర్లుగా నమోదయ్యింది. గ్లోబల్ అనిశ్చితులు ఏర్పాడితే ఇన్వెస్టర్లు పసిడిపై పెట్టుబడులను సురక్షితంగా భావించడంతో ఆ లోహనికి డిమాండ్ పెరుగుతంది. చమురు బ్యారెల్‌కు 41 సెంట్లు లేదా 0.5 శాతం పెరిగి 84.39 డాలర్లకు చేరుకుంది.

రేవ్ పార్టీ కలకలం

- తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ, సినీ ప్రముఖులు?
- పోలీసుల అదుపులో 100 మంది
- కాకాణి స్టిక్కర్‌తో కారు!
- సంబంధం లేదన్న మంత్రి



అనంతపురం : బెంగళూరులో జరిగిన ఒక రేవ్ పార్టీ తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపింది. ఈ పార్టీలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలకు చెందిన పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు, వారి కుటుంబాలకు చెందిన వారు ఉండటమే దీనికి కారణం. అధికారికంగా పేర్లు వెల్లడించకపోవడంతో పోలీసుల అదుపులో ఉన్నారంటూ పలువురి పేర్లు ప్రచారంలోకి వస్తున్నాయి. రేవ్‌పార్టీ వద్ద రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ స్టిక్కర్ తో ఉన్న ఒక కారు దొరికినట్లు ఎలక్ట్రానిక్ మీడియాలో పెద్దఎత్తున ప్రచారమైంది. దీనిని ఆయన ఖండించారు. ఆ కారుతో తనకు సంబంధంలేదని, స్టిక్కర్ అసలైనదా, కాదా అన్నది పోలీసులు తేలుస్తారని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆ వాహనంలో ఒక పాస్‌పోర్టు కూడా దొరికిందని చెబుతున్నారు. ఆ పాస్‌పోర్టు ఎవరిదన్న విషయాన్ని పోలీసులు ప్రకటించలేదు.

ఏం జరిగింది?

బెంగళూరులోని ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని ఒక ఫామ్‌హౌస్‌లో ఆదివారం రాత్రి ఒక బర్త్‌డే పార్టీ పేరుతో రేవ్‌పార్టీని నిర్వహించినట్లు పోలీసులు చెబుతున్నారు. పార్టీ తెల్లవారుజామున మూడు వరకు కొనసాగడంతో బెంగళూరు నగర క్రైమ్ బ్రాంచ్ పోలీసులు పక్కా వ్యూహం ప్రకారం దాడి చేశారు. బృందాలుగా విడిపోయి జరిపిన దాడిలో మద్యంతో పాటు, పెద్దఎత్తున డ్రగ్స్, కొకైన్ , ఎండిఎంఎ మాత్రలను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన వాసు అనే వ్యక్తి ఈ పార్టీ ని నిర్వహించారని, హైదరాబాద్ కాన్‌కార్డు సంస్థ గోపాల్‌రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో రేవ్ పార్టీ నిర్వహించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. మొత్తం వందమందిని పోలీసులు అదుపులోకి తీసుకోగా వారిలో 25 మంది యువతులున్నారు.

విమానంలో తరలింపు

ఈ పార్టీ కోసం యువతీయవకులను విమానంలో తరలించినట్లు పోలీసులు నిర్ధారించారు. హాజరైన వారిలో పలువురు ఖరీదైన కార్లలో వచ్చారు.సంఘటన స్థలంలో 15 విలువైన కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

హేమ... శ్రీకాంత్ ఉన్నారా...?

ఈ పార్టీలో సినీ నటి హేమ ఉన్నట్లు మీడియాలో ప్రసారమైంది. దీనిని ఆమె ఖండించారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని ఆమె ఒక వీడియోను విడుదల చేశారు. అయితే, ఈ వీడియో విడుదలైన కాసేపటికే హేమ పార్టీలో పాల్గొన్నట్లు బెంగళూరు పోలీసులు ఒక ప్రకటన విడుదల చేసినట్లు సమాచారం. ఇదే విధమైన ప్రచారం శ్రీకాంత్‌పై కూడా జరిగింది. ఆయన కూడా దీనిని ఖండించారు. తానెప్పుడు అటువంటి పార్టీలకు వెళ్లలేదని, ఆ సంస్కృతి తనది కాదని పేర్కొన్నారు. జానీ మాస్టర్ పై కూడా ఇటువంటి ప్రచారమే జరగ్గా ఆయన కూడా ఖండించారు.

మైనారిటీలకు మేం వ్యతిరేకం కాదు

(మొదటిపేజీ తరువాయి)

కూడా తెరవడానికి పోరాడాల్సిన పరిస్థితులు వున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజల ప్రేమాభిమానాలతో రికార్డు స్థాయిలో తీర్పు వస్తుందన్నారు. ముఖ్యంగా తూర్పు, దక్షిణ ప్రాంతంలో పరిస్థితి మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దాదాపు 400 సీట్ల వరకు వస్తాయన్నారు.

ఈ రాజ్యాంగమే లేకపోతే, తనవంటి సామాజిక ఆర్థిక నేపథ్యం కలిగిన వ్యక్తి ఇంతటి స్థాయికి రాలేదని మోడీ వ్యాఖ్యానించారు. "నేను స్వప్రయోజనాల కోసమే పనిచేశానని మీరందరూ అనుకున్నా నష్టం లేదు, ఎందుకంటే రాజ్యాంగ సంక్షేమంలోనే నా స్వంత సంక్షేమం వుంది" అని మోడీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల గురించి తామేదైనా చేస్తామనడం అసంబద్ధమైనదిగా మోడీ కొట్టిపారేశారు.

ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ఆమోద ముద్ర అంటూ, అలాగే తాము తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని కూడా అంగీకరించినట్లయిందని మోడీ వ్యాఖ్యానించారు. హింస అనేది చరిత్రగా నిలిచిపోయేలా జమ్మూ కాశ్మీర్‌ను తీర్చిదిద్దాలని అనుకున్నామని చెప్పారు. కాశ్మీర్‌కు సంబంధించి తమ ప్రభుత్వానికి సుదీర్ఘమైన వ్యూహం వుందన్నారు. రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరిస్తామని చెప్పాం. దానికే కట్టుబడి వున్నామని స్పష్టం చేశారు.

తన హయాంలో లక్ష కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశామని మోడీ చెప్పుకున్నారు. అవినీతిపై పోరాటం అనేది అత్యంత తీవ్రమైనదని వ్యాఖ్యానించారు. ఎవరి జోక్యం, అంతరాయం లేకుండా విధులను పూర్తిగా నిర్వర్తించుకునేందుకు చట్టబద్ధమైన సంస్థలను అనుమతించామన్నారు.

తమ కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి వంద రోజుల పాలన గురించి మాట్లాడుతూ ఇదేమీ తమకు కొత్త కాదని, గతంలో కూడా ఇలాంటివి చేశామని చెప్పారు. ఈసారి దేశ యువశక్తిపై సూచనలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఒక దేశం, ఒక ఎన్నిక గురించి మాట్లాడుతూ, ఇవన్నీ తమ ఎన్నికల ప్రణాళికలో భాగమేనన్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే నిరుద్యోగానికి సంబంధించి తమ ప్రభుత్వం నమోదు చేసిన రికార్డు అత్యుత్తమమైనదని వ్యాఖ్యానించారు. ప్రాంతీయ అనుసంధానతను, వాణిజ్య కార్యకలాపాలను పెంపొందించేం దుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ప్రజల ఆశీస్సులే తనను ముందుకు నడిపిస్తున్నాయని మోడీ పేర్కొన్నారు. ప్రపంచ శాంతి, భద్రత, అభివృద్ధిలతో కూడిన ఎజెండాను అమలు చేసేందుకు ఉద్దేశించిన అన్ని కీలక సదస్సుల్లోనూ భారత్ పాల్గొంటుందని చెప్పారు. వచ్చే నెల్లో జీ-7 సమావేశం, ఉక్రెయిన్ శాంతి సదస్సులకు హాజరవుతున్నామని చెప్పారు. పేద దేశాల వాణిని భారత్ వినిపిస్తుందన్నారు.

జిబ్రానిక్స్ నుంచి జిబ్-అయోన్ హెడ్‌సెట్



చెన్నయ్ : ఎలక్ట్రానిక్ ఆడియో, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ జాబ్రానిక్స్ కొత్తగా జిబ్-అయోన్‌ను విడుదల చేసింది. ఈ వైర్‌లెస్ హెడ్‌సెట్ 110 గంటల పాటు బ్యాక్‌అప్ కలిగి ఉందని తెలిపింది. దీని ధరను రూ.1,999గా నిర్ణయించింది. టైప్ సి చార్జింగ్ ప్లగ్‌తో అందుబాటులోకి తెచ్చింది.

కేవలం 10 నిమిషాల పాటు ఛార్జింగ్ చేస్తే 10 గంటల పాటు నిరంతరాయంగా ఆడియో వినవచ్చని జిబ్రానిక్స్ కో ఫౌండర్ ప్రదీప్ దోషి తెలిపారు. తేలికపాడి ఈ హెడ్‌సెట్‌ను అత్యంత స్టైలిష్‌గా డిజైన్ చేశామన్నారు. ఇది అమెజాన్‌లో లభిస్తుందన్నారు.

అసాంజేకు ఉపశమనం

- అప్పగింతపై అప్పీల్ చేసుకునేందుకు అవకాశం

లండన్ : వికిలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజేకు ఇంగ్లండ్ హైకోర్టు సోమవారం ఉపశమనం కలిగించింది. తనను అమెరికాకు అప్పగించడం నిర్ణయంపై అప్పీల్ చేసుకునేందుకు అసాంజేకు హైకోర్టు అవకాశం ఇస్తూ తీర్పు ఇచ్చింది. సున్నితమైన మిలటరీ, దౌత్య వివరాలు ప్రచురించారని, గూఢచర్య చట్టాన్ని ఉల్లంఘించారని వంటి ఆరోపణలతో అమెరికా అసాంజేపై అభియోగాలు మోపింది. అసాంజేను తమకు అప్పగించాలని ఇంగ్లండ్‌ను కోరింది. దీంతో మరణ శిక్ష వర్తించదు, వాక్ స్వాతంత్ర్య హక్కులకు భంగం కలిగించమనే అమెరికా ఇచ్చిన రెండు హామీలతో అసాంజేను అప్పగించడానికి ఇంగ్లండ్ ముందుకు వచ్చింది. అయితే అమెరికా హామీలు 'అమలు కానీ హామీలు' అంటూ కోర్టు అసాంజే తరుపు న్యాయవాదులు ఆశ్రయించారు. సోమవారం కోర్టు తీర్పు వెలువడిన వెంటనే కోర్టు వెలుపల గుమిగూడిన జనం హర్షధ్వానాలు చేశారు. ఈ సందర్భంగా అసాంజే భార్య స్టెల్లా మాట్లాడుతూ అమెరికా వాదనలు ఖండించారు. అలాగే ఈ కేసును జర్నలిస్టులపై దాడిగా అభివర్ణించారు. 2019లో అసాంజే అత్యంత భారీ భద్రత కూడిన బెల్మార్ష్ జైలులో ఉంటున్నాడు.అసాంజేకు ఉపశమనంఅప్పగింతపై అప్పీల్ చేసుకునేందుకు అవకాశం

డ్రైవింగ్ స్కూళ్లపై ఆర్టీఏ నజర్!

- అనుమతులు లేకుండానే రోడ్లపైకి వాహనాలు
- ఒకే పర్మిట్‌తో ఐదారు కార్లు
- గ్రేటర్‌లో వందల సంఖ్యలో
- అనుమతిలేని స్కూళ్లు.. రంగంలోకి దిగిన ఆర్టీఏ ప్రత్యేక బృందాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



డ్రైవింగ్ స్కూళ్లు, వాటి నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రవాణాశాఖ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. పర్మిషన్ పత్రాలు లేకుండానే వాహనాలు రోడ్లపైకి ఎడాపెడా వచ్చేస్తున్నాయి. కొంతమంది నిర్వాహకులైతే ఒక డ్రైవింగ్ స్కూల్ పేరుతో పర్మిట్ తీసుకుని అదనంగా అయిదారేసి కార్లు తిప్పుతున్నట్టు తెలిసింది. దీనికితోడు ఫీజుల విషయంలో నియంత్రణ లేకపోవడంతో అందినకాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఇప్పటివరకు ఆర్టీఏ అధికారులు దీనిపై పెద్దగా దృష్టి పెట్టకపోవడంతో నిర్వాహకులు ఇష్టానుసారం చేసుకుంటూ పోయారని తెలుస్తోంది. ఈ క్రమంలో రవాణాశాఖకు పలువురి నుంచి ఫిర్యాదులు అందడంతో ఆయా స్కూళ్లపె దృష్టి పెట్టింది. తాజాగా హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ సి.రమేష్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి తనిఖీలు చేపడుతున్నాయి. ఇప్పటికే కొన్నిచోట్ల ఈ తనిఖీలు చేపట్టి డ్రైవింగ్ స్కూళ్లపై కేసులు నమోదు చేయడంతోపాటు జరిమానా వసూలు చేసే పనిలో పడ్డారు.

గ్రేటర్ పరిధిలో సుమారు 500కుపైనే డ్రైవింగ్ స్కూళ్లు ఉంటాయి. ఇందులో హైదరాబాద్ ఆర్టీఏ పరిధిలో 200 వరకు ఉండగా.. మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో మరో 300 స్కూళ్లు పనిచేస్తున్నాయి. ఈ స్కూళ్ల నిర్వాహకులు కార్లు, అవసరమైతే టూ-వీలర్ వాహనాలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేస్తున్నారు. ఈ సెంటర్లలో ప్రతినెలా వందల మంది శిక్షణ పొందుతున్నారు. అయితే, గ్రేటర్‌లోని మూడు జిల్లాల పరిధిలో వెలిసిన 500పైగా డ్రైవింగ్ స్కూళ్లలో సుమారు 200కుపైగా అనుమతుల్లేనివి ఉన్నట్టు సమాచారం. ఇందులో చాలామంది నిర్వాహకులకు కనీస అవగాహన లేదు. కాగా, ఆయా డ్రైవింగ్ స్కూళ్లలో మెకానికల్, థియరీ క్లాసులు నిర్వహించకుండానే సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారని తెలిసింది. ఆర్టీఏ అధికారుల తనిఖీల్లోనూ ఇవే వెలుగు చూస్తున్నాయి. కొంతమంది నిర్వాహకులు కనీస ప్రమాణాలు పాటించడం లేదు. లెర్నింగ్ లైసెన్స్ లేకుండా డైరెక్టుగా స్టీరింగ్ ఇచ్చేస్తున్నారు. శిక్షణకు వచ్చే వారి భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం లేదు. కొన్నిచోట్ల నిర్వాహకులు ఐదారేండ్లు దాటినా సదరు డ్రైవింగ్ స్కూల్ పర్మిట్, ఆర్సీ రెన్యూవల్ చేసుకోకపోవడంతో పాటు ఒకే పర్మిట్‌పై అదనంగా నాలుగైదు కార్లను తిప్పుతున్నట్టు ఆర్టీఏ అధికారుల దృష్టికి వచ్చింది. అలాంటి వారిపై కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. గతంలోనూ వీరిపై అధికారులకు ఫిర్యాదులు అందినప్పటికీ చూసీచూడనట్టు వదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు వీటిపై సీరియస్‌గా దృష్టిసారించాలని ఆర్టీఏ అధికారులు నిర్ణయించడంతో డ్రైవింగ్ స్కూళ్ల నిర్వాహకుల్లో ఆందోళన మొదలైంది. ఆర్టీఏ కార్యాలయాలకు పరుగులు పెడుతున్నారు.



ఇష్టానుసారంగా తిప్పేస్తున్నారు.. !

డ్రైవింగ్ స్కూళ్ల నిర్వాహణకు సంబంధించి అన్ని నియమ నిబంధనలు పాటించారా? లేదా అనేది ఆర్టీఏ పరిశీలిస్తుంది. దరఖాస్తులను పరిశీలించి వాటికి ఐదేండ్ల వ్యవధితో లైసెన్స్ జారీ చేస్తుంది. అనంతరం వాటిని నియమిత కాలం ప్రకారం రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. లైసెన్స్ ఫీజు రూ.10 వేలు ఉంటుంది. చాలావరకు డ్రైవింగ్ స్కూళ్ల నిర్వాహకులు లైసెన్సులను రెన్యువల్ చేసుకోకుండా వాహనాలను తిప్పుతున్నారు. అక్రమంగా డ్రైవింగ్ స్కూల్స్ ఆఫీసులను నడిపిస్తున్నారు. మరికొంత మంది ఒక పర్మిట్‌పై పదుల సంఖ్యలో స్కూళ్లను నిర్వహిస్తున్నారు. ఇందులో చాలా స్కూళ్లు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వకుండా లైసెన్సులు ఇప్పించి చేతులు దులుపుకుంటున్నాయి. దాంతో వారు సరైన శిక్షణ లేకుండా రోడ్ల మీదకు వాహనాలను తీసుకొస్తూ తరచూ ప్రమాదాలు చేస్తూ.. ఇతరులను సైతం ప్రమాదాల బారిన పడేస్తున్నారు.

రూల్స్ ఇలా..

డ్రైవింగ్ స్కూల్ నిర్వహించాలనుకుంటే.. ఇన్‌స్ట్రక్టర్ తప్పనిసరిగా ఆటోమొబైల్, ఐటీఐ (డీజిల్ మెకానిక్) కోర్సు పూర్తిచేసి ఉండాలి. ట్రెనింగ్ తీసుకునేవారికి డ్రైవింగ్‌లో మెళకువలు నేర్పేందుకు శిక్షణ తరగతులు నిర్వహించాలి. వీటి కోసం తప్పనిసరిగా క్లాస్ రూం ఏర్పాటు చేసుకోవాలి. డ్రైవింగ్ నేర్చుకునే వాహనానికి డ్యూయల్ క్లచ్, ఎక్స్‌లేటర్, బ్రేక్ తప్పనిసరిగా ఉండాలి. నిష్ణాతులైన డ్రైవర్లు శిక్షణ ఇవ్వాలి. అదే విధంగా వాహన విడిభాగాలపై పూర్తి అవగాహన కల్పించాలి. వాహనంపై డ్రైవింగ్ శిక్షణ పొందే అభ్యర్థులకు అవగాహన క్లాసులు నిర్వహించాలి. పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన తర్వాత స్కూల్ నుంచి సర్టిఫికెట్ జారీ చేస్తారు. ఆ తరువాత ఆర్టీఏ కార్యాలయానికి వెళ్లి డ్రైవింగ్ లైసెన్స్ పొందాల్సి ఉంటుంది.

అవకతవకలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోండి

- ఏ.సంజయ్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్మసీ విద్యావ్యవస్థను నీరుగార్చేలా అవకతవకలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు ఏ.సంజయ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2021-2022 లో అప్పుడున్న తెలంగాణ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్, , డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ప్రస్తుత డిప్యూటీ డైరెక్టర్ రాందాస్ ఈ అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. డిప్లొమా ఫార్మసీ ఫెయిల్ అయిన వందలాది మంది విద్యార్థులకు ఇష్టా రాజ్యంగా రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ సర్టిఫికెట్ లు జారీ చేశారని తెలిపారు. రిజిస్ట్రార్ స్థాయి వ్యక్తి చేసిన ఇలాంటి చర్యలతో ఫార్మసీ విద్యార్థులు, ఫార్మసీ విద్యావేత్తలు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. "ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా " విద్యా చట్టం ప్రకారం ఫార్మసీ పరీక్షల్లో అన్ని సబ్జెక్ట్స్ పాసైన వారికి మాత్రమే రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ నమోదు చేసి రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ సర్టిఫికెట్ జారీ చేయాలని స్పష్టం చేశారు. ఈ సర్టిఫికెట్ల జారీ ఆ చట్టానికి విరుద్ధంగా చేశారని వివరించారు.

సకాలంలో తూకం వేయట్లే

- ధాన్యం కొనుగోలుపై రైతుల రాస్తారోకో
- వర్షాలతో ధాన్యం తడిచిముద్దవుతుందని ఆందోళన



నవతెలంగాణ-దోమకొండ/నిజాంసాగర్

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం సకాలంలో వేయడం లేదని, దాంతో వర్షాలకు తడిచి ముద్దవుతుందని రైతులు వాపోయారు. తూకం వేసిన ధాన్యం సైతం లారీల కొరతతో తరలించకపోవడంతో బస్తాలు సైతం తడిచి ధాన్యం మొలకెత్తుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు వెంటవెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంతో పాటు, నిజాంసాగర్ మండలం అచ్చంపేట్ సొసైటీ పరిధిలోని రైతులు నిజాంసాగర్ ప్రధాన రహదారిపై సోమవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రం వద్ద అధికారుల నిర్లక్ష్యం, లారీల కొరత వల్ల కొన్ని రోజుల నుంచి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం మ్యాచర్ వచ్చినా సకాలంలో కాంటా వేయకపోవడంతో వర్షాలకు ధాన్యం తడిసి మొలకలు వస్తున్నాయని తెలిపారు. సకాలంలో లారీలు రప్పించి తరలించకపోవడంతో తూకం వేసిన ధాన్యం సైతం తడిచి ముద్దయిందని వాపోయారు. ప్రభుత్వం నిర్ణయించిన తూకం కంటే ఎక్కువగా జోకుతున్నారని దాంతో తీవ్రంగా నష్టపోతున్నట్టు చెప్పారు.

కొనుగోలు సైతం నెమ్మదిగా సాగుతున్నాయని, ధాన్యం కుప్పలు ఎక్కడికక్కడే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం సకాలంలో తూకం వేయాలని, తరుగు పేరిట లూటీ చేయడం మానాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనలతో వాహనాలు బారులు తీరాయి. పోలీసులు, అధికారులు వచ్చి వేగంగా కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

'జల వనరులు' ఎమ్‌డీగా విజయ భాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్

రాష్ట్ర జల వనరుల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా విజయ భాస్కర్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అదేశాలు జారీ చేసింది . ఈ.మేరకు సాగునీటి శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు ఇచ్చారు . విజయభాస్కర్ రెడ్డి ప్రస్తుతం నాగర్ కర్నూల్ సీఈ గా ఉన్నారు .జల వనరుల సంస్థ వైస్ చైర్మెన్‌గా కూడా అదనపు బాధ్యతలు ఆయనకే అప్పగించారు .

9999.. రికార్డు బ్రేక్..!

- రూ.25.50 లక్షలు పలికిన ధర
- గతేడాది ఆగస్టు ఈ-వేలంలో 21.60లక్షలు పలికిన వైనం
- ఆర్టీఏకు ఒక్కరోజే 43.70 లక్షలకు పైగా ఆదాయం
- టీఎస్ నుంచి టీజీకి మారినా తగ్గని క్రేజ్

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఆర్టీఏ జారీ చేసే వాహన ఫ్యాన్సీ నెంబర్లకు ఉండే డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కారేదైనా ప్రస్తుతం ఫ్యాన్సీ నెంబర్‌ను వాహనదారులు ఓ స్టేటస్ సింబల్‌గా భావిస్తున్నారు. మరికొందరు ప్రెస్టేజీ, క్రేజీ కోసం, అదృష్ట సంఖ్యగా భావించి తీసుకుంటుండటంతో రవాణాశాఖకు బాగా ఆదాయం వస్తోంది. నచ్చిన నెంబర్ కోసం లక్షలు ఖర్చు పెట్టేందుకైనా వాహనదారులు సిద్ధపడుతున్నారు. 9999 నంబర్ ఈసారి ఆర్టీఏ చరిత్రలోనే రికార్డు స్థాయిలో రూ.25.50లక్షలు పలకడమే ఇందుకు నిదర్శనం.

2023 ఆగస్టులో నిర్వహించిన ఈ-వేలంలో ఆల్‌నైన్స్ రూ.21.60 పలికింది. అయితే ఈసారి ఒక ప్రత్యేకత ఉంది. ఈ ఏడాది మార్చి 15 నుంచి 'టీఎస్' బదులుగా టీజీ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా కొత్త సిరీస్ ప్రారంభమైన విషయం తెలిసిందే. టీజీ సిరీస్ ప్రారంభమైన తొలిసారి ఆల్‌నైన్స్‌కు ఈ బిడ్డింగ్‌లో రికార్డు ధర పలకడంతో రవాణాశాఖ ఉన్నతాధికారులు సంతోషంగా ఉన్నారు. సెంట్రల్ జోన్‌లోని ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఫ్యాన్సీ నెంబర్ల ఈ-వేలంలో వినియోగదారులు పోటీపడ్డారు. ఈ వేలం ద్వారా సుమారు రూ.43,70,284 ఆదాయం వచ్చిందని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ తెలిపారు. వాహనదారులు స్టేటస్, క్రేజీ, న్యూమరాలజీ పేరుతో ప్రత్యేక నెంబర్లను తీసుకుంటుండటం.. నెంబర్ల కేటాయింపు ఆన్‌లైన్ విధానంలో పూర్తి పారదర్శకంగా కేటాయిస్తుండటంతో ఇష్టమైన నెంబర్ కోసం ఎంతైనా చెల్లించేందుకు పోటీపడుతున్నారని రవాణాశాఖలో ఇది అరుదైన రికార్డు అని ఆయన చెప్పారు. వాహనదారులకు పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా రవాణాశాఖ ఫ్యాన్సీ నెంబర్లను ఆన్‌లైన్ విధానంలో కేటాయిస్తోందని జేటీసీ తెలిపారు.



సోమవారం నిర్వహించిన ఆన్‌లైన్ ఈ-వేలంలో సోనీ ట్రాన్స్‌పోర్టు సొల్యూషన్ అనే సంస్థ తమ టాయోటా ల్యాండ్ క్రూజర్ ఎల్ఎక్స్ కోసం రూ.25.50లక్షలు చెల్లించి టీజీ09 9999 నెంబర్‌ను దక్కించుకుంది. అదే విధంగా టీజీ09ఏ 0006 నెంబర్‌ను రామకృష్ణ యర్రమనేని రూ.2.76లక్షలు వెచ్చించి సొంతం చేసుకున్నారు. కాగా, టీజీ09ఏ 0005 నెంబర్‌ను ఆరో అడ్వర్టైజింగ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ రూ.1.80లక్షలు, టీజీ09ఏ 0009 నంబర్‌ను ఎస్‌కే కార్ లాంజ్ 1.10లక్షలు చెల్లించి కైవసం చేసుకున్నాయి. అదేవిధంగా టీజీ09ఏ 0019 నెంబర్‌ను గోపాలకృష్ణ యలమంచిలి రూ.1.20లక్షలు, టీజీ09 9799 నెంబర్‌ను విలియం కెని సంధ్య జలగం రూ.1.16లక్షలు వెచ్చించి సొంతం చేసుకున్నారు. ఫలితంగా ఒక్కరోజులో రవాణాశాఖ ఖజానాకు రూ.43,70,284 ఆదాయం చేకూరింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
హైదరాబాద్
మంగళవారం | మే 21, 2024 | www.navatelangana.com

టంగుటూరి ప్రకాశం ధీరోదాత్తతను స్ఫూర్తిగా తీసుకోవాలి



డాక్టర్ మోహన రావు నిరం జన్ దేశాయ్ దైవజ్ఞ శర్మ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

నవతెలంగాణ-కల్చరల్

బ్రిటిష్ ప్రభుత్వంను ఎదిరించడంలో కానీ ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా నిబద్ధత నిజాయితీ కలిగిన నాయకునిగా పని చేసిన టంగుటూరి ప్రకాశం పంతులు ధీరోదాత్తత నేటి యువతే కాకుండా భవిష్యత్తు తరాలు కూడా స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమల ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. ప్రకాశం అధ్యయన సంస్థ నిర్వహణ టంగుటూరి ప్రకాశం జయంతి సందర్భంలో రాష్ట్ర శాసన సభ ముందు వున్న ప్రకాంశం విగ్రహంకు నివాలర్పించారు. శ్రీధర్ బాబు పాల్గొని మాట్లాడుతూ తెలుగు వారు అందరికీ గర్వకారణం ప్రకాశం అన్నారు. ఆయన ఆలోచనలు ఆశయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా గ్రహిస్తుందన్నారు. అధ్యయన సంస్థకు ప్రభుత్వ సహకారం వుంటుందని హామీనిచ్చారు. ప్రకాశం మనుమడు శ్రీరామ్ మాట్లాడుతూ బ్రిటిష్ సైన్యంచే గౌరవ వందనం స్వీకరించిన ఏకైక తెలుగు వారు ప్రకాశం అన్నారు. శాసన మండలి సభ్యులు వాణీ దేవి, టంగుటూరి గోపాల కృష్ణ, సంస్థ సలహాదారు రామచంద్ర రావు, వేణుగోపాల్ చారి వాణీ ప్రదీప్

ఫీవర్ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



నవతెలంగాణ-అంబర్‌పేట

కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి. రోహిన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అంబర్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లకుంటలోని ఫీవర్ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఆస్పత్రిలోని రెండు, మూడు, చిన్న పిల్లల వార్డులలో రోగులకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శంకర్, ఆర్ఎంఓ డాక్టర్ జయలక్ష్మి, సిఎస్ఆర్ఎమ్ఓ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి, అజయ్ కుమార్, శ్యామ్ రావు, కట్టెల సుభాష్, ధనార్జన రెడ్డి, రామ్మోహన్ రావు, సిహెచ్ మురళి, మహేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, ఎస్. గిరి, శరత్, మధు, హరినాథ్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపుల అక్రమ షాపు కబ్జాలను తొలగించాలి

- చార్మినార్ జోనల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-ధూల్‌పేట్

బన్నాక నుండి చార్మినార్ వరకు రోడ్డుకు ఇరువైపుల అక్రమ షాపు కబ్జాలను తొలగించాలని ఆవాజ్ సౌత్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్ అన్నారు. ఆవాజ్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బన్నాక ఏసీపీ ఆఫీసు నుండి అస్మోల్ హెరీటల్ చౌరస్తా, తలా బ్యట్ట, విక్టోరియ హెరీటల్ వరకు ఇరువైపుల షాపు యాజమానులు రోడ్డును ఆక్రమించి తమ సామాగ్రి, వస్తువులు రోడ్డుపై పెట్టి క్రయ విక్రయాలు కొనసా గిస్తున్నారన్నారు. దీంతో పాదచారులు, వాహనదారులను తీవ్రమైన ఇబ్బం దులకు గురి చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో తీవ్ర అంతరాయం ఏర్పడు తుంద న్నారు. ప్రయాణీకుల రాకపోకల సమస్యగా మారి గొడవలకు దారి తీస్తున్నా యని వివరించారు. తక్షణమే జీహెచ్ఎంసీ సిబ్బంది ద్వారా నోటీసులు జారీ చేసి, ట్రాఫిక్ జామ్ చేస్తున్న అక్రమ షాపు యజమానులపై కఠిన చర్యలు తీసు కోవాలని కోరారు. వాహనదారులు, ప్రజల రాకపోకలను ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి గులాం నసీర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి'

- తెలంగాణ వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, విద్యతో పాటుగా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్ సూచించారు. తెలంగాణ వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం, రాష్ట్ర దశాబ్ది ఉత్సవ వేడుకల్లో భాగంగా క్రీడా ఉత్సవాలు-2024ను ఆర్ విఎల్ఎల్ బీఎస్ క్రీడా పోటీలు, స్టేట్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్లోళ్ల సంగమేశ్వర్, సంఘం గౌరవ అధ్యక్షులు వెన్నె ఈశ్వరప్ప మాట్లాడుతూ తాము ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 21 టీమ్స్ పాల్గొన్నాయని, ఈ టీమ్స్‌ను దాటుకుని మొదటగా హైదరాబాద్ చార్మినార్ (భవాని జువెలర్స్), భవాని టైగర్స్ టీమ్స్ ఫైనల్ గా విజేతలుగా నిలిచాయని వారు తెలిపారు.ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రావణి, క్రీడాకారులు పాల్గొన్నారు.

'22న మాదరి భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతి ఉత్సవాలు'

- ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణ దళిత జన వైతాళికులు, సంఘ సంస్కర్త మాదరి భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతి ఉత్సవాలను ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ఆధ్వర్యంలో ఈ నెల 22న సాయంత్రం 5.30 గంటలకు చాదర్ ఘాట్ లోని ఆది హిందూ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు లీగ్ అధ్యక్షులు రాహుల్ అమ్లోక్ శాస్త్రి, ప్రధాన కార్య దర్శి ఎం.అజయ్ గౌతమ్, మేనేజింగ్ ట్రస్టీ బి.ఎస్.జ్ఞానప్రకాష్, వైస్-ప్రెసిడెంట్ డి.బాలనర్సింహ సోమవారం తెలిపారు. ఈ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడానికి జీవోను జారీ చేశారని గుర్తు చేశారు. సాంఘీక సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో 22న ఉదయం భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని, తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల్లో ఆయన జయంతి ఉత్సవాలను జరపనున్నారని వారు పేర్కొ న్నారు. సాయంత్రం ఆది హిందూ భవన్‌లో నిర్వహించే ఈ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ, గౌరవ అతిథులుగా పత్రికా సంపాదకులు సతీష్ చందర్, ప్రముఖ కవి, గాయకుడు జయరాజ్, అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఆచా ర్యులు ప్రొఫెసర్ ఈ.సుధారాణి, ప్రముఖ చరిత్రకారులు డా.సంగిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు.

పైసా పెట్టుబడి లేకుండా కోట్లలో సంపాదన

- వేలల్లో బ్యాంక్ ఖాతాలు, సిమ్‌కార్డుల సేకరణ..
- కాల్ సెంటర్ల ఏర్పాటు
- సైబర్ కేసులపై ప్రత్యేక విచారణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

పైసా పెట్టుబడి లేకుండా సైబర్ నేరస్తులు రోజుకో తీరులో మోసాలకు పాల్పడుతూ కోట్లలో సంపాదిస్తున్నారు. లక్కీడ్రాలు, బ్యాంక్ వివరాలు అప్‌డేట్ చేస్తామని, కేవైసీ, ఆధార్ అప్‌డేట్, డెబిట్, క్రెడిట్ కార్డుల లిమిట్ పెంచుతామని, షేర్‌మార్కెట్, బిట్ కాయిన్ వ్యాపారం పేరుతో కొందరు మోసాలకు పాల్పడుతుంటే, మరికొందరు ఉద్యోగాలు, రుణాలు, వీసాలు ఇప్పిస్తామంటూ దంటుకుంటున్నారు. తాజాగా మీకు ఇలీగల్ పార్శిల్ వచ్చిందని, లేదా మీ బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు వేశారని పోలీస్ విచారణకు రావాలంటూ బెదిరిస్తూ కూర్చున్న చోటే ఆన్‌లైన్ అడ్డాగా కోట్లు కొల్లగొడుతున్నారు. పోలీసులకు చిక్కకుండా కమీషన్ల మీద బ్యాంక్ ఖాతాలు, సిమ్‌కార్డులను సేకరిస్తున్నారు.

లింక్‌లు, మెసేజ్‌లతో

ప్రతి సెల్‌ఫోన్‌లో ఇప్పుడు డిజిటల్ లావాదేవీలకు సంబంధించిన ఏదో ఒక యాప్ ఉంటుంది. కొన్ని యాప్‌లు నేరుగా ఖాతాదారుడు డౌన్‌లోడ్ చేసుకొని, పూర్తి వివరాలతో ఆపరేట్ చేస్తుండగా, మరికొన్ని సంస్థలు కేవైసీ ఫారాన్ని ఖాతాదారుడు అప్‌లోడ్ చేసిన తర్వాత, ఆయా కంపెనీల వారు నేరుగా వచ్చి ఖాతాదారుడిని కలిసి వెరిఫికేషన్ కూడా చేస్తుంటాయి. ఇలా వేర్వేరు యాప్‌లు డిజిటల్ లావాదేవీల సేవలు అందిస్తున్నాయి. అయితే డిజిటల్ లావాదేవీలను ఆసరాగా చేసుకుంటున్న సైబర్‌నేరగాళ్లు రోజుకో కొత్త పంథాలో ఖాతాదారులను మోసం చేస్తున్నారు. లింక్‌లు, మెసేజ్‌లు, వాట్సాప్ గ్రూప్‌లకు సమాచారం పంపించి నిండా ముంచుతున్నారు. వచ్చిన డబ్బులను సైబర్ నేరస్తులు వివిధ బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేసుకుంటున్నారు. అప్రమత్తమైన పోలీసులు ఇప్పటికే వేలాది బ్యాంక్ ఖాతాలను స్థంభింప చేశారు.

ఇతర రాష్ట్రాల నుంచి

పైసా పెట్టుబడి లేకుండానే సైబర్ నేరస్తులు మాటలతోనే దేశవ్యాప్తంగా కోట్లు కొల్లగొడుతున్నారు. దేశవ్యాప్తంగా మెట్రో నగరాలల్లో (నకిలీ) కాల్‌సెంటర్లను ఏర్పాటు చేసుకుని, ఉద్యోగాలిస్తున్నారు. టార్గెట్లు పెట్టి మరీ దోచుకుంటున్నారు. ముఖ్యంగా ముంబాయి, ఢిల్లీ, నోయిడా, జార్ఖండ్, బీహార్, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి సైబర్ ఛీటర్లు ఫోన్లు చేసి, అమాయకుల బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారు.

ఏజెన్సీలతో లింకులు.. నిమిషాల వ్యవధిలో డబ్బులు బదిలీ

బ్యాంక్ అధికారుల కంటేకూడా సైబర్ నేరగాళ్ల వద్ద లక్షల ఖాతాదారులకు సంబంధించి సమాచారం ఉంటుంది. దేశవ్యాప్తంగా లక్షలాది సిమ్ కార్డులను వినియో స్తున్నారు. దేశవ్యాప్తంగా ఎప్పటికప్పుడు లక్షల్లో డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలను సేకరిస్తున్నారు. కొందరు ఏజెన్సీ లోని ఉద్యోగుల నుంచి సమాచారం సేకరిస్తుంటే మరికొందరు ఇంటర్‌నెట్‌లో లేదా ఇతర ఏజెంట్ల ద్వారా, మేయిల్స్ హ్యాక్ చేయడం, బ్యాంక్ అధికారులమంటూ ఫోన్లు చేయడంతో పాటు తదితర మార్గాల ద్వారా ఖాతాదారుల వివరాలు సేకరిస్తున్నారు. మరికొన్ని సందర్భాలల్లో లింక్‌లు పంపించి సమాచారాన్ని దొంగిలిస్తున్నారు. ఇదిలావుండగా ఎవరైనా బాధితులు వివిధ సమస్యలపై కాల్ సెంటర్లకు ఫోన్ చేసినా సైబర్ నేరస్తులు వల వేసి మోసాలకు పాల్ప డుతున్నారు. ఎవరైన బాధితులు ఫిర్యాదు చేస్తే వెంటనే తాము కాల్‌సెంటర్ నుంచి ఫోన్ చేస్తున్నామని, మీ ఖాతా వివరాలు చెబితే సమస్య పరిష్కారమవుతుందంటూ నమ్మిస్తున్నారు. చిన్న క్లూ దొరికినా సరే వినియోగదారుడి మొబైల్ ఫోన్ నంబరు తెలుసుకుని ఖాతాల్లో ఉన్న డబ్బును నిమిషాల వ్యవధిలో మొబైల్ యాప్ ద్వారా బదిలీ చేసుకుంటున్నారు.

దాదాపు 18లక్షలకుపైగా కనెక్షన్లు రద్దు?

గ్రేటర్ హైదరాబాద్‌లోని హైదరాబాద్, రాచకొండ, సైబర్‌రాబాద్ మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిల్లో ప్రతి రోజు 70కిపైగా సైబర్ బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. బాధితుల ఫిర్యాదుతో తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లి విచారిస్తున్న తెలంగాణ పోలీసులకు ఆసక్తికరమైన విషయాలను గుర్తించారు. సైబర్ నేరస్తులు ఒకే డివైజ్ నుంచి వేలల్లో సిమ్ కనెక్షన్లను వినియోగించిన సందర్భాలున్నట్లు దర్యాప్తులో తేలింది. ఇటీవల 28,220 ఫోన్లను బ్లాక్ చేయమని టెలికాం సంస్థలకు కేంద్రం ఆదేశం చినట్టు తెలిసింది. ఈ ఏడాదిలో 1.70కోట్ల కనెక్షన్లను కేంద్రం తొలిగించిందని తెలుస్తోంది. ఇదే తరహాలో సైబర్ నేరగాళ్ల ఆగడాలకు చెక్‌పెట్టేందుకు కేంద్రం ఒకే సారీ 18లక్షలకుపైగా మొబైల్ కనెక్షన్లను తొలగించే అవకాశముందని తెలుస్తోంది.

అత్యాశకు పోయి మోసపోకండి..

బాధితులు చాలామంది అత్యాశకుపోయి సైబర్ నేరస్థుల ఉచ్చులో చిక్కుతున్నారని సైబర్‌క్రైమ్ పోలీసులు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులతో చాటింగ్ చేవద్దని, వ్యక్తిగత వివరాలను షేర్ చేయవద్దన్నారు. కష్టపడకుండా ఊరికే డబ్బులు రావని, ఎవరు ఉచితంగా ఏదీ ఇవ్వరని సూచించారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో ఏదైనా సమాచారం సేకరించే సమయంలోగానీ, వస్తువులు కొనుగోలు చేసే ముందు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఫోన్‌లోగానీ, ఆన్‌లైన్‌లోగానీ ఎవరైనా ఆర్థిక లావాదేవీల విషయం మాట్లాడితే వారిని అనుమానించాలన్నారు.

సేవాలాల్ సేనా రాష్ట్ర కమిటీ రద్దు..

- త్వరలో నూతన కమిటీ ఏర్పాటు..
- భూక్యా సంజీవ్ నాయక్



నవతెలంగాణ-ముషీరాబాద్

సేవాలాల్ సేనా రాష్ట్ర కమిటీని సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర కమిటీ సమావేశంలో రద్దు చేశారు. త్వరలో నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు సేవాలాల్ సేనా వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ నాయక్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. గిరిజనులు తెలంగాణ రాష్ట్రంలో కొట్లాడి సాధించుకున్న పది శాతం రిజర్వేషను కొనసాగించాలని అందుకోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. కావాలని కొంత మంది స్వార్థ పరులు గిరిజనులకు పది శాతం రిజర్వేషన్లు దక్కకుండా హైకోర్టులో రీపిటిషన్ వేశారన్నారు. జీవో నెంబర్ 33 ద్వారా గిరిజనులకు తెలంగాణ ప్రభుత్వం పది శాతం రిజర్వేషన్ అమలు చేస్తే హైకోర్టులో పిటిషన్ వేయడం ద్వారా గతంలో ఉన్న రిజర్వేషన్ కొనసాగించాలని హైకోర్టు డైరెక్షన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలో లంబాడీల కు మంత్రి పదవి ఇవ్వకుండా తాత్సారం చేయడం తగదని వెంటనే మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజేన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 33 ద్వారా వంద శాతం ఉద్యోగాలను ఏజెన్సీ వారికి ఇవ్వాలని ఆర్డర్ ఉన్నప్పటికి దీన్ని సవాల్ చేస్తూ కొంత మంది స్వార్థ పరులు సుప్రీం కోర్టును ఆశ్రయించారని దాన్ని కూడా కొట్టివేశారన్నారు. గిరిజనుల హక్కులను సాధించేందుకు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ రాష్ట్ర కమిటీ సమావేశంలో కోర్ కమిటీ చైర్మెన్ ధారావత్ ప్రేమ్‌చంద్, రాష్ట్ర ఇన్‌చార్జ్ మాలోతు సైదానాయక్, రాష్ట్ర అధ్యక్షులు రాంబాబునాయక్, రైతు సంఘం అధ్యక్షులు భానోతు కిషన్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురామ్ రాథోడ్, గ్రేట ర్ అధ్యక్షులు కళ్యాణ్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దారావత్ వెంకన్న, లకావత్ భాస్కర్, ఉపాధ్యక్షులు రేఖ్యానాయక్, పరశురామ్ నాయక్, బాలు నాయక్, మోతీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సోమవన్షి ఆర్య క్షత్రియ మరాఠీ సమాజ్ కెరీర్ గైడెన్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి, వారికి కెరీర్ గైడెన్స్ అందించేందుకు సోమవన్షి ఆర్య క్షతియ మరాఠీ సమాజ్ వారు సోమవారం ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 180 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాటు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో సహా మొత్తం 300 మంది హాజరయ్యారు. సమాజ్ ప్రెసిడెంట్ సి.డి. చవాన్ తన బందంతో కలిసి ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కషిని, అంకితభావాన్ని గుర్తించి వారికి ప్రైజ్‌మనీని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. సాయి కిరణ్, దివ్య రూపైన్వార్, పవన్ దేశ్‌ముఖ్, రిషి రాజ్ భరద్వాజ్‌లతో సహా ప్రముఖ వక్తల నుంచి స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు ఉన్నాయి. వారు విద్యార్థులతో విలువైన సందేశాలను పంచుకున్నారు. కమిటీ సభ్యులు దినేష్ అండ్అభిషేక్ ధాడే, అభిషేక్ సిర్‌సాగర్, వనితా ఉబాలే, ఉమాదేవి చవాన్, కిరణ్ ఘవాల్కర్, సునీల్ మొటిమ శశికాంత్ నవ్‌గిరే కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్ర పోషించినందుకు తమ బందాన్ని ప్రెసిడెంట్ సీడీ ప్రశంసించారు.

పురాణపండ శ్రీనివాస్ రచనలు అధ్యాత్మిక అక్షరాలకు పట్టాభిషేకం

- ఆచార్య కొలకలూరి ఇనాక్



నవతెలంగాణ-కల్చరల్

మానసికంగా భౌతికంగా సామాజికంగా ఆధ్యాత్మికతను ప్రచారం చేస్తున్న పురాణపండ శ్రీనివాస్ రచనలోని అక్షరాలు అధ్యాత్మికకు పట్టాభిషేకం అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ కొనియాడారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని గుడవరపు హనుమంతరావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో పురాణపండ శ్రీనివాస్ రచించిన ఉగ్రం వీరం గ్రంథ ఆవిష్కరణ జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య కొలకలూరి ఇనాక్ పాల్గొని గ్రంధాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. నరసింహ స్వామి అవతారంలో ఉగ్ర రూపం సమాజ శ్రేయస్సు కోసమేనని పురాణపండ వ్యాఖ్యానించారని సంస్కృత శ్లోకాలతో పాటు తెలుగులో విశ్లేషణ చేశారని వివరించారు. అధ్యాత్మిక సాహిత్యంలో పురాణపండ శ్రీనివాస్ బహు గ్రంథ కర్త అన్నారు. ఆయన సామాజిక హితం కోసం జీవిత కాలం అంత అధ్యాత్మిక సాహితీ సేద్యం చేస్తూ తన సంపదను వెచ్చిస్తున్న అరుదైన మహనీయుడన్నారు. ప్రముఖ సాహితీ వేత్త ప్రొఫెసర్ శరత్ జ్యోత్స్న రాణి మాట్లాడుతూ సంస్కృతీ సంప్రదాయాలు పరిరక్షణకు ఇట్టి గ్రంథాలు ఉపయుక్తం అన్నారు. పురాణపండ శ్రీనివాస్ అధ్యాత్మిక పై అభినివేశం వున్న వారని ప్రశంసించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో అపర్ణ పాల్గొన్నారు.

నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో హిట్ అండ్ రన్ కేసు

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

నవతెలంగాణ-ముషీరాబాద్

రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని ఓ రెడ్ కలర్ కారుతో ఢీ కొట్టి పరారైన ఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గత 18వ తేదీన రాత్రి సమయంలో టీఎస్ 09 ఎఫ్‌జే 0574 నెంబర్ గల రెడ్ కలర్ కారుతో రోడ్డు మీద నడుచుకుంటు వెళ్తున్న ఓ వ్యక్తిని ఢీ కొట్టి పరారయ్యాడు. కారులో మద్యం బాటిల్ ఉన్నట్టు గుర్తించిన స్థానికులు హిట్ అండ్ రన్ ఘటనను సెల్ ఫోన్‌లో రికార్డు చేశారు. అనంతరం స్థానికులు నల్లకుంట పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కారు వెనుక మినిస్టరి ఆఫ్ రోడ్స్ అండ్ హైవేస్ పేరుతో ఉందని స్థానికులు చెబుతున్నారు.

పాతబస్తీ విద్యార్థికి బంగారు పతకం

- ఇంటర్నేషనల్ గోల్డ్‌మెడల్ సాధించిన బొంగు శశాంత్ గౌడ్
- గొల్లకిడికిలో భారీ ర్యాలీ..
- అభినందించిన క్రీడాకారులు..
- ఒకే కుటుంబంలో రెండు గోల్డ్ మెడల్స్
- అడుగడుగున స్వాగతం





నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీ పురానాపూల్ గొల్లకిడికి నివాసి, ఉస్మానియా యూనివర్సిటీ ఎల్ఎల్‌బీ విద్యార్థి బొంగు శశాంత్ గౌడ్ భారత దేశానికి ఇంటర్నేషనల్ గోల్డ్ మెడల్ సాధించి పెట్టాడు. హాంకాంగ్‌లో జరిగిన ఏషియన్ ఎక్విప్ట్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్, యూనివర్సిటీ కప్ 2024లో పాల్గొని తన సత్తా చాటాడు. 38 ఏండ్ల తరువాత అంతర్జాతీయ స్థాయిలో దేశానికి బంగా రు పతకం సాధించాడు. తండ్రికి మించిన తనయుడిగా నిరూపించుకున్నాడు. ఒకే కుటుంబం లో తండ్రి, కుమారుడు దేశానికి ఇంటర్నే షనల్ గోల్డ్ మెడల్ సాధించి దేశభక్తిని, క్రీడాభి మానాన్ని చాటారు. ఆదివారం రాత్రి పురానాపూల్ నుండి పార్థివాడ, గొల్లకిడికి మీదుగా జెడి హౌస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలను చేతపట్టుకొని, మెడలో మెడల్స్ విజయ దరహాసం ప్రదర్శిస్తూ శశాంత్ గౌడ్ పాతబస్తీ సత్తా ను మరోసారి ప్రపంచానికి చాటాడు. దారి పొడవున, అడుగడుగున అభిమానులు, క్రీడాకారులు, బస్తీ వాసులు పువ్వులతో స్వాగతం పలికారు.

బాల్యం నుండే..

పువ్వు పుట్టగనే వరమిళి స్తుందన్నట్లు బొంగు శశాంత్ గౌడ్ బ్యాలం నుండే పవర్ లిఫ్టింగ్‌లో రాణిస్తున్నాడు. తన తండ్రి, అంతర్జాతీయ గోల్డ్ మెడలిస్ట్ బొంగు బుచ్చిదాస్ గౌడ్‌ను ఆదర్శంగా తీసుకున్నాడు. అంతర్ జిల్లా, అంతరాష్ట్రీయ, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శనతో ఎన్నో పథకాలు సాధించాడు. జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో పవర్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించాడు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ (న్యాయ శాస్త్రం) చదువుతున్న శశాంత్ గౌడ్ ఒకవైపు చదు వులో రాణిస్తూనే పవర్ లిఫ్టింగ్‌పై మనస్సు కేంద్రీ కరించాడు. 2017 నుండి లాల్‌బహదూర్ స్టేడియంలో కోచ్ రవికుమార్ వద్ద శిక్షణ పొందుతున్నాడు. మే 5వ తేదీ నుండి 11వ తేదీ వరకు హాంకాంగ్‌లో జరిగిన ఏషియన్ ఎక్విప్ట్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్, యూనివర్సిటీ కప్ 2024 పోటీలకు హాజరైయ్యాడు. తెలంగాణ రాష్ట్రం నుండి ఏడుగురు క్రీడాకారులు ఎంపిక కాగా పురానాపూల్ గొల్లకిడికి నివాసి, బహదూర్‌పూర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంగు శశాంత్ గౌడ్ ఒకరు. 120 ప్లస్ ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలో ఉస్మానియా యూనివర్సిటీ తరపున భారత దేశానికి పవర్ లిఫ్టింగ్ ఇంటర్నేషనల్ గోల్డ్ మెడల్ సాధించి దేశ కీర్తి పతాకాను మరింత ఎత్తుకు తీసుకువెళ్లారు. అంతర్జాతీయ స్థాయిలో దేశానికి గోల్డ్ మెడల్ సాధించిన శశాంత్‌ను 1987లో దేశానికి గోల్డ్ మెడల్ సాధించిన తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మెన్ బొంగు బుచ్చిదాస్ గౌడ్, అధ్య క్షులు రమేష్ గౌడ్, కార్యదర్శి జోసెఫ్, హైదరాబాద్ నవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు త్యాగరాజు, కార్యదర్శి దయానంద్, ఎన్ఎసు నేత బొంగు అఖిల్ కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నేత బొంగు నిఖిల్ కుమార్ గౌడ్ తదితరులు అభినందించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నవతెలంగాణ హయత్‌నగర్

33/11కే వీ బండ్ల గూడ ఎస్ఎస్ స్టాల్ 1 నుండి వెలువడే వాంబే కాలనీ ఫీడర్ లో ఉదయం8.30 నిముషాల నుండి 10గంటల వరకు సౌత్ ఎండ్ పార్క్, ప్రెస్ కాలనీ, స్వాతి గార్డెన్ పరిధిలోఉదయం10.30నిముషాల నుండి 12గంటల సమయం వరకు కాస్మోపాలిటన్, ఆదిత్య నగర్, శ్రీ రామ హిల్స్ కాలనీలలో అదేవిధంగా 11కే వీ ఫీడర్ ఎల్‌బి నగర్ 33/11కే వీ ఆటోనగర్ ఎస్ఎస్ నుండి సాయంత్రం3గంటల నుంచి4.30నిముషాల వరకు మల్లికార్జున నగర్ కాలనీ, అశోక వెంచర్, ఆగమయ్య కాలనీ, హై వే కాలనీ లలో చెట్ల కొమ్మలు, నిర్వాహణ పనుల ఉన్నందున విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏ ఈ దిలీప్ కుమార్ సోమవారం తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రికి వినతి



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లోని షిరిడీ నగర్, కల్యాణ్ నగర్, సిపెల్ కాలనీలో బాక్స్ డ్రైన్ పనులను పూర్తి చేసి ఇతర సమస్యలను పరిష్కరించాలని ఈస్ట్ ఆనంద్‌బాగ్ కాలనీ వాసులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కోరారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడీ నగర్ కాలనీ అధ్యక్షుడు రంజిత్ కుమార్, ఉపాధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, జాయింట్ సెక్రెటరీ రాధారాణి, ప్రసాద్‌రెడ్డి, సాయి కిరణ్ గౌడ్, సూర్య కిరణ్ గౌడ్, కాలనీవాసులు ఉన్నారు.

కరాటే పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన సలోమి



నవతెలంగాణ-కాప్రా

గోవా ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలను మే19న మనోహర్ పరికర్ గోవా ఇండోర్ స్టేడియంలో యూనివర్సల్ 369 షోటో ఖాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు తెలంగాణ తరఫున కాప్రా డివిజన్ గాంధీ నగర్‌కు చెందిన కురునెల్లి సలోమీ అండర్ 17 విభాగంలో పాల్గొని మహిళా చాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించింది. సలోమికి గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, చాంపియన్ షిప్ కప్‌ను uskai 369 డైరెక్టర్ సాయికుమార్, నేపాల్ మాస్టర్స్, గ్రాండ్ మాస్టర్ సత్య శంకర్, మాస్టర్స్ కేశవ్‌గౌడ్, చందర్ యాదవ్, దయాకర్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సలోమీకి తెలంగాణ మాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

బీరప్ప కల్యాణోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బీరప్ప కామరతి కల్యాణోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో కురుమలు నీతి, నిజాయితీ, మాట తప్పనివారిగా పేరొందారని తెలిపారు. పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వంలో కురుమలకు ఉన్నత స్థానం కల్పించారని పేర్కొన్నారు. బీరప్ప దేవాలయాలు, ఫంక్షన్ హాల్స్, కుల సంఘ భవనాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. హైదరాబాదు కోకాపేటలో ఐదు ఎకరాల్లో అత్యాధునిక కురుమల ఆత్మీయ భవనం, దొడ్డి కొమురయ్య భవనాలను కేసీఆర్ కట్టించాడని, కురుమలు నిత్యం కేసీఆర్ తో ఉండాలన్నారు. బీరప్ప కామరతి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించిన కురుమలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ హమాలీ శ్రీనివాస్, పాల్గొన్నారు.

సోనియాగాంధీ నగర్ ఫేజ్-1 అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-కాప్రా

సోనియాగాంధీ నగర్ ఫేజ్-1 వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు శ్యామల భిక్షపతి, పలుగుల గోపాల్, తాండ్ర యాదగిరి, మైలారం బాల నరసింహ, రాజు గౌడ్, శ్రీనివాస్‌రెడ్డిలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో పదవీ ప్రమాణం స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, పావనీ మణిపాల్‌రెడ్డి, చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధులు, నేమూరి మహేష్ గౌడ్, వంశరాజ్ మల్లేష్, సీతారాం రెడ్డి, రాములు యాదవ్, పలుగుల మహేందర్, బాల నరసింహ గౌడ్, సిద్ధు గౌడ్, షాబాద్ దామోదర్ రెడ్డి, పలుగుల రమణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

పార్కుస్థలం కాపాడాలని డీఎల్‌పీవోకు వినతి



నవతెలంగాణ-ఘట్కేసర్

పార్కుస్థలం కాపాడాలని అవుషాపూర్ గ్రామస్తులు సోమవారం డీఎల్‌పీవో సాంభిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అవుషాపూర్ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్లు 253, 255, 256, 257, 261, 262, 263, 264 లోని 70 ఎకరాల్లో 1985లో 600 ప్లాటు చేశారు. న్యూసిటీ పేరుతో మూడు సెక్టార్లలో వెంచర్ చేశారు. వెంచర్ చేసిన సమయంలో పబ్లిక్ ప్లే గ్రౌండ్ (పబ్లిక్‌పార్కు) కోసం 2400 గజాల స్థలాన్ని వదిలిపెట్టారు. పంచాయతీ అధికారులు పార్కు స్థలంలో హరితహారం మొక్కలు నాటి బోర్డు ఏర్పాటు చేసి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఆ పార్కు స్థలాన్ని 2016లో విజయ ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేశారు. దీంతో విజయ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకుడు రాజు ఆదివారం పార్కు స్థలాన్ని తాను కొనుగోలు చేశానని చదును చేస్తుండటంతో స్థానికులు అడుకున్నారు. సోమవారం అవుషాపూర్ గ్రామానికి చెందిన కొండల్‌రెడ్డి, భిక్షపతిగౌడ్, సందీప్‌రెడ్డి, జంగయ్య, వామన్‌రెడ్డ, వీరేషం, శ్రీనివాస్ గౌడ్, దయాకర్‌రెడ్డి తదితరులు పార్కు స్థలాన్ని కాపాడాలని డీఎల్‌పీవో సాంభిరెడ్డికి ఫిర్యాదు చేశారు.

జవహర్ నగర్ అభివృద్ధికి సహకరించండి



- మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా
- సీఎస్ఆర్ నిధుల గూర్చి రాంకీ యజమాన్యంతో చర్చలు

నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్ నగర్ అభివృద్ధిలో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం చాలా కీలకమని మేయర్ దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా అన్నారు. సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ రాంకీ సంస్థ యాజమాన్యంతో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధుల గూర్చి చర్చించారు. అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరామని పేర్కొన్నారు. ఇందుకు జవహర్ నగర్ రాంకీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి మున్సిపల్ కార్యాలయం నుండి సరైన ప్రతిపాదనలు పంపిస్తే, రాంకీ సీఎస్ఆర్ కమిటీకి పంపించి, నిధులు విడుదల అయ్యే విధంగా కృషి చేస్తానని, జవహర్ నగర్ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు బల్లి రోజా శ్రీనివాస్, బింగి లావణ్య సతీష్ గౌడ్, గొడుగు వేణు, శారదా మనోధర్ రెడ్డి, మేక లలిత యాదవ్, కుతాడి సాయి, మారగోని నాగరాణి వెంకటేష్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, రాంకీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-జవహర్‌నగర్

విద్యుత్ మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగించుటకు నేడు (మంగళవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని బాలాజీ నగర్ ఏఈ వీరన్న ఒక ప్రకటనలో తెలిపారు. బాలాజీ నగర్ 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ సంతోష్ నగర్ ఫీడర్‌లో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు చెన్నాపురం, ఎన్టీఆర్ విగ్రహం, బీజేఆర్ నగర్, పాపయ్య నగర్, సాయి గణేష్ కాలనీల్లో, సీఆర్పీఎఫ్ 33/11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ చెన్నాపూర్ ఫీడర్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు ఫరానగర్, మల్కారం, డంపింగ్ యార్డ్, పుల్లయ్య క్రషర్, గోశాల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. ప్రజలందరూ సహకరించగలరని కోరారు.

పీర్జాదిగూడలో అ'విశ్వాసం'

- మేయర్‌పై పంతం నెగ్గించుకునే పనిలో వ్యతిరేక వర్గం
- బల పరీక్షలో నెగ్గేందుకు పట్టుదలతో ప్రథమ పౌరుడి వర్గం
- తీర్మానం పెట్టేందుకు కాంగ్రెస్ నేతల తీవ్ర ప్రయత్నం
- సినిమా స్టోరీని తలపించిన కిడ్నాప్ కథ రసవత్తర రాజకీయంలో నిలిచేదెవరో..?



నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ రాజకీయం రోజురోజుకు రసవత్తరంగా మారుతోంది. మేయర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు విశ్వ ప్రయత్నాలు చేస్తుండగా.. వారికి సరిపడ బలం లేకుండా మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే అంశంపై ఆదివారం రాత్రి సినిమా స్టోరీని తలపించేలా జరిగిన స్టోరీ కట్టు కథ అని మేయర్ వ్యతిరేక వర్గం ఆరోపిస్తుండగా.. లేదు మమ్మల్ని కిడ్నాప్ చేసి మా సభ్యులను అపహరించేందుకు కాంగ్రెస్ నేతలు తీవ్ర ప్రయత్నాలు చేశారని జక్క వర్గం ఆరోపిస్తోంది.

అసలు కథ ఎంటీ..?

2020 జనవరి నెలలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో 26 సీట్లకుగాను 17 బీఆర్ఎస్, మూడు కాంగ్రెస్, ఒకటి బీజేపీ గెలవగా ఐదు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. బీఆర్ఎస్ మేయర్ అభ్యర్థిగా జక్క వెంకట్‌రెడ్డిని అధిష్టానం అప్పటికే ప్రకటించడంతో ఆయన ఎన్నిక లాంఛనమే అయ్యింది. డిప్యూటీ మేయర్‌గా అదే పార్టీకి చెందిన కుర్ర శివకుమార్ గౌడ్‌ను ఎన్నుకున్నారు. కొన్ని రోజుల్లోనే కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి గెలుపొందిన కార్పొరేటర్లతో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా విజయం సాధించిన కార్పొరేటర్లు సైతం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

వర్గ విభేదాలు..సర్దుకు పోవడాలు..

మేయర్ వెంకట్‌రెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారనే ఉద్దేశంతో కొందరు కార్పొరేటర్లు డిప్యూటీ మేయర్‌తో జత కట్టి మేయర్ వెంకట్‌రెడ్డి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ అనేకసార్లు మీడియా ముందుకు రావడం పరిపాటిగా మారింది. అయినప్పటికీ ఒకే పార్టీలో ఉంటూ కొట్లాటలు పెట్టుకోవద్దని ఎమ్మెల్యే మల్లారెడ్డి అనేకసార్లు సర్ది చెప్పారు. ఇలా ఈ నాలుగేండ్లు కలహాల కాపురం సజావుగానే సాగినా అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం అంతా కలిసి కట్టుగానే పనిచేశారు. స్థానికంగా బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించినా రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. దీంతో కొందరు కార్పొరేటర్లు బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరారు.

మేయర్‌ను దించేందుకు ప్రయత్నాలు..

మేయర్ వెంకట్‌రెడ్డిని పదవి నుంచి దించేందుకు మొదటి నుంచి ప్రయత్నాలు జరుగుతున్నా ఎవరూ ముందుకు వచ్చి ధైర్యం చెయ్యలేదు. కానీ రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత 15 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని మేయర్‌ను దించాలనే ప్రయత్నాలు మొదలు పెట్టారు. కానీ కాంగ్రెస్ నేతల ఎత్తులను చిత్తు చేసేందుకు తనకు అనుకూలంగా ఉన్న కార్పొరేటర్లతో కాంగ్రెస్ నేతలకు మేయర్ జక్క వెంకట్‌రెడ్డి సవాలు విసిరారు. వచ్చే నెల ఐదో తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ కార్పొరేటర్లందరికీ నోటీస్ అందజేశారు. అదే రోజు బల పరీక్ష నిరూపించుకోవాలి. లేదంటే సమావేశం వీగిపోతుంది.

పరస్పరం ఫిర్యాదులు..

ఆదివారం రాత్రి తమను, తమ వర్గం కార్పొరేటర్లను కిడ్నాప్ చేసేందుకు కాంగ్రెస్ నేతలు, కార్పొరేటర్లు దాడికి తెగపడ్డారని మేయర్ జక్క వెంకట్ రెడ్డి వర్గం సభ్యులు ఘట్కేసర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఓ ప్రయివేటు ఫంక్షన్‌కు వెళ్లి వస్తుండగా తమ కార్పొరేటర్లపై వ్యూహాత్మకంగా దాడులకు పాల్పడ్డారని కాంగ్రెస్ నేతలు ఘట్కేసర్ పీఎస్‌లో మేయర్ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ కార్పొరేటర్లపై ఫిర్యాదు చేశారు.

కుర్చీ గోల మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టండి



కార్పొరేషన్‌లో ఎన్నికల నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలు ఎక్కడివి అక్కడే పేరుకుపోయాయి. ప్రజా సమస్యలను గాలికొదిలిన ప్రజాప్రతినిధులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం, కుర్చీ కాపాడుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలిచ్చిన అధికారాన్ని ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం వెచ్చించాలి. కానీ ఇలా పదవులను కాపాడుకోవడం కోసం దెబ్బలాడడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ఇప్పటికే రాజకీయాలు అంటేనే ప్రజలు చీదరించుకుంటున్నారు. ఇప్పటికైనా పదవుల కోసం గొడవలు మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి.

-ఎస్.సృజన, సీపీఐ(ఎం) మేడిపల్లి మండల కార్యదర్శి

టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలి

- తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలనీ, జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే 'టీఎస్' స్థానంలో 'టీజీ' ని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసిన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయనీ, జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల (అటానమస్) సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్‌ను టీఎస్ బదులుగా టీజీని వాడాలని కలెక్టర్ సూచించారు. లెటర్ హెడ్స్, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు ద్వారా నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాల్లో టీఎస్‌కు బదులుగా టీజీని రాయాలని సూచించారు.

అవిశ్వాసం నెగ్గలేక సుధీర్‌రెడ్డి అనైతిక రాజకీయాలు



- తన స్వార్థం కోసం అమర్ సింగ్‌ను ఆడిస్తున్నాడు
- ఖర్చు పెట్టిన డబ్బు కోసం అమర్‌సింగ్ హైడ్రామా
- బీఆర్ఎస్ పార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్

నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి పెట్టిన అవిశ్వాసం నెగ్గలేక కాంగ్రెస్ నాయకుడు సుధీర్‌రెడ్డి అనైతిక రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుధీరన్‌రెడ్డి స్వార్థం కోసం అమర్ సింగ్‌ను పావుగా వాడుకొని క్యాంపుల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టించాడని అన్నారు. పెట్టిన డబ్బులు బూడిదలో పోసిన పన్నీరు అవుతుందనే ఉద్దేశ్యంతోనే అమర్‌సింగ్ హత్యా రాజకియాలకు పాల్పడుతున్నారన్నారు. అతనే తమ పార్టీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పై, మద్దతుగా ఉన్న కార్పొరేటర్లపై 25 కార్లలో తీసుకువచ్చిన ప్రయివేటు గూండాలతో దాడులు చేయించి హత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు. ఈ క్రమంలోనే ఔటర్ రింగు రోడ్డుపై అమర్‌సింగ్ తీసుకువచ్చిన గూండాలు, కొందరు కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యాలపై పోలీసులు కేసు నమోదు చేసే అవకాశం ఉండటంతో హాస్పిటల్ పేరుతో హైడ్రామా చేస్తున్నాడని విమర్శించారు. సుధీర్‌రెడ్డి కనుసన్నల్లో జరుగుతున్న ఈ వ్యవహారంలో అమర్ సింగ్ బలి పశువు అవుతాడని రఘువర్ధన్ జోస్యం చెప్పారు.

గెలవ లేక గోల పెడుతున్నారు

మేయర్ వెంకట్ రెడ్డి మున్సిపల్ చట్టం నిబంధనలకులోబడి తన బలాన్ని నిరూపించుకునేందుకు తానే అవిశ్వాసం పెట్టారని, జూన్ 5వ తేదీన మేడ్చల్ జిల్లా కలెక్టర్ తేదీ ఇవ్వడంతో ఎలాగు గెలవలేమనే కాంగ్రెస్ నాయకు లు గోల చేస్తున్నారని రఘు మండిపడ్డారు. సుధీర్ రెడ్డి ప్రలోభాలకు లొంగక పోవడంతో మా నాయకు డు వెంకట్‌రెడ్డితో పాటు అతనికి మద్దతుగా ఉన్న కార్పొరేటర్లపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. అమర్ సింగ్ అండ్ కాంగ్రెస్ పెయిడ్ గ్యాంగ్ ఔటర్ రింగు రోడ్డుపై చేసిన హంగామా అంతా సీసీ టీవీ కెమెరాలల్లో దొరుకుతుందని ముందే వెళ్లి ఘట్కేసర్ పోలీస్ స్టేషన్‌లో మేయర్, ఆయనకు మద్దతుగా ఉన్న కార్పొరేటర్ల పై తననే కిడ్నాప్ చేయాలని ప్రయత్నించారని ఫిర్యాదు చేయడం దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉందన్నారు.

ఘట్కేసర్ పోలీసులకు ఫిర్యాదు

నిన్న రాత్రి 7.30లకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లపై దాడి, కిడ్నాప్ ప్రయత్నం సంఘటనపై సోమవారం ఘట్కేసర్ పోలీస్ స్టేషన్‌లో పీర్జాదిగూడ కార్పొరేషన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి, అమర్‌సింగ్ అతడి అనుచరుల పైన ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్, ఆంజనేయులు, బాలరాజు, కిరణ్, యాసారం శ్రీనివాస్, జోగి రెడ్డి, యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మనోరంజన్ రెడ్డి, నర్సింహ, శ్రీనివాస్, రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

'ఈడబ్ల్యూబీజీ లూప్' మొబైల్ అప్లికేషన్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

కణ పునరుత్పత్తిపై యూరోపియన్ వెల్‌నెస్ బయోమెడికల్ గ్రూప్ అధిపతి డాక్టర్ అల్లం రవి, ప్రొఫెసర్ డాక్టర్ మైక్‌తో కలిసి తన బృందంతో కలిసి భారతదేశపు మొట్టమొదటి సెల్ థెరపీ సెమినార్‌ను నిర్వహించారు. సెల్ థెరపీ శాస్త్రీయ పరిణామాలపై భారతీయ వైద్యులు, శాస్త్రవేత్తలను సమన్వయం చేయడానికి ఈడబ్ల్యూబీజీ లూప్ యాప్‌ను ప్రారంభించారు. నగరంలోని మెరిడియన్ హోటల్‌లో ఈ నెల 18-20వ తేదీ వరకు జరిగిన మూడు రోజుల కార్యక్రమం, బయో-రీజెనరేటివ్ ఆర్గాన్ ఇంప్రూవ్‌మెంట్ సెల్ థెరపీ టెక్నిక్‌లపై ప్రదర్శనలతో రెండో ఈ వెబ్ అప్లికేషన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఈడబ్ల్యూబీజీ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ మైక్ మాట్లాడుతూ 'సెల్ థెరపీతో, నాలుగో దశ క్యాన్సర్ రోగిని నయం చేయవచ్చు. ఇది కేవలం అధునాతన వైద్య సాంకేతికతతో అవయవాల పునరుత్పత్తి, ఇది దెబ్బతిన్న కణజాలాలు, అవయవాలను మరమ్మతు చేయడానికి లేదా భర్తీ చేయడానికి మూల కణాలు లేదా ప్రత్యేక కణాలను ఉపయోగిస్తుంది. ఇది తీవ్రమైన చర్మ గాయాలు, కాలిన గాయాలను నయం చేయడంలో సహాయపడుతుంది. ఆర్థరైటిస్ ద్వారా ప్రభావితమైన కీళ్లలో మృదులాస్థిని పునరుత్పత్తి చేస్తుంది. శరీరం సహజ వైద్యం సామర్థ్యాలను ఉపయోగించడం ద్వారా, సెల్ థెరపీ వివిధ అవయవ-సంబంధిత పరిస్థితులకు దీర్ఘకాలిక, సమర్థవంతమైన చికిత్సలను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది' అని తెలిపారు. ఈడబ్ల్యూబీజీ భారత్ సీఈఓ అండ్ డైరెక్టర్ అల్లం రవితేజ్, సెల్ థెరపీ, భారతీయులకు ఎలా ప్రయోజనం చేకూరుస్తుందనే దాని గురించి తన శాస్త్రీయ అవగాహనలను పంచుకున్నారు. సెల్ థెరపీ టెక్నిక్ డయాగ్నసిస్ కోసం భారతదేశంలో ఒక తయారీ కర్మాగారాన్ని స్థాపించాలని యోచిస్తున్న ఈడబ్ల్యూబీజీ కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలను ఆయన వివరించారు. భారతదేశపు ఫ్రంట్‌లైన్ సూపర్ హీరోలు, ఆర్మీ సైనికులకు వైద్య సహాయం అందించడం మొదటి చొరవ అనీ, భారతీయ అథ్లెట్లకు వైద్య సహాయం అందించడం రెండో ప్రయత్నం అనీ, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు వైద్య సహాయం ఈడబ్ల్యూబీజీ గ్రూప్‌తో మూడో ప్రయత్నం అన్నారు.

ఘనంగా కొండల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్ నగర్ బీఆర్ఎస్ అధ్యక్షులు భాషవోని కొండల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నివాసంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, బీఆర్ఎస్ కార్యకర్తల సమక్షంలో కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం బాలాజీ నగర్‌లోని ఆదర్శ ఓల్డ్ ఏజ్ హెూమ్‌లో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాషావోని విజయలక్ష్మి, నరసింహ యాదవ్, కుటికంటి వెంకటేష్ గౌడ్, మహమ్మద్ సాదిక్, మహేందర్, ఉపేంద్ర, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'స్కూల్ ఆఫ్ అలైడ్ హెల్త్ కేర్ సైన్సెస్ కోర్సులు ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్‌లోని మల్లారెడ్డి యూనివర్సిటీలో 'స్కూల్ ఆఫ్ అలైడ్ హెల్త్ కేర్ సైన్సెస్ కోర్సు'లను ప్రారంభించారు. సోమవారం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వీసీ వివరాలను వెల్లడించారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఆసక్తి, అర్హత గల విద్యార్థులు గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టరేట్ దరఖాస్తులను స్వీకరించనున్నట్టు తెలిపారు. ఇంటర్మీడియట్‌లో బైపీసీ చదివిన విద్యార్థులు అర్హులు అని తెలిపారు. ఇది ఉన్నత విద్య, ఉపాధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కోర్సులు మొట్టమొదటి సారిగా మల్లారెడ్డి యూనివర్సిటీలో ప్రవేశపెట్టినట్టు తెలిపారు. యూజీ ప్రోగ్రాంలో బీఎస్సీ నాలుగేండ్లు, అనస్థీషియా అండ్ ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ, కార్డియో వాస్కులర్ టెక్నాలజీ, మెడికల్ బయోటెక్నాలజీ, మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, ఆప్టోమెట్రీ, రేడియాలజీ అండ్ ఇమేజింగ్ టెక్నాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్ అండ్ క్రిటికల్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ, బయో- కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, క్లినికల్ న్యూట్రిషన్, డైటికల్ అండ్ ఫుడ్ సైన్స్ పీజీ, ఫిజియోథెరఫీ కోర్సులు, పీహెచ్‌డీ ప్రోగ్రాంలు, ఎమర్జెన్సీ, డయాలసిస్ టెక్నాలజీ, రెస్పిరేటరీ థెరఫీ, హెల్త్ సైకాలజీ తదితర కోర్సుల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు తెలిపారు.

తప్పిపోయిన బాలుడు ఈసీఐఎల్‌లో ప్రత్యక్షం



- ఆచూకి తెలిసిన వారు సంప్రదించాలని కోరిన పోలీసులు

నవతెలంగాణ-కాప్రా

ఓ బాలుడు తప్పిపోయి ఈఎస్ఐఎల్ ఎక్స్‌రోడ్డులో సోమవారం కనిపించాడు. అటుగా వెళ్తున్న ఓ వ్యక్తి బాలుడిని గమనించి పలకరించాడు. అయితే ఆ బాలుడు పేరు కార్తీక్‌గా చెప్పాడు. కానీ బాలుడు తన తల్లిదండ్రుల పేర్లుగానీ, చిరునామాగానీ చెప్పలేక పోయాడు. దాంతో స్థానికులు ఆ బాలుడిని కుషాయిగూడ పోలీసులకు అప్పగించారు. బాలుడు రెడ్‌కలర్ టీ షర్ట్, బ్లూ కలర్ జీన్స్ వేసుకుని ఉన్నాడని, అతని ఆచూకీ తెలిసిన వారు కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌లో తెలపాలని పోలీసులు కోరారు.

కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల క్రాంతి కుమార్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా తెలంగాణ గార్డెన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చీటకోరు నరేష్, చీటకోరు కృష్ణ ముఖ్య నాయకులు కంటెస్టెడ్ కార్పొరేటర్ కె.రాజు ముదిరాజ్, నర్సింగ్ ముదిరాజ్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జగదీశ్వర్ గౌడ్‌ను కలిసిన నాయకులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన సందర్భంగా, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్‌ను, ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అధ్వర్యంలో, డివిజన్ తరఫు నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు కలిశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, నాగేష్ గౌడ్, షౌకత్ అలీ, మున్నా, డి.గోపాల్, ఎం.లిగంరావు, భీమ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను త్వరగా పరిష్కరిస్తా



- ఎమ్మెల్యే అరెకేపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వోల్గా ప్రైడ్ అపార్ట్‌మెంట్స్, భాస్కర ప్యాలస్, శ్రీదేవి రెసిడెన్సీ, తీక్షా రెసిడెన్సీ, బాబు రెసిడెన్సీ, శ్రీ కృష్ణ నివాస్ అపార్ట్‌మెంట్ వాసులు పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ వాసులు మాట్లాడుతూ..కాలనీలో నెలకొన్న డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని తెలిపారు. వరద నీరు సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న డ్రయినేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. వర్షం నీరు నిల్వకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, గతంలో భూగర్భ డ్రయినేజీ పైప్ లైన్ సైజ్ పరిమాణం చిన్నదిగా ఉండటం వలన, తరచు డ్రయినేజీ పొంగడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. దీనికి శాశ్వత పరిష్కారంగా త్వరలోనే డ్రయినేజీ పైప్ లైన్ పరిమాణం పెద్ద సైజ్‌లో వేసి, సమస్య పరిష్కరిస్తామని తెలియచేసారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కారానికి సత్వరమే ప్రణాళికలు చేపట్టాలని అధికారులకు సూచించారు. డ్రయినేజీ పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడాలన్నారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని తెలలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

మీ-సేవా ద్వారా జారీ చేసే ధ్రువపత్రాల జారీలో మార్పులు



- మీ సేవా కమిషనర్ రవికిరణ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మీ-సేవల ద్వారా జారీ చేసే ధ్రువపత్రాలను సులభతరంగా జారీ చేయడానికి అవసరమైన మార్పులు చేసినట్టు మీ-సేవా కమిషనర్ రవి కిరణ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీసీ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మీ-సేవా కమిషనర్ రవికిరణ్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రతి మండల పరిధిలో మీ-సేవా ద్వారా వివిధ ధ్రువపత్రాలు జారీ చేసే ప్రక్రియలో ఏర్పడుతున్న ఇబ్బందుల విషయంలో కొన్ని సమస్యలను మండల తహశీల్దార్లు కమిషనర్ దష్టికి తీసుకొచ్చినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో ధ్రువపత్రాలను సులభతరంగా జారీ చేయడానికి మార్పులు, చేర్పులు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో హరిప్రియ, మండల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణలో సీనియర్ జాతీయ త్రోబాల్ చాంపియన్‌షిప్




- నేషనల్ గేమ్స్ ఆర్గనైజింగ్ చైర్మెన్ సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్

జాతీయ త్రోబాల్ చాంపియన్ షిప్ 2024 -25 ఈవెంట్‌ను నిర్వహించేందుకు తెలంగాణకు అవకాశం కల్పించిన, త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంకు అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో 47 వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ మేరకు త్రోబాల్ చైర్మెన్ మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చీఫ్ ప్యాట్రన్ అమీర్ అలీ ఖాన్, తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, నేషనల్ గేమ్స్ ఆర్గనైజింగ్ చైర్మెన్ టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, కోశాధికారి జమీల్, జనరల్ సెక్రటరీ కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్‌పుత్, చిత్ర షెనోయ్, జాయింట్ సెక్రటరీ సిహెచ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సత్యం శ్రీరంగం మాట్లాడుతూ 47 వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ జూన్ 6 నుంచి జూన్ 8, 2024 వరకు హైదరాబాద్‌లో గొప్ప ఈవెంట్‌ను నిర్వహించేందుకు తెలంగాణకు అవకాశం కల్పించిన త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు మా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌కు సన్నాహకంగా ఎంపిక బృందం తెలంగాణ త్రోబాల్ జట్టును మే 25, 2024న ఉదయం 10 గంటల నుంచి హయత్‌నగర్‌లోని వర్ల్డ్ అండ్ డీడ్ ఎడ్యుకేషనల్ సొసైటీలో ఎంపిక చేస్తుందని, ఆసక్తిగల క్రీడాకారులు రావాలని సూచించారు. ఈ ఛాంపియన్ షిప్‌ను స్మారక విజయంగా పాల్గొనే వారికి ప్రేక్షకులం దరికీ మరపురాని అనుభూతిని అందించాలని తెలిపారు.

అసత్య ఆరోపణలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

- బాలానగర్ మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు అంబటి సునీల్ కుమార్


Telangana State Police Department

Reception Centre Acknowledgement

Police Station :
District :
Acknowledgement Number :
Date & Time of Submission :
Applicant Name :
Service Name : Petition
Applicant Contact No :
Sub Service :
Issue Authority

Contact the Below Officers for any Assistance

Office Number
Mobile Number
SHO
ACP

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని పారిశ్రామిక వాడలోని బాలానగర్ మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ప్రతి రోజు పరిశ్రమల అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నుంచి రాష్ట్ర మంత్రుల వరకు అందరితో కలిసి బాలానగర్ పరిశ్రమల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నానని మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు అంబటి సునీల్ సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈమేరకు తనపై వస్తున్న అవాస్తవాలపై విచారించి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని అంబటి సునీల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత ఏడు సంవత్సరాల నుంచి బాలానగర్ మైక్రో ఇండస్ట్రీస్‌లో ప్రధాన కార్యదర్శిగా ఉన్న మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, కమిటీ సభ్యులందరితో కలిసి ప్రతీ విషయంలో అందరి అభిప్రాయాల మేరకు బాలానగర్ మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అభివృద్ధి కొరకు కలిసికట్టుగా కృషి చేశామన్నారు. ఏ విషయం ఎవరికి చెప్పకుండా తన సొంత నిర్ణయంతో ఎలాంటి పని చేయలేదని అంబటి సునీల్ తెలిపారు. కాగా తాను చేస్తున్న అభివృద్ధిని చూసి కొందరు చూడలేక తనపై ఓర్వలేక గుడ్డ కాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని, దానికి కమిటీలో ఉన్న మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి ప్రోత్సహించడం బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. కమిటీ సభ్యులను కాదని తాను ఎలాంటి సొంత నిర్ణయం తీసుకోలేదని, సభ్యులను వ్యతిరేకించి తాను సొంతంగా ఏంచేసినా కమిటీ సభ్యుల నిర్ణయం ప్రకారం లేకుండా ఉన్నట్లయితే వాళ్ళు చెప్పిన మాటకు కట్టుబడి ఉంటానే కానీ తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోనని అధ్యక్షులు సునీల్ అన్నారు. బాలానగర్ మైక్రో స్మాల్ ఇండస్ట్రీస్ పేరుతో కొన్ని యూట్యూబ్ ఛానల్లో, తన ఫోటోను సైతం చిత్రీకరించి తన పరువు ప్రతిష్ఠకు బంగం కలిగించే విధంగా అవమానిస్తున్నారని, చేతిలో ఒక యూట్యూబ్ ఛానల్‌ను అడ్డుపెట్టుకుని ఇష్టం వచ్చినట్టు వార్తని రాస్తున్నారని తనపైన అబండాలు వేసిన యూట్యూబ్ ఛానల్ పై బాలానగర్ పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని బాలానగర్ మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు అంబటి సునీల్ సంబంధిత అధికారులను కోరారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

2024-25 విద్యా సంవత్సరానికి గిరిజన బాల/బాలికలకు బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ప్రవేశాలకు గాను 46 సీట్లను జిల్లకు మంజూరు చేసినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి వినోద్‌కుమార్ తెలిపారు. 3వ తరగతిలో 22 సీట్లు, 5వ తరగతిలో 12 సీట్లు, 8వ తరగతిలో 12 సీట్లు కేటాయించినట్టు తెలిపారు. గిరిజన తెగలకు చెందిన లంబాడా, ఎరుకుల, ఇతర ఉప-కులాలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకోవడానికి జూన్ 6వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తు ఫారాలను కలెక్టరేట్‌లోని జిల్లా గిరిజన అభివద్ధి అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. నేటి నుంచి దరఖాస్తులను ఉచితంగా పొందవచ్చు అనీ, దరఖాస్తుతో పాటు కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు కులం, ఆదాయం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి పొందిన బోనఫైడ్ సర్టిఫికెట్, 2 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు (లేటెస్ట్)తో సమర్పించాలని తెలిపారు. అర్హులైన గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చివరి తేదీ జూన్ 6 తర్వాత దరఖాస్తులను తీసుకోమనీ, మరిన్ని వివరాలకు 9959159629 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో..

2024-25 సంవత్సరంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ (డే స్కాలర్) పాఠశాలలో 1వ తరగతిలో ప్రవేశం కోసం 5-6 ఏండ్ల లోపు గల షెడ్యూల్డ్ కులాల బాల బాలికల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కేషురాం తెలిపారు.

వీరు అర్హులు..

1.అభ్యర్థులు మేడ్చల్ నెటివిటీ సర్టిఫికెట్ మీ-సేవా ఉండాలనీ, మల్కాజిగిరి జిల్లాకు చెందిన వారై ఉండాలని తెలిపారు. 2.అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.లక్షన్నర లోపు గ్రామీణ ప్రాంతాల వారికి, రూ.2లక్షల లోపు పట్టన ప్రాంతాల వారికి ఉండాలి. 3.ఒక్క కుటుంబం నుంచి ఒక్క విద్యార్థికి మాత్రమే బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద అవకాశం ఉంటుంది. 4.విద్యార్థి వయస్సు 01-06-2024 నాటికి 5-6 ఏండ్లు కలిగి ఉండాలి. 5.కులం, ఆదాయ ధ్రువపత్రాలు మీ-సేవా ద్వారా పొంది ఉండాలి. 6.బాల బాలికలు పాఠశాలలలో ప్రవేశానికి దరఖాస్తు ఫారాలు తేదీ ఈ నెల 18 నుంచి జూన్ 7వ తేదీ వరకు కలెక్టరేట్‌లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివద్ధి అధికారి కార్యాలయంలో లభిస్తాయి. 7.ఈ కింద కనబరిచిన, ఎన్నిక కాబడిన పాఠశాలల ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలి.

స్కూల్స్ ఇలా..

1.ఆర్ఎస్‌కె ఉన్నత పాఠశాల, చింతల్ 2.బ్రిల్లియంట్ గ్రామర్ ఉన్నత పాఠశాల, కుషాయిగూడ 3.బ్రిల్లియంట్ గ్రామర్ ఉన్నత పాఠశాల, కూకట్‌పల్లి 4.పద్మశ్రీ ఉన్నత పాఠశాల, బోడుప్పల్

పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను కలెక్టరేట్‌లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివద్ధి అధికారి కార్యాలయంలో జూన్ 7వ తేదీ సాయంత్రం 3 గంటల లోపు అందజేయాలి. తర్వాత వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోరు. జూన్ 11వ తేదీన సాయంత్రం 3 గంటలకు విద్యార్థుల ఎంపిక కోసం డ్రా తీస్తారని కేషురాం తెలిపారు.



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవస్థానం 6వ (షష్టమ) వార్షికోత్సవం కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేసి ,భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశీనాథ్ యాదవ్, చిన్నోళ్ల శ్రీనివాస్, నాగభూషణం, జగదీష్, కటిక రవి, సత్యనారాయణ, యాదగిరి గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి



శ్రీ బీరప్ప కామరాతి కళ్యాణ మహెూత్సవం సందర్భంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ శ్రీ బీరప్ప ఆలయాన్ని సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్‌ని ఘనంగా సత్కరించారు. స్వామివారి ఆశీస్సులు, చల్లని దీవెనలు ప్రజలందరూ పై ఉండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

వీర బ్రహ్మేంద్ర స్వామి ఆరాధన కార్యక్రమం



నవతెలంగాణ-బాలానగర్

విశ్వకర్మ కాలనీలో బ్రహ్మంగారి ఆరాధన మహెూత్సవ సందర్భంగా పూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా కాలనీ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస రెడ్డి, సెక్రటరీ సదానందం, పోచమ్మ గుడి చైర్మెన్ జీవన్ రెడ్డి, కాలనీ మాజీ అధ్యక్షులు సింహాద్రి కనకాచారి, ఆలూరి శేషాచారి, వై. వీ.సుబ్బయ్యచారి తదితరులు హాజరయ్యారు. శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు పోలిగారం కృష్ణమాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కమ్మరి లక్ష్మణాచారి, వైస్ ప్రెసిడెంట్ పి.శివాచారి, ప్రధాన కార్యదర్శి ఎం.కిరణ్ కుమర్ చారి, కోశాధికారి ఎ.నాగేశ్వర చారి, సలహాదారులు పురుషోత్తమాచారి, కార్యదర్శి జి.సోమా చారి, ఎం.కిషోర్ చారి, కార్యనిర్వాహక సభ్యులు దత్తుచారి, మోహన్ చారి, సుబ్రహ్మణ్యం చారి, శ్రీనివాసచారి, శ్రీధర్ చారి, వీరేష్ చారి, సందీప్ చారి, ప్రదీప్ బ్రహ్మాచారి, రాచర్ల వీరబ్రహ్మ చారి (లక్ష్మి నగర్) కుల బంధువులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్‌ల ప్రజలు కలిసి, శాలువాతో సత్కరించారు. అనంతరం వారు తమ సమస్యలని విన్నవించుకున్నారు. దానికి సానుకూలంగా స్పందించిన కే. ఎస్. ఆర్ పరిష్కారం చూపిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పితాని శ్రీనివాసరావు, ప్రభాకర రెడ్డి, సర్ల లక్ష్మణ్, ఎన్.బాలకృష్ణ, చిరంజీవి, సన్ని, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

'వన్-8 కమ్యూన్' రెస్టారెంట్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

'వన్-8 కమ్యూన్' నగరం డైనమిక్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ సరికొత్త రెస్టారెంట్‌ను హైటెక్ సిటీ నడిబొడ్డున ప్రారంభించింది. ఇందులో పాక ప్రకతి దశ్యాన్ని పునర్నిర్వచించటానికి హామీ ఇస్తుంది. దీన్ని భారత లెజెండరీ క్రికెటర్ విరాట్ కోహ్లీ స్థాపించారు. మనోజ్ మంచు పుట్టినరోజు సంధర్భంగా ఆయన వేడుకలను ఈ 'వన్8 కమ్యూన్'లో నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో సినీ పరిశ్రమలోని మంచు లక్ష్మి, నాని, అడివిశేష్, నిఖిల్, తేజ సజ్జ, సుధీర్‌బాబు, సందీప్ కిషన్, ఆకాష్ పూరి, అభిరామ్, ఇతర టాలీవుడ్ నటులు, నిర్మాతలు, దర్శకులు పాల్గొన్నారు. 'వన్-8 కమ్యూన్ ఎల్లప్పుడూ ఆహారం, కమ్యూనిటీ శక్తి ద్వారా ప్రజలను ఒక్కచోట చేర్చే స్థలాన్ని సష్టించడం" అని వన్ కమ్యూన్ కో-ఫౌండర్ వర్తిక్ తిహారా అన్నారు. "హైదరాబాద్‌లో మా సరికొత్త ప్రదేశంతో, మేం నగరం చైతన్యాన్ని సంగ్రహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. స్థానిక రుచుల ను జరుపుకునే, కనెక్షన్‌లను పెంపొందించే నిజమైన ప్రత్యేకమైన భోజన అనుభవాన్ని మా అతిథులకు అందించండి. మద్యం ప్రియులకు వారి ఆలోచనలకు అనుగుణంగా వివిధ రకాల మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ఆధునిక సదుపాయాలతో ల్యాబ్‌లు ఏర్పాటు



- జేఎన్‌టీయూ హెచ్ వైస్ చాన్సలర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సైన్స్ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునిక సదుపాయాలతో కూడిన ల్యాబ్‌లు, పరిశోధనకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నామని జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి, అన్నారు. జేఎన్‌టీయూ యూనివర్సిటీలో భాగమైన ఇనిస్టూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. గత సంవత్సరం పదవి విరమణ పొందిన డాక్టర్ శశికళ తన పరిచయాల్ని ఉపయోగించి యూనివర్సిటీ క్యాంపస్ కాలేజీలోని సైన్స్ విభాగంలో స్పందన బిల్డింగ్‌లోని మాజీ ప్రిన్సిపాల్ కార్యాలయంలో అత్యంత ఆధునిక సౌకర్యాలతో, ఆధునిక పరికరాలుతో పూర్తిస్థాయితో సుమారుగా రెండు కోట్లు ఖర్చుతో జేఎన్‌టీయూ యూనివర్సిటీలో మణి పూసల నిలిచే ఓ సైన్స్ ల్యాబ్ సిద్ధం చేశారు. ఈ ల్యాబ్ ప్రారంభోత్సవానికి ఆయనతో పాటు కంపెనీ సీఈఓ విజయ్ కార్గో, యూనివర్సిటీ రేక్టర్‌డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు పలువురు యూనివర్సిటీ అధికారులు యూనివర్సిటీ కేమిస్ట్రీ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ సత్యనారాయణలు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా యూరోపిన్ మల్టి నేషనల్ కంపెనీ జేఎన్‌టీయూలో అనల్ట్ కల్ కెమిస్ట్రీ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇట్టి ల్యాబ్ వల్ల ఎంఎస్‌సీ నాలుగవ సెమిస్టరు వారికి ల్యాబ్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కంపెనీ దేశ విదేశాల్లో ఎలాంటి ఆధునిక సౌకర్యాలతో కూడిన ల్యాబ్ నిర్వహించడం చేస్తున్నామో.. జేఎన్‌టీయూలో కూడ అదేవిదంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ల్యాబ్ కొంత కాలం కోసం ఏర్పాటు చేసింది కాదు.. పర్మినెంట్‌గా ఉంటుందని తెలిపారు. ల్యాబ్ టెక్నీకల్ అసిస్టెంట్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులుకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. ఎంఎస్సీ 4వ సెమిస్టరు విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం కోసం మా కంపెనీ మావద్ద అనుభవం ఉన్న శాస్త్రవేత్తలను మేమే నియామకం చేసి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ లో మంచి ప్రావీణ్యం చురుకుగా ఉన్న వారిని, కొత్తగా ఆలోచన చేసే విద్యార్థులను మేము కంపెనీ ఉద్యోగం లో నియామకం చేస్తామన్నారు. అనంతరం ఎంఓయూ ఒప్పందం చేసుకొని ముందుకు పోతున్నామన్నారు. ఇంటర్ నేషనల్ స్టాండర్డ్‌కు తగిన విధంగా ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. ఈ ప్రారంభ వేడుకలలో డైరెక్టర్లు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులు ఎంతో శ్రమించి పని చేశారు



- కార్పొరేటర్ రావుల శేషగిరి
- బీజేపీ శ్రేణులకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి కోటపై బీజేపీ జెండా ఎగరడం తథ్యమని ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలిచి చరిత్ర సృష్టించబో తున్నాడని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ గాజులరామారం డివిజన్ గాజుల రామారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తారీకున జరిగిన మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలలో డివిజన్ పార్టీ శ్రేణులు నాయకులందరూ ఎంతో శ్రమించి సమర్థవంతగా పని చేశారని ఫలితం జూన్ 4న వస్తుందని సంబరాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తల్లో భరోసానింపారు.ఎప్పుడు ఎన్నికలు జరిగిన ఇదే స్పూర్తితో పనిచేస్తూ కార్యకర్తలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.పార్టీ బలోపేతానికి కంకణ బద్దలై పనిచేస్తున్న శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, రాష్ట్ర యువమోర్చా మీడియా కన్వీనర్ రేవతి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలే శ్రీకాంత్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు జ్ఞాని ఈశ్వర్, సీనియర్ నాయకులు సింగారం మల్లేష్, ప్రభాకర్ రెడ్డి, మురళి, డివిజన్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తులం బంగారం, రూ. 30 వేలతో మహిళ అదృశ్యం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

తులం బంగారం, 30 వేల నగదుతో ఇంటి నుంచి మహిళ వెళ్లిపోయిన ఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. బోరబండ ఇన్‌స్పెక్టర్ వీరశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం సబిత అనే మహిళ 27 ఏండ్ల కూతురు ప్రసన్న ఇంట్లోనే ఖాళీగా ఉంటుంది. సోమవారం ఉదయం ఆమె ఇంట్లో ఉన్న రూ. 30 వేల నగదు, తులం బంగారం తీసుకుని ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయింది. సెల్‌ఫోన్ కూడా పనిచేయట్లేదు. స్నేహితులు ,బంధువుల వద్ద విచారించిన ఆచూకీ లభించలేదు. ఈ మేరకు సబిత బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరాల ఆధారంగా ఆమె ఆచూకీ తెలుసుకొని కుటుంబ సభ్యులకు అప్ప చెప్తామని హామీ ఇచ్చారు. ఎవరికైనా మహిళ ఆచూకీ తెలిసిన యెడల బోరబండ ఎస్‌హెచ్ఓ సెల్ నెంబర్ 8712661431, 8712661594 నెంబర్లకు తెలియపరచాలని కోరుతున్నారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి



నవతెలంగాణ-కొడంగల్

పిడుగుపాటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కోడంగల్ మండలం రుద్రారం గ్రామంలోచోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంచాల మండలం జాపల గ్రామానికి చెందిన భగవంత్ (34) రుద్రారం గ్రామానికి చెందిన అపర్ణ రెడ్డి పొలంలో ఈ నెల 14 నుండి పొలం చుట్టు కంచే వేస్తూ ఉన్నారు. ఆదివారం మధ్యాహ్నం గాలులతో కూడిన వర్షం రావడంతో అక్కడ పనిచేస్తున్న కూలీలు షేడ్ కిందికి వెళు తుండగా భగవంత్ వెనక పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోడంగల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు. మృతుడి భార్య గత కొన్ని రోజుల క్రితం మరణించడంతో చిన్నారులు అనాథలు అయ్యారు. ఆ చిన్నారుల బాగోగులు చూసేది ఎవరని గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

ఓయూ స్విమ్మింగ్ పూల్ ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం స్విమ్మింగ్ పూల్ సోమవారం ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.సత్యనారాయణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రో. రాజేష్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. విద్యార్థులు , ప్రొఫెసర్లు ఉద్యోగులు నిబంధనల ప్రకారం వ్యహరించాలని సూచించారు. అన్ని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, సకల సౌకర్యాలతో పూల్‌ను అందుబాటులో తెచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో స్విమింగ్ పూల్ ఉద్యోగులు , గార్డులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పూల్ పొడవు 50 మిటర్లు, వెడల్పు 25 మిటర్లుగా ఉంది. 4 నుండి 7 మీటర్ల లోతు ఉండి 20 లక్షల లిటర్ల నీటి సామర్థ్యం కలిగి ఉంటుంది. అన్ని అంత ర్జాతీయ ప్రమాణాలు, నిబంధనలతో నిర్వహించనున్నారు. 24 గంటల పాటుగా నీటిని ఫీల్టరేషన్ చేయనున్నారు. లిక్విడ్ హై ప్లో క్లోరైడ్ టీసీసీ 90 ఏ, కెమికల్ ను వినియో గిస్తున్నారు. పూల్‌కు వచ్చే వారి ఆరోగ్య, సంరక్షణ కోసం పెద్దపీట వేస్తున్నారు.

ఇక స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొట్టాలంటే అధికారులు ప్రత్యేకంగా యూజర్ చార్జీలు ఈ విధంగా నిర్ణయించారు. ఓయూ విద్యార్థులకు రూ. 100 , ఓయూ ఉద్యోగులకు రూ.750, ఇతరులకు రూ. 2000 , అఫిలియేటడ్ కళాశాలాల వారికి రూ. 750 ఫీజు చెలించాల్సి ఉంటుంది. ఓయూ స్విమ్మింగ్ పూల్‌కు దరఖాస్తులు అందజేస్తున్నట్టు, ఇక ఫీజు ను ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలని అధికారులు తెలిపారు. అలాగే రూ 100 స్విమింగ్ పూల్ వద్ద ఉన్న స్కానర్ ద్వారా స్కాన్ చేసి చెల్లించి దరఖాస్తు ఫారం పొందాల్సి ఉంది.

ఇన్‌చార్జి వీసీలా ? పూర్తి స్థాయి వీసీలా ?

- నేటితో ముగియనున్న వర్సిటీల వీసీల కాలపరిమితి..
- కొత్త వీసీలెవరని ఉత్కంఠగా ఎదురుచూస్తున్న వర్సిటీ వర్గాలు
- కంటికి నిద్ర లేకుండా ప్రదక్షిణలు చేస్తున్న ఆశావహులు

రాష్ట్రంలో పలు యూనివర్సిటీ ఉపకులపతుల (వీసీ) కాల పరిమితి నేటితో ముగియనుంది. మరి నేడు యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను నియమిస్తారా ? లేక ఇన్‌చార్జి వీసీ లను నియమిస్తారా ? అన్న అంశం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది . ఇదిలా ఉండగా రాష్ట్రవ్యాప్తంగా 9 విశ్వవిద్యాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం వీసీలను ఎంపిక చేసేందుకు సెర్చ్ కమిటీ లు సమావేశం అవుతున్న విషయం తెలిసిందే.





నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో పలు యూనివర్సిటీ వీసీల నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అర్హులైన ప్రొఫెసర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ మేరకు సెర్చ్ కమిటీ లు సమావేశాలు కూడా జరుగుతున్నాయి. ఇక ప్రస్తుత వీసీల కాల పరిమితి నేటితో ముగియనున్న నేపథ్యంలో ప్రభుత్వం రెగ్యులర్ వీసీ లను నియమిస్తుందా ? లేక ఇన్‌చార్జ్ వీసీ లను నిమిస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది.

ఆశావహులు కంటికి నిద్ర కరువు.. వీసీ లు అయ్యేందుకు ప్రదక్షిణలు..

ఒకవైపు విశ్వవిద్యాలయాల వీసీ పదవుల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రొఫెసర్లు ముమ్మరంగా లాబియింగ్ చేస్తు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఆశావహులు ఈ అవకాశాన్ని అంది పుచ్చుకోవడానికి అన్ని విధాలు శతవిధాలా ప్రయత్నాలు చేస్తు అవసరమైన ప్రతీ గుమ్మానికి పలుమార్లు ప్రదక్షిణలు చేస్తూ ప్రసన్నం చేసుకుంటున్నారు.

అసలు రిపోర్టు హై కమాండ్‌కు చేరుతుందా..

వీసీల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రొపెసర్లలో పలువురు పై పలు అభియోగాలు ఉండటంతో పాటు పాఠాలు చెప్పటానికి తరగతి గదుల వైపు ఉన్నవారు, ఉన్న సంవత్సరాల తరబడి లీన్స్ ఉన్న వారు, అకాడమీక్ పోస్టులలో తిష్టవేసిన వారు, పలు సంస్థల నుండి విచారణ ఎదుర్కొంటున్న వారు , వీరితో పాటుగా ఇటీవలే ఓయూ అర్హతలు లేక పోయిన అక్రమ మార్గంలో సీనియర్ ప్రొఫెసర్స్ పదోన్నతులు పొందిన వారు ఉన్నారు. వాస్తవానికి వీరికి సంబంధించిన గ్రౌండ్ వాస్తవిక రిపోర్ట్ రాష్ట్ర ప్రభుత్వానికి పోవడం లేదని కల్పిత రిపోర్ట్స్ పోతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. కొందరు ఏకంగా నిఘా వర్గాలను ఆర్థికంగా ఇతర ప్రలోభాలకు ఆశ పెడుతూ ప్రభావితం చేస్తున్నారని స్వయంగా ఓయూ ప్రొఫెసర్లు ఆరోపిస్తున్నారు.

మేము కాంగ్రెస్ అంటే మేమే కాంగ్రెస్ అంటూ

వాస్తవానికి యూనివర్సిటీల్లో కాంగ్రెస్ ఐడియాలజీ , పార్టీ సానుభూతి పరులైన ప్రొఫెసర్లు అతికొద్ది మందియే ఉన్నారు. అయితే కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో వచ్చినప్పటి నుండి తాను కాంగ్రెస్ అంటే తాను కాంగ్రెస్ అంటు పలువురు పోటీ పడుతూ సెల్ఫ్ డబ్బాలు కొట్టుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. వాస్తవాని గతంలో ప్రొపెసర్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై, వారి వివిధ రకాల వ్యతిరేక విధానాలపై ఉన్నది ఉన్నట్టు గా దినపత్రికల్లో కథనాలు రాస్తూ హుందాగా నిజాయితీగా వ్యహరించి వారి వృత్తి కి న్యాయం చేసే వారు. ఇప్పుడు సీన్ దానికి భిన్నంగా మారింది. ప్రశ్నించడం మానేసి పదవులకోసం ప్రభుత్వాలను పొగుడుతున్నారు. ఇలాంటి వారితో అసలు కాంగ్రెస్ ఐడియాలజీ ఉన్న ప్రొఫెసర్లు వీసీ రేసులో వెనుకబడిపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిరసనకు సిద్ధం..

వీసీల నియామకం ఓ వైపు ఉండగా ప్రస్తుతం పనిచేస్తున్న వీసీల చర్యలు , సంస్కరణల బాధితులు ప్రొఫెసర్లు ,కాంట్రాక్టు , పార్ట్ టైమ్ ఉద్యోగులు విద్యార్థులు వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేసి తమ అసంతృప్తి ఆవేదన వ్యక్తం చేయడానికి సిద్ధం అవుతున్నారు.

నూతన పరిశోధనల్లో భాగస్వాములు కావాలి

- విద్యార్థులు, అధ్యాపకులు, పీహెచ్‌డీ స్కాలర్లకు ఓయూ వీసీ పిలుపు
- ఓయూ జెనెటిక్స్ విభాగంలో డీబీటీ-బిల్డింగ్ ల్యాబ్ ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

ప్రపంచంలో శాస్త్ర, సాంకేతిక పరిశోధనల్లో వస్తున్న అత్యాధునిక మార్పులు, అభివృద్ధిని ఎప్పటికప్పుడు విద్యార్థులు, అధ్యాపకులు, పీహెచ్‌డీ స్కాలర్లు అందిపుచ్చుకోవాలని ఓయూ వీసీ ప్రొ. డి.రవీందర్ పిలుపునిచ్చారు. ఓయూ విద్యార్థులు పోటీ ప్రపంచంలో సత్తా చాటాలని ఆకాంక్షించారు. నూతన ప్రయోగాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. ఓయూలోని జెనెటిక్స్ విభాగంలో డీబీడీ-బిల్డర్ ప్రైమరీ సెల్ కల్చర్ ల్యాబ్ ఫెసిలిటీని వీసీ సోమవారం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వంలోని బయోటెక్నాలజీ విభాగం సౌజన్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లోని సెంట్రల్, స్టేట్ యూనివర్సిటీల్లోని లైఫ్ సైన్స్ విభాగాలకు ఈ డీబీటీ సేవలు అందించనుందని తెలిపారు. బయో ఎకానమీలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు, అధ్యాపకులకు శిక్షణ అందించనుందని చెప్పారు. ఈ ప్రోగ్రామ్‌తో మెరుగైన ఫలితాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి.లక్ష్మీనారాయణ, ఓఎస్‌డీ ప్రొ. రెడ్యా నాయక్ పాల్గొన్నారు.

గగన్ దీప్ సింగ్‌ను హత్య చేసిన నిందితులను శిక్షించాలి



- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

నవతెలంగాణ-ఓయూ

ఏఐఎస్ఎఫ్ రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షులు గగన్ దీప్ సింగ్ హత్య చేసిన నిందితులను శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. హత్యను నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వ ర్యంలో సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ రాజస్థాన్‌లో మే 1న గగన్ దీప్ సింగ్ పై హత్యాయత్నం జరిగిందని, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మే 15వ తేదీన ఆయన మృతి చెందారని తెలిపారు. దాడి జరిగి 20 రోజు లు కావస్తున్నా నిందుతులను రాజస్థాన్ పోలీసులు ఇంకా అరెస్టు చేయలేదన్నారు. స్థానిక పోలీసులు ఈ కేసును, ఇతర సాక్ష్యాలను తప్పించి ప్రమాదంగా పరిగణిం చారని ఆరోపించారు. ఈ సంఘటన వెనుక ఫౌల్-ప్లే కుట్రను సూచిస్తున్నదని తెలిపారు. నిష్పక్షపాతంగా విచారణకు ఆదేశించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గగన్ దీప్ సింగ్ కొన్ని నెలల క్రితం రాజస్థాన్ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో జరిగిన విద్యార్థి సంఘాల ఎన్నికలలో, క్రియాశీలకంగా పనిచేసే ప్రభుత్వ కళాశాలల ఎన్నికల్లో అన్ని కళాశాలలో ఏఐఎస్ఎఫ్ జెండా ఎగిరివేశారని తెలిపారు. యువ కమ్యూనిస్టుగా మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి, రెహమాన్ ,ఓయూ కార్యదర్శి నెల్లి సత్య, రాష్ట్ర నాయకులు ఎండీ అన్వర్ , వంశీ, హరీష్ , వినోద్ పాల్గొన్నారు.

నకిలీ డాక్టర్లు అరెస్టు

నవతెలంగాణ - జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్‌లో ఎస్ఆర్ఆర్ పురంలో ఇటీవల రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్ ఆకస్మిక తనిఖీలు చేసి వెంకటేశ్వర క్లినిక్ నడుపుతున్న నకిలీ డాక్టర్ రాజమౌళి, ఏయూ హెల్త్ కేర్ క్లినిక్ నడుపుతున్న వారు ఎంబీబీఎస్ డాక్టర్లు కాదని, వారికి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేదని నిర్ధారించుకొని బోరబండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న బోరబండ ఎస్సై నాగుల్ మీరా.. ఇద్దరు నకిలీ డాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారిని విచారించారు. వారు ఎంబీబీఎస్ డాక్టర్లు కాదని వారికి ప్రభుత్వ అనుమతి లేదని తెలిసి సోమవారం అరెస్టు చేసి వారిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై తెలిపారు.



కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రోహిన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో, జూబ్లీహిల్స్‌లోని కార్యాలయంలో, అలాగే నగరంలోని వివిధ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ సోమాజీగూడ డివిజన్ ప్రెసిడెంట్ నారికేళ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి జన్మదిన వేడుకలు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,గుల్లోలరాజు,దినేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్

బాలిక విద్యకు ప్రోత్సాహం.. విజయానికి చిహ్నం



- సినీ నటి రీతూ వర్మ
- బీబీజీ టాలెంట్ ఫ్యాక్టరీ అవార్డుల వేడుక

నవతెలంగాణ-బంజారాహిల్స్

బాలిక విద్యకు ప్రోత్సాహం విజయానికి చిహ్నమని సినీ నటి రీతూ వర్మ అన్నారు బిల్డింగ్ బ్లాక్ గ్రూప్(బీబీజీ) టాలెంట్ ఫ్యాక్టరీ అవార్డుల వేడుకకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా బీబీజీ సీఎండీ మల్లికార్జున రెడ్డితో కలిసి 512 మందికి ఆమె అవార్డులు ప్రదానం చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ..తన విజయానికి తన తల్లి అందించిన సహకారం మరువలేనిదన్నారు. అప్పటి బలమైన విద్యా పునాదులే ముందుకు నడిపిస్తున్నాయని చెప్పారు. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో అధ్యాపకులు పోషించే పాత్ర కీలకమన్నారు. ఈ వేడుకల్లో రీతూ వర్మ బీబీజీ నుంచి బీబీజీ బంగారుతల్లి ఫౌండేషన్ కు రూ. 15 లక్షల చెక్కును అందజేశారు. బీబీజీ సీఎండీ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ బాలిక విద్యపైనే అత్యధికంగా దష్టి సారించినట్టు తెలిపారు. బీబీజీ బంగారుతల్లి అనేది లాభాపేక్షలేని సంస్థ అన్నారు. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలలో విద్యాపరంగా ఎంతో మంది వెనుకబడి ఉన్నారన్నారు. ఈ వెనుకబడిన ప్రాంతాలలో ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో బాలికల విద్య కోసం కషి చేస్తున్నామన్నారు. బాలికా సాధికారతకు అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. 2040 నాటికి 20 లక్షల మంది బాలికలకు సాధికారత కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా లక్కీ డ్రా కూడా నిర్వహించారు.



అమీర్‌పేటలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-బంజారాహిల్స్

టాస్క్ ఫోర్స్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ శనివారం అమీర్‌పేట మెట్రో స్టేషన్‌లోని ఆహార విక్రయ కేంద్రాలను తనిఖీలు చేశారు. జంబో కింగ్ బర్గర్స్ FSSAI నిబంధనలకు విరుద్ధంగా పనిచేయడన్ని గుర్తించారు. ఒకసారి వంటకు వినియోగించి నూనెను తిరిగి ఉపయోగించడాన్ని, నూనె నాణ్యతను తనిఖీ చేయడానికి టీపీసీ మీటర్‌ని ఉపయోగించడం లేదనీ గుర్తించారు. పరిశుభ్రత సమస్యలు నీటి స్తబ్దత,ఓపెన్ డస్ట్‌బిన్‌లనూ గమనించారు. రత్నదీప్ రిటైల్ స్టోర్‌లో కూడా 15 క్యాడ్‌బరీ బోర్న్‌విల్లే డార్క్ చాక్లెట్‌లు,సీల్డ్ ప్యాక్‌ల నుంచి లీక్ అవుతున్నట్టు గుర్తించి శాంపుల్ కలెక్ట్ చేసుకున్నారు. ఖైరతాబాద్‌లోని కామత్ హెూటల్‌లో లేబుల్ లేని నూడుల్స్,టీ పొడి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్‌లు లేని హెయిర్‌క్యాప్‌లు/అలవ్‌లు లేకుండా ఫుడ్ హ్యాండ్లర్లు గుర్తించిన అధికారులు వారిపై కేసుల నమోదు చేసి దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



భార్య హింసిస్తోందని భర్త ఫిర్యాదు

- ఆయనే వేధిస్తున్నారు, ఆమెతో ఎఫైర్ వల్లే తమ మధ్య గొడవలు : భార్య

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లోని అల్వాల్‌లో తన భార్య తనను కొడుతోందని, ఆమె నుంచి ప్రాణ హాని ఉందని.. కాపాడాలంటూ ఓ భర్త పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజోలుకు చెందిన టెమూజియన్‌కు అమలాపురానికి చెందిన లక్ష్మి గౌతమితో ఏడేండ్ల కిందట వివాహం జరిగింది. టెమూజిన్ మల్లారెడ్డి కాలేజీలో ఇంగ్లిష్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నాడు. అయితే పెండ్లయిన నాటి నుంచి తన భార్య తనను అకారణంగా కొడుతోందని, ఇటీవల తనను చంపేందుకు కత్తితో దాడి చేసిందని టెమూజిన్ ఆరోపించాడు. పలుమార్లు పెద్దవాళ్ళ సమక్షంలో మాట్లాడినా ఆమె తీరు మారలేదన్నారు. ఈ విషయంపై స్థానిక అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపాడు. తనకు రక్షణ కల్పించాలని కోరాడు.

ఇదిలా ఉండగా భర్త ఆరోపణలను భార్య ఖండించింది. లక్ష్మి గౌతమి మాట్లాడుతూ భర్త చేప్పే మాటలు అవాస్తమని.. తన భర్తకు స్టార్ మేకర్ అనే యాప్‌లో ఒక అమ్మాయి పరిచయమైందని ఆమెతో ఎఫైర్ మొదలైనప్పటి నుంచి తమ మధ్య గొడవలు జరుగుతున్నాయని ఆరోపించింది. ఒక దశలో ఆ అమ్మాయి కూడా ఆమెను బెదిస్తున్నారంటూ తన భర్త పై రామగుండం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. ఆయన ఫోన్ కాల్ రికార్డులు, చాటింగ్ లిస్టు చూస్తే అంతా తెలుస్తుందన్నారు. ఆయన విడాకులు కావాలనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఆస్తి కోసం ఇబ్బంది పెడుతున్నాననే మాట అవాస్తమని తమ వైపు కుటుంబానికి కూడా మంచి ఆస్తిపాసులు ఉన్నాయని చెప్పారు. కత్తితో ఆయనపై తాను దాడి చేశానని చెప్పడం అబద్ధమని, తనమీద హత్యాయత్నం చేస్తే డిఫెన్స్ చేసుకునే క్రమంలో కొన్ని గాయాలయ్యాయని, వివరించారు. ఆయనే తనను వేధిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

'టీఎస్ సెట్ పరీక్ష ఫీజును తగ్గించాలి'



నవతెలంగాణ-ఓయూ

టీఎస్ సెట్ పరీక్ష ఫీజును తగ్గించాలని కోరుతూ ఏబీవీపీ బృందం సోమవారం టీఎస్ సెట్ కన్వీనర్‌కు వినతి పత్రం అందజేశారు. జాతీయస్థాయిలోని యూజీసీ సెట్ పరీక్షకు పొంతన లేకుండా టీఎస్ సెట్ పరీక్ష ఫీజు భారీగా పెంచారని, వెంటనే ఫీజును తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే పలు రకాల సబ్జెక్టులకు సంబంధించి ఎగ్జామ్ ఇప్పటివరకు స్థానిక భాషలో నిర్వహించకపోవడం వల్ల చాలామంది అటు జాతీయస్థాయిలో ఇటు రాష్ట్రస్థాయిలో ఉత్తీర్ణత సాధించక నష్టపోతున్నారని తెలిపార. స్థానిక భాషలో సైతం ఎగ్జామ్ నిర్వహించాలని, అదేవిధంగా ఫోక్ ఆర్ట్స్, థియేటర్ ఆర్ట్స్ మొదలగు కోర్సులకు సైతం పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన కన్వీనర్ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు విద్యార్థులు చెప్పారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బౌరంపేట్ సబ్‌స్టేషన్ నుంచి వెలువడే 33/11 కె.వి బౌరంపేట కేబుల్ ఫీడర్‌లో మరమ్మతుల విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు నిర్వహణ పనుల కారణంగా, నేడు ఉదయం 08.00 గంటల నుంచి 10.00 గం వరకు బౌరంపేట్ విలేజ్, ఆర్కే వెంచర్, డాలర్ మెడోస్, వృద్ధాశ్రమం రోడ్, సారెగూడెం రోడ్డు.. మొదలైన ప్రాంతాలలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని బౌరంపేట ఏఈ బి.సాయి కిరణ్ తెలిపారు.



అన్నమయ్య కీర్తనల నృత్య హేళ కనుల పండుగ



నవతెలంగాణ-కల్చరల్

భారత్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో వాగ్గేయ కారుడు అన్నమాచార్య 616 వ జయంతి వేడుకలు రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై వైభవంగా జరిగింది. అన్నమయ్య కీర్తనల ను ప్రముఖ నాట్య గురువుల శిష్య బృందాలు సుమారుగా ఐదు వందల మంది పైగా సంప్రదాయ నృత్య రీతిలో కనుల పండువగా నర్తించి ప్రేక్షకులను ముగ్ధులను చేశారు ఈ సందర్భంలో జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథి గా రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ విశ్రాంత చైర్మెన్ కొలేటి.దామోదర్ పాల్గొని మాట్లాడుతూ వేల కీర్తనలు రచించిన అన్నమయ్య తెలుగు వారి జాతీయ సంపద అయన శ్రీ వెంకటేశ్వరుని స్తుతించటంతో పాటు అందరిలో వున్న పరమాత్మ ఒక్కడే అని సామాజిక సమానత్వం చాటారని వివరించారు. సంస్థ స్థాపక అధ్యక్షు రాలు లలితా రావు నిర్వహణలో నర్తకులకు గాయకులకు అభినవ నర్తకి, నాట్య కౌస్తుభం గాన కిరణం గాన శిఖరం అవార్డ్స్ బహూకరించారు. వేదిక పై అతిథులు గా బుల్లి తెర నటుడు నరేష్ సంఖ్య శాస్త్రవేత్త దైవజ్ఞ శర్మ నాట్య గురువులు పాల్గొన్నారు.

25న సైకాలజిస్టులకు ఒకరోజు శిక్షణ

- ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఇండియా, అధ్యక్షురాలు డా హిప్నో పద్మా కమలాకర్, డా.వి.జే.క్యార్లిన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సైకాలజిస్టుల వత్తి నైపుణ్యాలు పెంపొందించేందుకు సైకియాట్రిస్ట్ డా.రవ్వ హరి కుమార్‌తో (Anxiety disorders Assessment and psychological management) ఆందోళన నిర్మూలనా మార్గాలపై ఒక రోజు జాతీయ స్థాయి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ - ఇండియా, అధ్యక్షురాలు డా హిప్నో పద్మా కమలాకర్, డా.వి.జే.క్యార్లిన్ తెలిపారు. సోమవారం డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ శనివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్‌లోనిఅశోక్ నగర్ క్రాస్ రోడ్స్‌లో డా హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్‌లో శిక్షణ శిబిరం జరుగుతుందన్నారు. కరోనా తర్వాత ప్రతి ఒక్కరిలో చిన్న విషయానికి ఆందోళన చెందుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సైకాలజిస్టులు ఈ సమస్యను ఎలా అంచనా వేయాలి, వారి మానసిక స్థితి గతులు ఎలా తెలుసుకోవాలి అనే అంశంపై డా.రవ్వ హరి కుమార్ అవగాహన కల్పిస్తారన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డా.జి.వీరభద్రం, డా.వి. జనార్దనం, డా.పి.రమేష్ కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్టులు, సైకాలజీ విద్యార్థులు పాల్గొనవచ్చున్నారు. వివరాలకు 9390044031 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియే షన్ - ఇండియా, డా హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, అశోక్ నగర్ క్రాస్ రోడ్స్, హైదరాబాద్.

వికలాంగులకు అండగా ఉంటాం



- నాట్స్ అధ్యక్షులు బాపు చౌదరి

నవతెలంగాణ-కల్చరల్

వికలాంగులకు సహాయ సేవా కార్యక్రమాలలో తమ సంస్థ అండగా వుంటుందని నార్త్ అమెరికన్ తెలుగు సొసైటీ(ఎన్ఏటీఎస్) అధ్యక్షులు బాపు చౌదరి హామీ ఇచ్చారు. శ్రీ త్యాగరాయ గాన సభలో అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాపు చౌదరి పాల్గొని మాట్లాడుతూ విదేశాలలో తాము వున్నప్పటికీ భారత దేశంలో ప్రత్యేకించి తెలుగు ప్రాంతాలలో వికలాంగులకు సహాయ కార్యక్రమాలు నిరంతరం చేస్తామని తెలిపారు. స్పర్ష్ ఫౌండేషన్ సిఈఓ పంచముఖి గ్రామీణ ప్రాంతాలలో ఆర్టిజంతో బాధ పడుతున్న పిల్లలకు ఆర్టిజెన్ కేర్ ఇన్ వీల్స్ అన్న పేరిట వాహనాన్ని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. గ్రామాలలో వికలాంగ ముఖ్యంగా ఆర్టిజెమ్‌తో బాధ పడుతున్న పిల్లలకు కావాల్సిన వైద్య సదుపాయం వాహనంలో వుంచి వారికి చికిత్స, ఫీజియో థెరపీ టీచింగ్ మెటీరియల్ అందుబాటులో ఉంచుతామని తెలిపారు. నాట్స్ తమతో కలసి పనిచేసేందుకు ఆసక్తి ప్రకటించటం పట్ల ధన్యవాదాలు తెలిపారు సమన్వయ కర్త రవి తాండ్ర పాల్గొన్న వేదిక పై వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర రావు మాట్లాడుతూ సమాజంలో సమాన అవకాశాలు కోసం సమాన భాగస్వామ్యం కోసం కృషి చేస్తున్న తమకు నాట్స్ అండగా ఉండాలన్నారు. పదిహేను ఏళ్ళు గా వికలాంగుల హక్కుల కోసం పోరాటం చేస్తూ కొన్ని సాధించుకున్నామని తెలిపారు. ఈ సందర్భంలో తమకు సహకరిస్తున్న బాపు చౌదరినీ సత్కరించారు.

బ్యాంకింగ్ వ్యవస్థలో యూబీఐ వినూత్న ఒరవడి



- టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్
- యూబీఐ విద్యానగర్ బ్రాంచ్ నూతన భవనం ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

బ్యాంకింగ్ వ్యవస్థలో యూబీఐ వినూత్న ఒరవడిని సష్టించి.. కస్టమర్లకు మెరుగైన సేవలను అందిస్తోందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. హైదరాబాద్ విద్యానగర్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యూబీఐ) విద్యానగర్ బ్రాంచీ నూతన భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సజ్జనర్ మాట్లాడుతూ.. రెండున్నరేండ్ల క్రితం దాదాపు 50 వేల మంది ఆర్టీసీ సిబ్బంది బ్యాంకు ఖాతాలను యూబీఐకి మార్చడం జరిగిందన్నారు. ఆర్టీసీ కష్టకాలంలో ఉన్నప్పుడు యూబీఐ సంస్థకు సహకారం అందించిందని గుర్తు చేశారు. బస్సుల కొనుగోలుకు, నిర్వహణకు ఆర్థికంగా సహకరించిందని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగులకు ప్రమాద బీమాను రూ.కోటి అందిస్తోందని గుర్తు చేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రమాద బీమా అండగా నిలుస్తోందన్నారు. విద్యానగర్ బ్రాంచీ నూతన భవనాన్ని అత్యాధు నిక హంగులతో కస్టమర్లకు అందుబాటులోకి తీసుకువచ్చారని చెప్పారు. ఈ బ్రాంచీ సేవలను స్థానికంగా ఉన్నవారు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూబీఐ చీఫ్ జనరల్ మేనేజర్(సీజీఎం) అండ్ జోనల్ హెడ్ కె.భాస్కర రావు, టీజీఎస్ఆర్టీసీ ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప, యూబీఐ డిప్యూటీ జోనల్ హెడ్ అరుణ్ కుమార్, సికింద్రాబాద్ రీజినల్ హెడ్ భాస్కర్, విద్యానగర్ బ్రాంచీ హెడ్ నీతా సింగ్ పాల్గొన్నారు.



వేసవి తాపం నుంచి వాహనదారులను రక్షించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో హైదరాబాద్ నగరంలోని లబిర్టీ రోడ్డులో గ్రీన్ నెట్‌లను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా నగరంలోని ప్రధాన జంక్షన్‌లలో, ట్రాఫిక్ సిగ్నల్‌ల వద్ద ఎక్కువసేపు నిలిచిపోయే జంక్షన్‌లలో ఇలాంటివి ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు తెలిసింది. ఈ షేడ్ నెట్‌లు వాహనదారులకు సిగ్నల్స్ వద్ద సౌకర్యవంతంగా ఉన్నాయి.

నవతెలంగాణ-సిటీబ్యూరో



నగరంలో తొలిరోజు టెట్ ప్రశాంతం





నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో టెట్‌పరీక్ష-24 తొలిరోజు సోమవారం ప్రశాంతంగా జరిగింది. నగరంలోని నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెకానలజీ అండ్ సైన్స్, సికింద్రాబాద్‌లోని ఇన్ఫోవిజన్ టెక్నాలజీస్ కేంద్రాల్లో రెండు సెషన్‌లో పరీక్షలు నిర్వహించారు. నారాయణమ్మ కేంద్రంలో ఉదయం సెషన్‌లో 230 అభ్యర్థులకు గాను 143 మంది హాజరు కాగా, 87 మంది గైర్హాజయ్యారు. మధ్యాహ్నం సెషన్‌లో 157 అభ్యర్థులకుగాను 117మంది హజరుకాగా, 40మంది గైర్హాజరైనట్టు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఇన్ఫోవిజన్ కేంద్రంలో 70శాతం అభ్యర్థులు హజరైనట్టు పేర్కొన్నారు. టెట్ పరీక్షలు ఈ నెల 20 నుంచి జూన్ 2వ తేదీ వరకు రెండు విడతల్లో జరుగనున్నాయి. తొలిసారిగా ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్ట్ పద్ధతి(సీబీటీ)లో ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తున్నారు.





బాలాపూర్ తహశీల్దార్ కార్యాలయం తరలింపు





నవతెలంగాణ-బడంగ్‌పేట్

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు బాలాపూర్ తహశీల్దార్ కార్యాల యాన్ని సోమవారం బడంగ్‌పేట్ పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయా నికి తరలించి నట్టు కందుకూరు ఆర్.డి.ఓ. సూరజ్ కుమార్, బాలాపూర్ తహసీల్దార్ మాధవిరెడ్డిలు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ బాలాపూర్ తహశీల్దార్ కార్యాలయం ఏర్పడినప్పటి నుంచి బాలాపూర్ పాత గ్రామ పంచాయతీ భవనంలో ఇరుకైన గదుల్లో సిబ్బందితో కలిసి విధులు నిర్వర్తిస్తున్నట్టు తెలిపారు. చాలి చాలని గదుల్లో నిత్యం వివిధ రకాల పనుల కోసం అక్కడికి చేరుకున్న ప్రజల కనీస అవసరాలను సకాలంలో పూర్తి చేయలేకపోయారన్నారు. సిబ్బంది కొన్ని సమయాల్లో తమ విధులను కార్యాలయం ముందు ఉన్న ఆవరణలో చేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. బాలాపూర్ గ్రామంలో నూతన తహసీల్దార్ భవన నిర్మించడానికి ఎక్కడా సరైన ప్రభుత్వ స్థలం లేకపోవటంతో నూతన భవన నిర్మాణం చేయలేక పోయా మని తెలిపారు. ఇదిలా ఉండగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కోసం కొత్త భవనం నిర్మాణం చేయగా వారు అక్కడికి వెళ్ళిపోయారని, పాత మున్సిపల్ కార్పొరేషన్ భవనం ఖాళీగా ఉందన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌ను అభ్యర్థించటంతో బాలాపూర్ తహసీల్దార్ కార్యాల యాన్ని బడంగ్‌పేట్‌లో ఉన్న పాత మున్సిపల్ కార్పొరేషన్ భవనంలోకి వెళ్లాలని కలెక్టర్ ఆదేశించినట్టు చెప్పారు. ప్రజలు గమనించి తమ వివిధ రకాల అవసరాల కోసం పాత బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భవనానికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్ మణిపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్,అర్.ఐ లు,కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న 'ఉప్పల'



నవతెలంగాణ-నాగోల్

తిరుపతిలోని వెంకటేశ్వర స్వామివారిని సోమవారం రాష్ట్ర పర్యాటక అభివద్ధి మాజీ చైర్మెన్, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్త కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సకాలంలో పడి రైతులు బాగుండాలని అలాగే ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు బాగుండాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నట్టు తెలిపారు.

మలేసియా కరాటే పోటీల్లో సత్తా చాటిన చిన్నారులు



నవతెలంగాణ-చైతన్యపురి

కరాటే పోటీల్లో నగరానికి చెందిన చిన్నారులు సత్తా చాటారు. ఇటీవల మలేషియాలో జరిగిన గోజురియో హైపోసిటీ ఓపెన్ కరాటే పోటీల చాంపియన్ షిప్ పోటీల్లో ఆర్కే పురానికి చెందిన ఎన్. జైకార్తీకేయన్, ఎస్. తమన్, ఏ.ఎస్.ఎన్.గౌతం లు కట్టాస్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. వీరు రజత పతకాన్ని సాధించి దేశానికి గుర్తింపు తీసుకొచ్చారు. అదే విధంగా సీనియర్ కటాస్ విభాగంలో వైఆర్ శివకుమార్ స్వర్ణ పతకాన్ని సాధించారు. ఫైటింగ్ విభాగంలో ఎన్ జైకార్తీకేయన్ రజత పతకం, ఏ.ఎస్.ఎన్.తమన్, గౌతంలు కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. చిన్నారులను "జపాన్ షోటోఖాన్ అసోసియేషన్ సీకో కరాటే డూ" కోచ్ వైఆర్ శివకుమార్ అభినందించారు.

జూనియర్ కళాశాలలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - హస్తినాపురం

ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఓ ప్రముఖ విద్యా సంస్థ ముందుకు వచ్చింది. బి.యన్ రెడ్డి నగర్ డివిజన్‌కు చెందిన ఒక ప్రముఖ జూనియర్ కళాశాలలో టీచింగ్ విభాగంలో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, సాన్స్కిట్ లకు గాను అధ్యాపక బందం, అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పని చేసేందుకు ధరఖాస్తులను ఆహ్వానిస్తుంది. ఆసక్తి గల వారు 99897 70504 నెంబర్‌ను సంప్రదించాలని కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు.

వికలాంగులకు ఉచిత బస్సు పాసుల పంపిణీ

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

గౌరిల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది వికలాంగులకు ఉచిత డిస్ట్రిక్ట్ బస్సు పాసులను గ్రామ ఎంపీటీసీ గ్యార బాలలింగస్వామి ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ గ్యార బాల లింగస్వామి మాట్లాడుతూ గ్రామానికి చెందిన వికలాంగులకు ఉచిత బస్సు పాసులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైనా లబ్దిదారులకు చేరేలా చేయుతనందిస్తే వారు మరింత అభివద్ధి, సాధికారత సాధిస్తారన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలు వారికి అందేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారి శివరాజ్, లబ్ధిదారులు నరహరి, మహేష్, బానుచందర్, కష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో మళ్లీ వాన



బోయిన్‌పల్లి, జూబ్లీహిల్స్, ముసాపేట, ఎర్రగడ్డ, మధురానగర్, యూసఫ్‌గూడలో సాయంత్రం మోస్తరు వర్షంతో మొదలై భారీ వర్షంతో ముగిసింది.











క్వారీలు, గుట్టలపై వడ్డెర వృత్తిదారులకే హక్కులు కల్పించాలి

- వరికుప్పల ఎల్లస్వామి వడ్డెర సంఘం అధ్యక్షుడు



నవతెలంగాణ-తుర్కయంజాల్

క్వారీలు, గుట్టలపై వడ్డెర వృత్తిదారులకు మాత్రమే పూర్తి హక్కులు కల్పించాలని ఆ సంఘం ఇబ్రహీంపట్నం ఇంద్రారెడ్డినగర్ అధ్యక్షుడు వరికుప్పల ఎల్లస్వామి, కార్యదర్శి దండుగుల రాజు డిమాండ్ చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి నేటికి 76 ఏండ్లు గడచినా వడ్డెర వృత్తిదారుల బతుకులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీలపై, గుట్టలపై హక్కులు పూర్తిగా ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయాయని, దీంతో వడ్డెరల జీవితాలు నాశనమై పోతున్నాయన్నారు. వడ్డెరలకు క్వారీలపై, గుట్టలపై హక్కులు కల్పిస్తేనే వారి జీవితాలు బాగుపడతాయని తెలిపారు. ప్రభుత్వం ఈ దిశగా అలోచించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే 50 ఏండ్లు నిండిన ప్రతీ వడ్డెర వృత్తిదారుడికి పెన్షన్ ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. వీలైనంత త్వరగా వడ్డెర ఫెడరేషన్‌కు చైర్మెన్‌ను నియమించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వడ్డెర సొసైటీలకు లోన్లు ఇవ్వాలన్నారు. కాంట్రాక్టుల్లోనూ 30 శాతం పనులు ఇచ్చి కేటాయించి, రూ.5 కోట్ల వరకు ఎలాంటి ఈఎండీ లేకుండా పనులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని చేస్తున్న సమయంలో అనేక మంది ప్రమాదాలకు గురై కాళ్లు, చేతులు కోల్పోయి వికలాంగులుగా మారుతున్నారని, కొంతమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, ఈ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. చనిపోయిన వడ్డెర వృత్తి దారులకు రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తి దారులకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. వడ్డెర వత్తి దారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దండుగుల పెద్ద రాజు, మల్లేష్, రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించాలి : నవ జీవన్ రెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

హయత్‌నగర్ డివిజన్‌లో పారిశుధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించాలని కార్పొరేటర్ నవ జీవన్ రెడ్డి అన్నారు. కమలా నగర్‌లో పారిశుధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని కాలని వాసులు ఫిర్యాదు చేయడంతో ఆయన సోమవారం సంబంధిత శానిటేషన్ జవాన్ లక్ష్మయ్యతో కలసి పారిశుధ్య కార్మికుల విధి నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని తరచూ కాలనీవాసుల ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. పారిశుధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించాలని, మరల కాలనీవాసుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు టీ.వీ రావు, ప్రధాన కార్యదర్శి సుభా రావు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ వాసి బంగారు పతకం సాధించడం హర్షనీయం

- మాజీ ఎమ్మెల్యే తీగల కష్ణారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఇటీవల మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో బాలాపూర్ గ్రామ వాసి రామోజు రాజేశ్వర చారి బంగారు పతకం సాధించడం హర్షనీయమని మాజీ ఎమ్మెల్యే తీగల కష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఆయనను క్యాంపు కార్యాలయంలో రామోజు రాజేశ్వర చారి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10, 11, 12 తేదీల్లో మలేషియాలో జరిగిన కరాటే పోటీలలో దాదాపు 16 మెడల్స్ వచ్చాయని, అందులో బాలాపూర్ గ్రామవాసి బంగారు పతకం గెలుచుకో వడం జరిగిందన్నారు. తీగల కష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో బంగారు పతకం సాధించిన రాజేశ్వర చారిని సన్మానించారు. గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని మంచి ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందే విధంగా తోడ్పడుతానని తెలియజేశారు. ఈ కార్యక మంలో కోచ్ సంపత్ కుమార్ టీమ్ మెంబర్స్ కళ్యాణ్ మోహన్, బీసీ ఫెడరేషన్ కులాల మహేశ్వరం ఇంచార్జ వజ్రోజు రవీంద్ర చారి, స్వర్ణకార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మణ చారి తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్ ఫలితాల్లో 'శ్రీవాగ్దేవి' విద్యార్థుల విజయఢంకా



నవతెలంగాణ-మీర్‌పేట్

ఇంటర్మీడియట్ ఎంసెట్ ఫలితాల్లో బాలాపూర్ శ్రీవాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సష్టించారు. చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా ఎవరికీ సాధ్యం కాని ఫలితాలు సొంతం చేసుకుంటూ ఎంసెట్ ఫలితాలలో తామే నెం.1 అనే విధంగా తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శిస్తూ ప్రభంజనం సష్టించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం చైర్మెన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ ఎంపీసీ విభాగంలో రాష్ట్రంలో ఎస్ రాకేష్ - 975, ఎస్ లోకేష్ - 1054 ర్యాంకులు సాధించారని తెలిపారు.

10000 ర్యాంకుల లోపల 9 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు. జేఈఈ మెయిన్స్ ఫలితాలలో వి రాకేష్ - 721 ర్యాంకు, పదివేల లోపు ర్యాంకుల్లో ఏడుగురు విద్యార్థులు, జాతీయస్థాయిలో నిర్వహించే ఐఐటి పరీక్షకు 23 మంది విద్యార్థులు అర్హత సాధించారని పేర్కొన్నారు. కార్పొరేట్ కళాశాలలో ఫలితాలకు దీటుగా ఎన్నో అత్యుత్తమ ఫలితాలు సాధించటానికి కారణం విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తున్న అధ్యాపక బందం కషి అని చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పోలోజు రవికుమార్, తిప్పర్తి నరసింహారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



సుధా వర్గీస్... బీహార్‌లోని ముసాహర్ కమ్యూనిటీకి చెందిన మహిళలు, బాలికల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నారు. తరతరాలుగా ప్రతి దశలోనూ వివక్షను ఎదుర్కొంటున్న వారికి హక్కుల గురించి వివరిస్తున్నారు. మాట్లాడే హక్కు ఉందని నేర్పుతున్నారు. దాని కోసమే నారీ గుంజన్ స్థాపించారు. వారి జీవితాల్లో పెను మార్పు రావాలంటే విద్య ఒక్కటే మార్గమని భావించి వారి కోసమే ప్రత్యేకంగా ఓ పాఠశాలను ప్రారంభించి అమ్మాయిలకు కొత్త జీవితాన్ని అందిస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

బెదిరింపులకు భయపడకుండా..

'బెదిరింపులు ఎదురైనా నాలోని భయాన్ని పైకి కనబడనీయను. ఈ వ్యూహం చాలా ఏండ్లుగా నాకు బాగా పనిచేస్తోంది' అంటూ సుధా వర్గీస్ తాను ప్రారంభించిన పాఠశాల కారిడార్‌లో కూర్చొని నవ్వుతూ చెబుతోంది. ఆమె కూర్చున్న ఆ పాఠశాల సాధారణ విద్యాసంస్థ కాదు. బీహార్‌లోని సామాజికంగా వెనుకబడిన సమూహాలకు చెందిన బాలికల జీవితాల్లోని కథలకు కొత్త ఆరంభాన్ని అందించేందుకు ఆమె ప్రారంభించారు.

జీవన పరిస్థితులు చూసి

సుధ బీహార్‌లోని ముసాహర్ కమ్యూనిటీ సాధికారత కోసం తన జీవితంలో 30 ఏండ్లకు పైగా అంకితం చేశారు. దీన్ని ఆమె తన యుక్తవయసులో ఉన్నప్పుడు ప్రారంభించారు. ఆమె ఒకరోజు తన పాఠశాల లైబ్రరీలో చదువుతున్నపుడు ఒక పత్రిక ఆమె దృష్టిని ఆకర్షించింది. అభివృద్ధికి చాలా దూరంగా, భయానకమైన చిత్రాలు అవి. బీహార్‌లోని ముసహర్ల భయంకరమైన జీవన పరిస్థితులను చూపించాయి. 'ముసహర్' అంటే 'ఎలుకలు తినేవాళ్ళు' అని అర్థం. తాను పుట్టి పెరిగిన కేరళలో ఇలాంటివి ఎన్నడూ ఆమె చూడలేదు. దాంతో తీవ్రమైన ఈ సామాజిక వెనుకబాటు సుధను ఆశ్చర్యపరిచింది. ముసాహర్‌ల జీవితాలను మెరుగుపరచడానికి తన వంతు కృషి చేయాలని నిర్ణయించుకున్నారు.

వివక్షను ఎదుర్కొంటున్నారు

1965లో ఆమె స్వయంగా బీహార్ వెళ్లి పేదలు, అణగారిన ప్రజల కోసం పనిచేశారు. మొదట పాట్నా నోట్రే డామ్ అకాడమీలో పని చేయడం ప్రారంభించారు. అక్కడ శిక్షణ తీసుకునే సమయంలో ఇంగ్లీష్, హిందీ నేర్చుకున్నారు. 1986లో ఆమె తన సౌకర్యవంతమైన జీవితాన్ని విడిచిపెట్టి ముసాహర్‌లతో కలిసి జీవించాలని, వారికి విద్య అందించాలని, వారి జీవితాలను మెరుగుపరచడానికి తన పూర్తి సమయాన్ని, వనరులను వెచ్చించాలని నిర్ణయించుకున్నారు. అక్కడి ఒక గ్రామానికి వెళ్ళి పాత గుడిసెలో నివసించారు. 'ఇది మొదట చాలా సవాలుగా ఉంది. మొదటి రాత్రి భారీ వర్షం కురిసింది. గుడిసెలోకి నీరు రాకుండా వంటపాత్రల్లో నీటిని సేకరించి బయటపడేయాల్సి వచ్చేది. అయితే దీనికి నేను సిద్ధంగా ఉన్నాను. దీని కోసమే నేను వచ్చాను' అంటూ ఆమె గుర్తుచేసుకున్నారు. ముసహర్‌లతో కలిసి జీవించడంతో సుధకు జీవితంలో కొత్త కిటికీ తెర్చుకుంది. వారు పేదరికంపై మాత్రమే కాకుండా శతాబ్దాల నాటి కులతత్వ విధానాలపై కూడా పోరాడుతున్నట్లు ఆమెకు అర్థమైంది. ముసాహర్లు తమ జీవితంలోని ప్రతి దశలో వివక్షను ఎదుర్కొంటున్నారు. వారికి విద్యకు ప్రవేశం లేదు, భూమి లేదు. రోజు గడండం కోసం పొలాలలో పనిచేస్తారు. బాలికలు, మహిళలపై నిత్యం లైంగిక వేధింపులు, దాడులకు గురువుతున్నారు.

అన్యాయాలపై పోరాటం

1987లో సుధా నారీ గుంజన్ (మహిళల వాయిస్) అనే సంస్థను స్థాపించారు. సామాజికంగా బహిష్కరించబడిన వేలాది మంది మహిళలకు మద్దతుగా నిలిచారు. ప్రారంభంలో మహిళలకు వారి చట్టపరమైన హక్కుల గురించి తెలియదు. వారిపై లైంగిక దాడి చేస్తే అది నేరమని కూడా వారికి తెలియదు. దీనికి కారణాలు చాలా ఉన్నాయి. మొదటిది జ్ఞానం లేకపోవడం. ఎందుకంటే వారికి ఎవ్వరూ ఈ విషయాల గురించి చెప్పలేదు. మాట్లాడే హక్కు వారికి ఉందని చెప్పలేదు. రెండవది సామాజిక నిర్మాణం. దీనిలో వారు దిగువన ఉంచబడ్డారు. 'నువ్వు ఒక కుర్చీలో కూర్చుంటే నీ పక్కన మరో ఖాళీ కూర్చీ ఉన్నా వాళ్ళు దానిపై కూర్చోరు. నేలపై కూర్చోవడానికే ఇష్టపడతారు' అని సుధ చెప్పారు. సమాజంలో వారి స్థానం అట్టడుగున ఉందని, అలాగే ఉంటుందని వాళ్లు నమ్ముతున్నారు. మూడవ కారణం వారు ఆధిపత్య వర్గంపై ఆధారపడటం. ఎందుకంటే వారి పొలాల్లో పని చేస్తేనే వీరి కడుపు నిండేది. అందుకే వారికి వ్యతిరేకంగా ఏదైనా చెప్పడానికి భయపడతారు.



పోలీస్‌స్టేషన్‌కు వెళితే

ఒకసారి గ్రామంలో జరిగిన లైంగిక దాడిపై ఫిర్యాదు చేసేందుకు సుధ పోలీసు స్టేషన్‌కి వెళితే 'ఇంత మురికి బట్టలు వేసుకున్న అమ్మాయిని ఎవరు రేప్ చేస్తారు?' అంటూ పోలీస్ అధికారి స్పందించాడు. పోలీస్ స్టేషన్‌కి వెళ్లాలంటే వారికి భయం. సుధ లాయర్ కూడా కాబట్టి ఆమెకు ఈ విషయంలో కొంత ఉపయోగపడింది. రెండేండ్లలో ఆమె తొమ్మిది కేసులను నివేదించింది. ఇవన్నీ ఒకే ప్రాంతంలో జరిగాయని ఆమె చెప్పారు. 'నన్ను గ్రామం నుండి తరిమికొట్టడానికి, నాకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టడానికి ఎన్నో పన్నాగాలు పన్నారు. కానీ ఏమీ చేయలేకపోయారు. అయితే తక్కువ సమయంలో స్త్రీల వైఖరిలో గణనీయమైన మార్పును గమనించాను. వారు తమ చట్టపరమైన హక్కుల గురించి మరింత తెలుసుకున్నారు. అలాంటి సంఘటనలను నివేదించడానికి వారు ఇప్పుడు ఒంటరిగా పోలీసు స్టేషన్‌కు వెళతారు. పోలీసులు వినకపోతే నాకు ఫోన్ చేస్తారు. మేము వారికి సహాయం చేస్తాం' ఆమె చెప్పారు.



ఇది ఆరంభం మాత్రమే

'నా మహిళలు చరిత్రను తిరగరాస్తున్నారు. వారికి ఇప్పుడు సొంత భూమి ఉంది. ఇది ఆరంభం మాత్రమే' అని సుధా అంటున్నారు. ఆమె ముఖం ఆశతో సజీవంగా ఉంది. నిజమైన సమానత్వాన్ని కోరుతూ 'సిర్ఫ్ హంగామా ఖదా కర్నా మేరా మక్సద్ నహీ, మేరీ కోషిష్ హై కి యే సూరత్ బదల్ని చాహియే (కేవలం రచ్చను సృష్టించడం నా ఉద్దేశ్యం కాదు. మార్పు తీసుకురావడమే నా ఉద్దేశ్యం, పరిస్థితి మారాలి).' దుష్యంత్ కుమార్ ప్రసిద్ధ పద్యాన్ని పాడే అమ్మాయిల శబ్దం పాఠశాల గోడల నుండి రోజూ ప్రతిధ్వనిస్తుంది. ఇది ప్రభుత్వానికి, సమాజానికి ఇంకా చాలా చేయవలసి ఉందని నిత్యం గుర్తు చేస్తుంటుంది.

బాలికలకు విద్య

ఒక పెను మార్పు తీసుకురావాలంటే ఆ బాలికలకు విద్యాబుద్ధులు అవసరమని సుధ అభిప్రాయపడ్డారు. అందుకే ఆమె బీహార్‌లోని దానాపూర్‌లో ప్రేరణ అనే రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభించారు. దళిత బాలుర వసతి గృహం కోసం 1988లో భవనానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా విరాళాలతో 2006లో దాన్ని ప్రారంభించారు. ఇది అప్పట్లో 50 మంది బాలురు ఉండేలా రూపొందించబడింది. ఇప్పుడు పాఠశాలల్లో 150 మంది బాలికలు ఉన్నారు. ఇక్కడి అమ్మాయిలు ఎక్కువగా చదువుకుంటున్న మొదటి తరంవారు. వారు డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు కావాలని కోరుకుంటున్నారు. విద్యతో పాటు వారికి కరాటే, పెయింటింగ్, కళలు, చేతిపనులు కూడా నేర్పిస్తారు. ఆ పిల్లలు గుజరాత్‌లో జరిగిన కరాటే పోటీల్లో ఐదు స్వర్ణాలు, ఐదు రజతాలు, 14 కాంస్య పతకాలు సాధించారు. వారు జపాన్‌లో జరిగిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో కూడా పాల్గొన్నారు.



మహిళలకు జీవనోపాధికై

నారీ గుంజన్ బీహార్‌లోని వివిధ జిల్లాల్లో పనిచేస్తుంది. మహిళలకు బహుళ జీవనోపాధి ప్రాజెక్టులను అందజేస్తున్నారు. నారీ గుంజన్ సర్గమ్ మహిళా బ్యాండ్ విస్తృతమైన ప్రశంసలు అందుకుంది. 'ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో మహిళలు ప్రదర్శనలు ఇవ్వడం చూశాను. వారు చేయగలిగితే నా స్త్రీలు ఎందుకు చేయలేరు? వారు మొదట సందేహించినప్పటికీ, అది పెద్ద విజయాన్ని సాధించింది. వారు ఇప్పుడు ఒక్కో ప్రదర్శనకు రూ.2,000 వరకు సంపాదిస్తున్నారు. ఇది ఫీల్డ్‌లలో వారు పొందే దానికంటే చాలా ఎక్కువ' అని సుధ చెప్పారు. బీహార్‌లో మద్య నిషేధం తర్వాత కిచెన్/హోమ్ గార్డెన్‌లను ప్రారంభించి అదనపు ఉత్పత్తులను విక్రయించాలని సంస్థ మహిళలకు సూచించింది. ఇది కూడా విజయవంతమైంది. ముసహర్ మహిళలు ఇతరుల పొలాల్లో కాకుండా తమ కోసం వ్యవసాయం చేయడం ప్రధాన మలుపు. ఉల్లిసాగుతో కొందరికి రూ. 5 లక్షల వరకు లాభం వచ్చింది. ఆ తర్వాత కొన్నేళ్లలో తమ పేర్లపై భూములు కొనుగోలు చేశారు. ■

హస్తానికి మిత్రపక్షాలే బలం

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయి. కాబట్టి బీజేపీకి అదనంగా వచ్చే స్థానాలేవీ ఉండవు.

ఇంతకంటే పోయేదేముంది? ఇప్పుడు కాంగ్రెస్ వైపు నుండి పరిశీలిద్దాం. ఉత్తరాన ఉన్న హిమాచల్, ఉత్తరాఖండ్, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ మొదలుకొని పశ్చిమాన, దక్షిణాన ఉన్న గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్నాటక వరకూ 2019లో కాంగ్రెస్ దాదాపు తన సీట్లన్నింటినీ బీజేపీకి కోల్పోయింది. ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ 241 స్థానాలకు పోటీ చేస్తే గెలుచుకున్నది కేవలం తొమ్మిది మాత్రమే. ఇంతకంటే ఇప్పుడు పోయేదేమీ ఉండబోదు. బీజేపీ ప్రత్యర్థిగా లేని స్థానాలను కూడా కాంగ్రెస్ అప్పుడు కోల్పోయింది. కేరళ, తమిళనాడే ఇందుకు ఉదాహరణ.

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 80 స్థానాలు వచ్చాయనుకుందాం. అప్పుడు బీజేపీకి 2019లో కంటే 25-30 సీట్లు తగ్గిపోతాయి. ఒడిషా, పశ్చిమ బెంగాల్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెసేతర పార్టీల నుండి సీట్లు గెలుచుకుంటామని బీజేపీ, దాని మద్దతుదారులు చెబుతున్నారు. అది కొంత నిజం కావచ్చు. కానీ ఠాక్రే, శరద్ పవార్, తేజస్వి యాదవ్ పార్టీల నుండి బీజేపీకి ఎదురు దెబ్బలు తగలవచ్చు. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 52 సీట్లు వచ్చాయి. ఇప్పుడు మరో పది అదనంగా వచ్చాయనుకోండి. ఫలితంగా బీజేపీ పది స్థానాలు కోల్పోతుంది. కాంగ్రెస్ 90 స్థానాలకు చేరుకుంటే బీజేపీని 272 (మెజారిటీకి అవసరమైన) కంటే తక్కువ స్థానాలకు పరిమితం చేయవచ్చు. వంద స్థానాలు గెలిస్తే దేశ రాజకీయాలనే కుదిపేయవచ్చు.

ఆ సీట్లు ఎక్కడ నుండి వస్తాయి?

ఒకవేళ బీజేపీకి అదనంగా 30 స్థానాలు వచ్చినా రాబోయే ప్రభుత్వ బలంలో పెద్దగా మార్పేమీ ఉండదు. అదే 30 స్థానాలు తగ్గితే మాత్రం అనేక పరిణామాలు చోటుచేసుకుంటాయి. ఏతావాతా చెప్పేదేమంటే గతంలో కంటే కాంగ్రెస్ పార్టీ కనీసం 30 స్థానాలు అదనంగా పొందాల్సి ఉంటుంది. 70 కంటే ఎక్కువ సీట్లు వస్తే జాతీయ రాజకీయాల్లో పొందికలు మారిపోతాయి. మరి కాంగ్రెస్ తనకు అవసరమైన కనీస స్థానాలను (30) ఎక్కడ నుండి పొందుతుంది? 2019లో బీజేపీకి కోల్పోయిన రాష్ట్రాల్లో ఇప్పుడు కాంగ్రెస్‌కు మిత్రపక్షాలు ఉన్నాయి. కొన్ని చోట్ల శక్తివంతమైన రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. గతంలో కాంగ్రెస్‌కు కర్నాటకలో కేవలం ఒక్క స్థానం, తెలంగాణలో మూడు స్థానాలు వచ్చాయి. ఇప్పుడక్కడ ఆ పార్టీ ప్రభుత్వాలే ఉన్నాయి. మహారాష్ట్రలో బీజేపీ మిత్రపక్షాలు చీలిపోయాయి. కాంగ్రెస్ పార్టీకి ఠాక్రే శివసేన రూపంలో కొత్త భాగస్వామ్య పక్షం లభించింది.

ఇప్పుడు హిందీ రాష్ట్రాల విషయానికి వద్దాం. బీహార్‌లో బీజేపీ మిత్రపక్షం బలహీనంగా ఉంది. కాంగ్రెస్‌కు తేజస్వి రూపంలో బలమైన మిత్రుడు దొరికాడు. జార్ఖండ్‌లో కూడా మిత్రపక్షం కారణంగా కాంగ్రెస్ కూటమికి బలం పెరుగుతుంది. హర్యానా, ఢిల్లీ, చండీఘర్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లోని 22 లోక్‌సభ స్థానాల్లో ప్రస్తుతం కాంగ్రెస్‌కు ఒకే ఒక సీటు ఉంది. ఇప్పుడు కాంగ్రెస్, ఆప్ మిత్రపక్షాలు. అదీకాక పుల్వామా, బాలాకోట్ వంటి ఘటనలేవీ ఇటీవల జరగలేదు. ఈ విషయాలన్నీ పరిశీలిస్తే కాంగ్రెస్‌కు గతంలో కంటే 30, అంతకంటే ఎక్కువ స్థానాలు లభించడం అసాధ్యమేమీ కాదని అర్థమవుతుంది.

ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

నవతెలంగాణ-చర్ల

ఛత్తీస్‌గఢ్‌లోని కవర్ధ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 18 మంది ఆదివాసీలు మృతిచెందారు. తునికాకు సేకరణ కోసం వెళ్లిన ఆదివాసీలు ప్రయాణిస్తున్న పికప్ వాహనం అదుపు తప్పి 20 అడుగుల లోయలో పడింది. ఆ వాహనంలో 40 మంది వరకు ఉన్నారని స్థానికులు తెలిపారు. అందరూ తునికాకు సేకరణ ముగించుకొని తిరిగి సెమ్హార గ్రామం వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే కవర్ధ జిల్లా కలెక్టర్, ఎస్పీ.. ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. మృతి చెందిన వారిలో 14 మంది మహిళలు, నలుగురు పురుషులు ఉన్నట్టు తెలిపారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం విజయ్ శర్మ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని ప్రకటించారు.

కవితకు కస్టడీ పొడిగింపు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఈడీ, సీబీఐ కేసుల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు జూన్ 3 వరకు పొడిగించింది. గతంలో విధించిన కస్టడీ సోమవారంతో ముగిసిన నేపథ్యంలో ఆమెను తీహార్ జైలు అధికారులు వర్చువల్ మోడ్‌లో కోర్టు ముందు ప్రొడ్యూస్ చేశారు. తొలుత సీబీఐ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీపై విచారణ చేపట్టగా, ఆమె కస్టడీని పొడిగించాలని సీబీఐ తరపు న్యాయవాది పంకజ్ గుప్తా కోర్టును కోరారు. ఈ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, సీబీఐ కేసులో కవిత కస్టడీని జూన్ 3 వరకు పొడిగించింది. తరువాత ఈడీ కేసులోనూ కవిత జ్యుడీషియల్ కస్టడీపై విచారణ జరిగింది. దర్యాప్తు కీలక దశలో ఉందని కవిత కస్టడీ పొడిగించాలని ఈడీ న్యాయవాది జోహెబ్ హుస్సేన్ కోర్టును కోరారు. అలాగే కవితతో పాటు మరో నలుగురిపై దాఖలు చేసిన సప్లమెంటరీ చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వాదనలపై వర్చువల్ మోడ్‌లో కవిత న్యాయవాది నితేశ్ రాణా అభ్యంతరం తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేసిన తరువాత కస్టడీ అవసరం లేదని, కవితను విడుదల చేయాలని కోరారు. చార్జిషీట్ దాఖలు చేసినంత మాత్రాన బెయిల్ ఇవ్వాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను ఈడీ ప్రస్తావించింది. ఇరువైపు వాదనలు విన్న స్పెషల్ జడ్జ్, ఈడీ కేసులోనూ కవిత జ్యుడీషియల్ కస్టడీని జూన్ 3కు పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. తిరిగి జూన్ 3న కవితను వర్చువల్ మోడ్‌లో కోర్టు ముందు హాజరుపరచాలని జైలు అధికారులను ఆదేశించారు. మరోవైపు సీబీఐ అక్రమ అరెస్ట్, ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ మంజూరు కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్లపై ఈనెల 24న ఢిల్లీ హైకోర్టు విచారణ జరపనుంది.

ఈడీ దాఖలు చేసిన సప్లమెంటరీ చార్జిషీట్‌పై విచారణ

ఢిల్లీ లిక్కర్ స్కాం వ్యవహారంలో కరెన్సీ నోట్ల సీరియల్ నెంబర్లను హవాలా రూపంలో డబ్బులు మళ్లించేందుకు టోకెన్‌గా వాడారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపించింది. తద్వారా పెద్ద మొత్తంలో డబ్బులను అక్రమంగా తరలించారని పేర్కొంది. లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితతో పాటు మరో నలుగురిపై ఈ నెల 10న దాఖలు చేసిన సప్లమెంటరీ చార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకునే అంశంపై సోమవారం రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా... కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో ఐదుగురు నిందితుల పాత్రలపై ఆధారాలతో సహా వివరాలను పొందు పరిచినట్లు ఈడీ తరపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్‌కె మట్ట, అడ్వకేట్ జోహెబ్ హుస్సేన్ కోర్టుకు నివేదించారు. ఐదుగురు నిందితుల్లో కవిత, ఆప్ గోవా ప్రచారాన్ని నిర్వహించిన ముగ్గురు ఉద్యోగులు (చారియట్ ప్రొడక్షన్స్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్) దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, చన్ ప్రీత్ సింగ్, ఇండియా ఎహెడ్ న్యూస్ ఛానల్ మాజీ ఉద్యోగి అరవింద్ సింగ్ సమగ్ర వివరాలు పొందుపరిచింది. ఒక్కొక్క నిందితుడికి సంబంధించి ప్రత్యేకంగా వివరాలు జోడించినట్లు వివరించింది. అయితే తొలుత కవిత పాత్రపై వాదనలు వినిపించేందుకు ఈడీ సిద్ధం కాగా, స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా ఆసక్తి చూపలేదు. కవిత పాత్ర మినహా మిగతా నలుగురు నిందితుల పాత్ర వివరించాలని ఈడీ తరపు అడ్వకేట్లకు సూచించారు. దీంతో ప్రిన్స్‌కుమార్ పాత్రను న్యాయవాది హుస్సేన్ వివరిస్తూ 'ప్రిన్స్ కుమార్ చారియట్ మీడియా సంస్థలో ఉద్యోగిగా పనిచేశారు. రూ. 100 కోట్ల అక్రమ మళ్లింపులో ఆయన పాత్ర కూడా ఉంది. హవాలా ఆపరేటర్ ఆర్. క్రాంతి కుమార్ ద్వారా మూడు దశల్లో సుమారు రూ. 16 లక్షలు (6, 7, 3 లక్షలు) ప్రిన్స్ కుమార్ కి అందాయి.' అని వివరించారు. ఇందులో మూడు కరెన్సీ నోట్ల సీరియల్ నెంబర్లను టోకెన్ నెంబర్‌గా వాడి హవాలా మార్గంలో డబ్బులు తీసుకున్నాడని ఆరోపించారు. అందుకు సంబంధించి కాల్ రికార్డింగ్‌లు, కాల్ డేటా ఇతర ఆధారాలు సేకరించామన్నారు. హవాలా చెల్లింపుల కోసం ప్రిన్స్ కుమార్ మూడు మొబైల్ నెంబర్లు వాడినట్లు కోర్టుకు తెలిపారు. అయితే ఆ మూడు నెంబర్లు ఎవరి పేరు మీద ఉన్నాయని జడ్జ్ ప్రశ్నించారు. ఇందుకు కొంత సమయం ఇవ్వాలని ఈడీ న్యాయవాదులు కోరారు. మరోవైపు మరో నిందితుడు అర్విండ్ సింగ్ గోవాకు డబ్బులు మళ్లించడంలో కీలకంగా వ్యవహరించాడని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అయితే... ఈ మూడు నెంబర్ల పై స్పష్టత ఇచ్చేందు కొంత పాస్ ఓవర్ సమయం ఇవ్వాలని కోరగా, ఇందుకు కోర్టు 15 నిమిషాల సమయం ఇచ్చింది. తిరిగి వాదనలు ప్రారంభం కాగానే... సప్లమెంటరీ చార్జిషీట్‌లోని పలు అంశాలపై ఈడీ అధికారులను స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా వివరణ కోరారు. ఈ విషయంలో ఈడీ సరైన సమాధానాలు అందించకపోవడంతో... తాము కోరిన వివరాలతో నేడు (మంగళవారం) రావాలని, విచారణను మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పష్టం చేశారు.

టెట్ రాతపరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ ఎం రాధారెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి రోజు పేపర్-2 (మ్యాథ్స్, సైన్స్) అభ్యర్థులకు 74 పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహించామని తెలిపారు.

మొదటిరోజు 34,436 మంది దరఖాస్తు చేస్తే, 26,796 (77.81 శాతం) మంది పరీక్ష రాశారని పేర్కొన్నారు. 7,640 మంది (22.19 శాతం) మంది పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. ఉదయం మొదటి విడతకు 17,231 మంది దరఖాస్తు చేయగా, 13,110 (76.08 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని వివరించారు. 4,121 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండో విడతకు 17,205 మంది దరఖాస్తు చేయగా, 13,686 (79.55 శాతం) మంది పరీక్ష రాశారని తెలిపారు. 3,519 మంది పరీక్ష రాయలేదని వివరించారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం హైదరాబాద్‌లోని ఇన్నోవిజన్ టెక్నాలజీస్ కేంద్రాన్ని సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారని పేర్కొన్నారు. మొదటి రోజు టెట్ రాతపరీక్షలు ప్రశాంతంగా నిర్వహించామని తెలిపారు. కొత్త పాఠ్యపుస్తకాల నుంచే ప్రశ్నల సరళి ఉందని పలువురు అభ్యర్థులు అభిప్రాయపడ్డారు. తెలుగులో వ్యాకరణం, కవులపై ఎక్కువ ప్రశ్నలొచ్చాయి. సైకాలజీలో సాధారణంగానే ప్రశ్నలున్నాయి. ఇంగ్లీష్ ప్రశ్నలు కఠినంగా ఉన్నట్టు అభ్యర్థులు వివరించారు. మ్యాథ్స్, సైన్స్ ప్రశ్నలు అన్ని తరగతుల నుంచి వచ్చాయన్నారు.

హెలికాప్టర్ ప్రమాదంలో రైసీ మృతి

(మొదటిపేజీ తరువాయి)

విధానం, అణు బటన్ నియంత్రణ వంటి కీలకమైన అధికారాలు సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేని వద్దే ఉంటాయి. ఆయనకు కాబోయే వారసుడిగా ప్రచారంలో ఉన్న రైసీ దుర్మరణం పాలవడంతో, రాజ్యాంగ బద్ధంగానే ఉపాధ్యక్షుడు మొఖ్బర్ తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అధ్యక్షుని కాన్వాయ్‌లో భాగంగా వెళ్లిన రెండు హెలికాప్టర్లు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకున్నట్టు ఇరానియన్ మీడియా తెలిపింది. ఇటీవల ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య ఘర్షణలు చోటుచేసుకున్న నేపథ్యంలో రైసీ హెలికాప్టర్ కూలిపోవడం వెనక ఇజ్రాయిల్ హస్తం ఉందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో తమకెలాంటి ప్రమేయం లేదని ఇజ్రాయిల్ ప్రతినిధి ఒకరు చెప్పారు. రైసీ మృతికి సంతాప సూచకంగా ఇరాన్ జాతీయ పతాకాన్ని అవనతం చేసి, ఐదు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించారు.

ప్రపంచ నేతల సంతాపం

హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన ఇబ్రహీం రైసీకి సంతాపం తెలియజేస్తూ భారత్, పాకిస్తాన్, రష్యా, చైనా, ఈజిప్ట్, ఫ్రాన్స్, టర్కీ, ఇరాక్, సిరియా, లెబనాన్, కతార్, మలేసియా, దక్షిణాఫ్రికా సహా పలుదేశాల నేతలు పలువురు సందేశాలు పంపారు. రైసీ ఆకస్మిక మృతి తమను కలచివేసిందని మోడీ వ్యాఖ్యానించారు. ఇదొక విషాదకరమైన సంఘటన అని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. రష్యాకు నిజమైన మిత్రుడు రైసీ అని పుతిన్ వ్యాఖ్యానించారు. ఈ విమాన ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేసే క్రమంలో తాము సాయపడేందుకు సిద్ధంగా వున్నామని రష్యా ప్రకటించింది. ఇరాన్ ప్రజలకు తమ సంఘీభావం వుంటుందని ఇరాక్ ప్రధాని షియా అల్ సుదాని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యురోపియన్ యూనియన్ విదేశాంగ విధాన చీఫ్ జోసెఫ్ బోరెల్ కూడా తమ సంతాపాన్ని తెలియజేశారు.

ఐదో విడతలో 59 శాతం పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ స్థానాలకూ పోలింగ్ జరిగింది. కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన వివరాల ప్రకారం.. రాత్రి 7.45 గంటల వరకు పశ్చిమబెంగాల్‌లో అత్యధికంగా 73 శాతం పోలింగ్ నమోదుకాగా, మహారాష్ట్రలో అత్యల్పంగా 48.88 శాతం నమోదైంది. కాగా బీహార్‌లో 52.60 శాతం, జార్ఖండ్‌లో 63 శాతం, ఒడిశాలో 60.72 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 57.79 శాతం, జమ్మూకాశ్మీర్‌లో 54.49 శాతం, లఢక్‌లో 67.15 శాతం పోలింగ్ నమోదైంది. జమ్మూకాశ్మీర్‌లో 35 ఏండ్ల తరువాత అధికంగా ఓటింగ్ జరిగిందని ఈసీ తెలిపింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ యూపీలోని రాయబరేలీ నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని బరాక్‌పూర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి, ఎంపీ అర్జున్ సింగ్‌కు టీఎంసీ కార్యకర్తలు నల్లజెండా చూపించి నిరసన తెలిపారు. ఈ విడతతో ఇప్పటి వరకు 24 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 428 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ పూర్తైంది.

తరలొచ్చిన సినీ తారలు, కార్పొరేట్ దిగ్గజాలు

ఐదో విడత పోలింగ్‌లో సినీ తారలు, కార్పొరేట్ దిగ్గజాలు, క్రీడాకారులు, రాజకీయ ప్రముఖులు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్, టాటా గ్రూప్ అధినేత రతన్ టాటా, మహీంద్ర చైర్మెన్ ఆనంద్ మహీంద్ర, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేష్ అంబానీ, చైర్ పర్సన్ నీతూ అంబానీ, ఆదిత్య బిర్లా చైర్మెన్ కుమార్ మంగళం బిర్లా, హెచ్‌డీఎఫ్ సీ చైర్మెన్ దీపక్ పరిక్, జెట్ ఎయిర్‌వేస్ మాజీ చైర్మెన్ నరేష్ గోయల్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, బాలీవుడ్ నటులు సల్మాన్ ఖాన్, షారూఖ్ ఖాన్, అమీర్‌ఖాన్, కిరణ్ రావ్, సైఫ్ అలీఖాన్, రణవీర్ సింగ్, దీపికా పదుకొనే, రణబీర్ కపూర్, సన్నీ డియోల్, బాబీ డియోల్, అమితాబ్ బచ్చన్, ఎంపీ జయా బచ్చన్, యాక్టర్స్ తమన్నా భాటియా, జాన్వీ కపూర్, సారా అలీ ఖాన్, శిల్పా శెట్టి, షమితా శెట్టాన్, అమ్రిత సింగ్, కరీనా కపూర్, రచయిత జావేద్ అక్తర్, నటి షబానా అజ్మీ, నటులు జాకీ భగ్నానీ, ఆయన భార్య, నటి రకుల్ ప్రీత్ సింగ్, దర్శకుడు డేవిడ్ ధావన్, నటుడు వరుణ్ ధావన్, నటుడు కొంకణా సేన్ శర్మ, నటుడు, దర్శకుడు అర్బాజ్ ఖాన్, సంజయ్ దత్, అక్షయ్ కుమార్, అనిల్ కపూర్, హృతిక్ రోషన్, రాకేష్ రోషన్ తదితర ప్రముఖులు ఓటేశారు. అలాగే బీఎస్పీ అధినేత్రి మాయావతి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీఎస్పీ నేత సతీష్ చంద్ర మిశ్రా, శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర సీఎం ఎక్‌నాథ్ షిండే తన కుటుంబాలతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పోలింగ్ బూత్‌ల కబ్జాకు టీఎంసీ యత్నం

- సీపీఐ(ఎం) ఏజెంట్లను రానివ్వకుండా కుట్ర
- టీఎంసీపై తిరబడ్డ ప్రజలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పశ్చిమ బెంగాల్‌లో సీపీఐ(ఎం) ఏజెంట్లను పోలింగ్‌బూత్‌లోకి రానివ్వకుండా టీఎంసీ గూండాలు దాడులకు దిగారు. అంతేకాక ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నించగా, వారి కుయుక్తులను ఎదురొడ్డి ప్రజాస్వామ్య పరిరక్షణకు సీపీఐ(ఎం) అభ్యర్థులు పని చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని శ్రీరాంపూర్ నియోజకవర్గంలో వివేకానంద ఇనిస్టిట్యూట్ బూత్ నెంబర్ 53ను టీఎంసీ కబ్జా చేసేందుకు ప్రయత్నించింది. సీపీఐ(ఎం) ఏజెంట్‌ను బూత్ నుంచి బయటకు నెట్టేశారు. ఓట్లను రిగ్గింగ్ చేసే ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు సీపీఐ(ఎం) అభ్యర్థి దీప్సితా ధర్ ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అభ్యర్థిపై కూడా తిరగబడేందుకు టీఎంసీ గూండాలు యత్నించారు. దీంతో టీఎంసీకి వ్యతిరేకంగా క్యూ లైన్‌లో నిలబడిన సాధారణ ఓటర్లు నిరసన తెలిపారు. వారి ప్రతిఘటనను చూసి టీఎంసీ గూండాలు బూత్‌ను వదిలి పారిపోయారు. అలాగే శ్రీరాంపూర్ లోక్‌సభ నియోజకవర్గంలో బంక్రా బూత్ 203 లోనూ సీపీఐ(ఎం) ఏజెంట్‌ను టీఎంసీ గూండాలు కూర్చోనివ్వలేదు. దీంతో సీపీఐ(ఎం) అభ్యర్థి దీప్సితా ధర్ ఏజెంట్‌తో కలిసి అక్కడికి వెళ్లారు. బాంగ్రాలోని 143వ బూత్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. హౌరా లోక్‌సభ నియోజకవర్గంలోని రాజ్‌ఖోలా జమాదర్ పరిసర ప్రాంతంలో అధికార పార్టీకి చెందిన గూండాలు సీపీఐ(ఎం) ఏజెంట్‌ను కొట్టి బయటకు తోసేశారు. నకిలీ ఓటర్లతో రిగ్గింగ్‌కు పాల్పడే యత్నం చేశారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) అభ్యర్థి సబ్యసాచి ఛటర్జీ అక్కడకు చేరుకుని బూత్‌లను పరిశీలించారు. టీఎంసీ ఆగడాలను అడ్డుకున్నారు.

ఐపీఎల్‌లో నేడు
హైదరాబాద్ X కోల్‌కత
వేదిక : అహ్మదాబాద్, రా॥ 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..







రైజర్స్‌తో రైడర్స్ సై

ఐపీఎల్ చరిత్రలో బ్యాటింగ్ రికార్డులను ఒక్క సీజన్‌లో తిరగరాసిన జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్. 277, 287, 266 భారీ స్కోర్లతో ప్రత్యర్థులకు చుక్కలు చూపించింది. పవర్‌ప్లేలోనే 125 పరుగులు దంచికొట్టిన ప్రపంచ టీ20 క్రికెట్‌లోనే సరికొత్త రికార్డులను నెలకొల్పింది. ఆకాశమూ హద్దు కాదు అంటూ విధ్వంసం సృష్టిస్తున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు అదే స్థాయిలో పోటీ ఇవ్వగల ఏకైక జట్టు కోల్‌కత నైట్‌రైడర్స్. ఈ సీజన్లో కోల్‌కత సైతం 272, 262 భారీ స్కోర్లతో చెలరేగింది. ఐపీఎల్ 2024 బ్యాటింగ్‌లో మేటీ జట్లు నేడు క్వాలిఫయర్ 1లో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నాయి. సునీల్ నరైన్, రింకూ సింగ్, అండ్రీ రసెల్ త్రయానికి గట్టి పంచ్ ఇచ్చేందుకు సన్‌రైజర్స్ ఫైర్ బ్రాండ్స్ ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్‌లు సిద్ధమవుతున్నారు. ఊచకోతకు మారుపేరుగా నిలిచిన సన్‌రైజర్స్, నైట్‌రైడర్స్ నేడు మొతెరాలో పరుగుల సునామీకి రంగం సిద్ధం చేసుకున్నాయి. ఐపీఎల్ 17వ సీజన్ తొలి క్వాలిఫయర్ పోరు నేడు.

- నేడు ఐపీఎల్ తొలి క్వాలిఫయర్ పోరు
- ఫైనల్లో చోటు కోసం తొలి ప్రయత్నం
- మొతెరాలో హైదరాబాద్, కోల్‌కత ఢీ

నవతెలంగాణ-అహ్మదాబాద్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) గ్రూప్ దశ సమరం ముగిసింది. నేడు మొతెరా వేదికగా ప్లే ఆఫ్స్ అంకానికి తెర లేవనుంది. గ్రూప్ దశ అనంతరం పాయింట్ల పట్టికలో టాప్-2 స్థానాల్లో నిలిచిన జట్లు నేడు తొలి క్వాలిఫయర్ పోరులో ఢీకొట్టనున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో కోల్‌కత నైట్‌రైడర్స్ నేడు తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమైంది. గ్రూప్ దశ తొలి మ్యాచ్‌లో తలపడిన ఈ రెండు జట్లు మళ్లీ ఇప్పుడు క్వాలిఫయర్‌లోనే కయ్యానికి దిగుతున్నాయి. విధ్వంసక బ్యాటర్లు, నిప్పులు చెరిగే పేసర్లు, మాయ చేయగల స్పిన్నర్లతో ఇటు సన్‌రైజర్స్, అటు నైట్‌రైడర్స్ శిబిరం విజయంపై దీమాగా కనిపిస్తున్నాయి. పరుగుల వరదగా భావిస్తున్న మహా పోరులో ఎవరు పైచేయి సాధిస్తారనేది ఆసక్తికరం. క్వాలిఫయర్ 1లో నెగ్గిన జట్టు నేరుగా టైటిల్ పోరుకు చేరుకుంటుంది. ఈ మ్యాచ్‌లో ఓడిన జట్టు క్వాలిఫయర్ 2 రూపంలో ఫైనల్స్‌కు చేరుకునేందుకు మరో అవకాశం దక్కించుకోనుంది. ఎలిమినేటర్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్, రాజస్థాన్ రాయల్స్ తలపడనున్న సంగతి తెలిసిందే.

సన్‌రైజర్స్‌కు ఎదురుందా? : సన్‌రైజర్స్ అంటే ఫ్లవర్ కాదు ఫైర్ అని నిరూపించింది పాట్ కమిన్స్ సేన. పవర్‌ప్లేలోనే మ్యాచ్‌ను లాగేసుకునే వ్యూహం ఆరెంజ్ ఆర్మీకి బాగా కలిసొచ్చింది. భారీ స్కోర్లు బాదటమే కాదు లక్ష్యాలను కాపాడుకోగలమని హైదరాబాద్ నిరూపించింది. గ్రూప్ దశ చివరి మ్యాచుల్లో బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ విభాగాన్ని సైతం పటిష్టం చేసుకుంది. ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మలు ఆకాశమే హద్దుగా చెలరేగుతుంటే.. ఇప్పుడు రాహుల్ త్రిపాఠి రూపంలో మరో హిట్టర్ టాప్ ఆర్డర్‌లో చేరాడు. నితీశ్ కుమార్ రెడ్డి, షాబాజ్ అహ్మద్, అబ్దుల్ సమద్ తోడుగా హెన్రిచ్ క్లాసెన్ ద్వితీయార్థం ఓవర్లలో ఊచకోత ఇన్నింగ్స్‌లు ఆడుతున్నాడు. కోల్‌కతతో తొలి మ్యాచ్‌లో ట్రావిశ్ హెడ్ ఆడలేదు. ఈ మ్యాచ్‌లో హెడ్‌ను నైట్‌రైడర్స్ ఏ విధంగా అడ్డుకుంటుందో చూడాలి. భువనేశ్వర్ కుమార్, నటరాజన్ ఫామ్ అందుకున్నారు. యార్కర్లు సంధిస్తూ అదరగొడుతున్నారు. నటరాజన్ స్లో బౌన్సర్‌ను సైతం అమ్ములపొదిలో చేర్చాడు. పాట్ కమిన్స్ మిడిల్ ఓవర్లలో స్పిన్ ద్వయంతో కలిసి బ్యాటర్లను కట్టడి చేస్తున్నాడు. మూడు రంగాల్లోనూ దీటుగా ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను అడ్డుకోవటం కోల్‌కత నైట్‌రైడర్స్‌కు శక్తికి మించిన పనే!.

కోల్‌కత దూకుడు : శ్రేయస్ సారథ్యం, గంభీర్ వ్యూహ చతురత ఈ సీజన్‌లో నైట్‌రైడర్స్‌ను సరికొత్తగా ఆవిష్కరించింది. గ్రూప్ దశలో 12 మ్యాచుల్లోనే నైట్‌రైడర్స్ ప్లే ఆఫ్స్ బెర్త్ సాధించింది. ఆ జట్టు ఆడాల్సిన గ్రూప్ దశ చివరి రెండు మ్యాచులు వర్షార్పణం కావటం కాస్త ప్రతికూలం. ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్ తర్వాత కోల్‌కత మళ్లీ ఆడలేదు. పది రోజుల విరామం తర్వాత క్వాలిఫయర్ 1 పోరుకు రానుండటం అయ్యర్ సేనపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. ఓపెనర్ ఫిల్ సాల్ట్ సేవలు కోల్పోయినా.. సునీల్ నరైన్, వెంకటేశ్ అయ్యర్, శ్రేయస్ అయ్యర్ ఫామ్‌లో ఉన్నారు. ఈ సీజన్లో రింకూ సింగ్ తనదైన మెరుపులు చూపించలేదు. ప్లే ఆఫ్స్‌లో అతడు విజృంభిస్తే సన్‌రైజర్స్‌కు కష్టాలు తప్పవు. అండ్రీ రసెల్‌ను కట్టడి చేయటంపై సన్‌రైజర్స్ బౌలర్లు సరికొత్త ప్రణాళికలు సిద్ధం చేశారు. కోల్‌కత బౌలింగ్‌లో స్పిన్నర్లు మినహా పేసర్లు సన్‌రైజర్స్‌కు దీటుగా లేదు.

స్పిన్ ఫ్యాక్టర్ : నేడు మొతెరాలో ఏ పిచ్ ఎదురైనా స్పిన్నర్లు కీలక పాత్ర పోషించనున్నారు. కోల్‌కతకు సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి రూపంలో ఇద్దరు నాణ్యమైన మాయగాళ్లు ఉన్నారు. సన్‌రైజర్స్ శిబిరంలో శ్రీలంక మాయగాడు విజయకాంత్ గత రెండు మ్యాచుల్లో మెప్పించాడు. షాబాజ్ అహ్మద్‌తో కలిసి స్పిన్ బాధ్యతలు చూస్తున్నాడు. పేస్ విభాగంలో పాట్ కమిన్స్, భువనేశ్వర్ కుమార్, నటరాజన్ త్రయం.. మిచెల్ స్టార్క్, హర్షిత్ రానా, అనుకూల్ రాయ్ కంటే మెరుగ్గా కనిపిస్తుండగా... స్పిన్ విభాగంలో నైట్‌రైడర్స్ పైచేయి సుస్పష్టం!.

పిచ్ రిపోర్టు

మొతెరా స్టేడియంలో రెండు రకాల పిచ్‌లు ఉన్నాయి. బ్యాటర్ల స్వర్గధామం ఎర్ర మట్టితో చేసిన పిచ్. స్పిన్నర్ల మాయాలోకం నల్లమట్టితో తయారు చేసిన పిచ్. ప్లే ఆఫ్స్ మ్యాచ్‌ల నిర్వహణ, పిచ్‌ల ఎంపిక నేరుగా బీసీసీఐ పర్యవేక్షిస్తుంది. దీంతో పరుగుల వరద పారే ఎర్రమట్టి పిచ్‌ను ఎంచుకునే అవకాశం ఎక్కువ. సన్‌రైజర్స్, నైట్‌రైడర్స్ బ్యాటింగ్ పిచ్‌నే కోరుకుంటున్నాయి. క్వాలిఫయర్ 1 పోరుకు వర్షం సూచనలు లేవు.

తుది జట్లు (అంచనా)

సన్‌రైజర్స్ హైదరాబాద్ : ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, నితీశ్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్ (వికెట్ కీపర్), షాబాజ్ అహ్మద్, అబ్దుల్ సమద్, సన్వీర్ సింగ్, పాట్ కమిన్స్ (కెప్టెన్), భువనేశ్వర్ కుమార్, విజయకాంత్, టి నటరాజన్.

కోల్‌కత నైట్‌రైడర్స్ : సునీల్ నరైన్,గుర్బాజ్ (వికెట్ కీపర్), శ్రేయస్ (కెప్టెన్), వెంకటేశ్, నితీశ్ రానా, రింకూ సింగ్, అండ్రీ రసెల్, రమణ్‌దీప్, మిచెల్ స్టార్క్, అనుకూల్ రాయ్, హర్షిత్ రానా, వరుణ్ చక్రవర్తి.

దీప్తి పసిడి పరుగు

పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్



న్యూఢిల్లీ : తెలంగాణ పారా స్ప్రింటర్ దీప్తి ప్రపంచ రికార్డు బద్దలు కొట్టింది. ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో బంగారు పతకం సాధించిన దీప్తి.. మహిళల టీ20 400 మీ పరుగులో రికార్డు నెలకొల్పింది. అర్హత పరుగులో 56.18 సెకండ్లతో పారిస్ పారాలింపిక్స్ బెర్త్ ఖాతాలో వేసుకుంది. ఫైనల్లో రేసును 55.07 సెకండ్లలోనే ముగించి ప్రపంచ రికార్డుతో పసిడి పతకం సొంతం చేసుకుంది. మెన్స్ డిస్కస్‌త్రోలో యోగేశ్ 41.80 మీటర్లతో సిల్వర్ మెడల్ సాధించాడు.

వరంగల్‌లో రంజీ మ్యాచులు


హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్



వరంగల్ : ప్రతి జిల్లా కేంద్రంలో మినీ స్టేడియాలు సహా వరంగల్‌లో ఫస్ట్ క్లాస్ క్రికెట్ ప్రమాణాలతో కొత్త స్టేడియం నిర్మిస్తామని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 29 కేంద్రాల్లో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలు సోమవారం ముగిశాయి. వరంగల్ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలకు హాజరైన జగన్.. క్రికెటర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. రానున్న సీజన్‌లో వరంగల్‌లో రంజీ మ్యాచులు నిర్వహిస్తామని, ఈ విషయంపై త్వరలోనే అపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

మిక్స్‌డ్ రిలేలో జాతీయ రికార్డు

ఆసియా రిలే చాంపియన్‌షిప్స్



న్యూఢిల్లీ : భారత అథ్లెట్లు జాతీయ రికార్డు నెలకొల్పారు. ఆసియా రిలే చాంపియన్‌షిప్స్‌లో పసిడి పతకం సాధించిన మన స్ప్రింటర్లు నేషనల్ రికార్డును మెరుగుపర్చారు. 4 (400) రిలే మిక్స్‌డ్ టీమ్ విభాగంలో మహ్మద్ అజ్మల్, జ్యోతిక, జాకబ్, సుభా వెంకటేశ్‌లు 3.14.12 సెకండ్లలోనే రేసును ముగించారు. గత జాతీయ రికార్డు కంటే 0.22 సెకండ్ల వేగంగా పరుగు పూర్తి చేశారు. ఈ విభాగంలో శ్రీలంక, వియత్నాం అథ్లెట్లు సిల్వర్, కాంస్య పతకాలు సాధించారు.

నవచిత్రం



ఎన్టీఆర్

ఎన్టీఆర్ - నీల్ ప్రాజెక్ట్ ఆగస్ట్‌లో షురూ

ఎన్టీఆర్, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో 'ఎన్టీఆర్ నీల్' అనే వర్కింగ్ టైటిల్‌తో సినిమా త్వరలోనే ప్రారంభం కానుంది. దీనిపై ఎన్టీఆర్ ఫ్యాన్స్ సహా అందరిలోనూ భారీ అంచనాలున్నాయి.
ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఎన్టీఆర్ నీల్ మూవీ షూటింగ్‌ను ఆగస్ట్ నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. తారక్ బర్త్‌డే రోజున ఫ్యాన్స్‌కి సర్‌ప్రైజ్‌నిస్తూ మేకర్స్ ఇచ్చిన ఈ అప్‌డేట్ అందరికీ థ్రిల్లింగ్‌గా అనిపించింది.
ప్రస్తుతం ప్రశాంత్ నీల్ ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్‌ను ఫైనల్ చేస్తున్నారు. అభిమానులు, సినీ ప్రేమికులు అంచనాలను మించేలా సినిమాను రూపొందించనున్నారు. ఎన్టీఆర్‌కి ఉన్న మాస్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆన్ స్క్రీన్‌పై ప్రెజంట్ చేస్తూ యూనిక్ మాస్ క్రేజ్ క్రియేట్ చేసి, దాన్ని మరో రేంజ్‌కు తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు డైరెక్టర్ ప్రశాంత్ నీల్. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ సినీ ఇండస్ట్రీలో సరికొత్త బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేస్తుందని అభిమానులు, ప్రేక్షకులు భావిస్తున్నారు.
ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై ఈ సినిమా రూపొందనుంది. కె.జి.యఫ్ సినిమాకు దీటుగా భారీ స్కేల్‌తో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇచ్చేలా సినిమాను తెరకెక్కించటానికి ప్లానింగ్ జరుగుతోంది.

రాజుయాదవ్ మెప్పిస్తాడు : చిరంజీవి



గెటప్ శ్రీను, చిరంజీవి

గెటప్ శ్రీను 'రాజు యాదవ్' సినిమాతో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై కె. ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించారు. ఈనెల 24న ఈ సినిమా విడుదల కానుంది. తాజాగా చిరంజీవిని గెటప్ శ్రీను కలిశారు. ఈ సందర్భంగా 'రాజు యాదవ్' టీంకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని మెగాస్టార్ షేర్ చేసుకున్నారు.
'గెటప్ శ్రీను.. ఈ పేరు తలచుకోగానే జబర్దస్త్‌లో రకరకాల గెటప్పులు, హావభావాలు, గొంతులు, యాస మార్చి నటిస్తూ నవ్వించే నటుడు మన కళ్ళముందు కనబడతాడు. ఈ తరం కామెడీ నటుల్లో నాకు ఇష్టమైన నటుడు గెటప్ శ్రీను. ఇప్పుడు తను హీరోగా వస్తున్న సినిమా రాజు యాదవ్. ట్రైలర్ చూశాను. చాలా బావుంది. కొత్తదనం కనిపించింది. శ్రీను చూపించిన అభినయం మనల్ని నవ్విస్తుంది, కవ్విస్తుంది, వినోదం పంచుతుంది. శ్రీనుని చూస్తుంటే నాకు గతంలో కామెడీ హీరో చలం గారు గుర్తుకు వస్తారు. ఈనెల 24న విడుదలయ్యే ఈ చిత్రం మీ మెప్పు పొందుతుందని, తను హీరోగా మీ మన్ననలని అందుకుంటాడని నేను ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా నిర్మాతలకు, దర్శకుడు కృష్ణమాచారికి, యూనిట్ అందరికీ నా అభినందనలు, శుభాకాంక్షలు' అని చిరంజీవి అన్నారు.

ఆద్యంతం వినోదభరితం



ఆనంద్ దేవరకొండ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'గం.. గం..గణేశా'. ఆనంద్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.
ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమా ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.
నిర్మాత వంశీ కారుమంచి మాట్లాడుతూ, "గం గం గణేశా'తో ఫస్ట్ టైమ్ ప్రొడక్షన్ చేస్తున్నాం. మాకు ఈ మూవీ అవకాశం ఇచ్చిన ఆనంద్‌కు థ్యాంక్స్. మా సినిమా టీజర్ మీకు ఎలా నచ్చిందో, ట్రైలర్ కూడా అలాగే ఇంప్రెస్ చేస్తుంది. సాంగ్స్ కూడా ఎంజాయ్ చేసేలా ఉంటాయి. యాక్షన్ పార్ట్‌లో ఆనంద్ ది బెస్ట్ ఇచ్చారు. ఈ నెల 31న థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి' అని తెలిపారు.
'ఈ సినిమాతో మంచి సక్సెస్ అందుకోబోతున్నాం. ఒక మంచి మూవీ మా సంస్థకు ఇచ్చిన మా టీమ్ అందరికీ థ్యాంక్స్' అని మరో నిర్మాత కేదార్ సెలగంశెట్టి చెప్పారు. డైరెక్టర్ ఉదయ్ శెట్టి మాట్లాడుతూ, 'సినిమాలను క్లాస్, మాస్ అని విభజిస్తాం. కానీ మా మూవీ క్లాస్, మాస్ కలిపి ఉంటుంది. వినాయక చవితి చుట్టూ తిరిగే కథతో ఈ సినిమా రూపొందించాం. ఆద్యంతం సినిమా వినోదాత్మకంగా ఉంటూనే ట్విస్ట్‌లు థ్రిల్ కలిగిస్తాయి' అని తెలిపారు. హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, "బేబి' లాంటి మెమొరబుల్ మూవీ తర్వాత ఇలాంటి సినిమా చేయటం ఆనందంగా ఉంది. నేను ఇప్పటిదాకా రియలిస్టిక్, నేచురల్ మూవీస్ చేశాను. ఇప్పుడు ఎనర్జిటిక్ క్యారెక్టర్‌తో వస్తున్నా. ఇది టిపికల్ జోనర్ మూవీ. క్రైమ్ కామెడీ కథతో ఆకట్టుకుంటుంది' అని చెప్పారు.

ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన కథ



మంచు మనోజ్

మనోజ్ మంచు ఎనిమిదేళ్ల విరామం తర్వాత వెండితెరపై కమ్ బ్యాక్ ఇస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'మిరాయ్'లో తన లేటెస్ట్ అవతార్‌తో సూపర్ హీరో యూనివర్స్‌ని 'ది బ్లాక్ స్వోర్డ్'గా రీడిఫైన్ చేశారు. తేజ సజ్జా ది సూపర్ యోధగా నటిస్తున్న ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి.విశ్వ ప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తునారు.
మనోజ్ మంచు పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ మంచు మనోజ్ ది బ్లాక్ స్వోర్డ్‌గా ఫస్ట్ లుక్ గ్లింప్‌ను లాంచ్ చేశారు.
'ఇంతటి పవర్‌ఫుల్, ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్‌తో మళ్లీ ఇండస్ట్రీకి రావడం ఛాలెంజింగ్‌గాను, ఎగ్జైటింగ్‌గానూ ఉంది. 'బ్లాక్ స్వోర్డ్' అనేది ప్రతి హీరోకి ఉండాల్సిన బలాన్ని ప్రతిధ్వనించే పాత్ర. అలాగే ఇది ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన కథ. నా కమ్ బ్యాక్ కోసం ఓపికగా ఎదురుచూస్తున్న నా అభిమానులతో ఈ ప్రయాణాన్ని పంచుకోవడానికి నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను' అని మంచు మనోజ్ అన్నారు మిరాయ్ తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో ఏప్రిల్ 18న వేసవిలో 2డి, 3డి వెర్షన్లలో విడుదల కానుంది.

దీవి నేపథ్యంలో తుఫాన్



విజయ్ ఆంటోని


వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్‌కు దగ్గరైన హీరో విజయ్ ఆంటోనీ 'తుఫాన్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి.ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా 'రాఘవన్, హత్య' సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జోనర్‌లో ఈ సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. తనను చిన్న చూపు చూసే సమాజం భవితను మార్చిన ఓ వ్యక్తి కథ ఇది.
ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశలో ఉంది. ఓ దీవి నేపథ్యంగా సాగే ఈ సినిమా షూటింగ్‌ను అండమాన్, డయ్యూ డమన్‌లలో జరిపారు. త్వరలోనే ఈ సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకు రానున్నారు. ఈ నెల 29న ఈ చిత్ర టీజర్‌ని రిలీజ్ చేయబోతున్నారు.

భిన్న కథాకథనాలతో తథాస్తు



కన్నా నాగరాజు సమర్పణలో హెచ్.ఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై రామ్ తేజ్, వర్షిని, మౌనిక హీరో, హీరోయిన్లుగా తోట వెంకట నాగేశ్వరరావు స్వీయ నిర్మాణ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మల్లె మొగ్గ'. ఇటీవలే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి ఆదరణ సొంతం చేసుకుంది.
ఈ నేపథ్యంలో సినిమా సక్సెస్ మీట్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించడంతో పాటు రామ్ తేజ్ హీరోగా ఈ సంస్థ నిర్మిస్తున్న కొత్త సినిమా 'తథాస్తు' పోస్టర్‌ని లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చంద్రమహేశ్, నిర్మాత దామోదర ప్రసాద్ తదితరులు చిత్రబృందాన్ని అభినందించారు.
నిర్మాత బాలాజీ నాగలింగం మాట్లాడుతూ, 'దామోదర ప్రసాద్ తండ్రి సినిమాలు చేసేప్పుడు వారి సంస్థలో పనిచేశాను. సినిమా ఇండస్ట్రీ మీద ప్యాషన్‌తో ఎన్నో ఏళ్లుగా పరిశ్రమలోనే ఉన్నాం. నిర్మాతగా ఇకపైనా చిత్ర పరిశ్రమలో కొనసాగాలని ఆశిస్తున్నాను' అని అన్నారు.
'తోట వెంకట నాగేశ్వరరావు చెప్పిన కథ నాకు బాగా నచ్చి ఈ ప్రాజెక్ట్‌లోకి సహ నిర్మాతగా జాయిన్ అయ్యాను. బీ, సీ సెంటర్స్‌లో మా 'మల్లె మొగ్గ' సినిమా మంచి ఆదరణ పొందుతోంది. మా దగ్గరలోని థియేటర్స్‌లో మహిళా ప్రేక్షకులకు చీరలు పంచిపెట్టాం. ప్రతి మహిళ చూడాల్సిన సినిమా ఇది. 'మల్లె మొగ్గ' సినిమా మరింత సక్సెస్ కావాలని కోరుకుంటున్నా' అని సహ నిర్మాత కన్నా నాగరాజు చెప్పారు.
హీరో రామ్ తేజ్ మాట్లాడుతూ, 'నన్ను హీరోగా చేసిన మా మామయ్య, మా డైరెక్టర్ తోట వెంకట నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు. 'మల్లె మొగ్గ' సినిమా రూరల్ బ్యాక్ డ్రాప్ మూవీ. అన్ని జోనర్ మూవీస్‌తో మీ ముందుకు వస్తాం. 'మల్లె మొగ్గ' సినిమాలాగే మా నెక్ట్స్ మూవీస్‌కు కూడా మీ సపోర్ట్ ఉంటుందని కోరుకుంటున్నా. సరికొత్త కాన్సెప్ట్‌తో తథాస్తు రూపొందుతోంది' అని తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి



దీక్షిత్ శెట్టి

దీక్షిత్ శెట్టి హీరోగా అభిషేక్ ఎమ్ దర్శకత్వంలో తెలుగు- కన్నడ బైలింగ్వల్‌గా ఓ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ రూపొందుతోంది. బృందా ఆచార్య హీరోయిన్‌గా నటిస్తున్నారు. శ్రీ దేవి ఎంటర్‌టైనర్స్ బ్యానర్ పై హెచ్ కె ప్రకాష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.
ఈ చిత్రానికి 'బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి' అనే క్యాచీ టైటిల్‌ని ఖరారు చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో హీరో దీక్షిత్ శెట్టి గన్ షూట్ చేస్తూ, కాలికి టైగర్ మాస్క్ పెట్టుకుని కనిపించడం ఆసక్తికరంగా ఉంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమా పై చాలా క్యూరియాసిటీని పెంచింది.
ఈ చిత్రానికి జుధాన్ శ్యాండీ సంగీతం అందిస్తున్నారు. అభిషేక్ జే డీవోపీగా పని చేస్తున్నారు. తేజస్ ఆర్ ఎడిటర్. రఘు మైసూర్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.



విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యం పెంచడమే లక్ష్యం

- సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ మల్లయ్య భట్టు
- ఏపీ, తెలంగాణ రిసోర్స్ పర్సన్ల శిక్షణా కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యం పెంచడమే లక్ష్యమని సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ మల్లయ్య భట్టు అన్నారు. విద్యార్థులకు మరింత గుణాత్మక విద్యను అందించడానికి పాఠశాలలకు కావాల్సిన వసతులు, మానవ వనరులను అందించడానికి కృషి చేస్తామని చెప్పారు. విద్యార్థులను బాధ్యతాయుతమైన అంతర్జాతీయ పౌరులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఏపీ, తెలంగాణ రిసోర్స్ పర్సన్ల మూడురోజుల శిక్షణా కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో మల్లయ్య భట్టు ప్రారంభించారు. ఏపీ నుంచి 50 మంది, తెలంగాణ నుంచి 45 మంది రిసోర్స్ పర్సన్లు (ఆర్పీలు) పాల్గొన్నారు. ఈ ఆర్పీలు ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇస్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎంశ్రీ కింద తెలంగాణలో మొదటి దశలో 543 పాఠశాలలు, రెండో దశలో 251 పాఠశాలలు ఎంపికయ్యాయని వివరించారు. ఏపీలో మొదటి దశలో 662 పాఠశాలలు, రెండో దశలో 193 పాఠశాలలు ఎంపికయ్యాయని చెప్పారు. వాటిలో మౌలిక వసతులను మెరుగుపరుస్తామన్నారు. సీమాట్ డైరెక్టర్ మస్తానయ్య మాట్లాడుతూ ఏపీ పాఠశాలల్లో జరుగుతున్న నాణ్యతా ప్రమాణాల మెరుగుదల కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీడీ జి రమేష్, జాయింట్ డైరెక్టర్లు పి రాజీవ్, వెంకట నర్సమ్మ, స్టేట్ కోఆర్డినేటర్లు ప్రసాదరావు, సంపత్‌రావు, ప్రశాంత్, జోసెఫ్, పవన్, ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు తాజబాబు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో

కాంగ్రెస్‌కు మద్దతు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఖమ్మం-నల్లగొండ-వరంగల్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కు సీపీఐ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో కాంగ్రెస్, సీపీఐ భాగస్వామిగా ఉన్నాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కూటమిగా పోటీ చేశామని గుర్తు చేశారు. మతోన్మాద బీజేపీని ఓడించడం కోసం లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతిచ్చామని పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న విజయం కోసం పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాలు కృషి చేయాలని కోరారు.

మోడీవి అర్థం లేని ఆరోపణలు :వీహెచ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ఎన్నికల్లో ఢీకొనలేక ప్రధాని మోడీ అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీ.హనుమంతరావు విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుల నోట్లో మట్టి కొట్టిన మోడీని గద్దె దించి దేశాన్ని రక్షించుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ ప్రజల సమస్యలను తెలుసుకున్నారని చెప్పారు. రాయబరేలీ, అమేథీల్లో కాంగ్రెస్ కచ్చితంగా గెలుస్తుందనీ, దేశంలో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి కార్యక్రమానికి రావాలని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్టు తెలిపారు. అన్ని జిల్లాల్లోని కాంగ్రెస్ శ్రేణులు మాజీ ప్రధానికి నివాళులు అర్పించాలని వీహెచ్ కోరారు.

హరీశ్‌రావుకు మతిభ్రమించింది :భవానీ రెడ్డి

వైద్యారోగ్యశాఖ మాజీ మంత్రి హరీశ్ రావు మతిభ్రమించి మాట్లాడుతున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి భవానీ రెడ్డి విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కొత్తగూడెంలో రైతులకు బేడీలు వేసింది ఎవరనేది ప్రజలకు తెలుసన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని అసమర్థ పాలన కేసీఆర్‌దైతే, ప్రజలకు కాంగ్రెస్ సుపరిపాలన అందిస్తున్నదని చెప్పారు. ఆగస్టు 15 వరకు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారనీ, ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

పట్టభద్రులకు అండగా తీన్మార్ మల్లన్న :లింగం యాదవ్

గడీల పాలనకు వ్యతిరేకంగా, నిరుద్యోగులకు అండగా పోరాడిన తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి లింగం యాదవ్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. మల్లన్న గెలిస్తే పట్టభద్రులకు అండగా ఉంటారని తెలిపారు. పదేండ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వని కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.

ఏపీలో దర్యాప్తు లోపభూయిష్టం

- ఎన్నికల హింసపై డిజిపికి సిట్ నివేదిక
- 33 చోట్ల హింసాత్మక ఘటనలు
- 1370మంది నిందితులు
- పలు కేసుల్లో ఎఫ్ఐఆర్‌లో సెక్షన్లు మార్పునకు ప్రతిపాదన

అమరావతి : ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో చోటుచేసుకున్న హింసాత్మక సంఘటనలపై జరిగిన పోలీస్ దర్యాప్తులో అనేక లోపాలు చోటుచేసుకున్నట్లు సిట్ నిర్ధారించింది. ఈ మేరకు రూపొందించిన నివేదికను సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్ , డిజిపి హరీష్‌కుమార్ గుప్తాకు సోమవారం అందించారు. 150 పేజీల ఈ నివేదికలో అల్లర్లు, హింసకు సంబంధించిన కేసుల దర్యాప్తులో అనేక లోపాలున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి అనేక అంశాలను వివరించారు. వీటిన కూడా పరిగణలోకి తీసుకుని ఎఫ్ఐఆర్‌లో మరికొన్ని సెక్షన్లు చేర్చాలని ప్రతిపాదించారు. ఏయే సంఘటనల్లో ఏయే సెక్షన్లు చేర్చవచ్చో కూడా వివరించినట్లు సమాచారం. దర్యాప్తులో భాగంగా ఆయా ప్రాంతాల్లో సంఘటన ఎలా జరిగింది? ఆ సమయంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులెవరు? సంఘటన జరగకుండా ముందస్తుగా ఎందుకు చర్యలు తీసుకోలేకపోయారు? సంఘటన జరుగుతున్న సమయంలో అల్లర్లు జరగకుండా తీసుకున్న చర్యలేమిటీ? ఘటనలకు సంబంధించి ఎన్ని ఎఫ్ఐఆర్‌లు చేశారు? ఏయే సెక్షన్లు వేశారు? అసలైన నిందితులను కేసులో పెట్టారా? లేక రాజకీయ వత్తిళ్లలకు లొంగి వారిచ్చిన పేర్లను కేసుల్లో ఇరికించారా? లాంటి విషయాలన్నింటిని స్థానికులు, పోలీసుల నుంచి వివరాలు రాబట్టిన సిట్ ఆ అంశాలను కూడా నివేదికలో పొందుపరిచింది. పల్నాడు , అనంతపురం, తిరుపతి మూడు జిల్లాల్లో ఈ సంఘటనలకు సంబంధించి 33 కేసులు నమోదయ్యాయని, వీటిలో మొత్తం 1370మంది నిందితులుగా ఉన్నారని ఆ నివేదికలో పొందుపరిచారు. ఈ మొత్తం నిందితుల్లో ఇప్పటి వరకు 124మందిని అరెస్ట్ చేయగా, 1152మందిని అరెస్ట్ చేయాల్సి ఉందని, మరో94 మందికి 41-ఎ కింద నోటీసులు జారీ చేశారని పేర్కొన్నారు. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు పలు కేసుల్లో నిందితుల జాబితా పెరిగే అవకాశమున్నట్లు స్పష్టమవుతోంది. వీరిలో పలువురు అజ్ఞాతంలో ఉండటంలో వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని కూడా సూచించినట్లు సమాచారం.





మింగేస్తున్న మ్యాన్‌హోల్స్

పది రోజుల్లో ఎనిమిది మంది పారిశుధ్య కార్మికుల మృతి

నిషేధం విధించినా..ఆగని మరణాలు

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో పది రోజుల వ్యవధిలో ఎనిమిది మంది పారిశుధ్య కార్మికులు మృతి చెందడం ఆవేదన కలిగిస్తోంది. అధికారులు ప్రమాదకరమైన పనులు పురమాయించడం, ఎలాంటి భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం వంటి కారణాలతో ఈ మరణాలు సంభవించాయని ఉద్యమకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాన్యువల్ స్కావెంజింగ్ చట్టం 2013 ప్రకారం మాన్యువల్ స్కావెంజింగ్‌పై నిషేధం విధించినా ఇంకా దేశంలో ఇది కొనసాగడం దురదృష్టకరమని విమర్శించారు. ఈ విషయంపై ఇటీవల దళిత ఆదివాసీ శక్తి అధికార మంచ్ (దసం), జస్టిస్ న్యూస్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో ప్రముఖ ఉద్యమకారులు, న్యాయవాదులు పాల్గొన్నారు. 10 రోజుల్లోనే ఎనిమిది మంది మరణించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత వ్యక్తులపై మాన్యువల్ స్కావెంజింగ్ చట్టం, ఐపిసిలోని సెక్షన్ల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మాన్యువల్ స్కావెంజింగ్‌ను నివారించడంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కార్మికులకు రక్షణ పరికరాలు అందించకపోవడం, భద్రతా ఏర్పాట్లు చేయకపోవడంపై అధికారులతో బాధ్యత అని చెప్పారు.

సమావేశంలో దసం సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 2న లక్నోలోని వజీర్‌గాంగ్ ప్రాంతంలో మురుగు కాలువను శుభ్రం చేస్తూ 57 ఏండ్ల కార్మికుడు, అతని 30 ఏండ్ల కుమారుడు మృతి చెందాని చెప్పారు. రెండు గంటల పాటు జల్ నిగమ్‌కు చెందిన అధికారులెవరూ సంఘటనా స్థలాన్ని సందర్శించలేదని ఆరోపించారు. అలాగే అదే రోజున, లక్నోలోని వజీర్‌గంజ్ ప్రాంతంలో మురుగు కాల్వను శుభ్రం చేస్తూ శోబన్ యాదవ్ (57), అతని కుమారుడు సుశీల్ యాదవ్ (30) మరణించినట్టు చెప్పారు. తరువాత రోజున అంటే ఈ నెల 3న, నోయిడా సెక్టార్ 26లోని ఒక ప్రైవేట్ నివాసంలోని సెప్టిక్ ట్యాంక్‌ను శుభ్రం చేస్తూ కోకస్ మండల్ (40), నూని మండల్ (36) అనే ఇద్దరు కార్మికులు మరణించినట్లు చెప్పారు. ఈ నెల 9న చందౌలీలోని మొఘల్‌సరాయ్‌లో ఒక నివాసం వద్ద సెప్టిక్ ట్యాంక్‌ను శుభ్రం చేస్తూ విషవాయువులు పీల్చడంతో నలుగురు వ్యక్తులు మరణించినట్లు చెప్పారు. మృతుల్లో ముగ్గురు వినోద్ రావత్ (35), కుందన్ (42), లోహా (23) పారిశుధ్య కార్మికులు, మరొకరు కార్మికులను రక్షించే ప్రయత్నంలో మరణించిన ఇంటి యజమాని కుమారుడు.

ఇలాంటి ఘటనల్లో పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం లేదని వక్తలు ఆరోపించారు. చట్ట ప్రకారం బాధిత కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, సరైన పరిహారం అందించడం జరగాలని ఉందని, కానీ అవి జరగడం లేదని చెప్పారు. దేశంలో కార్మికుల జీవితాలు చాలా చవకైనవిగా మారిపోయాయని, కార్మికులు యూనియన్ల ద్వారా మాత్రమే తమ హక్కులను కాపాడుకోగలరని ఆల్ ఇండియా యూనియన్ ఆఫ్ ఫారెస్టు వర్కింగ్ పీపుల్‌కు చెందిన సీనియర్ కార్యకర్త రోమా మాలిక్ తెలిపారు.

మద్యం సేవించి,కారు నడిపి..

ఇద్దరి మృతికి కారణమైన మైనర్

స్వల్ప షరతులతో కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై విమర్శలు

పూణే : మహారాష్ట్రలోని పూణేలో ఒక మైనర్ మద్యం సేవించి కారు నడిపి ఇద్దరు మృతికి కారణమయ్యాడు. అయితే ఈ కేసులో మైనర్‌కు జువైనల్ కోర్టు స్వల్ప షరతులతో బెయిల్ మంజూరు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సంఘటన పూర్తి వివరాల ప్రకారం పూణేలోని ఒక ప్రముఖ బిల్డర్ కుమారుడు ఇటీవలే 12వ తరగతి పూర్తి చేశాడు. శనివారం రాత్రి తన స్నేహితులతో కలిసి పోర్షే కారులో పబ్‌కు వెళ్లాడు. అక్కడ పార్టీలో పాల్గొని మద్యం సేవించాడు. ఆదివారం తెల్లవారుజామున 3.15కు పబ్ నుంచి తిరిగి వస్తూ కళ్యాణినగర్ వద్ద కారు నియంత్రణ కోల్పోయి బైక్‌ను ఢీ కొట్టాడు. బైక్‌పై ఇద్దరు యువకులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్ని రాజస్థాన్‌కు చెందిన వారిగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని మైనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కోర్టు ముందు హాజరుపర్చారు. అయితే ఈ కేసులో మైనర్‌కు కోర్టు స్వల్ప షరతులతో బెయిల్ మంజూరు చేసింది. ప్రాంతీయ రవాణా కార్యాలయాన్ని సందర్శించి, అన్ని రూల్స్‌ను అధ్యయనం చేయాలని తెలిపింది. రోడ్డు ప్రమాదాలు, వాటి పరిష్కారాలపై 300 పదాలతో వ్యాసాన్ని రాసి 15 రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించింది. అలాగే, 15 రోజుల పాటు ట్రాఫిక్ పోలీసులతో కలిసి పనిచేయాలని కోర్టు మైనర్ ఆదేశించింది. కౌన్సిలింగ్ కోసం ఆల్కహాల్ డి-అడిక్షన్ సెంటర్‌కు వెళ్లాలని సూచించింది. నిందితుడ్ని మేజర్‌గా పరిగణించి దర్యాప్తు చేసేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులు కోరగా, కోర్టు అందుకు నిరాకరించింది. బెయిల్ నిరాకరించడానికి కారణాలు కనిపించడం లేదని కోర్టు పేర్కొంది. కోర్టు తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



పోలీసులు కూడా ఈ విషయంపై తదుపరి కోర్టుకు వెళ్లనున్నారు. మైనర్‌ను ఒక యువకుడిగా భావించి విచారణ చేయడానికి అనుమతి కోరనున్నారు. ఈ విషయంపై సెషన్స్ కోర్టులో పిటీషన్ వేస్తున్నట్లు పూణే పోలీస్ కమిషనర్ అమితేష్ కుమార్ తెలిపారు. బార్‌లో బాలుడు మద్యం సేవించినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని చెప్పారు. బాలుడి తండ్రిపై జువైనల్ జస్టిస్ చట్టం కింద కేసు నమోదు చేశామని, అలాగే మైనర్‌కు మద్యం సరఫరా చేసినందుకు బార్ యజమానులపై కూడా కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ కేసుల విచారణను క్రైమ్ బ్రాంచ్‌కు బదిలీ చేసినట్లు వెల్లడించారు.



యుద్ధనేరాలకు బాధ్యత వహించాలి

నెతన్యాహు, గాలంట్‌లు అరెస్టుకు వారంట్లు జారీ చేయాలి

ఐసిసి చీఫ్ ప్రాసిక్యూటర్ వ్యాఖ్యలు

24గంటల్లో వందమందికి పైగా పాలస్తీనియన్లు మృతి

గాజా, జెరూసలేం : యుద్ధ నేరాలకు పాల్పడిన ఇజ్రాయిల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు, రక్షణ మంత్రి యోవ్ గాలంట్‌లను అరెస్టు చేసేందుకు వారంట్లు జారీ చేయాలని కోరుతూ దరఖాస్తులు అందచేయనున్నట్లు అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఐసిసి) చీఫ్ ప్రాసిక్యూటర్ ఎ.ఎ.ఖాన్ చెప్పారు. నెతన్యాహు, గాలంట్‌లు తాము చేసిన నేరపూరితమైన కార్యకలాపాలకు బాధ్యత వహించాలని కోరారు. ఈ జాబితాలో హమాస్‌కి చెందిన ముగ్గురు నేతలు కూడా వున్నారు. కాగా ఈ వ్యాఖ్యలను దారుణమైనవంటూ ఇజ్రాయిల్ అధ్యక్షుడు ఇజాక్ హెర్జోగ్ ఖండించారు. అంతర్జాతీయ న్యాయ వ్యవస్థ కుప్పకూలే ప్రమాదంలో వుందని దీన్ని బట్టే అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. కాగా, తమ నేతలపై జారీ చేయాలనుకుంటున్న అరెస్టు వారంట్లను రద్దు చేయాల్సిందిగా హమాస్ కోరింది. బాధితులకు, నేరాలను అమలు చేసేవారికి మధ్య ఒక రకమైన గందరగోళం నెలకొందని పాలస్తీనా విమోచన సంస్థ (పిఎల్‌ఓ) అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. గాజాలో మారణహోమానికి పాల్పడిన వారిపై అరెస్టు వారంట్లు జారీ చేయాలని, అంతేకానీ ఈ మారణకాండలో బాధితులైన వారిపై కాదని ఆయన స్పష్టం చేశారు. హక్కులపై ఐక్యరాజ్య సమితి ప్రత్యేక ప్రతినిధి కూడా ఐసిసి ప్రకటనను స్వాగతించారు. ఐసిజె మాదిరిగా ఐసిసి ఐక్యరాజ్య సమితి వ్యవస్థల్లో భాగం కాదు. దేశాల మధ్య చట్టపరమైన వివాదాలను పరిష్కరించే బాధ్యత ఐసిజెకి వుండగా, యుద్ధ నేరాలకు పాల్పడిన వ్యక్తులను ప్రాసిక్యూట్ చేసేందుకు ఐసిసికి అధికారం వుంటుంది. ఐసిజె సివిల్ ట్రిబ్యునల్ కాగా, ఐసిసి క్రిమినల్ ట్రిబ్యునల్.

వందమందికి పైగా మృతి

గత 24గంటల్లో వంద మందికి పైగా పాలస్తీనియన్లు మృతి చెందారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. జాబాలియా శరణార్థ శిబిరానికి సమీపంలో గల అల్ అవదా ఆస్పత్రిలో తాగునీరు పూర్తిగా నిలిచిపోయిందని డాక్టర్స్ వితౌట్ బోర్డర్స్ తెలిపింది. రఫా, కరేమ్ అబూ సలేమ్ క్రాసింగ్‌లు మూసి వుండడంతో సహాయం నిలిచిపోయిందని, దీనివల్ల గాజాలో తీవ్రంగా ఆహార కొరత నెలకొందని ఐక్యరాజ్య సమితి మానవతా కార్యకలాపాల చీఫ్ హెచ్చరించారు. ఆ మార్గాలను తక్షణమే తెరవకపోతే సాయం అందడం ఆగిపోతుందని, తీవ్ర పర్యవసానాలు నెలకొనవగలవని యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ ఎక్స్ పోస్టులో పేర్కొంది.ఇప్పటివరకు గాజాలో 35,562మంది మృతి చెందగా 79,652మంది గాయపడ్డారు.

ప్రభాకర్‌రావును విచారిస్తేనే అనేక ముసుగులు తొలుగుతాయి

గుంభనంగా ఉన్న కొందరు రాజకీయ ప్రముఖులు, సీనియర్ పోలీసు అధికారుల్లో గుబులు

ఇంటర్‌పోల్ అధికారుల స్పందన కోసం ఎదురు చూస్తున్న రాష్ట్ర దర్యాప్తు అధికారులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో అప్పటి ప్రభుత్వానికి చెందిన కొందరు రాజకీయ ప్రముఖులు, మరికొందరు సీనియర్ పోలీసు అధికారుల పాత్ర కూడా ఉన్నదని అనుమానాలు వ్యక్తమవుతున్నవేళ ఈ కేసులో ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావును విచారిస్తేనే పలువురు ముసుగులు తొలగుతాయనే అభిప్రాయం దర్యాప్తు అధికారుల్లో వ్యక్తమవుతున్నది. మార్చిలో ఎస్ఐబీ కార్యాలయంలో వెలుగు చూసిన కంప్యూటర్లు, ఫైళ్ల దగ్ధం కేసులో రాష్ట్రంలో పెద్ద మొత్తంలో చోటు చేసుకున్న ఫోన్‌ట్యాపింగ్ ఉదంతం ప్రకంపనలు సృష్టించింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఒక డీఎస్పీ, ఇద్దరు అదనపు ఎస్పీలు, ఒక టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీని కేసు దర్యాప్తు జరుపుతున్న అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అంతేగాక, ఈ కేసుతో లింకులు కలిగి ఉన్న మరికొందరు అధికారులు, ఎస్ఐబీ సిబ్బందిని కూడా స్పెషల్ టీం అధికారులు విచారించారు కూడా. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న ఫోన్‌ట్యాపింగ్ ఉదంతంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టీమ్‌గా ఏర్పడ్డ కొందరు కిందిస్థాయి అధికారులు 14 వందలకు పైగా ఫోన్లను ట్యాపింగ్ చేసినట్టు దర్యాప్తు అధికారులు ఒక అంచనాకు వచ్చారు.



ఇందులో రాజకీయ వైరి పక్షానికి చెందిన నాయకులతో పాటు పలువురు వ్యాపారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బంగారు నగల వ్యాపారులతో పాటు మరికొందరు సెలబ్రిటీల ఫోన్లు కూడా ట్యాపింగ్‌కు గురైనట్టు దర్యాప్తు అధికారుల దృష్టికి వచ్చినట్టు తెలిసింది. మొత్తమ్మీద, ప్రస్తుతం అరెస్టయినవారే గాక.. ఈ ఉదంతానికి అప్పటి ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావు కీలక సూత్రధారిగా వ్యవహరించినట్టు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. ఇందుకు ఇప్పటివరకు అరెస్టయిన అధికారుల వాంగ్మూలాలు కూడా అధికారుల అనుమానాలకు బలాన్ని చేకూరుస్తున్నాయి. మొత్తమ్మీద ఈ కేసు వెలుగు చూడటానికి కొద్ది రోజుల ముందే మాజీ ఐజీ ప్రభాకర్‌రావు దేశం విడిచి వెళ్లటంతో ఆయనను విచారించటానికి దర్యాప్తు అధికారులకు సమస్యగా మారింది. ఈ నేపథ్యంలోనే ప్రభాకర్‌రావు తాను అమెరికాలో ఉండి, క్యాన్సర్ వ్యాధికి చికిత్సను పొందుతున్నాననీ, జూన్‌లో వస్తానంటూ తన లాయర్ ద్వారా సంబంధిత కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయటం కేసు మలుపు తిరిగినట్టయ్యింది. అంతేగాక, తాను ఎస్ఐబీ చీఫ్‌గా ఏ నిర్ణయం తీసుకున్నా అది అప్పటి తన పైఅధికారుల పర్యవేక్షణలోనే చేశాననీ, తాను ఎలాంటి పొరపాట్లు చేయలేదంటూ అఫిడవిట్‌లో పేర్కొనటం చర్చనీయాంశంగా మారింది. అయినప్పటికీ, ఈ కేసులో ప్రభాకర్‌రావును ప్రధాన నిందితుడిగా చేర్చిన దర్యాప్తు అధికారులు ఆయన కోసం వేటను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా, విదేశాలకు పారిపోయినవారిని పట్టుకురావటానికి ఉద్దేశించిన కీలకమైన రెడ్‌కార్నర్ నోటీసును కూడా దర్యాప్తు అధికారులు జారీ అయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ప్రభాకర్‌రావు కోసం నాంపల్లి కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్‌తో పాటు రెడ్‌కార్నర్ నోటీసును జారీ చేయటానికి అనుమతినిచ్చింది.

ఇదంతా ఒకత్తైతే ఈ కేసులో ఇప్పటి వరకు పోలీసు అధికారులను మాత్రమే స్పెషల్ టీమ్ అధికారులు విచారించారు. ఇందులో నలుగురుని అరెస్ట్ కూడా చేశారు. అయితే, ఈ ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారమంతా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెందిన కొందరు రాజకీయ ప్రముఖుల ప్రేరణతోనే జరిగిందని అధికారులు ఇప్పటి వరకు జరిపిన విచారణలో కొన్ని ఆధారాలు లభించినట్టు తెలుస్తున్నది. ఈ విషయం మరింత నిగ్గు తేలి, వారిని కూడా విచారించాలంటే అందుకు మాజీ ఐజీ ప్రభాకర్‌రావు ఇచ్చే వాంగ్మూలం అత్యంత కీలకంగా మారుతుందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నట్టు సమాచారం.

ఇప్పటి వరకు కిందిస్థాయి అధికారులు ఇచ్చిన వాంగ్మూలాలతో పోలీసు శాఖకు చెందిన కొందరు అనుమానితులను ప్రశ్నించినప్పటికీ.. ఇందులో రాజకీయ ప్రముఖుల పాత్రపై క్షుణ్ణంగా ఆరా తీయాలంటే ప్రభాకర్‌రావును విచారించటం ఒకటే మార్గమని అధికారులు భావిస్తున్నారు. అదే సమయంలో ఎస్ఐబీలో తన విధి నిర్వహణ పూర్తిగా ఉన్నతాధికారుల పర్యవేక్షణలోనే జరిగిందని (అంటే అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్, అప్పటి రాష్ట్ర డీజీపీ) ప్రభాకర్‌రావు తన అఫిడవిట్‌లో పేర్కొన్న దృష్ట్యా ఆ కోణంలో కూడా దర్యాప్తు అధికారులు ముందుకు సాగే అవకాశమున్నదని సమాచారం. దీంతో ప్రభాకర్‌రావును తీసుకొచ్చి విచారించటం వలన ఇంకా ఏయే ప్రముఖుల పేర్లు ఇటు రాజకీయంగా, అటు పోలీసు శాఖ పరంగా బయటకు వస్తాయోనన్న గుబులు ఆ వర్గాలలో చోటు చేసుకున్నట్టు తెలుస్తున్నది. మరోపక్క, తాము జారీ చేసిన రెడ్‌కార్నర్ నోటీసుపై ఇంటర్‌పోల్ అధికారులు ఏ విధంగా స్పందిస్తారు, వారి ద్వారా ఎలాంటి ఫలితాలు వస్తాయోననే ఉత్కంఠతో దర్యాప్తు అధికారులు కూడా ఎదురు చూస్తున్నారు.

కిర్గిస్థాన్‌లో రాష్ట్ర విద్యార్థులు సేఫ్

యోగ క్షేమాలపై సీఎం ఆరా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో తెలంగాణ విద్యార్థులు క్షేమంగా ఉన్నారనే విషయాన్ని అధికారులు ధృవీకరించారు. గత కొద్ది రోజులుగా స్థానికులు భారతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతు న్నారు. ఆ దాడుల్లో పలువురు గాయపడ్డారని వస్తున్న వార్తలపై సోమవారం ముఖ్యమంత్రి ఉన్నతాధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బిష్కెక్‌లోని భారత రాయబారి అరుణ్ కుమార్ ఛటర్జీని సంప్రదించి వివరాలు సేకరించారు. రాష్ట్ర విద్యార్థులతో పాటు భారతీయులందరూ సురక్షితంగా ఉన్నారనీ, ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే స్పందించడానికి ఎంబసీ హెల్ప్‌లైన్ పూర్తిగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షలు కొనసాగుతున్నాయనీ, వారందరూ చదువులో నిమగ్నమై ఉన్నారని అధికారులు వెల్లడించినట్టు సమాచారం. కాగా ఇప్పటి వరకు భారతీయ విద్యార్థులెవరూ తీవ్రంగా గాయపడలేదని ఇండియన్ ఎంబసీ తెలిపింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని కొట్టి పారేసింది.

విద్యార్థులను రక్షించండి : ప్రభుత్వానికి హరీశ్ రావు వినతి

గత కొది ్దరోజులుగా కిర్గిస్థాన్‌లో జరుగుతున్న ఘర్షణలో గాయపడుతున్న రాష్ట్ర విద్యార్థులను కాపాడాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్(ట్విట్టర్) వేదికగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. "కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌లోని భారతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న హింసాత్మక సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. హింసలో పలువురు భారతీయ విద్యార్థులు గాయపడ్డారు. తెలంగాణ విద్యార్థుల భద్రత కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, బిష్కెక్‌లోని భారత రాయబార కార్యాలయం వెంటనే పటిష్ట చర్యలు తీసుకోవాలి" అని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు.

బడులు తెరిచేలోగా.. ఏకరూప దుస్తులందేనా..!

- ఏడాదికి రెండు జతల యూనిఫామ్స్ ఇవ్వాలి
- మహిళా సంఘాల ద్వారా కుట్టించేందుకు కార్యాచరణ
- మండలాలకు యూనిఫామ్ వస్త్రం
- కొన్ని చోట్ల ముందుకు రాని మహిళా సంఘాలు
- జూన్ రెండో వారంలో పంపిణీకి చర్యలు: డీఈఓ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జూన్ 12న పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి. అప్పటి వరకు విద్యార్థులకు ఇవ్వాల్సిన ఏకరూప దుస్తులు రెడీ అయ్యేనా..? ఏటా యూనిఫామ్స్ కుట్టించే విషయంలో ఆలస్యం జరుగుతూ వస్తోంది. కొత్త ప్రభుత్వంలోనైనా సమయానికి విద్యార్థులకు యూనిఫామ్స్ అందేలా చూడాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థులకు కావాల్సిన దుస్తుల్ని మహిళా సంఘాల ద్వారా కుట్టించేందుకు విద్యా శాఖ డీఆర్‌డీఏ ద్వారా కార్యాచరణ రూపొందించింది. కొన్ని చోట్ల దుస్తులు కుట్టేందుకు కూలి రేట్లు గిట్టుబాటు కావట్లేదని మహిళా సంఘాలు ముందుకు రాని పరిస్థితి. దుస్తులు కుట్టిన వెంటనే డబ్బుల్ని సకాలంలో చెల్లించకపోవడం వల్ల కూడా మహిళలు ఆసక్తి చూపట్లేదంటున్నారు. దుస్తులకు కావాల్సిన వస్త్రం సరఫరాలోనూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతి ఏటా రెండు జతల ఏకరూప దుస్తులు అందజేయాలి. ప్రతి ఏటా విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ఈ దుస్తులు సిద్ధం చేసి పాఠశాల పున:ప్రారంభం కాగానే పంపిణీ చేయాలి. లక్షలాది మంది విద్యార్థులకు దుస్తులు కుట్టించి పంపిణీ చేసే విషయంలో విద్యా శాఖ ఏటా ఆలస్యం చేస్తూ వస్తోంది. కనీసం ఈ సారైనా సకాలంలో పంపిణీ చేస్తుందో లేదో చూడాలి. రాష్ట్రంలో 41,337 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వీటిల్లో 60.20 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. 391 కస్తూర్బాగాంధీ పాఠశాలలు, 194 మోడల్ స్కూల్స్, 916 గురుకులాలున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో 3277 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వీటిల్లో గతేడాది 3.20 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసించారు. ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాల్లో ఉత్తీర్ణత శాతం పెరగడం, విద్యా ప్రమాణాలు మెరుగుపడటం కోసం అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారు. ముఖ్యంగా 'మన ఊరు-మన బడి' కింద 12 రకాల మౌలిక సదుపాయాల్ని కల్పించడం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు కల్పిస్తున్నారు. దాంతో ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాల్లో నో అడ్మిషన్స్ అనే బోర్డులు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులకు అందించాల్సిన యూనిఫామ్స్ కుట్టించే పనిలో వేగం పెంచాల్సిన అవసరముంది.



ప్రతి ఏటా ఆలస్యమవుతోంది

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టించి పంపిణీ చేయడంలో ప్రతి ఏటా ఆలస్యం చేస్తున్నారు. విద్యా శాఖ పాఠశాలలు ప్రారంభించే సమయంలో హడావుడి చేస్తుంది. దీని వల్ల పాఠశాలల పున:ప్రారంభం నాటికే దుస్తులు అందడంలేదు. ఒకటో తరగతి నుంచి 9వ తరగతి చదివి విద్యార్థులకు పాఠశాలలు ముగింపు సమయంలోనే కొలతలు తీసుకుని దుస్తుల్ని కుట్టించాలి. యూనిఫామ్ వస్త్రాన్ని తక్కువ పంపడం, టైలర్లకు తక్కువ కూలి ఇవ్వడం వల్ల ఆలస్యమవుతోంది. కొత్త ప్రభుత్వంలోనైనా సకాలంలో యూనిఫామ్స్ అందజేయాలి.

మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంగారెడ్డి

మహిళా సంఘాల ద్వారా దుస్తులు కుట్టేందుకు కార్యాచరణ

విద్యార్థులకు కావాల్సిన ఏకరూప దుస్తుల్ని కుట్టించే పనిని స్థానిక స్వయం సహాయ మహిళా సంఘాలకు అప్పజెప్పేందుకు విద్యా శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సమన్వయంతో కార్యాచరణ రూపొందించాయి. ఆయా మండలాల్లో ఎంపీడీఓ, ఎంఈఓ, డీఆర్‌డీఏ, డీపీఎం, ఏపీఎం, మెప్మా నుంచి ఒకరు చొప్పున కమిటీ వేశారు. ఈకమిటీ సమన్వయంతో విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టించి పంపిణీ అయ్యేలా చూడాలి. ఇప్పటికే ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా యూనిఫామ్స్‌కు సంబంధించిన వస్త్రం మండలాలకు చేరింది. ఆయా పాఠశాలల వారిగా డీఆర్‌డీఏ ద్వారా పట్టణాల్లో మెప్మా ద్వారా స్థానిక స్వయం సహాయ సంఘాలతో దుస్తుల్ని కుట్టించాలి. మూడు జిల్లాల్లో కలిపి 3277 ప్రభుత్వ పాఠశాలల్లో 3.20 లక్షల మంది విద్యార్థులున్నారు. వీరికి రెండు జతల చొప్పున దుస్తుల్ని పంపిణీ చేయాలి. వీటిని కుట్టించేందుకు అవసరమైన వస్త్రాలను రాష్ట్ర చేనేత శాఖ ద్వారా సమీకరించి ఆయా జిల్లా విద్యా శాఖ అధికారులకు అప్పజెప్పారు. సదరు వస్త్రాన్ని డీఆర్‌డీఏ ద్వారా గుర్తించిన మహిళా సంఘాల ద్వారా విద్యార్థుల నుంచి కొలతలు సేకరించి దుస్తుల్ని కుట్టిస్తారు.

చాలా చోట్ల ఆసక్తి చూపని మహిళలు

విద్యార్థులకు సంబంధించిన దుస్తుల్ని కుట్టే విషయంలో కొన్ని చోట్ల మహిళా సంఘాలు ఆసక్తి చూపట్లేదు. ప్రభుత్వం ఇచ్చే కుట్టు కూలి గిట్టుబాటు కావడంలేదని చెబుతున్నారు. ఒక్కో జత దుస్తుల్ని కుట్టినందుకు మహిళలకు రూ.50 మాత్రమే చెల్లిస్తున్నారు. రెండు జతల దుస్తులు కుడితే రూ.100 ఇస్తారు. రోజుకు నాలుగు జతలు కుట్టినా రూ.200 కూలి కూడా గిట్టట్లేదని పలువురు మహిళలు చెబుతున్నారు. విద్యార్థుల నుంచి కొలతలు తీసుకోవడం, దారం, సూది, ధరలు పెరగడం, దుస్తుల కోసం వస్త్రాన్ని కట్ చేయడం, కుట్టడం కోసం కూలీలు పనిచేయాల్సి రావడం, కుట్టు మిషన్స్ నడిస్తే కరెంట్ ఛార్జీల భారం పడటం వంటి కారణాల్ని చెబుతున్నారు. కష్టపడి దుస్తుల్ని కుట్టి ఇస్తే కూలి డబ్బులు విద్యా సంవత్సరం ముగింపులో చెల్లిస్తున్నారని పేర్కొంటున్నారు. సంగారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు 1045 పాఠశాలకు సంబంధించిన విద్యార్థులకు మాత్రమే దుస్తులు కుట్టేందుకు మహిళా సంఘాలు ముందుకొచ్చారు. మరో 252 పాఠశాలకు సంబంధించిన విద్యార్థులకు కుట్టేందుకు ముందుకు రాలేదు. మెదక్, సిద్దిపేట జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ప్రభుత్వం దుస్తులు కుట్టిన వెంటనే కూలి డబ్బులు చెల్లించడంతో పాటు కూలి రేట్లను కనీసం రూ.100కు పెంచాలని మహిళలు కోరుతున్నారు. మార్కెట్‌లో ఒక జత బట్టలు కుడితే రూ.500 కూలి ఉంది. యూనిఫామ్స్ అయినందున కనీసం అందులో పావొంతైనా ఇవ్వాలని కోరుతున్నారు.

పాఠశాలల పున:ప్రారంభం వరకు దుస్తులు సిద్ధం

సంగారెడ్డి జిల్లాలో ఇప్పటికే 1045 పాఠశాలల్లోని విద్యార్థులకు దుస్తులు కుట్టే పని జరుగుతుంది. ఇప్పటికే 50 శాతం దుస్తులు కుట్టారు. మిగతావి ఈ నెలాఖరులోగా పూర్తవుతాయి. మరో 232 స్కూల్స్‌లోనూ మహిళా సంఘాలకు అప్పజెప్పే ప్రక్రియ కొనసాగుతుంది. జూన్ రెండో వారంలోగా విద్యార్థులకు దుస్తుల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం.

వెంకటేశ్వర్లు, జిల్లా విద్యా అధికారి, సంగారెడ్డి

'పట్టం' ఎవరికో..?

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో 52 మంది

- 12 జిల్లాల్లో 4.63 లక్షలకుపైగా ఓటర్లు
- రాజకీయ పార్టీల ప్రచారం ముమ్మరం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీ సభలు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయో లేదో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్లకు తెరలేచింది. ఈనెల 27వ తేదీన నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసన మండలి స్థానానికి పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధమైంది. ఈ నియోజకవర్గం ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వరరెడ్డి.. జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికకావడంతో ఖాళీ ఏర్పడింది. దాంతో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని ఎలాగైనా నిలుపుకోవాలనే పట్టుదలతో బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. క్రితంసారి ఎన్నికల్లో రాజేశ్వరరెడ్డికి గట్టి పోటీ ఇచ్చిన తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్‌కుమార్) ఈసారి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఎలాగైనా ఈ ఎన్నికల్లో గెలిచి అందివచ్చిన అవకాశాన్ని 'చే'జిక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. గత ఎన్నికల్లో నాలుగో స్థానానికి పరిమితమైన బీజేపీ ఈ సారి గెలుపు కోసం ఆశలు పెంచుకుంది.

12 జిల్లాలు.. 4.63 లక్షల ఓటర్లు..



ఈ నియోజకవర్గం పరిధిలో సిద్దిపేట, జనగాం, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, ములుగు, జె.భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్లగొండ.. మొత్తం 12 జిల్లాలు ఉన్నాయి. 4,63,839 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,88,189 మంది పురుషులు, 1,75,645 మంది మహిళలు, ఐదుగురు ట్రాన్స్‌జెండర్లు. అత్యధికంగా ఖమ్మంలో 83,879 మంది ఓటర్లు ఉండగా ఆ తర్వాత నల్లగొండలో 80,087 మంది ఓటర్లు ఉన్నారు. వరంగల్, హన్మకొండలో 43వేల పైచిలుకు, భద్రాద్రి కొత్తగూడెంలో 40వేలకు పైన, మహబూబాబాద్, భువనగిరిలో 34వేలకు పైన ఓటర్లు ఉన్నారు. అతి తక్కువగా సిద్దిపేటలో 4,679 మంది ఉన్నారు. ఇక ఈ ఎన్నికల్లో భారీ సంఖ్యలో అభ్యర్థులు 52 మంది పోటీ చేస్తున్నారు. బ్యాలెట్ పేపర్‌పై ఎలాంటి సింబల్స్ లేకుండా పార్టీ, అభ్యర్థి పేర్లు మాత్రమే ఉంటాయి.

ప్రాధాన్యత ఓటు ఆధారంగా రిజల్ట్ కాబట్టి ఎన్నికల ఫలితాలు తేలేందుకు మూడు నుంచి నాలుగు రోజులు పట్టే అవకాశం ఉంది.



కారు, కాంగ్రెస్ జోరుగా ప్రచారం..

ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలని బీఆర్ఎస్, కాంగ్రెస్ పట్టుదలతో ఉన్నాయి. ఈ రెండు పార్టీలు ముమ్మర ప్రచారం చేస్తున్నాయి. ఎంపీ ఎన్నికల ముందు నుంచే కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయనకు దీటుగా బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి సైతం ప్రచారం చేపట్టారు. మల్లన్న తరపున ఏ జిల్లాకు ఆ జిల్లా మంత్రులు ప్రచారం నిర్వహిస్తుండగా.. బీఆర్ఎస్ అభ్యర్థి కోసం కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చెమటోడుస్తున్నారు. కాంగ్రెస్ నిరుద్యోగులు, ఉద్యోగులను బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్ల పాటు వంచించిన విధానాన్ని ప్రచార సభల్లో ఏకరువు పెడుతుంది. బీఆర్ఎస్ ఆర్నెళ్ల పాలనలో కాంగ్రెస్ రిక్తహస్తమే చూపిందని విమర్శిస్తున్నది. నోటిఫికేషన్లు, పేపర్ లీకేజీలు, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి అంశాలను కాంగ్రెస్ లేవనెత్తుతుండగా.. బీఆర్ఎస్ కూడా ఇదే అంశాలను విశ్లేషిస్తూ కాంగ్రెస్ ఆర్నెళ్లలో ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని, ఒక్క ఉద్యోగాన్ని భర్తీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్న వ్యక్తిగత జీవితంలో లోపాలను బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రస్తావిస్తున్నారు. అదే క్రమంలో తమ పార్టీ నుంచి పోటీ చేస్తున్న రాకేశ్‌రెడ్డి నేపథ్యాన్ని రైతు కుటుంబం, ఐటీ ఉద్యోగాలను వదిలి అమెరికా నుంచి ప్రజాసేవ చేసేందుకు వచ్చారని వివరిస్తున్నారు.

ప్రచారం మాత్రం జోరుగా సాగుతుండగా ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికపైనా ఇరు పార్టీల అంచనాలు బలంగా ఉన్నాయి. ఇంతకూ పట్టభద్రులు ఎటువైపు మొగ్గు చూపుతారనేది ఆసక్తికరంగా మారింది.

తిరుమలలో చిరుతపులుల కలకలం

తిరుమల : తిరుమలలో మరోసారి రెండు చిరుత పులుల సంచారం కలకలం రేపింది. అలిపిరి నడకదారిలోని ఆఖరి మెట్టు వద్ద సోమవారం సాయంత్రం చిరుతలను చూసి యాత్రికులు కేకలు వేశారు. దీంతో రెండు చిరుతలు అడవిలోకి పారిపోయాయని యాత్రికులు తెలిపారు. సమాచారం అందుకున్న టిటిడి విజిలెన్స్ అధికారులు ఘటనాస్థలికి చేరుకున్నారు. పులి జాడల కోసం అన్వేషించారు. అయితే ఆ సమయంలో చినుకులు పడడంతో ఎటువంటి గుర్తులు కనిపించలేదు. అప్రమత్తమైన టిటిడి అధికరులు యాత్రికులను గుంపులు గుంపులుగా పంపుతున్నారు.

బిజినెస్

రివార్డ్స్ సందేశాలను నమ్మకండి



- ఎస్‌బిఐ హెచ్చరిక

ముంబయి : రివార్డ్స్ పాయింట్ల పేరుతో తమ బ్యాంకు ఎలాంటి లింకులూ పంపదని స్టేట్ బ్యాంక్ ఇండియా (ఎస్‌బిఐ) తెలిపింది. ఎపికె ఫైల్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించదని పేర్కొంది. ఎస్ఎంఎస్, వాట్సాప్‌లో వచ్చే లింకులను క్లిక్ చేయకూడదని ఖాతాదారులను హెచ్చరించింది. సైబర్ నేరగాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రివార్డు పాయింట్ల పేరుతో ఎస్‌బిఐ ఖాతాదారులే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. ఎస్‌బిఐ పేరుతో వాట్సాప్‌లో రివార్డ్స్ లింక్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. 'మీ ఎస్‌బిఐ రివార్డ్స్ యాక్టివిటి అయింది. అది ఈ రోజు ముగిసిపోతుంది. డబ్బులు పొందేందుకు ఎస్‌బిఐ రివార్డ్స్ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. తద్వారా మీ ఖాతాలో డబ్బులు జమ చేసుకోండి' అంటూ వస్తున్న తప్పుడు సందేశాలపై ఎస్‌బిఐ వినియోగదారులను అప్రమత్తం చేసింది.

వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ లాభాలు రెట్టింపు

హైదరాబాద్ : బిపిఒ, కెపిఒ, ఐటి సేవల సంస్థ వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ 2024 మార్చితో ముగిసిన త్రైమాసికంలో రెట్టింపు పైగా వృద్ధితో రూ.6.66 కోట్ల నికర లాభాలు సాధించింది. 2023 ఇదే త్రైమాసికంలో రూ.2.95 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన మార్చి త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 37.62 శాతం పెరిగి రూ.53.29 కోట్లకు చేరింది. కాగా 2022-23లో రూ.8.78 కోట్లుగా నికర లాభాలు.. 2023-24లో రూ.21.38 కోట్లకు పెరిగాయి. సంస్థ రెవెన్యూ 21.44 శాతం వృద్ధితో రూ.75.16 కోట్లుగా నమోదయ్యింది. అమెరికాలోనూ తమ వ్యాపారాన్ని విస్తరించుకోవడానికి అక్కడ ఆస్తిని కొనుగోలు చేశామని ఆసంస్థ ఎండి అక్షయ్ ఛబ్రా పేర్కొన్నారు.

పటేల్ కంటైనర్‌లో సెల్విన్ పెట్టుబడులు..

అహ్మదాబాద్ : పటేల్ కంటైనర్ ఇండియాలో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టే ప్రతిపాదనకు సెల్విన్ ట్రేడర్స్ లిమిటెడ్ డైరెక్టర్ బోర్డు ఆమోదం తెలిపింది. పటేల్ కంటైనర్‌లో 36 శాతం వాటాను కంపెనీ కొనుగోలు చేయనుంది. గుజరాత్‌లోని భావ్ నగర్ జిల్లాలో లాజిస్టిక్ కంటైనర్ల కోసం కొత్త తయారీ కేంద్రం ఏర్పాటుకు మద్దతు ఇవ్వడానికి సెల్విన్ ట్రేడర్స్ పెట్టుబడిని ఉపయోగించనున్నట్లు ఇరు సంస్థలు తెలిపాయి. ఈ తయారీ కేంద్రం కోసం రూ.45 కోట్ల వ్యయం చేయనుంది. దీనికి సంబంధించి మే15న ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు సెల్విన్ ట్రేడర్స్ ఎండి వేదాంత్ పంచాల్ తెలిపారు.

హైపర్‌లీప్ ఎఐ వేదిక ఏర్పాటు



హైదరాబాద్ : ఏఐ ప్లాట్‌ఫారమ్ సొల్యూషన్ల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని భారతదేశపు తొలి ఎంటర్‌ప్రైజ్ రెడీ ఎండ్-టు-ఎండ్ జనరేటివ్ ఎఐ ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించినట్లు స్టార్టప్ సంస్థ అయినా హైపర్‌లీప్ ఎఐ తెలిపింది. వ్యాపారాలు ఎఐపై ఆధారపడే విధానంలో విప్లవాత్మక మార్పులు ఈ వైవిధ్యమైన ప్లాట్‌ఫారమ్ తీసుకురానుందని ఐఎస్‌బి గ్రాడ్యుయేట్ గోపి కృష్ణ లక్కేపురం తెలిపారు. ఎఐను సరళంగా, అందరికీ చేరువ చేయగలిగేలా చేయడం తన వ్యక్తిగత లక్ష్యమన్నారు. వ్యాపారాలు సమర్థత, ఆవిష్కరణలను చేయటానికి అత్యాధునిక జెన్ ఎఐని ఎలా అనుసంధానిస్తాయనే విషయంలో ఇది అత్యంత కీలకం కానుందన్నారు ఈ సంవత్సరం చివరి నాటికి వెయ్యి వ్యాపార సంస్థలను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

మాటర్‌కు క్లారివేట్ అవార్డ్



హైదరాబాద్ : ఎలెక్ట్రిక్ మొబిలిటి సంస్థ మాటర్ ఆటోమోటివ్ విభాగములో క్లారివేట్ దక్షిణాసియా ఇన్నొవేషన్ అవార్డ్స్ 2024ను దక్కించుకున్నట్లు ఆ సంస్థ తెలిపింది. క్లీన్ ఎనర్జీ, మొబిలిటీ పరిష్కారాల విభాగలో ఆవిష్కరణలు, సాంకేతిక కల్పనల పట్ల తమ నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనమని మాటర్ గ్రూప్ సిటిఒ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు.

సమాచారమివ్వకుండానే సర్వేకొస్తారా ?

- అధికారులను నిలదీసిన నిర్వాసితులు
- పూర్తి చేయకుండానే వెనుతిరిగిన అధికారులు



నవతెలంగాణ-గజ్వేల్

సమాచారం ఇవ్వకుండానే సర్వే చేస్తే ఎలా అని మల్లన్న సాగర్ నిర్వాసితులు అధికారులను నిలదీశారు. ఈ నెల 17వ తేదీన 'నవతెలంగాణ'లో 'గజ్వేల్‌లోని డబుల్ ఇండ్లు ఖాళీ చేయాలి' శీర్షికన వచ్చిన కథనం అధికారులను కదిలించింది. దాంతో సోమవారం రెవెన్యూ అధికారులు సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ వద్ద ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న నిర్వాసితులను ఖాళీ చేయించేందుకు వెళ్లారు. సర్వేకెళ్ళిన రెవెన్యూ అధికారులను నిర్వాసితులు నిలదీశారు. ఒకరోజు ముందు సమాచారం ఇచ్చి వస్తే అందుబాటులో ఉంటారని, సమయం, సందర్భం లేకుండా సర్వేకు వస్తే ఇంటి వద్ద ఎవరుంటారని, కాయకష్టం చేసుకునేవారమని నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే సర్వేకొచ్చామని అధికారులు చెప్పినా, తాము సర్వేను తప్పు పట్టడం లేదని, సర్వే చేసి పేదలకు ఇండ్లు ఎప్పుడు ఇస్తారని వారు ప్రశ్నించారు. తమకు పూర్తిస్థాయిలో ప్యాకేజీ రాలేదని బెనిఫిట్స్ అందలేదని నిర్వాసితులు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు ఇవ్వాలని అధికారులు చెబుతున్నప్పటికీ, ఎప్పుడు ఇస్తారని నిర్వాసితులు ప్రశ్నించారు. పత్రికల్లో వచ్చినప్పుడే తమ వద్దకు వస్తున్నారని, నిర్వాసితుల బాధలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని అధికారులకు తెలిపారు. ఇండ్లల్లో ఎక్కువ సంఖ్యలో నిర్వాసితులు లేకపోవడం, ఉన్న కొద్దిమంది సమాచారం లేకుండానే ఎలా వస్తారని అధికారులను నిలదీయడంతో సర్వే పూర్తి చేయకుండానే అధికారులు వెనుతిరిగారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి
ఐదు మేకలు మృత్యువాత



నవతెలంగాణ-తాండూరు

వికారాబాద్ జిల్లా యాలాల మండలంలో పిడుగుపడి ముగ్గురు మృతి చెందిన ఘటన మరువకముందే సోమవారం పడిన పిడుగుపాటుతో తాండూరు మున్సిపల్ పరిధిలోని పాత తాండూరులో మరొకరు మృతిచెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పాత తాండూరుకు చెందిన పూరీ శేఖర్(40) కిరాణ షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన శేఖర్.. వర్షం రావడంతో అక్కడే ఉన్న ఓ చెట్టు కిందకు వెళ్లాడు. అదే ప్రాంతంలో క్రికెట్ ఆడడానికి వచ్చిన హన్మంతు అనే బాలుడు కూడా చెట్టు కిందకు వచ్చాడు. అకస్మాత్తుగా చెట్టుమీద పిడుగు పడటంతో శేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడు హన్మంతుకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న బాధిత కుటుంబీకులు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

5 మేకలు మృత్యువాత

యాలాల మండలం హాజీపూర్ గ్రామంలో పిడుగుపాటుకు 5 మేకలు మృత్యువాతపడ్డాయి. గ్రామానికి చెందిన మొగుప్పకు సంబంధించిన మేకలు మేత మేస్తుండగా ఒకసారి పిడుగు పడింది. రైతుకు ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

టీచర్ల పై లాఠీలు.. బడుగులకు ఝూటా హామీలు..

ఇదీ రేవంత్ పాలన

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి : విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ -దేవరకొండ

ఎన్నికల విధులు నిర్వహించినందుకు డబ్బులు ఇవ్వాలని అడిగిన బడి పంతుళ్లపై లాఠీచార్జీ.. బడుగు జీవులకు ఝూటా హామీలు.. ఇదీ సీఎం రేవంత్ రెడ్డి పాలన అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. నల్లగొండ జిల్లా దేవరకొండలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ కుటుంబాన్ని సోమవారం ఆయన పరామర్శించారు. ఇటీవల రవీంద్రకుమార్ తండ్రి కన్నీలాల్ మృతిచెందిన విషయం విదితమే. అనంతరం అక్కడే విలేకర్ల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ వంద రోజుల హామీ అమలు కాలేదు.. విద్యార్థి భరోసా కార్డు రాలేదు.. స్కూటీ ఇవ్వలేదు.. నిరుద్యోగ భృతి అమలు పట్ల భట్టి చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రియాంక, రాహుల్, రేవంత్ ఇచ్చిన ఏ హామీ కూడా అమలు కాలేదన్నారు. ఉద్యోగులకు మూడు డీఏలు అని చెప్పి, ఒక్క డీఏ కూడా రిలీజ్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేసిందన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్ ఇవ్వలేదన్నారు. ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యావంతులు, నిరుద్యోగులు ఆలోచన చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకైన రాకేష్ రెడ్డికి ఓటు వేసి రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటేయడమంటే ఆ పార్టీ ప్రభుత్వ మోసాన్ని బలపరిచినట్టు అవుతుందన్నారు. ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలకు ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు. జర్నలిస్టులకు వంద కోట్లు ఇస్తామని హామీ ఇచ్చి వంద పైసలు కూడా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. రైస్ మిల్లుల్లో రైతుల ధాన్యం నుంచి నాలుగు కిలోల తరుగు తీస్తున్నారని, మార్కెట్‌కు తీసుకొచ్చి నెల రోజులైనా కొనుగోళ్లు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని పట్టించుకునే నాథుడే లేడన్నారు. క్షేత్ర స్థాయిలో మంత్రులు, ఉన్నతాధికారుల పర్యటనలు లేవన్నారు. ధాన్యం బోనస్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి చేతులు ఎత్తేశారని విమర్శించారు. రైతుల ముఖాల్లో ఆనాడు చిరునవ్వు ఉంటే.. నేడు కన్నీరు కనిపిస్తోందని అన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా, మొద్దు నిద్రపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లేపాలంటే రాకేష్‌రెడ్డిని గెలిపించాలన్నారు. సీఎం రేవంత్ 30 వేల ఉద్యోగాలిచ్చినట్టు ప్రచారం చేసుకుంటున్నారని, ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా ఉద్యోగాలెలా ఇచ్చారని ప్రశ్నించారు. వండిపెట్టాక వడ్డించినట్టు కాంగ్రెస్ వ్యవహారం ఉందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్న బీజేపీ ఎక్కడ ఇచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్, బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, నాయకులు పల్లా ప్రవీణ్ రెడ్డి, గాజుల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ఏసీబీకి చిక్కిన పంచాయతీ అధికారులు

రంగారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో ఘటనలు

నవతెలంగాణ-శంషాబాద్/సిరిసిల్ల

బాధితుల నుంచి లంచం తీసుకుంటూ పంచాయతీ కార్యదర్శి, కారోబార్, పంచాయతీరాజ్ సీనియర్ అసిస్టెంట్ ఏసీబీ అధికారులకు చిక్కారు. ఈ ఘటనలు సోమవారం రంగారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో జరిగాయి. ఏసీబీ అధికారుల తెలిపిన వివరాల ప్రకారం..

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని నానాజీపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఓ వ్యక్తి నిర్మాణం చేస్తున్నారు. దానికి అనుమతులు లేవంటూ జూనియర్ పంచాయతీ కార్యదర్శి రాధిక, కారోబార్ బాలరాజ్ బాధితుని నుంచి లంచం డిమాండ్ చేశారు. చివరకు రూ.35వేలు ఇస్తామని నిర్మాణదారుడు బర్కత్ అలీ ఒప్పుకున్నాడు. ఇందులో భాగంగా, సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వారికి డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రైడ్ చేసి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏసీబీ వలలో పంచాయతీరాజ్ సీనియర్ అసిస్టెంట్

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో ఏసీబీ అధికారులు దాడులు చేశారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న జోగినపల్లి భాస్కర్‌రావు రూ.7వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ వెంకటేష్.. శ్మశాన వాటిక బిల్లు కోసం భాస్కర్‌రావును సంప్రదించాడు. అతను బిల్లు ఇవ్వకుండా సతాయిస్తూ.. లంచం ఇవ్వాలని ఇవ్వకపోతే శ్మశాన వాటికకు సంబంధించిన పత్రాలు కార్యాలయంలో కనిపించకుండా చేస్తానని బెదిరించాడు. తన దగ్గర డబ్బులు లేవని పలుమార్లు బతిమాలినప్పటికీ డబ్బులు ఇస్తేనే పని జరుగుతుందనడంతో చేసేదేమీ లేక బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి బాధితునికి డబ్బులు ఇచ్చి పంపించారు. ఏడు వేల రూపాయలు అధికారి తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతన్ని అరెస్టు చేసి ఏసీబీ న్యాయస్థానానికి తరలించారు.